యోజన

రూ. 8

1994 నవంబరు 15 & 30

జన్మదిన సంచిక



తీయతేనియ ఊట తెలుగుపాట

వేషభాషలతో, రాగతాళాలతో నిమిత్తం లేకుండా సర్వజనావళిని అలరిస్తుంది సంగీతం. తల్లిపాడే జోలపాట ఏ భాషలో వున్నా, ఊహ

అన్నమయ్య

తెలియని పసికందు సైతం ఆ పాట మాధుర్యానికి స్పందిస్తుంది. "జో అచ్యుతానంద జోజో ముకుందా" అంటూ ప్రతి ఇంటా ప్రతినోటా వినిపించే పదం రచించిన వాగ్గేయకారులలో సుప్రసిద్ధులైన అన్నమాచార్యులు. గతంలో ఎందరో ప్రజల బాణీలో సులభశైలిలో ప్రతివారూ పాడుకోడానికి వీలుగా పదాలు కూర్చారు. ఆంధ్రదేశానికి తెలుగు నుడికారానికి వన్నెతెచ్చారు. ప్రముఖ వాగ్గేయకారుల గురుంచి తెలుసుకోవటం మన సంగీత, సాహిత్యం సంప్రదాయాల చరిత్ర తెలుసుకోవడమే అవుతుంది.

అన్నమాచార్య (1408-1503)

అన్నమయ్య క్రీ.శ. 1408వ సంవత్సరంలో పుట్టాడని అంటారు. కడప జిల్లాలోని తాళ్ళపాక గ్రామం అతను పుట్టిన ఊరు. తిరుపతి వెళ్ళే యాత్రికులు భక్తి పారవశ్యంతో పాడే పాటలు, చేసే భజనలకు ప్రభావితుడైన అన్నమయ్య యాత్రికులతో కలిసి తిరుపతి చేరుకున్నాడు. భక్తిభావంతో మైమరచి గొంతెత్తి పాడటం మొదలుపెట్టాడు. అక్కడ వైష్ణవ గురువులు అతనికి వైష్ణవమతం ఇచ్చి అన్నమాచార్యులని పేరు పెట్టారు.

అన్నమాచార్యులు రచించిన భావ పూరిత దైవ సంకీర్తనలు ఆనాటి సాంఘిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ వుంటాయి. గతంలో తిరుపతి దేవస్థానం రాగిరేకుల మీద రాసి పదిల పరిచిన అన్నమయ్య పదాలలో చాలావరకు ఇప్పుడు లభ్యం కావటం లేదు. అతను ఆలపించిన రాగాలలో కొన్ని మాత్రమే మనకి తెలుసు. వాటిని రాగతాళం రూపంలో తెలియ చెప్పటానికి రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ కృషి చేశారు. ఇప్పుడు తిరుపతి దేవస్థానంలో ఒక ప్రత్యేక పరిశోధనా విభాగం ఏర్పడి ప్రచారం సాగిస్తోంది.

భక్తిభావం గుబాళిస్తున్న విరిసిన పువ్వులాంటి తెలుగు పదాలను మాలగా ఏర్చికూర్చి దాదాపు 32వేల పదాలు కోనేటి రాయనికి అర్పించిన అన్నమయ్య సంగీత మణిహారంలో ఒక ఆణిముత్యం.

పి. విజయలక్ష్మి

క్షేత్రయ్య (1590-1575)

"ఇన్నాళ్లవలె కాదమ్మా మువ్వ గోపాలుడు- ఎన్నెన్నో నేర్చినాడమ్మా" అంటూ మువ్వగోపాలుని చిలిపి చేష్టలను మనసుకు హత్తుకుపోయేలా గానం చేసింది మరెవరో కాదు. క్షేత్రయ్య. భావపుష్టి కలిగిన క్షేత్రయ్య పదాలు నాట్యం, అభినయంపై ఆసక్తికలవారికి ఉత్తేజం కలిగించాయి.

క్షేత్రయ్య

క్షేత్రయ్య పుట్టిన సంవత్సరం ఖచ్చితంగా చెప్పలేము, కాని అతను పుట్టిన ఊరు మాత్రం కృష్ణా జిల్లాలోని మొవ్వగ్రామం. ఇతని అసలు

త్యాగరాజు

పేరు వరదయ్య. ఇతని పదాలలో వరదయ్య అన్నమాట వుంది. బహుళ వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించినందుకు కానీ, వేదాంత తత్వాలను తెలుసుకున్నందుకుకాని అతనికి క్షేత్రయ్య అని పేరు వచ్చి వుంటుందని కొందరు అనుకుంటున్నారు.

క్షేత్రయ్య ఆలపించిన భక్తిగీతాలలో మువ్వ గోపాలుని ప్రస్తావనరాని పదంలేదు. జింజీ కృష్ణప్ప నాయకుడు, తంజావూరు రఘునాథ నాయకుడు, తంజావూరు విజయ రాఘవ నాయకుడు, మధుర నాయకరాజులు, గోల్గొండ అబ్దుల్లాకుతుబ్‌షావంటి ఎందరో పాలకులను కలిసి వారిని తన సంగీత, సాహిత్యాలతో అలకరించాడు. రాజుల ఆస్థానాలలో వందలాది పదాలు ఆశువుగా చెప్పాడు. అలాగని అతనికి రాజకీయాపేక్ష వుందనుకుంటే మాత్రం పొరపాటే. రాజులు వారి తాబేదార్ల కోసం చెప్పిన పదాలలో అతను ఏనాడూ మువ్వగోపాలుని ప్రసక్తి తీసుకురాలేదు.

సంగీత సాహిత్య, అభినయకళలకు అంకితమైన క్షేత్రయ్య రాసిన పదాలలో మనకు దొరికినవి చాలా తక్కువ. సంగీత జగత్తులో మణిదీపమైన క్షేత్రయ్య చివరిరోజులు శ్రీశైలంలో గడిపి వుంటాడని అతని

(మిగతా 17వ పేజీలో)

ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందచేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామీ, బెంగాలీ, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒరియా భాషలలో వెలువడుతున్న పక్షపత్రిక.

చీఫ్ ఎడిటర్:
డి.కె. భరద్వాజ

యోజన

సంపుటి: 22 సంచిక: 1 & 2
1994 నవంబరు 15 & 30

తెలుగు ఎడిషన్
ఎడిటర్:
సి.జి.కె. మూర్తి
అసిస్టెంట్ ఎడిటర్:
వసంతభాను
సబ్ ఎడిటర్:
భారతలక్ష్మి

అభ్యుదయపథంలో ఆంధ్రప్రదేశ్

యోజన 22వ ప్రచురణ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసమయంలో పాఠక మహాశయులకు మా హృదయపూర్వక శుభాభివందనములు. ఈ21 ఏళ్లలోనూ యోజన తెలుగుపక్షపత్రికను మీకు అత్యంత ప్రయోజనకారిగా రూపొందించేందుకు సంపాదకవర్గం శాయశక్తులా కృషి చేసింది. ఈ కృషిని అవిశ్రాంతంగా కొనసాగిస్తుంది. ప్రగతి కార్యకలాపాలను పాఠకులను అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు వివరించాలన్నది మా కృషి లక్ష్యం. గత నాలుగేళ్లలోనూ ఈ విషయమై పలు ప్రయోగాలు చేసాం. ఈ ప్రయోగాలను పాఠకులు ఆదరించినందుకు మీకందరికీ మా వందనాలు. రాష్ట్రావతరణ దినోత్సవ సందర్భంగా (యోజన (తెలుగు) పత్రిక జన్మదినం కూడా ఇదే) ఇయర్‌బుక్ తరహాలో నవంబరులో ప్రత్యేక సంచికను వెలువరించే ప్రయోగాన్ని గత నాలుగేళ్ళుగా నిర్వహిస్తున్నాము. పాఠకులు ఈ ప్రయోగాన్ని ఆమోదించినందుకు మేమెంతో కృతజ్ఞులము..

గడిచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించింది. రాష్ట్ర విద్యుదుత్పాదన పరిస్థితి మెరుగయింది. 1993 వేసవిలో గృహాలకు విద్యుత్‌కోతను నివారించగలిగారు. విద్యుదుత్పత్తిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ పథకాలను ప్రయివేటు రంగంలో నెలకొల్పేందుకు ప్రభుత్వం నిశ్చయించింది. మరో రెండు పథకాలను కూడా ప్రయివేటు రంగానికి అప్పగించాలని నిర్ణయించారు. 1990 మే నెలలో సంభవించిన తుఫానువల్ల నష్టపోయిన ప్రాంతాలలో ప్రాథమిక సదుపాయాలను పునర్నిర్మించే రూ. 1000 కోట్ల ప్రపంచబాంకు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం దిగ్విజయంగా పూర్తి చేసింది. ఈ పథకం పుణ్యమా అని కృష్ణ, గోదావరి, పెన్నా, డెల్టాలలో మురుగు పారుదల సౌకర్యాలు మెరుగుపడ్డాయి. కోస్తా ప్రాంతంలో రహదారులవ్యవస్థ పటిష్టమైంది. ఈ ప్రాజెక్టును అమలు జరిపిన తీరు ఇటు ప్రజానీకం అటు ప్రపంచబాంకుల ప్రశంశలనందుకుంది. ఇంతేగాక మెట్ట ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1902.26 కోట్లు ఖర్చు కాగల ఒక సమగ్ర పథకాన్ని రూపొందించింది.

రాష్ట్రంలో సారా నిషేధాన్ని డిమాండు చేస్తూ గత సంవత్సరం మహిళలు ఒక భారీ ఉద్యమాన్ని నిర్వహించారు. ప్రజల కోరికను మన్నిస్తూ ప్రభుత్వం 1993 అక్టోబరు నుండి సారాపై నిషేధాన్ని విధించింది. 1993-94లో సమగ్ర గ్రామీణాభివృద్ధి, మహిళలు, స్త్రీల అభివృద్ధి వంటి పథకాల కింద దాదాపు3.5 లక్షల కుటుంబాలకు సహాయాన్నందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న చట్టబద్ధమైన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం 1993-94 ఆర్థిక సంవత్సరంలోనే ఆచరణ రూపం ధరించింది. రాష్ట్రంలో నిరుపేదలను ఆదుకునే సబ్సిడీ బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వం రూ. 449 కోట్ల ఖర్చుతో అమలు చేసింది. దీనికింద నాలుగున్నర కోట్ల మందికి పైగా చౌకధరలో బియ్యం లభిస్తోంది. ఇంతేగాక చౌకధర దుకాణాలను నిరుద్యోగ మహిళలకు కేటాయించాలని నిర్ణయించి గత ఆర్థిక సంవత్సరంలో 2386 మంది మహిళలను చౌకధర దుకాణాల డీలర్లుగా నియమించారు. 1993-94లో బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం అమలులో రాష్ట్ర ప్రభుత్వం అపూర్వమైన ఫలితాలను సాధించింది. 1993-94లో రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా గృహాలను నిర్మించేందుకు కృషి జరిగింది.

సేద్యపు నీటిరంగంలో ముమ్మర కృషి సాగుతోంది. శ్రీశైలం కుడిగట్టు కాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, తెలుగుగంగ, కర్నూలు-కడప కాలువ ఆధునికీకరణ వంటి పథకాలు ముమ్మరంగా అమలు జరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరాన్ని రాష్ట్రం చిన్న తరహా సాగునీటి పారుదల సంవత్సరంగా పాటించింది. ఇందుకుగాను ప్రత్యేకంగా రూ. 100 కోట్లు ఖర్చు చేసింది. రైతుల ప్రయోజనం కోసం మార్కెటింగ్ కార్యక్రమం కింద రైతు బంధు రుణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపింది. వ్యవసాయపనులు దొరకని కాలంలో కూలీలకు ఉపాధి కల్పించే రూ. 75 కోట్ల ఉపాధి హామీ పథకాన్ని గత ఆర్థిక సంవత్సరం నుంచే చేపట్టింది ప్రభుత్వం. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మహిళా సమృద్ధి యోజన అమలులో మన రాష్ట్రం అగ్రస్థానాన్ని అలంకరించటం ఒక విశేషం.

ఇవి, గడిచిన ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రం ఆర్థికరంగంలో సాధించిన విజయాలలో కొన్ని. ఇందుకు సంబంధించిన వివరాలతోబాటు పలు ఆసక్తికరమైన ఆర్థికాంశాలను ఈ సంచికలో మీకు అందిస్తున్నాము. పాఠకులకు, మేము మనవి చేసేది ముఖ్యంగా ఒకటి. గత మూడేళ్లుగా దేశ ఆర్థికరంగం క్రొత్త పుంతలు తొక్కుతోంది. దానికి దీటుగా మన రాష్ట్ర ఆర్థికప్రగతి కూడా వేగంగా సాగుతోంది.

- సి.జి.కె. మూర్తి

రచనలలో వెలువడిన భావాలు రచయితలవి మాత్రమే. ప్రభుత్వానివి కావు.

యోజన (తెలుగు) వార్షిక చందా రూ. 40. డి.డి. లేదా మనియార్డరు ద్వారా పంపవలసిన చిరునామా

ఎడిటర్, యోజన (తెలుగు), పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాద్-- 500 004

తెలుగు సాహిత్యంలో 'ఇమేజరీ'

అక్కిరాజు రమాపతిరావు

'ఇమేజరీ' అనే ఇంగ్లీషు పదానికి తెలుగులో 'శబ్ద చిత్రం' అని అర్థం చెప్పుకోవచ్చు. ఒక శబ్దం వినడంవల్ల, లేదా శబ్దసముదాయం వినడం వల్ల ఆ వినే వ్యక్తి మనసులో, హృదయంలో, ఆలోచనలో, కలిగే ప్రతి బింబాత్మకరూపచిత్రమే 'ఇమేజరీ'. 'ఇమేజరీ' ద్వారా కవిత్వానుభూతిని సాంద్రంగా పొందవచ్చు. కవి చెప్పదలచుకున్న భావాన్ని, సృష్టించదలచుకున్న రూపాకృతిని మరింత స్పష్టం చేయడానికి, కవితాత్మకం చేయడానికి 'ఇమేజరీ' ఎంతగానో తోడ్పడుతుంది. 'ఇమేజరీ' రెండు రకాలుగా వుండవచ్చు. శబ్దచిత్రం లేదా భావ చిత్రం. భావచిత్రం కూడా శబ్దచిత్రమయమే. అయితే ఒకదానిలో కేవలం శబ్దానికే ప్రాధాన్యం. రెండోదానిలో ఆ శబ్దాలవల్లఏర్పడే భావచిత్రానికి ప్రాధాన్యం. మొత్తానికి ఈ రెండు చిత్రాలు అంటే 'ఇమేజరీ' శబ్దాల నుంచే ఉత్పన్నమవుతాయి.

పాఠకుడి మనసులో ఒక రూపరేఖాకృతి, ఒక చిత్రం ఏర్పడటానికి కారణమైన శబ్దంకాని, శబ్ద సంయోజనంకాని 'శబ్దచిత్రానికి' లేదా 'భావచిత్రానికి' దోహదం చేస్తాయి. ఈ ఏర్పడే చిత్రం విడివిడిగానూ ఏర్పడవచ్చు లేదా మొత్తం ఒక పద్యం లేదా ఒక కవితా ఖండిక మొత్తం నుంచైనా ఉద్భవించినది కావచ్చు. శబ్దచిత్రాల విషయంలో వర్ణించి చెప్పడం ద్వారా కానీ పూర్వకాలపు కవులు ఉపయోగించే ఉపమ, ఉత్ప్రేక్ష, రూపకం వంటి అలంకారాలవల్లగానీ ఏర్పడే అవకాశం వుంది. శబ్ద చిత్రం కేవలం కంటికి కనిపించేవాటి విషయంలోనే సాధ్యమవుతుందనుకోనక్కరలేదు. అంటే చక్షురింద్రియ సంబంధిగానే వుండనక్కరలేదు. కర్మేంద్రియాలకు సంబంధించిన అనుభూతులేకాక జ్ఞానేంద్రియాల అనుభూతులు కూడా శబ్ద చిత్రం ద్వారా సాధించవచ్చు. శ్రవణ, స్పర్శ, ఘ్రాణ, రసనేంద్రియాల అనుభూతులకు సంబంధించి కూడ శబ్ద చిత్రం వుండవచ్చు.

వర్ణన విస్పష్టంగా చిత్రంగా రూపుకట్టినా, వర్ణితాంశమైన వస్తువు అనుభూతిని ఇంద్రియాలకు కల్గించినా శబ్ద చిత్రం పటిష్ఠమైనది సౌష్ఠవమైనదీ అనుకోవచ్చు. ప్రాచీన కవులు అలంకారాలపై ఎక్కువ మక్కువ చూపగా ఆధునికులు తమ భావ చిత్రీకరణలో శబ్ద చిత్రాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కవిత్వానికి అలంకారం ముఖ్యమైన వాహకం కాబట్టి, అలంకారాల పాత్రను శబ్దచిత్రాలు సాధించాలంటే వాటి ప్రయోగంలో కవి చాలా సమర్థుడై వుండాలి. రేఖా కృతి కాకుండా వర్ణ చిత్రంలా స్ఫుటంగా, సౌష్ఠవంగా, సాంద్రంగా శబ్ద చిత్రంగాని భావచిత్రంగాని రూపుదిద్దుకొన్నప్పుడు కవిత్వం మరింత ఆస్వాదనీయమవుతుంది.

మన తెలుగు కవులలో నన్నయ్య, పెద్దన వంటి మహాకవుల రచనలలో శబ్దచిత్రాలను అత్యంత సహజంగా అలవోకగా కూర్చడం కనపడుతుంది. అనంతరకాలపు ప్రబంధకవులు రూపించిన శబ్దచిత్రాలు కొంత ప్రయత్న సిద్ధంగా కనిపిస్తాయి. శబ్దచిత్రాలు మహాప్రతిభాస్ఫోరకంగా వుంటాయి. 'ఆకాశపు ఎడారిలో కాళ్ళు తెగిన ఒంటరి ఒంటెలా వుంది జాబిల్లి' అని వర్ణించాడు శ్రీశ్రీ. ఇది ఒక అద్భుతమైన భావ చిత్రం. ఇట్లానే ఆధునిక కవులలో బసవరాజు అప్పారావు అందమైన భావ చిత్రాలను, శబ్దచిత్రాలను తన కవితలో సృష్టించాడు.

ఆధునిక ఇంగ్లీషు సాహిత్యంలో ఈ 'ఇమేజరీ'ని గూర్చి విమర్శకులు విశేషంగా విశ్లేషించారు. "Shakespear's Imagery and what It tells us" అనే సాహిత్య సమీక్షాత్మక గ్రంథంలో Carolin Spurgeon అనే సాహితీ విమర్శకురాలు షేక్స్‌పియర్ వాడిన శబ్ద చిత్రాలను సంఖ్యాశాస్త్ర సూత్రాలతో (Statistical methods)విశ్లేషించి వాటి పౌనఃపున్యాన్ని (Frequency)నిరూపించి ఒక నాటకంలో ఆయనవాడే శబ్ద చిత్రాల ఆధారంగా ఆ నాటకంలోని మౌలికమైన, ప్రధానమైన, మొత్తం మీద కనబడే 'tone'ను అంటే 'స్వార'స్యాన్ని నిర్ధారణ చేయటానికి ప్రయత్నించింది. అదే విధంగా షేక్స్‌పియర్ తాలుకు వైయక్తిక అనుభవాలను, అభిరుచులను, ఒక రచన రచనాకాలం నాటి ఆయన మనఃస్థితిని కూడా అంచనా వేసే ప్రయత్నం చేసింది.

ఇటువంటి అధ్యయనం తెలుగు సాహిత్యంలోని సంప్రదాయ కాలపు మహాకవుల గురించికానీ, ఆధునిక సాహిత్యంలోని గొప్ప కవులను గూర్చికానీ జరగలేదు. ఛాంబర్స్ ఇరవయ్యో శతాబ్ది ఇంగ్లీషు నిఘంటువులో imageryని గురించి నిర్వచిస్తూ 'The work of the imagination; mental pictures; figures of speech; images in general or collectively; అనే అర్థాలు కూర్చడం చూడవచ్చు. అట్లానే'image-worship'; 'imagism'; 'imagist' అనే పదాలకు అర్థం ఇట్లా వివరించడం జరిగింది.

'One of a twentieth-century school of poetry aiming at concentration, the exact word and hard clearness'- ఈ పదాలు ఈ భావాన్ని ఓల్డ్‌ఫ్రెంచ్ (ప్రాచీనమైన ఫ్రెంచి భాష) నుంచీ, లాటిన్ నుంచీ సంగ్రహించినట్లు కూడా ఛాంబర్స్ నిఘంటువు పేర్కొన్నది, అంటే ఒక భావాన్ని, ఒక ఊహాచిత్రాన్ని, ఒక అనుభూతిని, సమర్థంగా చదువరిచేత భావింపచేయడంలో కవి సాధించే కృతకృత్యత ఆయన రూపొందింపజేసే శబ్ద చిత్రాలపై, భావ చిత్రాలపై ఆధారపడి వుంటుందన్నమాట.

మన ప్రాచీన కవులంతా అష్టాదశ వర్ణనలు, అలంకారభూయిష్ఠమైన రచన తమ కృతులలో అనుసరించేవారు. ఎంత పాండిత్యం చూపితే తమ కృతి అంత ప్రశస్తంగా గుర్తింపు పొందుతుందని భావించేవారు. తమ వంటి కవులూ పండితులూ తమ రచనను మెచ్చుకోవాలని ఆశించేవారు. శబ్దం మీద వాళ్ళకు అధికారం వుండేది. అలంకారం మీద అజమాయిషీ వుండేది. అప్పట్లో సామాజిక స్పృహ, సాంఘిక చైతన్యోద్బోధన మొదలైన ప్రయోజనాలు వారి దృష్టిలో వుండేవికావు. వైయక్తికమైన అనుభూతులకు ఆత్మాశ్రయ కవితా రీతులకు వారి గ్రంథాలలో అవకాశం వుండేది కాదు.

ఇక ఆధునిక కాలంలో సాంఘిక పరిస్థితులవల్ల నైతేనేమి ఇంగ్లీషు సాహితీ రీతులతో పరిచయం వల్లనైతేనేమి భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, చైతన్యస్రవంతి, వంటి కొత్త రీతులు తెలుగు

అల్పబుద్ధివానికధికారమిచ్చిన/దొడ్డదారినెల్ల తొలగగొట్టు →

సాహిత్యంలో ప్రవేశించాయి. వెనుకటి అలంకార శాస్త్రంతో అట్టే వనిలేకుండా పోయింది. అప్రయత్నంగా సహజంగా అలంకారాలు చోటు చేసుకుంటే అభ్యంతరం లేదు కాని వనిగట్టుకొని వాటి కోసం ఆధునిక కవి ప్రయత్నించలేదు. వెనకటి అలంకార ప్రాధాన్య స్థానాన్ని ఆధునిక కవిత్వంలో శబ్ద చిత్రాలు, భావ చిత్రాలు ఆక్రమించాయి. కవిత్వ వస్తువు మారినట్లే రూపం కూడా మారింది. వస్తురూప పరిణామంలో కవి నమయాలు తమ విలువలను కోల్పోయినాయి. ముఖ్యంగా ఈ శతాబ్ది తొలిదశకాలంలో ప్రారంభమై ఒక నూతనాధ్యయనాన్ని కవితా యుగంలో సృష్టించిన భావకవిత్వంలో శబ్దచిత్రాలు, భావ చిత్రాలు కవితావరంగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. అట్లా అని మన వెనకటి కావ్యాలలో ఈ శబ్దచిత్రాలు, భావచిత్రాలు లేవనుకోకూడదు. ఉదాహరణకు రెండు మూడింటిని పరిశీలించవచ్చు.

నన్నయగారాంధ్రీకరించిన మహాభారతం ఆదివర్వం చతుర్థాశ్వాసంలో శకుంతల కథ వస్తుంది. దుష్యంతుడు వేటకు బయలుదేరి కణ్వమహాముని ఆశ్రమంలోకి ప్రవేశించినప్పుడు ఆయనకు కలగనున్న భావి శుభసూచనగా నన్నయ్యగారొక భావ చిత్రాన్ని రూపొందించారు.

"అతిరుచి రాగతుండైన యాతనికి హృదయ ప్రమోదమా

తతముగ" అంటూ దుష్యంత మహారాజు వనంలో ప్రవేశించటాన్ని వర్ణిస్తూ అప్పుడు 'లతాలలనల్ మృదులా నిలావవర్తితకు సుమాక్షతావళులు సేసలు వెట్టిన యట్టి రైరి నంవద దళినీనినాదమృదు భాషల దీవన లొప్పనిచ్చు చున్' అని అలంకార సహితంగానే శబ్ద చిత్రాన్ని కూడా రూపొందింవచేశారు. మహారాజు విజయయాత్రకు బయలుదేరుతున్నప్పుడుకానీ లేదా విజయుడై మళ్ళీ తన పురప్రవేశం చేస్తున్నప్పుడు కానీ నగరంలోని ముత్తయిదువులు, ఆయనపై అక్షతలు చల్లుతూ పాటలు పాడుతూ వీడ్కోలు చెప్పడం, స్వాగతం వల్కడం అనేది కవి సమయం. అక్కడి సందర్భంలో దుష్యంత మహారాజుకు ముందు ముందు ఒక గొప్ప శుభం కలగనున్నది. శకుంతలా దుష్యంతులకు కలిగే భరతుడు తన పేరు మీద ఒక వంశాన్నే నెలకొల్పడం జరుగుతుంది. కాబట్టి ఆయనకు కలగబోయే శుభ వరంవరకు సూచకంగా ఆ తపోవనంలోని లతాలలనలు పువ్వులనే అక్షతలను ఆయనపై చల్లారనీ, ఆ వూల చుట్టూ మూగే తుమ్మెదల ఝుంకారాలు పాటలలాగా వున్నాయనీ, దీవెనలలాగా వున్నాయనీ కవి ఇక్కడ శబ్దచిత్రాన్ని రూపొందించారు. అయితే ఇది కేవలం శబ్దచిత్రంగాదు. భావ చిత్రం.

ఇక శబ్ద చిత్రానికి స్పష్టమైన ఉదాహరణగా అల్లసాని పెద్దనగారి మనుచరిత్రలోని హిమాలయ ప్రాంతవర్ణనను చూవవచ్చు. ప్రవరుడు హిమాద్రి చేరగానే దర్శించిన దృశ్యం ఇట్లా వున్నదట.

అటజనికాంచె భూమిసురు డంబరచుంబి శిరస్సరీఝ్ఝరీ
వటలము హుర్ముహుర్లుట దభంగతరంగ మృదంగ నిస్వన
స్ఫుట నటనానుకూల పరిఫుల్ల కలాపికలా పజాలమున్
గటకచరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్

అక్కడ ఎత్తైన కొండ కొమ్ముల నుంచి వేగంగా సెలయేళ్లు ప్రవహించి కింద మడుగులు కడుతున్నాయి. ఆ మడుగుల ప్రవాహాలలో అలలేర్పడుతున్నాయి. ఆ అలలు ఒకదానితో ఒకటి ఒరుసుకుంటూ ప్రవహించే శబ్దం లయబద్ధంగా మృదంగ శబ్దంలాగా వుంది. ఈ వాద్య శబ్దానికనుగుణంగా బాగా పురి విప్పుకొని అక్కడ నెమళ్ళు నాట్యం చేస్తున్నాయి. ఇది ఒక దృశ్యం. ఇంకొక దృశ్యం ఏమంటే అక్కడి కొండచరియలపై వున్న మద్ది చెట్లను అడయేనుగులు తమ తొండాలతో ఊపివేస్తున్నాయి. ఈ వద్య వర్ణనలో పెద్దనగారు చిత్రించదలచుకున్న దృశ్యానికి అనుగుణమైన శబ్దాలు కూర్చారు. ఈ వద్య వర్ణన అంతా కొన్ని శబ్ద చిత్రాలతో కూడిన సాముదాయికమైన భావచిత్రం. అట్లానే అలకానది ఒడ్డున వున్న కదంబ వృక్షాలు మొగ్గతొడిగి పుష్పించటమూ, వాటి సువాసనలకు ఆకర్షితమై తుమ్మెదలు వచ్చి వాలి ఝుంకారం చేయడమూ గొప్ప శబ్దచిత్రంగా రూపొందింవజేశారు పెద్దనగారు.

"ఉల్లలదలకాజలకణ, వల్లవిత కదంబకుసుమ వరిమళలహరీ,
హల్లోహలమదబంభర మల్లధ్వనులెనగె వినరెమరుదంకురముల్."

వూల మొగ్గలు నీటితో సేచనం చెందడం వల్ల త్వరగా వికసించడం ప్రకృతి ధర్మం. ఇక్కడ గలగల పారుతున్న అలకానది నీటి బిందువులు అక్కడ ఒడ్డులలో వున్న కడిమి చెట్ల మొగ్గలపై ఎగిరి వడుతున్నందవల్ల అవి వెంటనే విచ్చుకొని సువాసనలు వెదజల్లుతున్నాయి. ఆ సువాసనలకు ఆకర్షితమై తుమ్మెదలు రొదచేస్తూ వాటిపై వాలుతున్నాయి. ఇది ఒక శబ్ద చిత్రం. దీనితోపాటే అట్లా అలకానది జలకణాల తుంవరులు ఆ ప్రాంతవు వాతావరణంలో పైకి చిమ్ముతుండడం వల్ల గాలిలో ఒక చల్లదనం కూడా వ్యాపిస్తున్నది. అటువంటి సువాసనాభరితమైన చల్లటి పిల్లగాలులు అక్కడ అలముకొంటున్నాయి అని ఈ వద్యంలోని భావం. అందువల్ల ఈ వద్యంలో శబ్దచిత్రమూ భావచిత్రమూ కూడా సహవాసిస్తున్నాయి. అట్లానే ప్రవరుడికి అక్కడ సమీవంలోనే ఎవరో ఒక వనిత వున్నది అనే భావం కలిగించే వద్యం కూడా గొప్ప భావచిత్రణకు ఉదాహరణగా చూవవచ్చు. "మృగమదవిభవ, ద్విగుణితఘనసార సాంద్ర వీటీగంధ, స్థగితేతర వరిమళమై, మగువ పొలుపు దెలుపునొక్క మారుతమొలసెన్." కస్తూరి పాలుకు రెండింతలు చేర్చిన వచ్చకర్పూరంతో కూడిన తాంబూల చర్వణం వాసనతో కూడిన వాయుస్పర్శ ప్రవరుడికి సోకిందని ఈ వద్యం వర్ణిస్తున్నది. తాంబూలం వాసనను బట్టి అక్కడ దగ్గరలోనే ఎవరో ఆడవారున్నారని ప్రవరుడు గ్రహించగలగాడంటే ఆయన ధర్మబద్ధమైన భోగానికి విముఖుడు కాడన్న విషయం పాఠకుడి మనసుకి అహ్లాదం కలిగిస్తుంది.

ఇక కేవలం శబ్ద చిత్రానికి ఉదాహరణలుగా శ్రీశ్రీ మహాప్రస్థానంలోని గీతాలను కొన్నిటిని చూవవచ్చు. 'జగన్నాథ జగన్నాథ జగన్నాథ రథచక్రాలొస్తున్నాయొస్తున్నాయ్ వదండి ముందుకు వదండి తోసుకపోదాం పోదాం పైపైకి' 'హరోం హరోం హర, హరోంహరోం' అంటూ కదలండి మొదలైన పాదాలను శబ్దచిత్రాలుగా పేర్కొనవచ్చు. ఇక భిక్షువర్షీయసి అనే గీతంలో ముసలి బిచ్చగత్తెను వర్ణిస్తూ 'ముగ్గుబుట్టవంటి తలా ముడుతలు బారిన దేహం, కాంతిలేని గాజుకళ్ళు తనకన్నా శవం నయం' అనేది భావచిత్రం. ఇట్లానే "రాంబందుల రెక్కల చప్పుడు, పొగగొట్టపు భూంకార ధ్వని, అరణ్యమున హరీంద్ర గర్జన, వయోధరప్రచండ ఘోషం, ఖడ్గమృగోదగ్రవిరావం, ఝుంఝూనిలషడ్జధ్వానం, కావాలోయ్ నవకవనానికి" అనటం, కొన్ని శబ్ద చిత్రాల వరంవరను ఆవిష్కరిస్తున్నది.

ఆధునిక కవి ప్రయోగించే శబ్ద చిత్రాలను, భావ చిత్రాలను అర్థం చేసుకోవడానికి కొంత ప్రయత్నం అవసరమంటారు నవ్యసాహిత్యాన్ని వ్యాఖ్యానిస్తూ శ్రీ వంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు. కృష్ణశాస్త్రిగారు 'అన్వేషణము' అనే ఖండికలో ఒక గోపిక అనుభూతిని ఈ విధంగా వర్ణించారు.

"చూచితివాలేదా చిన్ని కృష్ణుని సొబంగు

చెప్పుదిన్న కుక్క చెరుకు తీపెరుగునా - వేమన

పెదవి చివురు నంజలనరవిచ్చునవ్వు
వెన్నెల, చలించు తుమ్మెద బెళుకు చూవు
లోలవవనచాలిత కుటిలాలకమ్ము."

అధునిక కవి కొత్త కవితా సామాగ్రిని నంతరించుకునేవ్పుడు అనేకమైన శబ్ద చిత్రాలకూ భావ చిత్రాలకూ అస్కారం కలుగుతుంది. శ్రీకృష్ణుని పెదవులు చివురుటాకులా సుకుమారంగా ఎర్రగా వుంటాయి అని చెప్పటానికి 'పెదవి చివురు నంజలు' అని వర్ణించాడు కవి. అయన చిరునవ్వును వెన్నెలతో పోల్చాడు. అయన చూవుల అందాన్ని తుమ్మెద బెళుకుతో పోల్చాడు. అయన ముంగురులు చిరుగాలికి కదులుతున్నాయి అని చక్కని శబ్ద చిత్రాన్ని కూర్చాడు.

నమస్త ఋతుశోభను గూర్చి శ్రీ విశ్వనాథ నత్యనారాయణ ఒక ఖండకావ్యం రచించారు. ఆ కావ్యం పేరు 'ఋతు నంహారము' వర్ష ఋతువులో అకాశాన్ని కమ్ముకున్న మేఘాల్ని ఆయన ఇలా వర్ణించారు.

"అంతః ప్రగర్జన్మహాంభోధరమ్ములు
అశనిపాతోగ్రఘోరాంబుదములు
మత్తసామజవదుద్వృత్తజీమూతముల్
నీలనమ్రస్నిగ్ధనీరదములు."

ప్రతి పాదమూ ఒక్కొక్క నమాసంగా సాగింది ఈ రచన. అకాశం నిండా వెలితి లేకుండా మేఘాలు అచ్ఛాదించాయి అని వర్ణించడానికి అనువైన గొప్ప శబ్ద చిత్రం ఇది.

శరదృతువులో అకాంశంలో కొంగలు బారులు గట్టి ఎగిరే దృశ్యాన్ని విశ్వనాథ వారు ఇలా వర్ణిస్తారు; అకాశం అనే పాముల వాళ్ళ పిల్లమెడలో నత్తగుల్లల హారంలా వున్నాయట ఆ కొంగలబారు. అట్లానే హేమంతరుతువులో బాగా విచ్చిన మంచి గుమ్మడి వువ్వులోని మంచు బిందువు తట్టలో నుతారంగా కూచున్న పెళ్ళి కూతురిలా వుందని వర్ణిస్తారు విశ్వనాథ.

ఇక శబ్ద చిత్ర నంరచనలో జాషువ చాలా నమర్థులు. ఉషస్సౌందర్యాన్ని ఆయన తన కావ్యాలన్నిటా ఎంతో చక్కగా వర్ణించారు. లోకంలోని వాడుకలను నమ్మకాలను కవితా వస్తువుగా చేసుకోవడంలోనే కవిత్వానికి ఒక సోయగం చేకూరుతుంది. ప్రాణరక్షణార్థం తొండవరినరాలను బట్టి తన మేనిరంగు మార్చుకుంటుందని ప్రకృతి వరిశీలకుల అనుభవం! అందువల్లనే "తొండముదిరితే ఊనరవెల్లి" అనే సామెత కూడా వుట్టింది తెలుగులో. ఉదయకాలవు నన్నివేశాన్ని వర్ణిస్తూ రంగులు మారటాన్ని ఈ విధంగా శబ్ద చిత్రం ద్వారా సాధించారు కవి.

"పొడువు గుబ్బలి తొలుదొల్త బూదివంటి
ధవళవర్ణంబుదాల్చి యంతట బసిండి
నిగ్గు మెదిపిన చెంగల్వ మొగ్గదొడిగె
వేగుజామున నూనరవెల్లివోలె."

తూరువుకొండ మొదట బూడిద రంగు తాల్చింది. తెలతెలవారుతుండగా నూర్యోదయానికి ముందు తెలిరేకల ఆకాశం బూడిద వర్ణంతోనే వుంటుంది. బాలభానుడు పైకి క్రమక్రమంగా పొడునూవుతూ వుండగా వసువు వర్ణంతో కూడిన ఎరువుతనం వ్యాపిస్తుంది. అరుణోదయం కావిరంగుతో వుంటుంది. దాన్ని చెంగల్వ మొగ్గ కాంతితో పోల్చడం గొప్ప భావచిత్రం. సాముదాయికమైన ఈ వూర్తి నన్నివేశాన్ని ఊనరవెల్లి తన రంగులు మార్చుకోవటంతో పోలుస్తున్నాడు కవి.

ఈ విధంగానే ఉషోదయాన్ని ఫిరదౌసికావ్యంలోనే గొప్ప భావచిత్రంగానూ శబ్ద చిత్రంగానూ నిర్వహించారు కవి.

"కుంకుమ వంకముం బులుముకొన్నవి తూరువు కొండనెత్తముల్
వంకజబాంధవుండరుణపాదములన్నిగిడించె, మింటనే
ణాంకుడు చిన్నవోయి చరమాచలసానుతటంబు లెక్కిమై
జింకయుదాను గడ్డిగరచెన్, బెనుచీకటులార్చెగాకులై."

తెలతెలవారుతుండగా కాకులు అరుస్తూ ఆహార నంపాదనం కోనం గుంవులుగా వెళ్ళటం లోకంలో రోజూ కనబడుతున్నదే. అయితే చీకట్లనే కాకులతో పోలుస్తూ కాకుల అరువులనే ఓడిపోయిన చీకట్ల దైన్యంతో పోల్చడం వల్ల శబ్ద చిత్రమూ, భావ చిత్రమూ కూడా ఒకే నమయంలో సాధ్యమైనాయి. చంద్రుడి వాహనం జింక అని కవి నమయం. తెల్లవారుతుంటే చంద్రుడు వెలవెలబారటం కూడా అందరికీ తెలిసిందే. వడమటికొండపై తన జింకతోపాటు తానుకూడా గడ్డికరచాడని వర్ణించటంలో కళావిహీనమైన చంద్రుడి అవస్థను చక్కటి భావచిత్రంతో సాధిస్తున్నాడు కవి.

అట్లానే ఫిరదౌసి అవస్థను వివరించే ఈ వద్యం గొప్ప భావచిత్రానికి ఉదాహరణ.

"కృతి యొకబెబ్బులింబలెశరీర వటుత్వము నాహరింపశో
షితమగునస్థివంజరము జీవలవంబుననూగులాడగా
బ్రతికియు జచ్చియున్న ముదివగ్గు మహమ్మదుగారి ఖడ్గదే
వతకురు చించునా వరిభావవ్యథ యింతటనంతరించునా"
"ముత్యములకిక్కయైన నముద్రముునను
బెక్కుమారులు మున్కలు వేసినాడ
భాగ్యహీనుడ ముత్యంబు వడయనైతి
వనధిననుమ్రింగ నోరు విచ్చినది తుదకు."

ఈ నన్నివేశంలోని బెబ్బులి, వనధి, ఖడ్గదేవత, అస్థివంజరం, ఖడ్గదేవత మొదలైనవి శబ్దచిత్రాలు. 'బ్రతికియు చచ్చియున్న ముదివగ్గు, వనధినను మ్రింగనోరు విచ్చినది తుదకు' అనేవి భావ చిత్రాలు.

ఇట్లానే నెల బాలుడు అనే ఖండికలో గొప్ప భావచిత్రం ద్వారా చంద్రోదయాన్ని ఇట్లా వర్ణించారు.

'గగన కల్యాణిగండభాగముననిద్ధ
కాలవురుమని గురునఖక్షతముబోలి
మంచునవ్వులనదెచందమామ బుడుత
జననమైనాడు వశ్చిమశైలశిఖరి.'

ఇందులో విడిగా రెండు భావచిత్రాలున్నాయి. ఒకటి శృంగార నంబంధి. రెండోది వాత్సల్యనన్నివేశం. అకాశాన్ని నుందరవధువుతో పోల్చడం కాలవురుమణ్ణి ఆమె భర్తగా నంభావించడం వారి శృంగారకేళి మొదటి భావచిత్రం. అయితే ఈ చిత్రం రెండో భావచిత్రానికి వరివూరకంగా వుంది. అకాశంలో చంద్రరేఖ ఎట్లా వున్నది అంటే గగనకల్యాణి చెక్కిలి మీద ప్రేమతో విభుడు చేసిన గోటి గుర్తులాగా వుంది. ఈ గోటి గుర్తే చంద్రరేఖ. మళ్ళీ ఆ చంద్రుణ్ణి అప్పుడే పుట్టిన శిశువుతో పోల్చారు కవి. ఈ విధంగా ఇది నంకీర్ణ భావ చిత్రం.

కొడాలి ఆంజనేయులుగారి 'పెళ్ళికూతురు' ఖండికలో ఇటువంటి మంచి శబ్ద చిత్రాలు, భావచిత్రాలు ఎన్నో వున్నాయి. పెళ్ళికూతురి సిగ్గు హొయలతో కూడిన విరునవ్వును ఇట్లా వర్ణించారు కవి.

"వగడవు మోవికెంవులకు బైవయిదాగుడుమూతలాడులే
నగవు గులాబి వూనరమునన్ విరి మల్లెలు దాపినట్లుందో

భావం భాషను చెడగొట్ట గలిగితే, భాషకూడా భావాన్ని చెడగొట్టగలుగుతుంది - జార్జి అర్వెల్

వగ బతి యుత్తరీయమధుపర్కము కేలగ్రహించి వెంటజం
టగజను నమ్రభావముల నారతమున్ నిను బాయకుండుతన్"

గులాబిదండలో మధ్య మధ్య విరిమల్లెలు కూర్చి కడితే ఎటువంటి భావచిత్రం దృశ్యమానమవుతుందో పగడపు కాంతులతో సొగసుగా వున్న పెళ్ళికూతురి పెదవులపై మాటి మాటికీ దోబూచులాడే చిరునవ్వు అట్లా వున్నదని కవి చక్కని శబ్దచిత్రాలు కూరుస్తున్నాడు.

'వేనంగి నందెల విరిమల్లెపూలు
వరచిన ముత్యాల పాలకిలోన
నూరేగునాటినీ యుత్సాహదివ్య
మధురదృశ్యములు మరతుమే మేము
చుక్కల రథములో నెక్కివేంచేయు
ఒక చందమామ మాకున్నంతవరకు."

చుక్కల రథంలో ఎక్కి కొలువుకు బయలుదేరే చందమామతో పూల వల్లకిలోని పెళ్ళికూతురిని పోల్చడం ఒక చక్కని భావచిత్రం.

ఇట్లానే దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి ఖండిక 'వల్లకీ' కూడ గొప్ప శబ్దచిత్రసంయుతంగా సాగింది.

"కొనరునడలతూగాడు చుకూరుచుంటి
పూలవల్లకిలో పూలమాలనేను
"ఓ" యనగ,"నొహో" యనబోయవాండ్రు
దారి బడి నిల్చి చూచె, నూరూరునాడు" అన్న అనుభూతికి లోనవుతుంది ప్రాణసఖుడు తన కోసం పంపిన వల్లకీలో కూచుని అతణ్ణి చేరబోతున్న నవవధువు.

"ప్రణయ వల్లకి వల్లకీ! ప్రనవభరవ
నంతవల్లిక వల్లకి! శక్రచావ
వక్రరేఖ వల్లకీ! మధు స్వప్న శాఖ
వల్లకీ!" అని వల్లకిని వర్ణించడంలో వల్లకి రూపు స్పష్టంగా మనసులో హత్తుకుంటుంది. శబ్దచిత్రం ద్వారా ఆ వల్లకి రూపును కళ్ళముందు నిలిపినట్లైంది

ఇట్లానే బాపిరాజు ఖండిక 'గంగిరెద్దు'లో చక్కని శబ్ద చిత్రాలు సాక్షాత్కరిస్తాయి.

"ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ
పాదం వంచీ భక్తిని పెట్టూ
వట్టు శాలువలు కప్పెదరంటా
కానులు మువ్వలు కట్టెదరంటా
డూడూడూడూ యెంకన్నా
మోనము చేనును మునసబుగారు
కక్షలు కట్టును కరణంగారు
కలిమికలిగినా కావులు వీరు
డూడూడూడూ యెంకన్నా.

ఈ ఖండికలో ఇలాంటి పాదాలు అనువల్లవితో గాకుండా ఇరవైనాలుగు పాదాలున్నాయి. మొదటి గీతంలో నాలుగు పాదాలు. ఆ తర్వాత మూడు పాదాలలో మూడే వంక్తులతో గీతం నడుస్తుంది. గంగిరెద్దులాడించే వ్యక్తి తన'డుబుక్కు' వాద్యంతో గంగిరెద్దును నంబోధిస్తున్నట్లే ఈ గీతంలో ధ్వనిస్తున్నది. ఇది చక్కటి శబ్దచిత్రం. మొదటి గీతంలో నాలుగు పాదాలుండటం, ఆ తర్వాత గంగెరెద్దును ప్రేమగా నంబోధించటంతోనే ఆ గంగిరెద్దు ఒక పాదాన్ని వంచి గృహస్థుకుదండం పెట్టటం సూచకంగా తర్వాత మూడు గీతాలలోనూ మూడు పాదాలలోనూ ఈ గీతం సాగుతుంది. అయితే మళ్లీ ఏదో గీతంలో నాలుగు పాదాలతో గతి సాగుతుంది. అంటే ఏమన్నమాట మూడు గీతాలైన తర్వాత గంగిరెద్దు మళ్ళీ తన కాలును మామూలుగా కూడదీసుకొంది. ఇది నాలుగో గీతంలో కనవడుతుంది. అయితే మళ్లీ ఇంకోసారి చివరిసారిగా కాలువంచి యజమానికి నమస్కరించే దృశ్యాన్ని బాపిరాజు ఐదో గీతం తర్వాత ఆరోగీతంలో రూపుకట్టించడం చూడవచ్చు. చివరిగీతంలో అంటే ఆరో గీతంలో తన గంగిరెద్దు తాను నేర్పిన విద్యను చక్కగా ప్రదర్శించినందుకు మురిసిపోతూ గంగిరెద్దులవాడు తన బిడ్డను పొగడుకుంటున్నట్లు, లాలించినట్లు శబ్దచిత్రాల ద్వారా వరమసుందరంగా రూపుకట్టించారు బాపిరాజు.

చివరిగీతం ఇది
'యేడు కొండలా యీశ్వరుడండీ
యెండి కొండలా యెంకన్నండీ
భమిడి కొమ్ములా బసవయ్యండీ
డూడూడూడూ యెంకన్నా!

తన డుబుడుక్కు వాద్యం మోగిస్తూ తన గంగిరెద్దును ఇట్లా లాలిస్తున్నట్లు ఇక్కడి శబ్దవాద్య చిత్రాల ద్వారా సమర్థంగా నిర్వహించారు కవి. ఆ గంగిరెద్దుల వ్యక్తి అమాయకత్వం, తడబాటు, అహ్లాదం, అకామందు తనను చక్కగ్గా సమ్మానించబోతున్నాడన్న ఆశ ఈ చివరి గీతంలో శబ్ద చిత్రాల ద్వారా స్లాధిస్తున్నారు కవి. ఏడుకొండల మీద యీశ్వరుడనటం, యెండికొండమీద యెంకన్న అనటం ఆ వ్యక్తి తడబాటుతో కూడిన ప్రతీక్షకు తార్కాణం. నిజానికి యెండికొండ మీద వుండేవాడు యీశ్వరుడు. యేడుకొండల మీద వుండేవాడు యెంకన్న. దీనిని తారుమారు చేశాడు గంగిరెద్దులవాడు. ఇక చివరిపాదంలో తన గంగిరెద్దు బంగారు కొమ్ముల బసవయ్య అని మురిసిపోతున్నాడు. ఈ కవితా ఖండికలో కామందు ఇంటి ముందు గంగిరెద్దు నాడిస్తున్న వ్యక్తి గ్రామంలోని ప్రముఖ వ్యక్తులను ఉల్లాసంతో ఆక్షేపించటం కనవడుతుంది. అంటే గ్రామంలోని ఆ ప్రముఖ వ్యక్తుల కన్నా నీవు ఉదారుడివి, మంచివాడివి అని గృహస్థును ప్రశంసించడం కనవడుతుంది.

ఈ ఖండిక మొత్తం గొప్ప శబ్ద చిత్రానికి ఉదాహరణ.

ఇట్లాగే "వగళ్ళన్నీ వగిలిపోయీ
నిశీథాలూ విశీర్ణిల్లీ
మహాప్రళయం జగంనిండా
ప్రగల్భిస్తుంది" అని శ్రీశ్రీ 'జయభేరి' అనే ఖండికలో ప్రళయాన్ని వర్ణించడం మంచి శబ్ద చిత్రమే.

ఇందులోనే శ్రీశ్రీ
"నేను సైతం
ప్రవంచాబ్జవు
తెల్లరేకై వల్లవిస్తాను!
నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను!
నేను సైతం
భువన భవనవు

(మిగతా 45వ పేజీలో)

కార్లూ, అస్తులు, పరిచారకులు లేనంత మాత్రాన మీరు పేదవారు కానేకారు - స్వామి వివేకానంద

యుగయుగాల సంస్కృతికి దర్పణం మనశిల్పకళా వైభవం

సాధారణంగా ప్రతిజాతి ఒక ప్రత్యేకమైన మేధస్సును సంతరించుకుంటుంది. జాతియొక్క కోమలమైన భావ సౌందర్యం, సూక్ష్మమైన విజ్ఞాన సంపత్తి నిత్య జీవితంలో ప్రతిబింబిస్తాయి. జాతియొక్క సంస్కారం- ఆచారాల్లోనూ, నడవడికలోనూ, భాష- సాహిత్యం, వివిధ కళాత్మక రచనల్లోనూ వ్యక్తమౌతూ వుంటుంది. జాతికి సంస్కృతి తరతరాలుగా, పరంపరగా వచ్చే వారసత్వం వంటింది.

ఆంధ్రులకు సుదీర్ఘమైన చరిత్ర వుంది. క్రీ.పూ. 1500 నాటి ఐతరేయ - బ్రాహ్మణంలో శబరులు- పుళిందులు, విశ్వామిత్ర- సంతతిగా పేర్కొనబడ్డారు. అశోకుని సువిశాల సామ్రాజ్యంలో ఆంధ్రభృత్యులుగా నివసించే ఒక భాగం మన ఆంధ్రులది. మౌర్య సామ్రాజ్య పతనం తరువాత ఆంధ్రప్రాంతంలో శాతవాహనులు సుమారు 400 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా ఏకచ్ఛత్రాధిపత్యం- వహించి క్రీ.పూ. 220 నుంచి, క్రీస్తుశకం మూడవ శతాబ్దివరకు పరిపాలించారు. అప్పటికే ఆంధ్రులు సామాజిక- సాంస్కృతిక చైతన్యంతో ఒక విశిష్ట సంస్కృతీ- సాంప్రదాయాలను ఏర్పచుకున్నారు.

శాతవాహన సామ్రాజ్య పతనం తరువాత ఆంధ్ర ప్రాంతాన్ని వరుసగా ఇక్ష్వాకులు, పల్లవులు- బృహత్పలాయనులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు- కళింగగాంగులు- పశ్చిమ చాళుక్యులు - తూర్పు చాళుక్యులు కాకతీయులు- విజయనగరరాజులు పరిపాలించారు. ఈ రాజవంశాల ప్రాపకంతో రూపొంది అభివృద్ధి చెందిన కళాసంపద అపారమైనది. ఈ కళాసంపదలో శిల్పకళకున్న స్థానం గణనీయమైనది. వివిధ కాలాల్లో, వేర్వేరు భావాలతో వివిధ శైలుల్లో శిల్పకళ పరివర్తనం చెందుతూ వచ్చింది.

నాగార్జునకొండవద్ద బుద్ధప్రతిమ

క్రీ.పూ. 2వ శతాబ్ది నుండి క్రీ.శ. 2వ శతాబ్దివరకూ వర్ధిల్లిన కళాసంపద అంతా శాతవాహనుల పేరు మీదుగా గుర్తించడం జరుగుతోంది. తెలుగుల తొలి వెలుగులు వెలార్చినది బౌద్ధమతమే. బౌద్ధ శాసనాలన్నీ దక్షిణ బ్రహ్మి-లిపిలో వ్రాసినవే. ఈ లిపి నుంచే నేటి మన తెలుగు వికాసం పొందింది. ఈ

పి. జోగినాయుడు

కాలంలో రూపొందించిన శిల్పాల్లో బుద్ధుడు- అతని బోధనలు- జాతక కథలు- ఇతి వృత్తాలుగా వున్నాయి. బౌద్ధ శిల్పాలలో ఆత్మ సౌందర్యం, ఆధ్యాత్మిక భావాలను శిల్పులు అతి సున్నితంగా, మనోహరంగా మలిచారు. బుద్ధుని జీవిత ప్రాధాన్యంగల ముఖ్య స్థలాల్లో స్థూపాలను నిర్మించారు. ఆంధ్రదేశంలో బౌద్ధం అత్యధిక ప్రాచుర్యం పొందినట్లు మనకు పురావస్తు ఆధారాలున్నాయి. శాలిహుండం- రామతీర్థం బావికొండ- తోట్లకొండ, శంఖారం- బుద్ధన కొండలు- భట్టిప్రోలు- చేజర్ల - అమరావతి- నాగార్జునకొండ- జగ్గయ్యపేట- అదుర్రు- పెదవేగి- చినవేగి - ఘంటశాల- నెలకొండపల్లి- మోర్త- కొడవలి- పాండవుల మెట్టమొదలైన ప్రదేశాల్లో బౌద్ధస్థూపాలు. సంఘూరామాలు, విహారములు - చైత్యాలయాలు బయల్పడిన సంగతి మనందరకూ తెలును. బుద్ధుని 'ధర్మచక్ర ప్రవర్తనం' భారత సరిహద్దులు దాటి బర్మా- సింహళం- టిబెట్- నేపాల్- సిక్కిం- భూటాన్- ఇండోచైనా- ఇండోనేషియా - చైనా- కొరియా- జపాన్‌లలో ఖండాంతర ఖ్యాతి నార్జించింది.

బౌద్ధశిల్పం ప్రధానంగా నిరాడంబరంగా, అలంకార రహితంగా వుంటుంది. తెల్లని పాలరాయిని మాత్రమే శిల్పాకృతులకు వినియోగించారు. ఇవి సౌందర్య విలసితంగానూ, భావస్ఫోరకంగానూ, రూపొందించబడినవి. శిల్పాల్లో బుద్ధుని జాతక కథలను 'అతని ధర్మ చక్రప్రవర్తన' బోధలను యితివృత్తాలుగా మలచారు. కనుకనే బౌద్ధశిల్పంగా ఒక ప్రత్యేకతను సంతరించుకుంది.

క్రీస్తుపూర్వం 2వ శతాబ్ది నుండి క్రీ.శ. 2వ శతాబ్ది వరకూ మహోజ్వలంగా వికసించిన బౌద్ధశిల్పం తర్వాత క్రీ.శ. 11వ శతాబ్దం నాటి కాకతీయుల శిల్పం వరకూ గల దాదాపు తొమ్మిది శతాబ్దాలకాలంలో తెలుగునాట వివిధ రీతుల శిల్పాలు అనేకం చెక్కబడ్డాయి. అయితే మధ్యయుగంలో విష్ణుకుండినులు, పల్లవులు, చాళుక్యుల పాలనలో రాజకీయ సుస్థిరత లోపించింది. ఆ కారణంగా అవి ప్రత్యేక స్థాయిని అందుకోలేదు. బౌద్ధ, కాకతీయ శైలి శిల్పాలను ఈ మధ్యకాలం లేదా సంధియుగపు కళగా చెప్పవచ్చును. ఉదాహరణకు 4వ శతాబ్దంలో విష్ణుకుండినులు విజయవాడ మొగల్‌రాజ పురం, ఉండవల్లి ప్రాంతాల్లో రాతిగుహాలను నిర్మించారు. వీరి తర్వాత తూర్పు చాళుక్యులు అనేక దేవాలయాలను నిర్మించారు. నేడు పంచారామాలుగా ప్రసిద్ధిపొందిన ద్రాక్షారామం, క్షీరారామం, భీమారామం, అమరారామం సోమారామం ఒకప్పుడు బౌద్ధారామాలనే సత్యం మనకు తెలును. ఇవి కాకుండా వీరు నిర్మించిన బిక్కవోలు, పలివెల, ర్యాలివంటి దేవాలయాలు ద్రావిడ సాంప్రదాయ రీతిలో నిర్మించారు. ప్రముఖంగా వీరికాలంలో వెలసిన హిందూకళలో, పురాణాలు, ఇతిహాసాల్లోని దేవుళ్లూ, వారిగాధలు, లీలలూ శిల్పాలుగా మలచారు. భౌతిక సౌంద ర్యంతోపాటు, ఆత్మసౌందర్యం మిళితమై వుంటుంది. దుర్గాదేవికి పదిచేతులు, శివునికి మూడు నేత్రాలు, బ్రహ్మకు నాలుగు ముఖాలు చిత్రించారు. వీటిని శిల్పి ఒక ధ్యాన నిమగ్నతో

పరగరాతి గుండు పగులగొట్టవచ్చు / కొండలన్ని పిండిగొట్టవచ్చు →

తదేకదీక్షతో మలిచాడు. ఈ ధ్యానం నమాధికి త్రోవ చూపుతుంది. ధ్యానాన్ని సాధించుటకు ఒక "మూర్తి" అవసరం. ఆ విషయమే ఆధారం చేసుకొని మధ్యయుగంలోని శిల్పం రూపుదిద్దుకుంది. దాని ప్రకారం శిల్పి దైవమూర్తులన్నింటినీ మానవ రూపాలుగానే మలిచాడు.

అందానికి ప్రమాణం ప్రకృతి, అత్మ సౌందర్యం. అత్యంత మనోహరమైన సౌందర్యాన్ని మనం మనస్సుతో రూపొందింవవచ్చును. మనిషి- ప్రకృతిలో నగభాగమే. అందువలన శిల్పి ప్రకృతిలో వున్న చెట్లను, జంతువులను, నదులను, వర్వతాలను దేవతామూర్తులకు నంకేతాలుగా ఆపాదించాడు. ఈ విధమైన భావంతోనే మధ్యకాలం నాటి శిల్పాలు మనకు గోచరిస్తాయి. అలంపురం రూపాల నంగమేశ్వరం, మహబూబ్‌నగర్ జిల్లాలోని మల్లేశ్వర దేవాలయం, కర్నూలు జిల్లాలోని ప్రాతకోట దేవాలయాల్లో వశ్చిమ చాళుక్యుల శైలి మనకు కన్పిస్తుంది. వల్లవులు, బృహత్పలాయనులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు, కళింగ గాంగులు, తూర్పు-వశ్చిమ చాళుక్యులు రూపొందించిన శిల్పాలన్నీ దాక్షిణాత్య సాంప్రదాయాలతో నిర్మించి, హైందవ కళా సాంప్రదాయాలకు ప్రాణం పోశారు. అయితే ఇవి కాకతీయ శిల్పం వలె బౌద్ధ శిల్పం వలె ఒక ప్రత్యేకతను నంతరించుకోలేకపోయ్యాయి.

కాకతీయులశిల్పం ప్రత్యేకత

కాకతీయులు తెలుగుదేశాన్ని 300 నంవత్సరాలపాటు వరిపాలించారు. వరంగల్, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్,


నర్తకి- కాకతీయశైలి

గుంటూరు, కర్నూలు ముఖ్యమైన కేంద్రాలు. జాయవసేనాని వ్రాసిన 'నృత్య రత్నాకరం' అనే నృత్య కళలో ప్రామాణికగ్రంథం ఈ కాలం నాటిదే. ఈ యుగంలో సాహిత్యం వర్ధిల్లింది. నంగీతం నలుదిశలా మారుమ్రోగింది. గుట్టలు గుళ్లగా మారాయి. రాళ్లు రమణీయమైన శిల్పాలుగా జీవం పోనుకొన్నాయి. ఈ కాలంలో నిర్మించిన స్వయంభూ దేవాలయం, రామప్ప దేవాలయం, హనుమకొండ, కొండెవర్తి, నాగూరు, అయినవోలు, నాగులపాడు, పానగల్, పిల్లల మర్రి, మంథని, వడ్డెమాను, బుడావూర్, దుర్గి, రావిపాడు, కారెంపూడి, మోటువల్లి, పెద గంజాం, త్రిపురాంతకం మొదలైన ప్రాంతాల్లో నిర్మించిన దేవాలయాలన్ని కాకతీయుల శైలిలోనే నిర్మించబడ్డాయి. క్రీ.శ. 11-13 శతాబ్దాల మధ్యకాలంలో ఒక ఉద్యమంగా వర్ధిల్లిన 'కాకతీయ శిల్పం' భారతీయ కళా వరిణామ చరిత్రలో ఒక ప్రత్యేక కళాశైలిగా చరిత్ర వుటల్లో లిఖించబడింది. కాకతీయ వాస్తుశిల్పం, నృత్యశిల్పం, అలంకరణ శిల్పం, జానవద శిల్పాలుగా విభజించారు. కాకతీయ శిల్పాలన్నీ కోలముఖాలు కలిగి, వివరీత అలంకార భరితాలుగా వుంటాయి. నహజ సౌందర్యంతో నిండుదనం ఉట్టివడుతుంది. స్త్రీ-వురుష విగ్రహాల అన్నింటికీ ఒకే రకమైన అలంకారాలు- ఆచ్ఛాదనలు ఉవయోగించారు. స్త్రీ- వురుష దేవతా మూర్తులకు ఒకే రకమైన కిరీట లాంఛనాల్ని ఉవయోగించారు. స్వయంభూదేవుడు, రుద్రరేశ్వరుడు, బేతేశ్వరుడు, మహాదేవుడు, మల్లేశ్వరుడూ మొదలైన శివుని నామాంతారాలుతో ఆంధ్రదేశంలో ప్రముఖంగా తెలంగాణా ప్రాంతంలో అవురూవమైన దేవాలయాలను నిర్మించారు.

విజయనగరశిల్పం

కాకతీయ సామ్రాజ్యం అన్తమించిన తరువాత తెలుగుదేశంలో మూడువైవులా మూడు రాజ్యాలు వెలిశాయి. తెలంగాణంలో వద్మనాయకులు, తీరాంధ్రంలో రెడ్డి రాజులు, రాయలసీమలో దానికాపేరు ప్రసాదించిన విజయనగర రాజులు స్వతంత్రంగా రాజ్యాలు స్థాపించారు. అందులో ముఖ్యమైనది విజయ నగర సామ్రాజ్యం. వీరికాలంలో విలసిల్లిన ఉత్కృష్టమైన శిల్పనంవదను, లేపాక్షి-హంపి, తాడివత్రి, చంద్రగిరి, సింహాచలం, తిరువతి

లేపాక్షి నాగేంద్రుడు

వంటి ప్రాంతాల్లో దేవాలయాల్లో మనం చూడవచ్చును. క్రీ.శ. 1509-30 మధ్యకాలంలో శ్రీ కృష్ణదేవరాయలు తెలుగుదేశాన్ని పాలించాడు. దక్షిణాది కళా సాంప్రదాయాలను నమన్వయవరచి ఒక ప్రత్యేకమైన శైలీ శిల్పాలను రూపొందించారు శిల్పులు.

ఎల్లోరాను మరపించే గంభీరత, ఓరుగల్లు శిల్పాన్ని మరపించే లాలిత్యం, కళాచమత్కృతి, విజయనగర శిల్పంలో మనకు కన్పిస్తుంది. ఇచటి ఏనుగులశాల, గణేశునిగుడి, వంపావతి గుడి, విఠలాలయం, హజరారాముని గుడిలో ప్రత్యక్షమయ్యే శిల్పనంవదను ఎంత వర్ణించినా తీరదు.

ఆంధ్రదేశంలో ముఖ్యమైన పురాతన దేవాలయాలు

శ్రీశైలం, అహోబిలం, అలంపురం, లేపాక్షి, తాడివత్రి, మహానంది, తిరువతి, కాళహస్తి, లేజర్ల, అమరావతి, మంగళగిరి, ద్రాక్షారామం, అరనవిల్లి, శ్రీకూర్మం, సింహాచలం, భద్రాచలం, యాదగిరి, వేములవాడ, ధర్మవురం, కాళేశ్వరం, ముఖలింగం మొదలైన దేవాలయాలన్నీ వివిధ కాలాల్లో నిర్మించారు. వివిధ రకాల శిల్పాలను మలిచారు. వివిధ రీతుల్లో నిర్మాణం జరిగింది. ఈ ప్రాచీన నంవదను మనం రికార్డు చేసుకోవలసిన అవనరం వుంది. దానికి ప్రభుత్వం, ప్రజలు నహకరిస్తే ఈ నిక్షేపాలను మనం వురావస్తు మ్యూజియంల్లో భద్రవరచుకోవచ్చును. రానున్న ముందు తరాలువారికి మన సాంస్కృతిక వారనత్వ నంవదను అందించిన వారమౌతాం. ఆ బాధ్యత మనపైవుంది.

కఠినచిత్తు మనసు కరిగింపరాదు - వేమన

తెలుగువారి నాట్యకళా వైదుష్యం

శ్రీవత్స

తెలుగు నేలలో నాట్యకళ ప్రాచీనకాలం నుంచి ఉచ్ఛదశలో వుందనేందుకు భరతముని రచించిన నాట్యశాస్త్రమే ప్రమాణం. క్రీ.శ. మొదటి శతాబ్ది నాటికే ఆంధ్రులు లలిత కళలో చెప్పుకోదగిన పురోగతి సాధించారని ఆ గ్రంథం పేర్కొంటోంది. ఆ నత్సంప్రదాయం ఇంచుమించు 15 శతాబ్దాల పాటు కొనసాగింది.

చరిత్రే సాక్ష్యం

తెలుగు నాట్యకళకు సంబంధించిన ఎన్నో వివరాలను శిల్పాలు, నాట్య గ్రంధాల ద్వారాను, శాసనాల ద్వారానూ తెలుసుకోవచ్చు. క్రీ.శ. మూడవ శతాబ్ది నాటిదిగా విశ్వసించే అభినయ దర్పణం తెలుగులిపిలో లిఖించి వుంది. అందువల్ల రచయిత నందికేశ్వరుడు తెలుగువాడే అనేది స్పష్టం. ఏడవ శతాబ్ది నుంచి పదకొండవ శతాబ్దం వరకు ఆంధ్రదేశాన్ని పరిపాలించిన చాళుక్యరాజులు ఎన్నో దేవాలయాలలో నాట్య మండపాలు నిర్మించినట్లుశాసనాలు సాక్ష్యమిస్తాయి.

బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర రచించిన నాచనసోముడు 12వ శతాబ్దంలో తన సమకాలీన సమాజంలో నాట్యరీతులను వర్ణించాడు. పద మూడవ శతాబ్దంలో ప్రారంభమైన కాకతీయ వైభవం తెలుగునాట నాట్య కళావికాసానికి దోహదం చేసింది. గణపతిదేవ చక్రవర్తికాలంలో జాయపసేనాని నృత్య రత్నావళి అనే గ్రంథంలో పేరిణి మొదలైన నృత్యాల గురించి అవి అభినయించే తీరును వివరంగా పొందుపరిచాడు. కాకతీయ శిల్పకళా చాతుర్యం నిక్షిప్తం చేసుకున్న రామప్పదేవాలయంలో వివిధ భంగిమలలో చెక్కిన నర్తకీమణుల శిల్పాలు కనువిందు చేస్తాయి.

పదునాల్గవ శతాబ్దంలో రెడ్డిరాజులు కూడా ఈ కళను ఆదరించారు. ఆ కాలంవారైన శ్రీనాధుడు, ఎర్రన మొదలైన కవుల రచనలలో నృత్యం గురించి ప్రస్తావన, వర్ణనలు కానవస్తాయి. హరిహరరాయలు, బుక్కరాయలు విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకులు. వీరి సమకాలికుడు నాచన సోముడు నాట్య చూడామణి అనే గ్రంథాన్ని రాశాడు. ఆ తరువాతి కాలంలో తంజావూరు రాజుల ఆస్థానంలో ముఖ్యంగా రఘునాథ నాయకుని ఆస్థానంలో ఎందరో నాట్యకత్తెలు వున్నట్లుగా అప్పటి కావ్యాలు వివరిస్తున్నాయి. పదిహేనవ శతాబ్ది తరువాత కొన్ని శతాబ్దాల కాలం ఆంధ్రదేశంలో నాట్యకళకు కృష్ణపక్షం. తిరిగి సిద్ధేంద్రయోగి భాగవతులకు భామాకలాపం నేర్పి కూచిపూడిశైలికి అంకురార్పణ చేసేవరకు పగటి వేషగాళ్ల, భాగవతుల పుణ్యంవల్లనే నాట్యకళజీవించి వుంది. ఈనడుమకాలంలో చెప్పుకోదగిన పరిణామం స్త్రీలు నృత్యానికి దూరం కావడం దేవాలయాల్లో నృత్యార్చన చేసే దేవదాసి సంప్రదాయం అంతరించిపోవడం.

నృత్యంలో 'లాస్యం, తాండవం' అని రెండు విధాలు. లలితకోమలమైన భావవ్యక్తీకరణకు లాస్యం అనువైనది. భక్తి, శృంగారం, కరుణ రసాలను ఉద్దీపింపచేసే ఈ సాత్వికాభినయ పద్ధతి స్త్రీలకు ఒప్పే నర్తనరీతి. దీనినే నట్టువమేళం అనడం కద్దు. పురుషులు ప్రదర్శించే నర్తనరీతులను తాండవనర్తన, భాగవతుల మేళం, లేదా నాట్యమేళం అనేవారు. తాండవనృత్యం వీర, రౌద్ర, భయానకాది రసపోషణకు అనువైనది. ఆంధ్రులు ఈ రెండు పద్ధతులలోను నిష్ణాతులు, సుప్రసిద్ధులు. పైగా లాస్య తాండవరీతులను లింగ వివక్షలేకుండా స్త్రీ పురుషులు ఎవరైనా అభినయించడం యావత్ భారతదేశంలో తెలుగువారికే చెల్లింది.

శైవ, విష్ణు మతాల ప్రభావం

ఆంధ్రదేశంలో ప్రబలిన వీరశైవం వైష్ణవ మతాల ప్రభావం లలిత కళలపై కూడా పడింది. తాండవ నర్తనకు ఆద్యుడు నటరాజు శివుడు. ఆ నటరాజ సన్నిధిలో తాండవనాట్యం శైవారాధనలో ఒక భాగమైంది. శివాలయాలలో నిర్మించిన నాట్యమండపాలలో, వాటికోసమే రూపొందిన జంత్ర వాయిద్యాల సహకారంతో తాండవం, పేరిణి, భుజంగ, ప్రేంఖణ మొదలైన నృత్యాలు ప్రదర్శించేవారు. శైవ మతాభిమానులైన కాకతీయుల కాలంలో ఇవి బాగా ప్రసిద్ధి చెందాయి. తరువాతి కాలంలో విలసిల్లిన విజయనగర సామ్రాజ్య పాలకులు విష్ణుభక్తులు. మహావిష్ణువును గోపాలునిగా, కృష్ణునిగా ఆరాధించే వైష్ణవ సంప్రదాయంలో భక్తి, ప్రేమ, శృంగారరసాలు పెనవేసుకుపోయిన లాస్యం ప్రాచుర్యంలోకి రావడంలో ఆశ్చర్యం లేదు. ఆనాడు ప్రతి విష్ణాలయంలోను లాస్యనర్తన పూజలో ఒకభాగం. అందుకోసం ప్రత్యేక నాట్యమండపాలు వుండేవి.

దక్షిణాపథాన సంగీత ప్రపంచంలో తెలుగువారి ఒరవడి జగద్విదితం. నృత్యానికి సంగీతం అరవప్రాణం. నృత్యంలో అభినయం ఒక కళకాగా, అందులో సాత్వికాభినయం మరింత విశిష్టమైనది. భక్తిపారవశ్యంలో దైవ సంకీర్తన చేస్తూ అభినయించేందుకు అనువైన పదాలెన్నో తెలుగు భాషలో పుంఖాను పుంఖాలుగా వెలువడ్డాయి. సంగీతం, సాహిత్యం, నృత్యాల మేలుకలయిక తెలుగువారి నృత్యరీతులలో సాత్వికాభినయానికి మరింత వన్నె తెచ్చింది. బంగారానికి తావి అబ్బింది. పద కవిత కాద్యుడైన క్షేత్రయ్యనెరుగని తెలుగువారెవరు? నారాయణ తీర్థులవారి శ్రీ కృష్ణలీలా తరంగిణిలో తరంగాలు కూడా అంత సుప్రసిద్ధమైనవే.

పేరిణి

పేరిణి నృత్యం శైవ సాంప్రదాయానికి చెందినది. తాండవ శైలినాట్యరీతి. అందుకే శివ తాండవం, వీర రస ప్రాధాన్యతగల అంశాలు హెచ్చుగా ప్రదర్శించడం జరుగుతుంది. ఇందులో నృత్తం, నృత్యం

(మిగతా 45వ పేజీలో)

అలసత్వం, అసత్యం, మోసం, బలహీన సంకల్పం, పరనింద, ప్రయత్నరాహిత్యం →

హస్తకళలు

సంజయ్‌ఎగ్గూరి

మనిషిలో నిగూఢంగా వున్న సృజనాత్మకత ఏదో ఒక సమయంలో, ఏదో ఒక రూపంలో బయటపడకుండా వుండదు. ఆ సృజనాత్మకతకి నగిషీ పెట్టి మెరుగులు దిద్దుకున్నవారెందరో అనేక రంగాలలో రాణించడంతో క్రమంగా హస్తకళలు కూడా చిన్న పరిశ్రమలుగా రూపుదిద్దుకున్నాయి. అనాదిగా వస్తున్న కళలెన్నో క్రమంగా అంతరించిపోతున్న ఈ తరుణంలో ఒక్కసారి వాటిని సింహావలోకనం చేసుకుందాం.

చేనేత

మన రాష్ట్రంలో పేరెన్నికగన్న చేనేత కారులు వున్నారు. కాలానుగుణంగా, సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటున్న గద్వాల్, పోచంపల్లి, కొత్తపేట, నారాయణపేట, వెంకటగిరి, పాటూరు, ఉప్పాడ చీరలు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. పొందూరు ఖద్దరు పంచలు, ధోవతులు మాటఅటుంచితే ఇపు ్పడిపు ్పడు ఖద్దరు చీరలు ఇతర దుస్తుల వాడకం ఎక్కువవుతోంది.

కలంకారి

అతి పురాతనమైన హస్తకళ ఇది. హారప్పా నాగరికతా కాలం నుండి ఈ కళ వర్ధిల్లుతున్నట్లు చారిత్రక ఆధారాలు వలన తెలుస్తోంది. ఒకప్పుడు స్థానికంగా లభించే వృక్ష సంబంధమైన రంగులలో కలంకారీ అద్దకం జరిగేది. ఈ వస్త్రాలు పర్షియా, మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేస్తుండేవారు. ప్రస్తుతం రసాయనిక అద్దకపు విధానం వాడుకలోకి రావడంతో, నేటి అవసరాలకు తగినట్లు కర్టెన్లు దుప్పట్లే కాకుండా గృహాలంకరణకు పనికి వచ్చే అనేక రకాల వస్త్రాలు తయారు చేస్తున్నారు. మచిలీపట్నం, కాళహస్తిలలో ఈ వస్త్రాలు ఎక్కువగా తయారవుతున్నాయి. కాళహస్తిలో ఎక్కువగా పౌరాణిక గాథలను చిత్రించిన కలంకారీ పటాలు తయారవుతున్నాయి.

బొమ్మల తయారీ

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాలైన కొయ్య, లక్క, మట్టి, గడ్డిగుజ్జు, తేలికైన లోహములు వంటి ఎన్నో రకాల ముడిపదార్థములతో బొమ్మలు తయారవుతున్నాయి. తిరుపతి ఎర్రచందనం బొమ్మలకు ప్రసిద్ధి. కొండపల్లి, నిర్మల్, ఏటికొప్పాక, నక్కపల్లిలలో దేవుళ్లు, పండ్లు, కూరగాయలు, పక్షులు, జంతువులు, పలు వృత్తులలో వున్న మనుషుల బొమ్మలే కాకుండా పళ్ళెములు, పెట్టెలు, వంట సామాగ్రి నమూనాలు వంటి అనేక రకాల బొమ్మలు తయారవుతున్నాయి.

బిద్రీ

400 సం. పూర్వం బహమనీ రాజ్యపాలనా కాలంలో బిద్రీ కళ ప్రారంభమై తెలుగునాట వేళ్ళూనింది. నలుపు, తెలుపు రంగులలో మెరుస్తూ, ఎంతో రమణీయ డిజైన్లలో పళ్ళెములు, పెట్టెలు, పాన్‌దాన్‌లు, కత్తులు, డాళ్లు, గాజులు లాంటి అలంకరణ వస్తువులు, రాత పరికరాలు, పండ్లు పెట్టుకునే ట్రేలువంటి ఎన్నో రకాల వస్తువులను బిద్రీ కళాకారులు తయారుచేస్తున్నారు.

ఫిలిగ్రీ

వెండి నగిషీ కళను ఫిలిగ్రీ అంటారు. కరీంనగర్ ఈ కళకు పెట్టింది పేరు. ఇక్కడ సన్నని వెండిదారాలతో అతి సున్నితమైన, ఆకర్షణీయమైన వస్తువులు తయారవుతాయి. గంధపు గిన్నెలు, పళ్లెములు, రకరకాల పెట్టెలు, చెవిపోగులూ, గొలుసులూ, ట్రేలు, అగర్‌బత్తి స్టాండులు, పక్షులు, జంతువుల బొమ్మలు వంటి అనేక వస్తువులు కళాకారుల సృజనాత్మకతని చాటిచెబుతున్నాయి.

పెంబర్తి

వరంగల్లు జిల్లాలోని 'పెంబర్తి' గ్రామం లోహపు పనివారలకు ప్రసిద్ధి. గోడకు తగిలించే చిత్రాలు, పూల మొక్కలు పెట్టుకునే కుండీలు, విగ్రహాలు, స్టేషనరీ సామానులు, ఇంకా వివిధ రకాలైన అలంకరణ వస్తువులు పెంబర్తిలో తయారవుతున్నాయి. లోహపు రేకులతో వివిధ అంశాల తయారీ కూడా ఇక్కడ విస్తృతంగా జరుగుతోంది.

బంజారా కుట్టుపనులు

వివిధ ఆకారాలలో వున్న చిన్న చిన్న అద్దం ముక్కలు, పూసలను అందంగా తీర్చిదిద్దడంలో బంజారా మహిళలు ప్రసిద్ధికెక్కారు. వీరు రూపొందించే దుప్పట్లు, దిండు కవర్లు, కుషన్ కవర్లు, టేబుల్ క్లాత్‌లు, వంటివే కాకుండా లంగాలు, జాకెట్లు వంటి దుస్తులకు అత్యంత గిరాకీ వుంది.

నిర్మల్

నిర్మల్ వర్ణచిత్రాలు ప్రపంచంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాయి. వీరు తమ సృజనాత్మకతను విస్తృతపరచి గృహోపకరణాలైన కొయ్య సామగ్రిని కూడా తయారు చేస్తున్నారు. ఇక్కడ లభ్యమయ్యే తేలికపాటి చెక్కతో బొమ్మల తయారీ జరుగుతోంది.

(మిగతా 16వ పేజీలో)

ఈ ఆరూ అజ్ఞానానికి, మూర్ఖత్వానికి నాయకులు - షిర్డీ సాయిబాబా

పండిత పామర జనరంజకం జానపదం

కళలకు కాణాచి, జానవద కళలకు వుట్టినిల్లు ఆంధ్రదేశం. మనరాష్ట్రంలో వున్నన్ని జానవద కళారూపాలు దేశంలోని మరే రాష్ట్రం లోనూ లేవన్నది నమ్మలేనంత నిజం. జనవదాలలో వుట్టి అక్కడి ప్రజల నిత్య జీవన వరిశ్రమతో పెనవేసుకుని ప్రవర్ధమానం చెందాయి జానవదకళలు. జనవదం అంటే జనులు నివసించే పల్లెటూరు. తరతరాలనుండి వారు పాడుకునే పాటలను జానవదగేయాలనీ, వారు ప్రదర్శించే కళారూపాలను జానవద కళారూపాలనీ అంటారు.

కురవంజి

కళారంగంలో ఆంధ్రులు అడుగులు వెయ్యడం నేర్చుకుంది 'కురవంజి' తోనే. కురువలు అనేవారి అడుగు కాబట్టి దీనిని కురవంజి లేదా కొరవంజి అని పిలుస్తూ వచ్చారు. అరణ్యాలలో నివశించే చెంచులు, కోయలు, కురవలు ఎక్కువగా 'కురవంజిని' ప్రదర్శించేవారు. వీరు ఎక్కువగా తిరువతి, శ్రీశైలం, భద్రాచలం, సింహాచలం వంటి వుణ్య క్షేత్రాలలో యాత్రికుల వేడుకార్థం వురాణాలు, వుణ్యక్షేత్రాల మహాత్యాలు ప్రదర్శించేవారు.

యక్షగానం

ఇది అతిప్రాచీన జానవద కళారూవం. జక్కుశబ్దం, యక్షుగామారి జక్కులవారు ప్రదర్శించే ప్రబంధానికి యక్షగానమని పేరు వచ్చింది. ఇవి ఎక్కువగా కాకతీయ సామ్రాజ్యంలోను, విజయనగరరాజుల కాలం లోను, తంజావూరు ఆంధ్రరాజుల కాలంలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. తంజావూరు నరస్వతీ మహాల్‌లో 400 యక్షగానాలు తాళవత్రాల మీద ఇప్పటికీ వున్నాయి. దక్షిణ దేశంలో యక్షగానాలు వర్థిల్లాయని పాల్కురికి సోమనాధుడు వండితారాధ్య చరిత్రలో పేర్కొన్నారు. కూచివూడి సిద్ధేంద్రయోగి, భాగవతుల దశరధ రామయ్య, లేపాక్షి, వేమనవల్లి, తాడివత్రి, మేళాలు యక్షగానానికి చెవ్పుకోదగ్గంతగా ప్రచారం చేశాయి.

వీధి నాటకాలు

ఇది నంగీత, నృత్యాలలో కూడిన నాటకం. యక్షగానానికి రూపాంతరమైన వీధి నాటకానికి నూత్రధారుడే అయువట్టు. ఇందులోని పాత్రలన్నీ తమను తామే వరిచయం చేనుకుంటూ రంగప్రవేశం చేస్తాయి. 16వ శతాబ్దంలో ప్రారంభమయిన వీధి నాటకాలను యక్షగాన నాటకం, వీధి భాగవతం, బయలాట అనికూడా పిలుస్తారు. వీధి నాటకాలను ఎక్కువగా ప్రచారంలోకి తెచ్చినవారు కూచివూడి భాగవతులు. మత ప్రచారానికి ఇది అనువైన రూవం. శిర్నాడ వెంకటరాయకవి రాసిన "లేపాక్షి కృష్ణ నాటకం" వీటిలో ప్రశస్తమైనది. కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా వీధి నాటకమే.

దుర్గాభవాని

పగటి వేషములు

గూఢాచారులు మారువేషాలలో శత్రు రాజులగుట్టు తెలునుకుని వచ్చేవారు అని ప్రతీతి. వగటి వేషగాండ్రు వగలే వేషాలు ధరించి వీధి, వీధి తిరుగుతూ కూడలిలో ప్రదర్శనిస్తూ వుండే వారు. వీరు వగటి వేషాల ద్వారా నంఘంలోని మూఢ నమ్మకాలను, దోపిడీ దార్లను, లంచగొండులను, హాన్య ధోరణిలో బట్టబయలు చేస్తుండేవారు.

తోలుబొమ్మలాటలు

పారదర్శకమైన వలుచని తోలులో రంగు, రంగుల బొమ్మలను తయారుచేసి తెల్లని తెరవెనుక ఆముదవు దీపాల వెలుతురులో బొమ్మలను ఆడిస్తారు. ఈ రోజుల్లో ఆముదవు దీపాల బదులు పెట్రోమాక్సులైట్లు, విద్యుత్ బల్బులు కూడా వాడుతున్నారు. ఈ బొమ్మల కదలికలకు అనుగుణంగా బొమ్మలాడించే వారు పాటలు, వద్యాలు, మాటలు తెరవెనుక నుండి చెవ్తూ వుంటారు.

మనదేశంలో ఎక్కువగా తోలుబొమ్మలాటలు ప్రాచుర్యంలో వున్నాయి. తలలు కూడా కదిలించటం మనదేశవు తోలుబొమ్మల విశిష్ట లక్షణం. పౌరాణిక, హాన్యవూరితమైన కథాంశాలతో వర్తమాన కాలంలో సామాజిక నంక్షేమానికి వనికివచ్చే అంశాలను చొప్పించి, ప్రదర్శించటం జరుగుతోంది.

జంగంకథలు

ఒకవ్పుడు దేశభక్తి మత ప్రచారాలకు ఎంతగానో తోడ్పడినా జంగంకథలు ఇవ్పుడు ఉదర పోషణకు మాత్రమే వనికివస్తున్నాయి. నేటి బుర్రకథలకు వూర్వరూవమే జంగంకథలు. వీటినే తందాన కథలనీ, తంబుర కథలనీ, మరాఠీ కథలనీ, డక్కు కథలనీ, బుర్రకథలనీ అంటారు.

బుర్ర కథ, జముకుల కథలు

బుర్రకథలో, కథకుడు మధ్యలో నిలబడి కథ కొనసాగిస్తుంటే వంతలు 'తందాన తాన' అంటూ అతనికి వంతపాడుతూ వుంటారు. వీరగాథలను ఉద్రేకవూరితంగా చెప్పి ప్రజలను ఉద్రూతలూగించినట్లే విషాధ గాధలను కూడా ప్రేక్షకుల కళ్ళలో కన్నీరు పెల్లుబికేటట్లు చెవ్పగల నమర్థులు వీరు. ప్రస్తుతం అధిక ప్రాచుర్యం అవనరమయిన కుటుంబ నంక్షేమం, వర్యావరణ కాలుష్యం వంటి అంశాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చెయ్యడానికి బుర్రకథ ఎంతగానో తోడ్పడుతోంది.

బుర్రకథకు, జముకుల కథకు పెద్దగా తేడాలేదు. ఇందులోనూ కథచెప్పే కథకుడు ఇద్దరు వంతలు వుంటారు. బుర్రకథలోని గుమ్మెటల స్థానంలో ఇక్కడ జముకులు వస్తాయి.

తెలంగాణా, తూర్పు, వశ్చిమ గోదావరి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువ ప్రచారంలో వున్న ఈ జముకుల కథలో 'కన్యక కథ' ప్రశస్తమైంది. కాకతీయుల కాలంలో కూడా బవనివారు కాకతమ్మ, బతుకమ్మ, బొడ్డెమ్మ కథలను భక్తి శ్రద్ధలు వుట్టి వడేటట్లు చెవ్పుండేవారని చరిత్ర చెవుతోంది.

కళ వ్యక్తిగతం, విజ్ఞానం సమిష్టిగతం - క్లాడ్ బెర్నార్డ్

పిచ్చుకుంటులవారు

ఒక చేతకత్తి, మరో చేతడాలూ, కాళ్ళకు గజ్జలు ధరించి తలపాగతో హుందాగా కనిపించే వీరి ప్రదర్శనలలో శృంగార, వీర, కరుణ రసాలు వుట్టి వడుతుంటాయి. వీరు వల్నాటివీర చరిత్ర, కాటమరాజుకథ, ఖడ్గతిక్కన మొదలైన కథలను అయావంశాల గోత్రనామాలను వల్లిస్తూ వీరోచితంగా చెప్తుంటారు.

హరికథలు

గొంతెత్తిగానం చేస్తూ, మధ్యమధ్య కథని అభినయ పూర్వకంగా వివరిస్తూ, చిడతలతో తాళం వేస్తూ లయబద్ధంగా నృత్యం చేస్తూ ఒకే వ్యక్తి వివిధ రకాల కళలను ప్రదర్శించి ప్రజలను రంజింవచేస్తాడు. ఏకధాటిగా మూడుగంటల పాటు ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చెయ్యగల విశిష్ట లక్షణం హరికథకుంది. శ్రీఅజ్జాద, అదిభట్ల నారాయణదాసుగారు 'హరికథ'కు పితామహులు.

భాగవతులు

చేతిలో పెద్ద జేగంటతో కాళ్ళకు గజ్జెలు కట్టుకుని, చిరుతలతో తాళం వేస్తూ, రామదాను కథని గానం చేస్తుంటారు. సీతారామ లక్ష్మణులు విగ్రహాలతో కూడిన స్తంభం చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తుంటారు. వీరే జేగంట భాగవతులు.

నలుగురు కానీ, ముగ్గురు కాని కలిసి ప్రదర్శించే భాగవతాలను గ్రామాలలో వీధివీధి తిరిగి ప్రదర్శిస్తూంటారు. దీనిని ఎక్కువగా యాదవులు ప్రదర్శిస్తుంటారు. కృష్ణలీలలను, కృష్ణభాగవతాన్ని వీరు ఎక్కువగా ప్రదర్శిస్తుండేవారు. వ్యంగ్యం, విమర్శల, నమ్మేళనమయిన ఈ యాదవ భాగవతాలు రాయలసీమలోని కొన్ని జిల్లాలలోను, తెలంగాణాలోను ప్రసిద్ధి గాంచాయి.

పాటలు పాడుతూ దీవస్తంభాల వెలుతురులో బొమ్మలు ఆడిస్తూ, వారు కూడా అడుతూ, పాడుతూ ఊరంతా తిరిగి భక్తిని ప్రచారం చేసేవారు గంటి భాగవతులు. ప్రతి ఇంటి ముంగిటా ఇంటివారు ప్రమిదతో గరిటెడు చమురు వేస్తే, ప్రతి ప్రేక్షకుడు ప్రమిదలో కానుకలు వేసేవారు.

తప్పెటగుళ్లు

ఊరికి కావలాకాయటమే వృత్తిగాగల యానాదులు నెల్లూరు గుంటూరు జిల్లాలలో ఎక్కువగా వున్నారు. వీరిలో వురుషులు, స్త్రీలు కూడా పౌరాణిక వీధి నాటకాల్లో పాత్రల ధరించి ఆంధ్రదేశంలో నంచలనం నృష్టించారు.

కనక తప్పెట్లు

డప్పుల వాయిద్యాన్నే రాయలసీమలో కనక తప్పెట్లు అంటారు. వీటిని సాధారణంగా చాటింపులకు, వివాహాలకు, జాతర్లకు ఉపయోగిస్తు వుంటారు. డప్పులతో గుండ్రంగా తిరుగుతూ, పాటలు పాడుతూ, వివిధ వరుసలను అద్భుతంగా వాయిస్తూ లయబద్ధంగా నృత్యం చేస్తుంటారు.

చెక్కభజన

దేవుని స్తంభాలు వట్టుకొని భక్తితో భజనలు చేస్తుంటారు. దాదాపు 20 మంది కల బృందాలు, పాట పాడుతూ, ముఖంలో అభినయం చూపుతూ, చెక్కలతో తాళం వేస్తూ కాళ్ళకు గజ్జెలు కట్టుకుని నృత్యం చేస్తుంటారు. ఈ దృశ్యం ఎక్కువగా వల్లెటూళ్ళలో మనకు కనిపిస్తుంది.

హరిహరీ పదాలు

ఇది ఎక్కువగా విశాఖ జిల్లాలో వాడుకలో వున్నాయి. హరిహరీ నారాయణ, ఆది నారాయణ కరుణించి మమ్మేలు, కమల లోచనుడా అంటూ మధ్యమధ్యలో కథని వివరిస్తూ వుంటారు. వీరి కథల్లో ఎక్కువగా రామాయణ, భారతాలే చోటు చేసుకుంటాయి.

బైండ్లవారు

వీరి శైవమతస్థులకు వినోదాన్నిచ్చేవారని బైండ్లవారు అంటారు. కుల, మతాల వారీగా, అచార్యులు, కళాకారులు వున్నట్లు వీరు కేవలం శైవమతస్థులకు మాత్రమే వినోదం కల్పిస్తూ వుంటారు. శుభకార్యాలు, అశుభకార్యాల నమయాల్లో కథలు చెప్తుంటారు.

కొన్ని నృత్యరూపాలు

వంచెలు ధరించి, ఒకేరంగు తలపాగా చుట్టి, నడుముకు కట్టు బిగించి, కాళ్ళకు చిరుగజ్జెలు కట్టి గుండ్రంగా తిరుగుతూ, నిలబడి, కూర్చుని, ఎగురుతూ, గిర్రున తిరుగుతూ లయబద్ధంగా కోలాటం వేస్తుంటాయి ఈ బృందాలు.

దేవాలయాల నృత్య మండపాలలో నృత్యం చేసేవారిని దేవదాసీలు అంటారు. ఆరాధనా నృత్యాలూ, అష్టదిక్పాలక నృత్యాలు, కేళికా ప్రదర్శలు ప్రదర్శిస్తుండే వారు.

తెలంగాణా ప్రాంతంలో గోండు జాతి వారు పెద్ద ఎత్తున జాతరలు జరుపుతారు. కినలావురం, భీమదేవు దేవాలయం గోండుల వుణ్యక్షేత్రాలు. ఇక్కడ వీరు విగ్రహాల ముందు నిలబడి తన్మయంతో రకరకాల ప్రదర్శనలిస్తారు. జాతర్ల నమయంలో ఐదు శిరస్సుల నాగును నర్వాంగ నుందరంగా అలంకరించి శిరస్సుపై ధరించి భక్తితో చేసే నృత్యాలు గరగనృత్యాలు.

సిద్ధాంతాలు పుడుతూంటాయి గిట్టుతూంటాయి. కానీ ఆదర్శాలు ఎప్పుడూ వుంటాయి - ఇజ్రాయిల్ జాంగ్విల్

తెలుగు నాటకం కథాకమామీషు

ఎ. రాహుల్

తెలుగులో నాటకం గురించి తొలి సారిగా పాల్కురికి సోమనాధుడు ప్రస్తావించాడు. శివరాత్రి జాగరణ సమయంలో భక్తులకు కాలక్షేపం కోసం నాటకాలు, తోలు బొమ్మలాటలు, పురాణ కాలక్షేపాల వంటివి ఏర్పాటు చేస్తారని ఒక పద్యంలో సోమనాధుడు వర్ణించాడు. శివ పురాణాన్ని వీధి నాటకంగా ఆ రోజులలో ప్రదర్శిస్తూండేవారు. ఈ వీధి నాటకాలు పండిత పామరులను రంజింపచేస్తూండేవి. శ్రీనాధ మహాకవి ఒక వీధి నాటకాన్ని రచించినట్లు చెబుతారు. శ్రీనాధుడు రచించినట్టుగా చెబుతున్న ఆ వీధి నాటకంలో శైలి ఆయన శైలికి సరిపోలటం లేదు. అయితే యక్షగానాన్ని గురించి శ్రీనాధుడు ఒక చోట పేర్కొన్నాడు. 17వ శతాబ్దంలో తంజావురు, మధుర నాయకరాజుల కాలంలో అనేక యక్షగానాలు రచించినట్లు తెలుస్తోంది. యక్షగానాలకు, సంస్కృత నాటకాలకు హస్తిమశకాంతర తేడావుంది.

తెలుగులోని తొలి నాటకాలు చాలా మటుకు సంస్కృతం నుంచి ఆవిర్భవించినవే. ఆ రోజులలో నాటక రచయితలకు గాని, నాటకాలకు గాని అంత ఆదరణ వుండేది కాదు. నాటకాన్ని చాలా తక్కువగా చూసేవారు. నటులకు ఆదరణ వుండేది కాదు. నాటకం తక్కువస్థాయి కళగా పరిగణించటంలో పాలకులు కూడా దానిపై శీతకన్ను వేశారు.

తెలుగునాటకం 114 సంవత్సరాల క్రితం జన్మించింది. జానపద కళారూపాలు శ్రామికులకు వినోదాన్నిందిస్తుండేది.1880లో ధార్వారు నాటక సంస్థ తమ దక్షిణాది పర్యటనలో ఆంధ్రలో కొన్ని నాటక ప్రదర్శనలిచ్చింది. విద్యావంతులు, కవులు, కళాభిమానులు అన్నివర్గాలు ఈ కంపెనీ ప్రదర్శనలను తిలకిస్తూండేవారు. ధార్వారు నాటక సంస్థ మంచి క్రమశిక్షణకు, నాటనా కౌశల్యానికి పెట్టింది పేరు. ఆంధ్రలో నాటక రంగానికి ప్రేరణ ఇచ్చిన ఘనత ధార్వారు నాటక సంస్థకు దక్కుతుంది. ఆ సంస్థ స్ఫూర్తితో ఆంధ్రలో అనేక నాటక సమాజాలు వెలిశాయి. ఈ సమాజాలన్నీ ధార్వారు నాటక సంస్థ పద్ధతులను, క్రమశిక్షణను, విధానాలను అనుసరించాయి. విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, తెనాలి, నెల్లూరు, బళ్లారి వంటి ముఖ్య పట్టణాలలో అనేక స్వచ్ఛంద నాటక సమాజాలు అవతరించాయి.

కానీ తెలుగులో నాటకాలెక్కడ వున్నాయి? నటన వారికి నేర్పేవారెక్కడ? ఎవ్వరూ లేరు. అయితే వారు సంస్కృత నాటకాల నుంచి భరతముని నాట్యశాస్త్రం నుంచీ చాలా గ్రహించారు. ధార్వారు నాటక సంస్థ అడుగు జాడలలో నడుస్తూ, తొలి రోజులలో కొన్ని హిందీ నాటకాలను వారు ప్రదర్శించారు. ఈ విధంగా ఆంధ్రలో ఆధునిక నాటకరంగం ఆవిర్భవించింది. పట్టణ ప్రాంతాలలో నాటకాల పట్ల ప్రజలలో ఉత్సాహం పెల్లుబికింది. మచిలీపట్నానికి చెందిన నాదెండ్ల పురుషోత్తమశాస్త్రి అప్పట్లో హిందీలో చాలా నాటకాలు రాసారు.

ఆధునిక విమర్శకుడు నాటకాలను నాలుగు రకాలుగా విభజించాడు: పౌరాణికం, చారిత్రకం, జానపదం, సాంఘికం.

ప్రఖ్యాతిగాంచిన సంస్కృత నాటకాలను అనేక తెలుగు అనువాదాలు వెలువడ్డాయి. ఒకే నాటకాన్ని అనేకమంది తెలుగులోకి అనువదించిన సందర్భాలు చాలా వున్నాయి. ఆ నాటకాలకు ప్రజాదరణ బాగా వున్నది కూడా. ప్రముఖ నటులు ఆ నాటకాలలో ప్రధానపాత్రలు పోషించి వాటిని మరింత ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఉదాహరణకు 'హరిశ్చంద్ర' నాటకాన్ని తెలుగులోకి బలిజేపల్లి లక్ష్మీకాంతం, కొండుభొట్ల సుబ్రమణ్యశాస్త్రి, కందుకూరు వీరేశలింగం, వడ్డాది సుబ్బారాయుడు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు, నాదెండ్ల పురుషోత్తమకవి, మంత్రిప్రగడ భుజంగరావు, మల్లాది విశ్వనాథశర్మ అనువదించారు. వీటిలో బలిజేపల్లి వారి అనువాదం ఈనాటికి ప్రశస్తిపొందింది. అప్పటి ప్రముఖ నటుడు డి.వి. సుబ్బారావు, అద్దంకి శ్రీరామమూర్తి, హరిప్రసాదరావులు హరిశ్చంద్రుడి పాత్రను పోషించారు, ఎన్నో ప్రశంసలు పొందారు. అదేవిధంగా ధర్మవరం రామకృష్ణమాచార్యుల వారి 'ప్రహ్లాద' బాగా పేరుపొందింది. ఆ నాటకాన్ని అనేకసార్లు ప్రదర్శించారు. మైలవరం బాలభారతి నాటక సమాజంవారు శ్రీరాముల సచ్చిదానందశాస్త్రి రచించిన 'సావిత్రి' నాటకాన్ని పలుసార్లు ప్రదర్శించి దానికి ఖ్యాతి తెచ్చారు. కపిలవాయి, నిడుముక్కల, యడవల్లి, గురజనాయుడు వంటి మేటినటులు 'ప్రహ్లాద'లో అద్భుతంగా నటించారు.

మహాభారత నాటకాలలో తిరుపతి వెంకటకవులు రచించిన ఆరు పాండవ నాటకాలు అత్యంత ప్రసిద్ధిపొందాయి. నేటికీ పల్లె పట్టులలో "బావా ఎప్పుడు వచ్చితివి," "అదిగో ద్వారక," "చెలియో చెల్లకో" వంటి పద్యాలు అప్రయత్నంగా వెలువడటం మనం వింటూంటాము. పద్య నాటకాలు ఆనాడు ఎంతో ఆదరణ పొందాయి.

ఆ సందర్భంగా సురభి కంపెనీల గురించి ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలి. నేటికీ అవి పద్య నాటకాలను ప్రదర్శిస్తూన్నాయి. వర్తమానంలో పద్యనాటకాలు అంతగా రాణించవు అనే భావం సురభి కంపెనీలు తప్పని నిరూపిస్తున్నాయి. పౌరాణిక నాటకాలలో ఆధునిక రంగస్థల టెక్నిక్‌లను శాస్త్ర విజ్ఞానాన్ని ఉపయోగించి ప్రేక్షకులు అబ్బురపడే విధంగా ప్రదర్శనలిస్తోందీ సంస్థ. సాధారణంగా సురభి నాటక సంస్థలు తమ రంగస్థలాన్ని అవి నిర్మించుకుంటాయి. ఒక్కోచోట నెల రెండు నెలలపాటు ప్రదర్శన లిస్తాయి. చాలావరకు ఇవి పౌరాణిక జానపద నాటకాలనే ప్రదర్శిస్తాయి. సురభి నాటక సంస్థలలో నూటికి నూరుపాళ్లు వృత్తి కళాకారులే వుంటారు. వీరు కుటుంబ సభ్యులు, తమ నాటక ప్రదర్శనల ద్వారా వచ్చే ఆదాయంతో జీవిస్తూంటారు. ముసలివారి దగ్గర నుంచి అయిదేళ్ళలోపు పిల్లలు సైతం నాటకాలలో ఏదో ఒక పాత్రను పోషిస్తారు. రంగస్థలం వెనుక వారి కుటుంబాలు వంటలు చేసుకుంటూ ఖాళీ సమయాలలో రిహార్సిల్స్ వేసుకుంటూ, రంగస్థల సరంజామా సమకూర్చుకుంటూ వుంటారు. సురభి సంస్థకు ప్రభుత్వ గ్రాంట్లుగాని ఇతర సహాయంగాని ఏ

మనోవాక్కాయ కర్మలచేత సర్వజీవులకూ సదా ఏ విధమైన క్లేశమూ కలుగజేయకపోవడమే 'అహింస' - శాండిల్యోపనిషత్తు

మాత్రం లేకపోయినా, నాటకాలకు ఆదరణ తగ్గిపోయినా నేటికీ రంగస్థలాన్నే నమ్ముకుని జీవిస్తున్నాయి. భరతముని సంప్రదాయానికి కట్టుబడిన ఏకైక సంచార నాటక సమాజం ప్రపంచంలో ఒక్క సురభి సమాజమేననటం అతిశయోక్తి కాదు.

18వ శతాబ్దంలో బొబ్బిలి, విజయనగరం రాజుల మధ్య వైరం బొబ్బిలి యుద్ధంగా ప్రసిద్ధి పొందింది. 'బొబ్బిలియుద్ధం" నాటకాన్ని పలువురు రచించారు. అయితే వేదం వెంకటరామశాస్త్రి, శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రిగార్లు రాసిన నాటకాలు మాత్రమే ప్రదర్శితమయ్యాయి. ఉన్నవ లక్ష్మీనారాయణ రాసిన "పల్నాటియుద్ధం" నాటకాన్ని పలు నాటక సమాజాలు ప్రదర్శించాయి. ధర్మవరం రామకృష్ణమాచార్యులు, పానుగంటి లక్ష్మీనర్సింహారావు రాసిన 'సారంగధర' నాటకాన్ని అనేకసార్లు ప్రదర్శించారు. తెనాలి రామవిలాస సభ నాటక సంఘంవారు కోట శ్రీనివాసరావు రాసిన 'శివాజీ-రోషనార' నాటకాన్ని ప్రదర్శించారు. అయితే మతకలహాలు చెలరేగుతాయన్న భయంతో ఈ నాటకాన్ని బ్రిటిష్ పాలకులు నిషేధించారు. బి.వి. నరసింహారావు 'అనార్కలి' నాటకాన్ని రచించారు. అందులో సలీమ్ పాత్రను కూడా ఆయనే పోషించేవారు. ఆయన నటనకు పలు ప్రశంసలు లభించాయి. అచ్యుత రామశాస్త్రి రాసిన 'సక్కుబాయి' నాటకాన్ని తుంగల చలపతిరావు, జొన్న విత్తుల దైతా గోపాలంలో స్థాపించిన నాటక సమాజాలు ఆంధ్రదేశమంతటా ప్రదర్శించాయి.

ప్రముఖ బెంగాలీ నాటకాలను తెలుగులోకి అనువదించి కొన్ని నాటక సమాజాలు ప్రదర్శిస్తుండేవి. షేక్స్‌పియర్ నాటకాలను కూడా తెలుగులోకి అనువదించి ప్రదర్శిస్తుండేవారు. ఆంగ్లనాటక ప్రదర్శనల్లో బళ్లారి రాఘవ నటనకు పెట్టింది పేరు.

అప్పట్లో ప్రఖ్యాత నటులు పౌరాణికులు, చారిత్రక నాటకాలలో ప్రధాన భూమికలు ధరించి ప్రేక్షకులను రంజింప చేస్తుండేవారు. హరిప్రసాదరావు, యడవల్లి సూర్యనారాయణ, నెల్లూరు నగరాజారావు, తాడిపత్రి రాఘవాచార్యులు, ఈనెల లక్ష్మణస్వామి, ముంజులూరి కృష్ణారావు, గోవిందరాజుల సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్య, మల్లాది గోవింద శాస్త్రి, వెంపటి వెంకటేశ్వర్లు, వెదురుమూడి శేషగిరిరావు, రేచర్ల కోట రంగారావు, రామాయణ సర్వేశ్వరశాస్త్రి, అద్దంకి శ్రీరామ్మూర్తి, పింగళి లక్ష్మీకాంతం, స్థానం నరసింహారావు, కపిలవాయి రామనాథశాస్త్రి, సి.యస్.ఆర్. ఆంజనేయులు, కె. రాఘురామయ్య, పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి, శ్రీమతి కళావరురింగు, మొదలైన ఎందరో మహానటులు పౌరాణిక చారిత్రక పాత్రలను హృద్యంగా పోషించారు.

ఆధునిక కాలంలో నాటకాలను వాడుక భాషలో రాయటం ప్రారంభమైంది. పాతఃకాలం నాటి పంచ, సప్తాంక నాటకాల బదులు త్రయాంక, ఏకాంక నాటకాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఉన్నది వున్నట్లు సత్యాన్ని చెప్పటం నాటకం ముఖ్యలక్ష్యమైంది. నాటకం కూడా రచయిత చేతుల నుంచి నిర్వాహకుల చేతులలోకి మారింది తెలుగు నాటకం. సాహిత్య సంప్రదాయ బంధనాలను తెంచుకుని సులభంగా అందరికీ అర్థమయ్యే శైలిలోకి అడుగుపెట్టింది.

మొదటి నుంచి ఒక్క సురభి నాటక సమాజం తప్ప తెలుగు నాటకంలో స్త్రీ కళాకారుల కొరత వుంటుండేది. గతంలో పౌరాణికాలు, చారిత్ర్యకాలలో పురుషులే స్త్రీ పాత్రలు ధరిస్తూండేవారు. స్త్రీ కళాకారుల కొరతను దృష్టిలో వుంచుకుని కొందరు రచయితలు స్త్రీ పాత్రలు లేని నాటకాలు రాస్తూండేవారు. ఒకవేళ వున్నా ఒకటి, రెండుకంటే ఎక్కువ వుండేది కాదు.

కథావస్తువులో కూడా గొప్ప మార్పు వచ్చింది. రాజులు, రాణులు కళ్లు మిరమిట్లు గొలిపే భారీ దృశ్యాలు కనుమరుగైపోయాయి. సామాన్యుడి జీవితం, అతని సమస్యలకు ప్రాధాన్యం పెరిగింది. నాటకరంగంలో సామాజిక చైతన్యం, నిబద్ధతలకు ప్రాముఖ్యత హెచ్చింది. కొత్తతరం విద్యావంతులు రాసిన నాటకాలలో నాటక రంగంతో సంబంధంలేని ఫ్రాయిడ్ మనస్తత్వశాస్త్ర సిద్ధాంతాలు, కార్లే మార్క్స్, ఫ్రెడరిక్ నిషేల విప్లవ భావాలు ప్రతిబింబించసాగాయి. ఆధునిక నాటకానికి ముందే వరకట్నం, కన్యాశుల్కం, బాల్య వివాహాములు సామాజిక దురాచారాలను నిరసించే నాటకాలుగా బాగా విజయవంతం అయ్యాయి.

స్వాతంత్ర్యం రావటానికి మూడేళ్ళ ముందు తెలుగు నాటక రంగంలో అనేక కొత్త అంశాలు ప్రవేశించాయి. 1943లో ఆంధ్ర విశ్వకళా పరిషత్‌కు చెందిన ప్రయోగాత్మక నాటక విభాగం ఏర్పడింది. మరుసటి సంవత్సరం ఎం.ఆర్. అప్పారావు అధ్యక్షతన ఆంధ్ర నాటక కళాపరిషత్ గుడివాడలో శాశ్వతంగా ఏర్పాటయింది. 1945లో గరికపాటి రాజారావు ఆశీస్సులతో బెజవాడలో ప్రజా నాట్యమండలి ఆవిర్భవించింది. అయితే ఈ సంస్థ "ముందడుగు, మా భూమి" నాటకాలను మాత్రమే ప్రదర్శించగలిగింది. 12 సార్లు ప్రదర్శించినతరువాత ప్రభుత్వం 'ముందడుగు' నాటకాన్ని నిషేధించింది. రాజారావుగారి ఆధ్వర్యంలో 'మా భూమి' అనేక పర్యాయాలు ప్రదర్శితమైంది. అయితే కొన్ని కారణాల వల్ల రాజారావు వెళ్ళిపోగానే ప్రజానాట్యమండలి తెరమరుగైపోయింది.

1929లోనే ఆంధ్రనాటక కళాపరిషత్తు ప్రారంభమైనా 1946 వరకు అది చెప్పుకోదగినంత ప్రగతిని సాధించలేదు. తిరిగి 1946లో అది నాటక పోటీలను ప్రారంభించి అత్యుత్తమ సాంఘిక నాటకాలకు అవార్డులను అందించింది. నాటక రచనకు సంబంధించిన నియమ నిబంధనలను కూడా అది రూపొందించింది. 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడేవరకు ఎమ్.ఆర్. అప్పారావు, కాజా వెంకటరామయ్య, పసల సూర్యచంద్రరావుల దర్శనికతలో అది కడు సమర్థతతో అమితోత్సాహంతో పని చేసింది.

1943-63 మధ్య ఆంధ్ర విశ్వవిద్యాలయ నాటక విభాగం సహకారంతో ఆంధ్ర విశ్వకళా పరిషత్ వారి ప్రయోగాత్మక నాటకరంగం రెండు దశాబ్దాల పాటు చరిత్రను సృష్టించింది. ఈ సంస్థలు 175 చిన్న, పెద్ద నాటకాలను ప్రదర్శించాయి. వీటిలో 'కన్యాశుల్కం, విశ్వంతర, అల్లిముతా' నాటకాలను మాత్రమే రెండు, మూడుసార్లు ప్రదర్శించగా మిగిలిన వాటిని ఒక్కసారి మాత్రమే ప్రదర్శించారు. 1942-61 మధ్య జరిగిన ఆంధ్రాభ్యుదయోత్సవాలు విద్యార్థుల్లోను, ఉపాధ్యాయుల్లోను తెలుగునాటక ప్రదర్శన రంగస్థల ప్రయోగాలకు సంబంధించి నూతనోత్సాహాన్ని రేకెత్తించాయి. ఈ ఉత్సవాలలో అంతర కళశాల నాటక పోటీలను నిర్వహించారు. ఉత్తమ నాటకాలకు, నటులకు ట్రోఫీలు బహూకరించారు. చాలామటుకు ప్రయోగాత్మక రంగస్థల ప్రదర్శనను నాటకరంగంలో వాస్తవమైన ప్రయోగాలు పాతతరహాలోని "ప్రతాపరుద్రీయం, విశ్వంతర, వసంతసేన" పౌరాణికాలకు స్వతంత్ర భాష్యాన్ని చెప్పే "ఖూనీ, అశోకం, చిత్రాంగి, యాదవ ప్రళయం"

భారతీయులు విద్యావంతులు కాదని కొందరు అంటారు. ఈ అభిప్రాయానికి నేనెప్పుడూ వ్యతిరేకినే - కట్టమంచి రామలింగారెడ్డి

నమస్యాత్మక నాటకాలైన'ఎన్.జి.ఓ., ప్రగతి' డిటెక్టివ్ నాటకాలైన 'కాళరాత్రి, ఫణి' సంగీత ప్రధాన నాటకాలైన 'అల్లిముతా, సాలాభంజిక' మూకాభినయ నాటకాలైన 'వుత్తడిబొమ్మ, కన్యక' నృత్య సంగీత నాటకాలైన 'రాగమంజరి, రాగ హృదయం, మీనకన్య, కామిని' ఇంకా ఇంగ్లీషు, హిందీ నాటకాలను కూడా ఆంధ్రాభ్యుదయోత్సవాలలో ప్రదర్శించారు. ఈ ఉత్సవాల విజయానికి అనేకమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రమించారు. తెలుగు నాటక రంగ అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు. ప్రయోగాత్మక రంగస్థలం వలు విద్యార్థులను నాటక రంగంలో శిక్షణ ఇచ్చింది.

తెలుగు నాటకరంగ అభివృద్ధికి కృషి చేసిన మరొక సంస్థ కొవ్వరవు సుబ్బారావు గారి తెలుగు లిటిల్ థియేటర్. ఈ సంస్థ నాటక రంగానికి సంబంధించి ఒక్క చక్కటి గ్రంథాల యాన్ని నెలకొల్పింది. ఇంగ్లీషు, తెలుగు భాషల్లో ఎంతో విలువైన గ్రంథాలను సేకరించింది. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం కూడా నాటక రంగానికి ప్రశంస నీయమైన సేవాలందించింది. ఆంధ్రనాటక కళాపరిషత్ సహకారంతో నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. రాజమండ్రి రాఘవ కళాసమితి, వెంకటగిరి నాటకసమాజం, బాపట్ల కళావాణి, విజయవాడ రసన సమాఖ్య, శ్రీకాకుళం నటరాజు కళామందిర్, అనంత పురం లలిత కళామందిర్, పాలకొల్లు ఆంధ్ర నాట్యమండలి సంస్థలు కూడా తెలుగు నాటక రంగ వికాసానికి అపురూపమైన సేవలు అందించాయి. 1980ల వరకు నాటక కళా పరిషత్‌తో సహా మరో ఇరవై నాటక సంఘాలు రాష్ట్రంలో నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చాయి. నర్సాపేట నాటక కళాపరిషత్తు, గూడూరు సంస్కృతీ సమ్మేళనం, లలిత కళాపరిషత్తు, రాయలనాటక కళాపరిషత్తు వంటి సంస్థలు వీటిలో వున్నాయి. ఈ సంస్థలన్నీ ఏడాది పొడుగునా నాటకపోటీలను నిర్వహిస్తుండేవి. ఏటా కనీసం ఒక డజను ఉత్తమ నాటకాలు, ఉత్తమ ప్రదర్శనలు, ఉత్తమ నటులు, ఉత్తమ రంగస్థల అలంకారికులు వెలుగులోకి వస్తుండేవారు.

ఔత్సాహిక నాటక సంఘాలు ఏర్పాటు చేసిన నాటకాలలో సంగీతానికి కాని, పాటకు అంత ప్రాముఖ్యత వుండేది కాదు. వున్నా సంభాషణలు వినపడకుండా వుండేందుకు ఉద్దేశించినవే. సెట్టింగులకు ప్రాధాన్యత వున్నా అంత గొప్పగా వుండేవి కావు. ఈ విషయంలో ప్రయోగాత్మక రంగస్థలం వారి ప్రయోగాలు ప్రశంసనీయమైనవి. కొవ్వరవు సుబ్బారావుగారి సంగీత నాటకం 'అల్లిముతా' అశేష ఖ్యాతినార్జించింది. తర్వాత అవే రీతిలో గురజాడవారి నాలుగు గేయాలను నాట కాలుగా రూపొందించి మూకాభినయంతో ప్రదర్శించారు. కృష్ణమాచారి గారి'తెలుగుగడ్డ, ఆంధ్రసాలంభంజిక' అపూరూపమైన వ్యంగ్య సంగీత నాటకాలు.

స్వాతంత్ర్యానంతరం గోపాలరాయశర్మ, ఆత్రేయ నాటక రచయితలుగా ఖ్యాతి నార్జించారు. అనిశెట్టి, పినిశెట్టి, బోయిభీమన్న, కొడాలి గోపాలరావు, కె.ఎల్. నరసింహారావు ప్రభృతులు నాటక రచనల ద్వారా సాంఘిక, ఆర్థిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించారు. మరొక ప్రముఖ నాటక రచయిత కొర్రపాటి గంగాధరరావు 88 చిన్న పెద్ద నాటకాలు రచించారు. హాస్య నాటికల రచనలో భమిడి పాటి కామేశ్వరరావు ఆద్యుడు. ఆధునికులలో గొల్లపూడి మారుతీరావుది అందెవేసిన చేయి. అనేకమంది నాటక రచయితలు ఏకాంకికలను రాశారు. నాటక రంగంలో అమోఘమైన ప్రయోగాలు జరిపారు.

అయితే నాటక రచయితల పరిస్థితి క్రమ క్రమంగా కొడిగడుతూ వచ్చింది. సినిమాలకు సంభాషణలు రాసుకుంటే పేరు ప్రఖ్యాతులు పొందవచ్చుననే అభిప్రాయం ప్రబలుతూ వచ్చింది. ప్రముఖ వారపత్రికలు నిర్వహించే నవలా పోటీలకు రాసే రచయితలలో కూడా ఈ ఉద్దేశం నాటుకుపోయింది. కొన్ని ప్రముఖ నవలలు తెరమీదకెక్కాయి కూడా.

ఇదిలా వుండగా నాటక ప్రదర్శన సంస్థలు తెరమరుగు కావటంతో నాటక రచయితలు రాసిన నాటకాలు రంగస్థలానికెక్కడం దుర్లభమయి పోయింది. దీనికితోడు తొలిదశల్లో తెలుగు సినిమా రంగం నాటక రంగం నుంచి నైపుణ్యాన్ని కొల్లగొట్టినా నాటకరంగం క్షీణదశలో దానిని ఆదుకునేందుకు ముందుకు రాలేదు. బహుశ తెలుగు సినిమా రంగం మద్రాసులో స్థిరపడడం ఇందుకు కారణం కావచ్చు. మరాఠీ, బెంగాలీ, తమిళం, హిందీ, పంజాబి సినిమా రంగాలు తమ తమ నాటకరంగాలకిచ్చే ప్రోత్సాహం ప్రశంస నీయం. ఈ విషయంలో వారి నుంచి మనం నేర్చుకోవలసింది చాలా వుంది. Ⓨ

హస్తకళలు...

(11వ పేజీ తరువాయి)

తివాచీలు

మన రాష్ట్రంలో తివాచీల నేత మొగలుల కాలంలోనే ప్రారంభమయింది. ఏలూరు, వరంగల్లు పట్టణాలు తివాచీల నేతలో ప్రసిద్ధిగాంచాయి. 'దక్కను రగ్గులు' అని పిలువబడే ఈ తివాచీలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి. ఈ తివాచీల నేతలోని పనితనము, నాణ్యత చెప్పుకోతగ్గది.

అల్లికపని

కొంకి సూదులతో దారములు కలిపి అల్లే లేసులకు గోదావరి-జిల్లా లోని నరసాపురం పెట్టింది పేరు. తెల్లని దారంతో అల్లే ఈ అల్లికలు ఇప్పు డిప్పుడు నేటి అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకోవడం మొదలు పెట్టాయి. గౌన్లు, లంగాలు వంటి దుస్తులకే కాకుండా సంచులు, ఇంకా రకరకాల అలంకరణలకు ఈ అల్లికలను ఉపయోగిస్తున్నారు.

హైదరాబాదు గాజులు

లక్కతో తయారయ్యే ఈ గాజులను చిన్న చిన్న అద్దం ముక్కలు, పూసలతోనూ, విలువైన రంగు రంగుల రాళ్ళతోను అలంకరిస్తారు. హైదరాబాదు సందర్శించే ప్రతివారు తప్పకుండా ఒక గాజుల జత కొనుక్కోవాలనుకుంటారు.

ఇంకా బుడితి, హిమ్రూ, కొమ్ము, దంతపు వస్తువులు, పూసల అల్లిక, శిల్పకళ, తోలు బొమ్మలు వంటి ఎన్నో హస్తకళలు ఆంధ్రదేశంలో వున్నాయి. వాటిలో కొన్ని అంతరించిపోతున్నాయి కూడా. వీణ మృదంగాలు, తేలిరుమాలు తయారీ, డోక్రా వంటి కళలు అంతరించి పోతున్నాయి. అంతరించిపోతున్న హస్త కళలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తనవంతు కృషి సల్పుతోంది. ఆంధ్రప్రదేశ్ హస్తకళాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. వీటికి మార్కెట్ సౌకర్యం కలిగించి, మన దేశంలోనేకాక, ఇతర దేశాలలోకూడా తెలుగు కళల జిలుగు వెలుగులు ప్రసరింపచేయడానికి కృషి చేస్తోంది. Ⓨ

చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ/కంటిలోని నలుసు కాలిముల్లు →

తీయతేనియ....

(2వ పేజీ తరువాయి)

వదాలలోని గుప్తమైన శబ్దాలను బట్టి వలువురు అనుకుంటున్నారు.

నారాయణతీర్థులు (17వ శతాబ్దం)

సంస్కృత వాగ్గేయకారులలో ప్రముఖులైన నారాయణతీర్థులు (తల్లావఝల గోవింద శాస్త్రి) తెలుగువాడు. ఇతను పారిజాతాపహరణం తెలుగులో రచించాడు. ఈ ప్రతులు తంజావూరులోని మెలట్టూరు లోను, సరస్వతీ మహల్‌లోను వున్నాయి.

నారాయణతీర్థులవారు తెలుగులో రచించింది పారిజాతాపహరణం అయినప్పటికీ సంస్కృతంలో రచించిన శ్రీ కృష్ణలీలా తరంగిణి అతని కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింప చేసింది. పన్నెండు తరంగాలుగల ఈ యక్షగానంలో ప్రస్తుతం ఏదో ఒకటి రెండు కీర్తనలను మాత్రం నాట్యానికి వినియోగిస్తున్నారు. అయితే ఒకప్పుడు సంగీతం, నాట్యాలను, భక్తితో మేళవించగలకొన్ని బృందాలు ఈ తరంగాలను పన్నెండు రాత్రులు నర్తించే వారట. ఒక్కొక్క కీర్తన ఒక్కొక్క తరంగంగా పిలువబడే కృష్ణలీలాతరంగిణిని కీ.శే. మేకా వెంకట్రాద్రి అప్పారావు తెలుగులోకి అనువదించారు.

మునిపల్లె సుబ్రమణ్యకవి (-1730)

నాట్యం చేసేవారిలో కృష్ణశబ్దం తెలియని వారు వుండరు. ఈ కృష్ణశబ్దం రచించింది సుబ్రమణ్యకవి. అలాగే ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు. ఈ కీర్తనలు పాడేవారు, వినేవారిలో కొందరు పండితులకు తప్ప చాలామందికి అవి రాసింది సుబ్రమణ్యకవి అని తెలియదు. అంటే అతని రచన అతనికన్నా ప్రాముఖ్యతను సంతరించుకుందనే కదా అర్థం.

సంగీతానికి, నాట్యానికి, అభినయానికి సరితూగేలా సాహిత్యాన్ని తీర్చిదిద్దటం చాలా కష్టం. కాని అటువంటి సాహిత్యాన్ని కూర్చగల ప్రతిభాశాలి సుబ్రమణ్యకవి. నూట నాలుగు కీర్తనలలో రామాయణ కథను చెప్పాడు. ఈ రామకథను శివుడికి పార్వతి చెప్పినట్లుగా రచించాడు. నాటకీయత ప్రధానంగాకల ఇతని రచనలు ఎంతో రమ్యమైన వైనప్పటికి నేటికాలంలో ఇమడటం లేదు.

భక్తరామదాసు (1620-1680)

రామదాసు గురించి తెలియనివారు, అతని కీర్తనలు విననివారు బహుశ వుండరేమో. రామదాసు కీర్తనలు సంగీత ప్రధానమైనవి కాదు. సంతోషం, దుఃఖం, ఆవేశం, ఆవేదనలు తెంచుకు బయటపడిన గీతాలవి. "తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకూ" అంటూ ఉత్సాహం పరవళ్లు తొక్కగా గానం చేసిన రామదాసే "పలుకే బంగారమాయెనా, కోదండపాణి" అంటూ ఆవేదన వెల్లబికేలా పాడాడు. తన దుఃఖానికి రాముడు చలించ లేదని సీతమ్మ తల్లిని సిఫారను చేయమని అడుగుతూ "రామచంద్రులు నాపై చలము చేసినారు- సీతమ్మ! చెప్పవమ్మా" అంటూ తన బాధని, దుఃఖాన్ని సీతమ్మతో మొరపెట్టుకున్నాడు. కష్టాల్లో సైతం నమ్మిన దైవాన్ని విడువని ధీరుడాయన. అందుకే త్యాగరాజు తన క్షీరసాగర శయనా అనే కీర్తనలో రామదాసు ధీరత్వాన్ని శ్లాఘించాడు.

రామదాసు అసలు పేరు కంచర్ల గోపన్న. అతని స్వగ్రామం నేలకొండపల్లి. ప్రభుత్వోద్యోగి అయిన రామదాసుపై అధికారులు అనుమతి పొందకుండా భద్రాచలరాముని ఆలయం బాగుచేయించటానికి ఖజానాలోని ధనం ఖర్చు పెట్టాడు. ఫలితంగా చెరసాల పాలయ్యాడు. "నను బ్రోవమని చెప్పవే, సీతమ్మ తల్లి" అంటూ తన ఆవేదనను ఆ సీతమ్మ తల్లికి విన్నవించుకున్నాడు. సామాన్య మానవునిలో చెలరేగే భావాలకు దర్పణమైన రామదాసు కీర్తనలలో మనకు కేవలం నూరు, నూటపది మాత్రమే లభించాయి.

త్యాగరాజు (1767-1847)

త్యాగరాజు ఘనరాగ పంచరత్న కృతులు బుబు తప్ప మిగిలిన కీర్తనలను గానం చేసాడే తప్పరాయలేదు. "ఎందరో మహానుభావులు, శ్రీరామ జయరామ" అన్న రెండు కృతులు తప్ప మిగిలినవి ఏవీ ఆయన మళ్లీ మళ్లీ పాడలేదు.

త్యాగరాజు పూర్వీకులు కర్నూలు జిల్లాలోని కాకార్ల గ్రామానికి చెందినవారు. ఇక్కడ నుండి వీరు తంజావూరు వలస వెళ్లారు. తంజావూరు ఆస్థానంలో విద్వాంసుడైన గిరిరాజ కవి త్యాగయ్య తాతగారు. శొంఠి వెంకటరమణయ్యగారు అతని గురువు. మొత్తానికి త్యాగరాజు పూర్వీకులందరూ సంగీతం, సాహిత్యాలలో విద్వాంసులే. ఆ లక్షణాలనే పుణికి పుచ్చుకున్నాడు త్యాగయ్య. విశిష్టమైన త్యాగరాజు శిష్యప్రశిష్య వర్గంలో ఎందరో వాగ్గేయకారులు వున్నారు. ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, త్యాగరాజు సమకాలికులలో ప్రముఖులు. వీరిద్దరిని, త్యాగయ్యని కలిపి వాగ్గేయకారత్రయం అని సంగీత ప్రియులు గౌరవిస్తారు. ఉత్సవ సంప్రదాయ కీర్తనల పేరుతో త్యాగరాజు రచించిన కీర్తనలు అనేకం ప్రజలలో వ్యాప్తి చెందాయి. త్యాగరాజకృతులు తెలుగులో వున్నప్పటికి తమిళ, కన్నడ, మళయాళీలు కూడా అతని కృతులను విధిగా నేర్చుకుంటున్నారు.

తూము నరసింహదాసు (1790-1833)

ఇతను భక్తరామదాసు శిష్యులలో ఒకరు. భద్రాచలంలో నిత్యపూజాదికాలు జరగాలని రామదాసు కట్టడి చేసినా కొంతకాలానికి ఆ కట్టడిని పాటించేవారు లేకుండాపోయారు. అయితే తూము నరసింహదాసు ఆ సంప్రదాయాన్ని తిరిగి ప్రారంభించాడు. నాటి నుంచి రామదాసు కీర్తనలను శ్రీ రాముని సన్నిధిలో పాడుతూనే వున్నారు. ఆ సంకీర్తన ప్రవంతిలో నరసింహదాసు తన సొంత కీర్తనలను కూడా పాడుకోగలిగాడు.

ఇతని రచనలలో ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, మేలుకొలుపులు, లాలిపాటలు, మంగళహారతులు, హెచ్చరికలు వున్నాయి కాని, సాహితీ ప్రజ్ఞలకు వాటిలో తావు లేదు. నరసింహదాసు శిష్యులలో ప్రముఖుడైన అలూరి వెంకటాద్రిస్వామి కీర్తనలను కూడా ఇప్పటికీ ప్రతిభజన కార్యక్రమంలో విధిగా పాడుతూ వుంటారు.

తెలుగుభాషలో మాధుర్యానికి మురిసిన తమిళకవి సుబ్రమణ్యభారతి వింటే తెలుగు పాటే వినాలని అన్నారు. తెలుగు పాటలకా సొంపు తెచ్చిన ఈ వాగ్గేయకారులు ప్రతి తెలుగువాడికీ ప్రాతః స్మరణీయులు.

ఇంటిలోని పోరు ఇంతింత కాదయా - వేమన

జాషువ శతజయంతి సందర్భంగా ప్రత్యేకవ్యాసం

ప్రతిఘటన చైతన్యధార జాషువ

డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ

దేశవ్యాప్తంగా దళిత ఉద్యమం, దళిత సాహిత్యోద్యమం వెల్లువెత్తుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో 'జాషువ' సాహిత్యాన్ని పునరచనా వేయవలసిన అవసరం వుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో 'దళిత ప్రతిఘటన చైతన్యానికి' మార్గం చూపిన పథనిర్దేశకుడు 'జాషువ'. జాషువకు పూర్వం 'ప్రాదేయంపు ధోరణి'తో సాగిన దళిత చైతన్యాన్ని ప్రతిఘటన దిశకు తిప్పిన వైతాళికుడు జాషువ. ఈ నేపథ్యంలో ఆధునికాంధ్ర కవిత్వంలో జాషువ స్థానాన్ని పరిశీలించవలసి వుంది.

ఈ శతాబ్దారంభం నుండే దళితుల ఆర్తినీ, ఆవేదననూ తెలుగు సాహిత్యం ప్రతిబింబిస్తున్నది. తొలినాళ్ళలో ఈ ఆవేదన ప్రాదేయింపుగా సాగింది. జాలారంగకవి, కుసుమ ధర్మన్నకవి, నక్కా చినవెంకయ్య, నూతక్కి అబ్రహాంల కవిత్వంలో 'అస్పృశ్యత' సమస్య చిత్రింపబడింది. అస్పృశ్యులను ప్రధాన జీవన స్రవంతిలో భాగస్వాములను చేయండనే ఆర్తి వినిపించింది.

భారత రాజకీయ రంగంపై గాంధీజీ ప్రత్యక్షం కావడానికి ఒక దశాబ్దానికి ముందే (1909 నాటికే) 'ఆంధ్రభారతి' పత్రికలో తెలుగు కవిత్వంలో అస్పృశ్యతపై నిరసన వ్యక్తం కావడం విశేషం.

"అందారు పుట్టిరి హిందమ్మ తల్లికి
అందారు ఒక్కటై వుండాలి నక్కంగ
వర్ణాల ఎక్కువ పుట్టంగలేదయ్య
మమ్మేల క్రిందికి క్రుమ్మేరు మానోరు
ఎట్టాగు ఎక్కువ బ్యామ్మర్లుమాకంటే
ఎట్టాగు ఎక్కువ యేరైన మాకంటే
తమ్ములమని మీరు మమ్మూలజూడండి
అమ్మోరు దీవించి అయిశ్వర్యమిచ్చూను"

అంటూ శుద్ధబడుగు జీవుల భాషలో వెలువడిన ఈ గీతం, సామాజిక అసమానతలను ప్రశ్నించిన వేదనారేఖ. రచయిత పేరు ప్రకటించకుండా అజ్ఞాత కర్తృకంగా అచ్చయిన ఈ గీతం దళిత చైతన్యంలో 'తొలిదశకు సంకేతం.

ఆ తరువాత ఆరేళ్ళకు (1915) మంగిపూడి వేంకటశర్మగారి 'నిరుద్ధ భారతము' (కావ్యం) వెలువడింది.

సంఘ సంస్కరణోద్యమాల ఫలశ్రుతిగా రూపొందిన జాతీయోద్యమం; సాహిత్య సంస్కరణోద్యమంగా వికసించిన అభ్యుదయ సాహిత్యోద్యమం: అస్పృశ్యతపై తిరుగుబాటు బావుటా నెగరేసిన నిమ్నజనోద్యమం జాషువ సాహిత్యానికి కావలసిన సాంఘిక, సైద్ధాంతిక నేపథ్యాన్ని సమకూర్చాయి.

గాంధీజీ రాజకీయ రంగ ప్రవేశంతో, అప్పటిదాకా మేధావులకు పరిమితమైన జాతీయోద్యమం క్రమంగా విస్తృత ప్రజా ఉద్యమంగా రూపొందింది. జాతీయస్థాయి ఉద్యమ నాయకుడిగా ఎదిగిన 'గాంధీజీ' ఈ సమస్యను అత్యంత ప్రధానమైనదిగా పరిగణించడం వల్ల దేశవ్యాప్త జాతీయోద్యమ సాహితీవేత్తలు తమ సాహితీ ప్రక్రియల ద్వారా అంటరానితనాన్ని నిరసించారు. సామాజిక రుగ్మతలపై ఆగ్రహాన్ని ప్రదర్శించారు. 'గబ్బిలం' రెండవ భాగంలో జాషువకవి గాంధీజీని స్తుతించారు. "గబ్బిలము కైలాసముకు సందేశము తీను కొనిపోయి చిరకాలమైనది. మన పేదవాడెదురు తెన్నుల చూడసాగినాడు. వాని సందేశ ఫలితంగా నాల్గుమూలల నుండి ప్రసన్న వాయువులు వీవసాగినవి. దేవాలయ ప్రవేశం, హరిజనోద్ధరణమని గాంధీజీ చరకా ఝూంకరణము శ్రవణశుభ గంగాగానము చేసినది. సర్వసమత్వమను మంత్రరాజాన్ని భారత దేశం వల్లెవేయసాగింది' అని ప్రకటించారు.

గాంధీజీ హరిజనోద్ధరణోద్యమానికి సమాంతరంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 1924 మార్చిలో 'అస్పృశ్యతా నివారణోద్యమాన్ని' ప్రారంభించారు.

'దళితులు తమ స్థితిని తాము గుర్తెరిగి తమను తామే ఉద్ధరించుకోవాలి. తమ సమస్యలను తామే పరిష్కరించుకోగలగాలి. సవర్ణులకన్నా తాము ఎందులోనూ తక్కువ కాదని గ్రహించాలి' అనే చైతన్యయుతమైన ప్రబోధాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ దళిత జాతులకు అందించారు.

'గబ్బిలము' రెండవ భాగంలో జాషువ...

'కలడంబేత్కరు నా సహోదరుడు మాకై
యష్టకష్టాలకుం
బలియై, సీమకుపోయి క్రమ్మరిన
విద్వాంసుడు వైస్రాయి
మేల్కొలవందుంగల దొడ్డవాడతను
నీకుంస్వాగతంబిచ్చి పూ
వుల పూజల్ పొనరించెనే యతని
యెపుప్పల్ నీ జయారంభముల్'

అనే పద్యంలో అంబేద్కర్ ప్రతిభా వ్యుత్పత్తులను ప్రశంసించారు. తరతరాలుగా సంస్కారహీనుడిగా పరిగణింపబడిన దళితుడు తన తెలివితేటలను ప్రదర్శిస్తే ఎవరికీ తీసిపోడని ప్రకటించారు.

ఈ రెండు ప్రజోద్యమాలతోపాటు ఆధునిక సాహిత్యాన్ని ధూమార్గం పట్టించి, భూకంపం పుట్టించిన అభ్యుదయ సాహిత్యోద్యమం ప్రబోధించిన కుల నిర్మూలన దృక్పథం, సమసమాజ నిర్మాణాశయ తాత్విక దృష్టి 'జాషువ' కవిత్వాన్ని ప్రభావితం చేశాయి.

జాషువ జీవితం

సామాజిక జీవితం, సామాజిక చైతన్యాన్ని నిర్ణయిస్తుంది. అలాగే కవి, కళాకారుడి జీవితం అతను సృష్టించే కవిత్వంలోనూ, కళాఖండాలలోనూ ప్రతిఫలిస్తుంది. అస్పృశ్యత, దారిద్ర్యం తన సహచరులుగా పెరిగిన జాషువ జీవితానుభవాలు అతని కవిత్వంలోని పదునుకు, పటుత్వానికి ప్రేరకాలు.

1895 సెప్టెంబరు 28వ తేదీ (శనివారం) సుప్రభాత సమయాన 'వినుకొండ' ఊరికి దూరంగా వున్న 'మిస్సెమ్మతోట'లోని ఒక మూల ఇంట్లో వీరయ్య, లింగమాంబ దంపతులకు పుట్టిన బిడ్డ జాషువ. వీరయ్య, లింగమాంబలది వర్ణాంతర వివాహం. అందుచేత వారిరువైపుల బంధువుల నిరాదరణతో పాటు నికృష్ట దారిద్ర్యం జాషువ బాల్యం. అమాయకంగా తోటి పిల్లలతో ఆడుకోవాలన్నా, ఆసక్తిగా ఊళ్ళో ఆడుతున్న నాటకం చూడాలన్నా, 'అంటరానితనం' ఆ పసి హృదయాన్ని గాయపర్చింది. ఈసడింపులు ఆ లేత మనస్సుపై చెదరని ముద్రలు వేశాయి.

చాలామంది తమ బాధలను గోరింతలు, కొండంతలుగా చెప్పుకుంటూ వుంటారు →

అతను నిరాశతో క్రుంగిపోలేదు. నిర్భయంగా తన 'నిరసన' ప్రకటించాడు.

"విశ్వసుఖములనుభవింప చేతులు సాచి
పేరెయెత్తు నాయభీప్సితముల
గాయపఱచు మాయకట్టుబాట్లకు సం
జలింపదయ్యె నాదు లేత మనసు"

అంటూ తన ధిక్కార స్వరాన్ని వినిపించాడు.

"జీవితం నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నా గురువులు ఇద్దరు - పేదరికం, కులమత భేదం. ఒకటి నాకు సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించేశక్తిని పెంచిందేగాని బానిసగా మాత్రం మార్చలేదు. దారిద్ర్యాన్ని, కుల భేదాన్ని కూడా చీల్చి నేను మనిషిగా నిరూపించుకోదలిచాను. వాటిపై కత్తికట్టాను. అయితే నా కత్తి 'కవిత' నా కత్తికి సంఘంపై ద్వేషం లేదు. దాని విధానంపై ద్వేషం' అని ప్రకటించిన ధీశాలి జాషువ.

ఒక వైష్ణవ పూజారి జాషువ కవిత్వం విని, "కవితలల్లిన అంటరానివాడిని సరికనను సమంజసమే" అంటూ పురాణాలు ఘోషిస్తున్నాయన్నాడట. దానికి ప్రతిస్పందనగా...

"తేరిపార నన్ను దిలకించి మాటల
నడుమ లలితకళల గొడవదెచ్చి
పృథివి సురులు దక్క నితర జాతులు కైత
లల్లరాదు నైరమంద్రు బుధులు"

అని కవితలల్లిన జాషువాకు గురుత్వం వహించడానికి ఎవరూ ముందుకు రాలేదు. రాత్రిపూట రహస్యంగా ఊరికి దూరంగా పాడుబడ్డ మసీదులో గుడ్డి దీపపు వెలుతురులో పురాణేతిహాసాలు అధ్యయనం చేసి పద్య సౌందర్యాన్ని చేజిక్కించుకున్నాడు.

"ధృవ విజయం, హిమదమార్గ పరిణయం" నాటకాలు రాసినందుకు క్రైస్తవ మతాధికారులు జాషువాను మతం నుండి వెలివేశారు. అనేక అభియోగాలు మోపి అతన్ని అవమానించారు. అసమానతలు, అన్యాయం, అమానుషత్వం ఆయన వ్యథిత హృదయాన్ని కదిలించాయి. అందుకే అవి అతని కావ్యవస్తువులైనాయి.

"నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి రూపురే

ఖా కమనీయ వైఖరులు గాంచి భళీ భళియన్నవాడే మీ

దే కులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచిపోవుచో

బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివచంద్ర! వచింపసిగ్గగున్"

అంటూ వెంకటగిరి రాజాకు తన హృదయవేదన వినిపించిన 'జాషువ' అంటరానితనాన్ని అశక్తుని వలె బానిసభావంతో సహించలేదు. అడుగడుగునా ఆత్మాభిమానంతో ప్రతిఘటించాడు.

జాషువ వ్యక్తిత్వ వికాసం

జాషువ పుట్టింది తెలుగుగడ్డపై; కాబట్టి...

"బహుదేశములను బేర్వడసి మీసము దీటు

భరతఖండంబు నా పాఠశాల

స్తనయుగంబున గాన సాహిత్యములు గల్గు

భాషా వధూటి నా పంతులమ్మ
సాందీపని సమక్షమందు విద్యగడించు
వనమాలి నా సహపాఠకుండు
భక్తి వైరాగ్య భావముల తావలమైన
భాగవతంబు నా బాలశిక్ష
గంటము ధరించి మోహనాక్షరము లెసయ
బ్రతిఫలించెడు నా మహోన్నత విభూతి
వ్రాసికొందును దశదిశ ఫలకపంక్తి
గడసకెక్కిన యాంధ్ర పుత్రుడను నేను"

అంటూ తన ఆంధ్రాభిమానాన్ని ప్రకటించాడు. అయితే అక్కడితో ఆగిపోకుండా...

"ప్రమథనాథుని నీరు ద్రావింపజాలిన
వజ్రాల కొడుకుల బడసినావు
నరకాధిపతి గుండె గరగింపజాలిన
వెలది మిన్నలకుగ్గు బెట్టినావు
బ్రహ్మయంతటి వాని వణకింపజాలిన
మునుల మూపున నిడి మోసినావు
అంటినంతన పాపమడగింపజాలిన
తీర్థకోటుల ముద్ది తేలినావు
ఉర్వి బుట్టకముందె నీ పుంటివేమొ
సకల శాస్త్ర పురాణముల్ చదివినావు
గొన బుసిరి గల భాగ్యశాలినివి నీవు
భారతాంబామణీ! నమస్కారమమ్మ!"

అంటూ దేశమాతను స్తుతించిన భారతీయుడైనాడు. భరతఖండంబును తన పాఠశాలగా ఆరాధించాడు. అక్కడ్నించి క్రమంగా అతని దృష్టి విశ్వాంతరాళం వైపు ప్రసరించింది. కులమతాల సంకుచిత సరిహద్దులను, జాతీయతా భౌగోళిక పరిమితులను కూడా అధిగమించి జాషువా విశ్వమానవతను గానం చేశాడు.

"సహజ ప్రకృతి సౌఖ్యంబులో కవ్యక్తి
దొంగిలించిమనుట దొసగునాకు
నిఖిలలోకమెట్లు నిర్ణయించిన నాకు
దరుగులేదు! విశ్వనరుడను నేను"

అంటూ విశ్వమానవుడిగా ఈ కవి వికసించినాడు.

ఎన్నో ఆటుపోట్లను, ఒడిదుడుకులను, విషానందాలను, కష్టనష్టాలను, తిరస్కార-సత్కారాలను అన్నింటినీ స్థిత ప్రజ్ఞుడిగా అనుభవించడం వలన సాధించుకున్న అపారమైన జీవితానుభవాలు 'జాషువ' కవిత్వానికి ప్రాణవాయువులైనాయి.

నిజాయితీ, నిబద్ధతలు తన కవిత్వానికి గీటురాళ్ళుగా పెట్టుకున్న 'జాషువ' కవితాభిమానుల చేత, సాహితీసంస్థల చేత వేయికి పైగా సన్మానాలు పొందారు. 'కవికోకిల, కవితా విశారద, కవిదిగ్గజ, మధుర శ్రీనాథ, నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి సామ్రాట్' ఇత్యాది బిరుదములు ఈ కవిని వరించాయి. గండపెండారము ధరించి, కనకాభిషేకాలు పొంది, గజారోహణము చేసి, పగటి దివిటీ పల్లకిలో ఊరేగిన జాషువాను గుంటూరు పట్టణం స్వేచ్ఛాపౌరసత్వమిచ్చి గౌరవించింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 'కళాప్రపూర్ణ, పద్మభూషణ' బిరుదములు, సత్కారాలు జాషువాకు లభించాయి.

కవిత్వంలో ప్రతిఘటన చైతన్యం

ప్రాచీన పద్య ప్రక్రియను తన కవితాయుధంగా స్వీకరించిన 'జాషువ' ఇతివృత్తంలో నవ్యతను, భావ ప్రకటనలో ప్రతిఘటన చైతన్యాన్ని ప్రదర్శించాడు. అందుకే చాలామంది కవి, పండితులు, విమర్శకులు జాషువ పద్య సౌందర్యాన్ని, శిల్ప

(మిగతా 41వ పేజీలో)

కొద్దిమంది మాత్రం మౌనంగానే కష్టాలను సహిస్తుంటారు - మోరీ బ్రిక్‌మాన్

పాలకులపై ప్రజాతీర్పుకు మరో అవకాశం

రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా సాగిన పాలనపై తీర్పు చెప్పి, మరోసారి తమ అభిమతానికి అనుగుణంగా పాలకులను ఎన్నుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చింది. రాష్ట్ర శాసనసభలోని 294 స్థానాలకు డిసెంబరు 1, 5 తేదీలలో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతగా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాదు, నల్గొండ జిల్లాల్లోని మొత్తం 140 నియోజక వర్గాలలో డిసెంబరు ఒకటవ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండవ విడతగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలోని మొత్తం 156 నియోజకవర్గాలలో డిసెంబరు 5వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఈ ఎన్నికలలో రాష్ట్రవ్యాపితంగా వున్న దాదాపు నాలుగున్నర కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకుని రాబోయే ఐదు సంవత్సరాలకు పాలకులను నిర్ణయించబోతున్నారు.

డిసెంబరు 1,5 తేదీలలో జరగబోయే ఎన్నికల ప్రత్యేకత, ప్రాధాన్యతల గురించి పేర్కొనేముందు గతంలో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల గురించి క్లుప్తంగా పర్యావలోకనం చేయడం సమంజసం.

సంయుక్త మదరాసు రాష్ట్రంలో

స్వాతంత్ర్యానంతరం మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 1952లో ఎన్నికలు జరిగాయి. అప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించలేదు. సర్కారు, రాయలసీమ జిల్లాలు మద్రాసు రాష్ట్రంలోను, తెలంగాణా జిల్లాల హైదరాబాద్ రాష్ట్రంలోను భాగంగా వుండేవి. అందువల్ల సర్కారు, రాయలసీమ ప్రాంతాలనుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యులుగా వుండేవారు. తెలంగాణా ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు హైదరాబాద్‌రాష్ట్ర శాసనసభ సభ్యులుగా వుండేవారు.

1952 ఎన్నికలలో ఆంధ్రప్రాంతంలో (అంటే సర్కారు రాయలసీమ జిల్లాలు) కాంగ్రెస్ 136 స్థానాలు పోటీ చేసి 40 స్థానాలను, కమ్యూనిస్టు పార్టీ 67 స్థానాలలో పోటీ చేసి 41 స్థానాలను, టంగుటూరి ప్రకాశం నాయకత్వంలోని కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 82 నియోజక వర్గాలలో పోటీ చేసి20 స్థానాలను, ఎన్.జి. రంగా నాయకత్వంలోని కృషికార్ లోక్‌పార్టీ 63 చోట్ల పోటీచేసి 15 స్థానాలను, సోషలిస్టు 55 స్థానాలలో పోటీ చేసి 6 స్థానాలను, స్వతంత్రులు 18 స్థానాలను గెలుచుకున్నారు.

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతానికి 97 స్థానాలకు 1952లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 47, పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (అప్పట్లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం పూర్తిగా తొలగనందువల్ల కమ్యూనిస్టులు, ఇతర వామపక్షవాదులు ఈ

దీపక్

ఫ్రంట్ పేరుతో పోటీ చేశారు) 37, సోషలిస్టులు 11, స్వతంత్రులు 2, షెడ్యూల్డ్‌కాస్ట్ ఫెడరేషన్ 3 స్థానాలను గెలుచుకున్నాయి.

1953లో సర్కారు, రాయలసీమ జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచిన తరువాత, ప్రకాశం నాయకత్వంలోని మంత్రివర్గం పతనమవడంతో, 1957లో ఆంధ్ర ప్రాంతంలోని 196 స్థానాలకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ 119 స్థానాలలో, కమ్యూనిస్టు పార్టీ 15, కృషికార్ లోక్‌పార్టీ 22, ప్రజాపార్టీ 5, పి.ఎస్.డి. 13, (స్వతంత్రులు 22) స్థానాలలో గెలుపొందారు. 1956లో ఆంధ్రరాష్ట్రాన్ని, తెలంగాణా ప్రాంతాన్ని విలీనం చేసి ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పరచిన తరువాత వీరంతా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర శాసనసభ సభ్యులుగా 1962 వరకూ కొనసాగారు. అయితే తెలంగాణా ప్రాంతంలోని 104 నియోజక వర్గాలకు మాత్రం 1957లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ 68, కమ్యూనిస్టు పార్టీ 22, పి.ఎస్.పి. 1, ప్రజాపార్టీ 2, షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ 1, స్థానాలలో గెలుపొందాయి. (స్వతంత్రులు 10).

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర శాసనసభ ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని నియోజక వర్గాలన్నిటికీ కలిపి 1962లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో రాష్ట్రంలోని మొత్తం 300 నియోజక వర్గాలలో కాంగ్రెస్ 177, కమ్యూనిస్టుపార్టీ 51, స్వతంత్రపార్టీ 19, సోషలిస్టు పార్టీ 2, స్థానాలలో గెలుపొందాయి. (స్వతంత్రులు 51).

మరలా 1957లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 165, భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ.) 11, మర్క్సిస్టు పార్టీ 9, స్వతంత్రపార్టీ 29, జనసంఘ్ 3, ఎస్.ఎస్.పి. 1, ఆర్.పి.ఐ. 1 స్థానాలలో గెలుపొందాయి. (స్వతంత్రులు 68). ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే జనసంఘ్ పార్టీ(నేటి భారతీయ జనతాపార్టీ) మొట్టమొదటిసారిగా రాష్ట్ర శాసనసభలోకి అడుగుపెట్టింది. మరో విశేషమేమిటంటే కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయి విడివిడిగా పోటీచేసి శాసనసభలో తన బలాన్ని కోల్పోయింది. శాసనసభలో కమ్యూనిస్టుల బలం క్షీణించడం 1967 ఎన్నికలతోనే ప్రారంభమైంది.

ఐదు సంవత్సరాల తరువాత 1972లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ మొత్తం 287 స్థానాలకు 219 స్థానాలను గెలుపొందింది. రాష్ట్ర శాసనసభలో ఇంత ఎక్కువ స్థానాలను ఆ పార్టీ గెలుచుకోవడం ఇదే మొదలు. సి.పి.ఐ. 7, సి.పి.యం. 1, స్వతంత్రపార్టీ 2, ఎస్.టి.పి.ఎస్ 2, మజ్లీస్ పార్టీ3, స్థానాలు గెలుచుకున్నాయి. (స్వతంత్రులు 53). మజ్లీస్ పార్టీ రాష్ట్ర శాసనసభలో ప్రవేశించడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

1972 ఎన్నికల తరువాత దేశవ్యాపిత ప్రభావం కలిగిన పలు ప్రధాన రాజకీయ సంఘటనలు చోటు చేసుకున్నాయి. అత్యవసర పరిస్థితి అమలు కావడం, ఆ తరువాత

ఆలోచనలు అమలులో పెట్టకుండా వాటిగురించి వృథా సంభాషణలతో పొద్దు పుచ్చడం నిష్ఫలం - హెచ్.ఎఫ్. హాయిస్ రిచెస్

పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలలో జనతాపార్టీ అధికారంలోకి రావడం, కాంగ్రెస్‌పార్టీ ఇందిరా కాంగ్రెస్, కాంగ్రెస్ (అర్)గా చీలిపోయింది. ఈ ఘటనల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు 1978లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో డాక్టరు మర్రి చెన్నారెడ్డి నాయకత్వం వహించిన ఇందిరా కాంగ్రెస్ 175, జనతాపార్టీ 60, కాంగ్రెస్ (అర్) 30, సి.పి.యం. 8, సి.పి.ఐ. 6, మజ్లీస్ 3 స్థానాలు గెలుచుకున్నాయి. (స్వతంత్రులు 12)

కొత్తపరిణామాలు

1983 రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయానికి రాష్ట్ర రాజకీయాలలో కొత్త పరిణామాలు చేటు చేసుకున్నాయి. సినీనటుడు శ్రీ ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నికల బరిలోకి దిగారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కేవలం 60 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. పార్టీగా ఏర్పడి సంవత్సరం కూడా పూర్తికాక మునుపే తెలుగుదేశం 198 స్థానాలను గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. 3 దశాబ్దాలపాటు నిర్విరామంగా రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి సారిగా రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష స్థానంలోకి మారింది. ఈ ఎన్నికలలో సి.పి.ఐ. 4, సి.పి.ఎం. 5, బి.జె.పి. 3, జనతా 1, మజ్లీస్ 5, కాంగ్రెస్ (జె) 1, స్వతంత్రులు 12, తెలుగుదేశం పార్టీతో ఒప్పందం కుదుర్చుకుని పోటీచేసిన సంజయ్ విచార్‌మంచ్ 4 స్థానాలను గెలుచుకున్నాయి.

అత్యధిక స్థానాలను గెలుపొంది అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నుంచి శ్రీ నాదెండ్ల భాస్కరరావు నాయకత్వంలో కొంతమంది శాసనసభ్యులు 1984 ఆగస్టులో బయటకు రావడం, ఒక నెల రోజుల పాటు శ్రీ రామారావు ముఖ్యమంత్రి పదవిని కోల్పోవడం, శ్రీ నాదెండ్ల భాస్కరరావు మెజారిటీ నిరూపించుకోలేకపోవడంతో తిరిగి శ్రీ రామారావు ముఖ్యమంత్రి కావడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర శాసనసభను రద్దు చేసి మధ్యంతర ఎన్నికలు నిర్వహించమని శ్రీ రామారావు కోరిన ఫలితంగా 1985 రాష్ట్ర శాసనసభకు మరలా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.ఎం., జనతా, బి.జె.పి. ఒక కూటమిగా పోటీ చేశాయి. తెలుగుదేశం 202, సి.పి.ఐ 11, సి.పి.ఎం. 11, జనతాపార్టీ 3, బి.జె.పి. 8, స్వతంత్రులు 4, మజ్లీస్ 4 స్థానాలను గెలుచుకున్నాయి. కాంగ్రెస్‌పార్టీ 50 స్థానాలలో మాత్రమే గెలుపొందింది.

1989 ఎన్నికలు

1989లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో, దాదాపుగా ఏడు సంవత్సరాల పాటు రాష్ట్రాన్నేలిన తెలుగుదేశం పార్టీ అధికారాన్ని కోల్పోయింది. కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 182 స్థానాలను, తెలుగుదేశం 74, సి.పి.ఐ. 8, సి.పి.యం. 6, బి.జె.పి. 5, జనతాదళ్1, మజ్లీస్ 4, ఎ.సి.పి.ఐ. 1, సి.పి.ఐ.ఎం.ఎల్. 2 స్థానాలను గెలుచుకున్నాయి. మిగిలిన స్థానాలలో స్వతంత్రులు గెలుపొందారు.

పదునైన ప్రజాప్రాతినిధ్య చట్టం

ఇప్పటివరకూ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలు ఒక ఎత్తుకాగా రేపు డిసెంబరులో జరగనున్న ఎన్నికలు మరో ఎత్తుకాబోతున్నాయి. ఈసారి ఎన్నికలలో ప్రజా ప్రాతినిధ్యచట్టంలోని నిబంధనలన్నిటినీ కఠినంగా అమలు జరపబోతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాష్ట్ర అధికారులకు ఖచ్చితమైన సూచనలతో కూడిన ఆదేశాలను జారీ చేశారు.

ఎన్నికల నిబంధనలను ఏ మాత్రం ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని రాజకీయ పార్టీలను ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులను హెచ్చరించారు.

ఎన్నికల వ్యయం చట్ట పరిమితిని దాటకుండా చూసేందుకుగాను అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయానికి సంబంధించిన జమా లెక్కలకు ఒక ప్రత్యేక అక్కౌంట్ రిజిష్టర్‌ను నిర్వహించాలని కరపత్రాలు, పోస్టర్లు తదితర ప్రచార సామాగ్రి వ్యయాన్నంతటినీ ఎప్పటి కప్పుడు సవివరంగా పొందుపరచాలని, ఆ వివరాలను అధికారుల తనిఖీ చేయగలరని, ఏ మాత్రం తేడా వున్న వెంటనే చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో జిల్లాలవారీగా ఓటర్లు

శ్రీకాకుళం	1545093
విజయనగరం	1547812
విశాఖపట్టణం	2065775
తూర్పు గోదావరి	2896161
పశ్చిమ గోదావరి	2309399
కృష్ణా	2495222
గుంటూరు	2907358
ప్రకాశం	1836025
నెల్లూరు	1638898
చిత్తూరు	2256386
కడప	1660849
అనంతపురం	2184463
కర్నూలు	1956238
మహబూబ్‌నగర్	2020765
హైదరాబాద్	2038591
రంగారెడ్డి	1115042
మెదక్	1429759
నిజామాబాద్	1303506
అదిలాబాద్	1322564
కరీంనగర్	2120646
వరంగల్	1938356
ఖమ్మం	1452446
నల్గొండ	1991921

కరపత్రాలు, పోస్టర్ల ముద్రణ విషయంలో కూడా కఠిన నిబంధనలు విధించారు. వాటిని ఎవరి తరఫున ఎవరు ఎక్కడ ముద్రిస్తోంది వాటిలో వివరంగా వుండాలని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టడంకాని భయభ్రాంతులను చేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భారీ కటౌట్లు, బ్యానర్ల వినియోగాన్ని కూడా నిషేధించారు. లౌడ్ స్పీకర్ల వినియోగంపై కూడా పరిమితులు విధించారు. ఎన్నికల సంఘం విధించిన ఆంక్షలలో వేటిని ఉల్లంఘించినా తక్షణమే చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఇన్ని కఠినమైన నిబంధనల మధ్య ఎన్నికలు జరగడం రాష్ట్రంలో ఇదే ప్రథమం. దొంగ ఓట్లను, రిగ్గింగ్‌ను నివారించడానికి కూడా ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాటు చేస్తోంది. వీటన్నిటి దృష్ట్యా డిసెంబరు 1, 5 తేదీలలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఇంతకు మునుపెన్నడూ లేనంత శాంతి యుతంగా స్వేచ్ఛగా, సక్రమంగా జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

(మిగతా 33వ పేజీలో)

పొరపాట్లు చేయడం మానవసహజం అయితే వాటిని పక్కవాడి మీదకు నెట్టివేయడమే రాజకీయం - బిల్‌వాఘన్

భారతావనికి అన్నపూర్ణ మన వ్యవసాయరంగం

ఎం. వేణుగోపాలరావు

మంచిసాగుభూమి, జలవనరులు వున్న ఆంధ్రప్రదేశ్‌లో 70 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి వున్నారు. రాష్ట్ర విస్తీర్ణం 274.4 లక్షల హెక్టార్లలో 62.87 లక్షల హెక్టార్ల విస్తీర్ణం (22.91 శాతం) అటవీభూమి. మొత్తం సాగుభూమి 1.32 కోట్ల హెక్టార్లుకాగా, ఇందులో 86 లక్షల హెక్టార్లలో ఆహార ధాన్యాలను, 46 లక్షల హెక్టార్లలో ఇతర వంటలను వండిస్తున్నారు. దాదాపు 40.29 లక్షల హెక్టార్లకు సాగునీటి నదుపాయం వుంది. రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 1956-57లో 59.17 లక్షల టన్నుల నుండి 1993-94లో 122.77 లక్షల టన్నులకు పెరిగింది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చేందుకు 2000 నంవత్సరం నాటికి దాదాపు 185 లక్షల టన్నుల మేరకు ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాల్సి వుంటుంది. వ్యవసాయంపై ఆధారపడిన జనాభాలో ఎక్కువమంది ఆదాయాలను పెంచేందుకు, ఉపాధి కల్పనకు వ్యవసాయోత్పత్తిని నిలకడగా పెంచాల్సిన అవసరముంది. భూనంన్కరణలను నమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, సాగుకు అవసరమైన వివిధ నదుపాయాలను నకాలంలో నమకూర్చి, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేటట్లు చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ఉత్పాదకత, ఉత్పత్తి క్రమేణా పెరుగుతున్నాయి. దుర్భిక్షం, భూగర్భజలమట్టం వడిపోవడం, వరదలు, కాలువ చివరి భూములకు నీరందకపోవడం, తదితర కారణాలవల్ల ఆహారధాన్యాల ఉత్పత్తిలో హెచ్చుతగ్గులుంటున్నప్పటికీ, ఉత్పాదకత నిలకడగా పెరుగుతున్నది. 'నన్యవిప్లవం' సాధించిన కొన్ని రాష్ట్రాలతో పోల్చితే, ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పాదకతను ఇంకా పెంచుకొనడానికి ఎంతో అవకాశముందని న్పష్టమవుతుంది. రాష్ట్రంలో 1988-89లో రికార్డుస్థాయిలో 129.01 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. 1991-92 నుండి 1993-94 వరకు మూడేళ్ళలో ఆహారధాన్యాలను వండించిన సాగు విస్తీర్ణం వరుసగా 74.30 లక్షల హెక్టార్లు, 70.01 లక్షల హెక్టార్లు, 68.13 లక్షల హెక్టార్లు. కాగా, ఇదేకాలంలో హెక్టారుకు నగటు దిగుబడి వరుసగా, 15.75 క్వింటాళ్లు, 16.65 క్వింటాళ్ళు, 18.03 క్వింటాళ్లు. మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి వరుసగా 117.05 లక్షల టన్నులు, 116.58 లక్షల టన్నులు, 122.77 లక్షల టన్నులు. (గత మూడేళ్ళుగా ప్రవంచబాంకు రుణనహాయంతో కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో మురుగు పారుదల వ్యవస్థను మెరుగు చేసే వనుల అమలుకోనం రెండవ వంటను వేయలేదు) పై మూడేళ్ళ కాలంలో రాష్ట్రంలో వరుసగా 92.49 లక్షల టన్నులు, 87.92 లక్షల టన్నులు, 93.97 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరిగింది. ఈ కాలంలో హెక్టారుకు బియ్యం ఉత్పత్తి నగటున 24 క్వింటాళ్ళు, 24.95 క్వింటాళ్లు, 26.99 క్వింటాళ్ళుగా వుంది. వివిధ కారణాల వల్ల సాగు విస్తీర్ణం తగ్గినా, గత ఏడాది ఉత్పాదకతను పెంచి, ఉత్పత్తిని కూడా పెంచుకోగలిగాము. గత ఏడాది 30.28 లక్షల టన్నుల చమురు గింజలను ఉత్పత్తి చేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. ఇతర వంటల ఉత్పత్తిలో హెచ్చుతగ్గులున్నాయి. ప్రధానంగా గిట్టుబాటు ధర లభించక, చెరకు విస్తీర్ణం 1991-92లో 2.02 లక్షల హెక్టార్ల (150.57 లక్షల టన్నుల దిగుబడి) నుండి 1993-94లో 1.76 లక్షల హెక్టార్లకు (దిగుబడి 123.06 లక్షల టన్నులకు) వడిపోయింది.

1994-95లో 108 లక్షల టన్నుల బియ్యంతో నహా 137.36 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. 26 లక్షల టన్నుల చమురు గింజలను, 13.50 లక్షల బేళ్ళ వత్తిని, 6.20 లక్షల బేళ్ళ గోగును, 133.20 లక్షల టన్నుల చెరకును ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. 39 లక్షల హెక్టార్లలో వరితో నహా మొత్తం 52.67 లక్షల హెక్టార్లలో అధిక దిగుబడి వంగడాలను వేయాలని నిర్ణయం. మొత్తం 9.58 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను, 20.65 లక్షల టన్నుల రసాయనిక ఎరువులను 1994-95లో వంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత ఖరీఫ్‌లో 247622 క్వింటాళ్ళ వరి వంగడాలు, 71690 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనాలతో నహా మొత్తం 352097 క్వింటాళ్ళ విత్తనాలను నరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 907000 టన్నుల యూరియా, 73100 టన్నుల అమోనియం నల్ఫేట్, 72030 టన్నుల కాల్షియం అమోనియం నైట్రేట్, 11000 టన్నుల అమోనియం క్లోరైడ్ ఖరీఫ్‌లో నరఫరా చేయాలని నిర్ణయించారు.

1993-94 ఖరీఫ్, రబీ కాలాలలో మొత్తం రూ. 1978.63 కోట్ల మేరకు వంట రుణాలను నమకూర్చారు. ఈ ఏడాది మొత్తం రూ. 2220 కోట్ల మేరకు వంట రుణాలను నమకూర్చాలని ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. ఇందులో నహకార నంస్థల ద్వారా ఖరీఫ్‌లో రూ. 648.25 కోట్లు, రబీలో రూ. 90 కోట్లు నమకూర్చుతారు. వాణిజ్య బాంకుల ద్వారా ఖరీఫ్‌లో రూ. 1461.75 కోట్ల మేరకు వంట రుణాలను నమకూర్చుతారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి నంస్థ, మార్క్‌ఫెడ్, ఆగ్రోస్, చమురు గింజలపై పెంపకందారుల నమాఖ్య, హాకాల ద్వారా విత్తనాలు, ఎరువులు, క్రిమి నంహారకాల కొనుగోలుకు రైతులకు న్వల్ప కాలిక రుణాల కింద 1993-94లో రూ. 15.55 కోట్ల మొత్తాన్ని నమకూర్చారు. 1994-95లో ఖరీఫ్‌లో రూ.65 కోట్లు, రబీలో రూ. 40 కోట్లు న్వల్పకాలిక రుణాల కింద నమకూర్చాలని ప్రణాళిక రూపొందించారు.

1960 దశకం మధ్యవరకు సాంప్రదాయక రకాల విత్తనాలనే వినియోగించగా, ఆ తరువాత అధిక దిగుబడి వంగడాలను అభివృద్ధి చేసి, వంపిణీ చేయడం క్రమేణా పెరిగింది. రాష్ట్రంలో ఈ విత్తనాల నరఫరా 1970-71లో 2.58 లక్షల క్వింటాళ్ళ నుండి 1991-92లో 8.73 లక్షల క్వింటాళ్ళకు పెరిగింది. ఎనిమిదవ ప్రణాళికాంతానికి దానిని 10.80 లక్షల క్వింటాళ్ళకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అదేవిధంగా రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగం 1970-71లో 2.92 లక్షల టన్నుల నుండి

పుష్కలంగా వున్న సరుకుకు కృత్రిమ కొరత వుండదు - గ్రీకుసామెత

1990-91లో 16.19 లక్షల టన్నులకు పెరిగింది. ఎనిమిదవ ప్రణాళికాంతానికి ఎరువుల వాడకాన్ని 21 లక్షల టన్నులకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అధిక దిగుబడి వంగడాలకు సంబంధించి ప్రస్తుతం ఖరీఫ్‌లో 85 శాతం రబీలో 100 శాతం వరి వంగడాలను వినియోగిస్తున్నారు. అధిక దిగుబడి వంగడాల వినియోగంతోపాటు పంటలకు తెగుళ్ళు సోకడం కూడా పెరగడంతో, తెగుళ్ళ నివారణకు, పంట నష్టాన్ని నివారించేందుకు సస్యరక్షణ చర్యలను సకాలంలో తీసుకొనేందుకు విస్తృతంగా చేసిన ప్రయత్నాలు రైతాంగంలో చైతన్యాన్ని పెంచాయి. 1980-81లో 9300 టన్నుల నుండి 1990-91లో 13520 టన్నులకు క్రిమి సంహారకాల వాడకం పెరిగింది. దేశంలో వాడుతున్న క్రిమి సంహారకాలలో దాదాపు 25 శాతం మన రాష్ట్రంలోనే వినియోగిస్తున్నారు. సస్యరక్షణకు రసాయనిక క్రిమి సంహారకాలు సాధ్యమైనంత తక్కువగా వాడి, పరిసరాల కాలుష్యాన్ని నివారించే వ్యూహంతో సమీకృత సస్యరక్షణ విధానానికి ప్రస్తుతం ప్రాధాన్యతనిస్తున్నారు. వ్యవసాయక, పర్యావరణ వ్యవస్థల మధ్య సమతూకంతో తెగుళ్ళను ప్రకృతి సిద్ధంగా అదుపుచేసే విధానాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నది. పంట తెగుళ్ళకు కారణమవుతున్న వివిధ రకాల క్రిమి, కీటకాలను అరికట్టేందుకు, వాటి పునరుత్పత్తి శక్తిని, గ్రుడ్లను నాశనం చేసే వైరస్, బాక్టీరియా, ఫంగస్‌లను ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసి, పొలాలలో ప్రయోగించే పద్ధతులకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నది. ఇందుకోసం జిల్లాకు ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. అదేవిధంగా, భూమిలోనే సహజంగా జీవ ఎరువుల పెంపుదలకు ప్రయోగశాలల్లో అభివృద్ధిచేసిన రైజోబియం, బ్లూగ్రీన్ ఆల్గే, ఎజిటో బాక్టీరియా వంటి వాటిని వినియోగించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలకు 1994-95 బడ్జెట్‌లో రూ. 67.20 కోట్లు కేటాయించారు. కేంద్ర ప్రతిపాదిత, కేంద్ర ప్రభుత్వ పథకాల నిమిత్తం ఈ ఏడాది కేంద్రం వాటాగా రూ. 49.18 కోట్లుకేటాయించారు. వరి పండించే ప్రాంతాలలో ఆ పంట విధానాలలో భాగంగా అమలుజేసేందుకు సమగ్ర తృణ ధాన్యాల అభివృద్ధి కార్యక్రమం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ. 4.87 కోట్ల మేరకు పరిపాలనాపరమైన మంజూరునిచ్చింది. జాతీయ కాయధాన్యాల అభివృద్ధి ప్రాజెక్టు కింద 1994-95లో రూ. 1.86 కోట్లు వ్యయం కాగల పథకాలకు కేంద్రం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది. దీని నిమిత్తం కేంద్రం రూ. 1.40 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 46.67 లక్షల మొత్తాలను సమకూర్చుతున్నాయి. వాణిజ్య పంటలకు సంబంధించి, కేంద్ర ప్రతిపాదిక పత్తి అభివృద్ధి కార్యక్రమానికి ఈ ఏడాది రూ. 86.44 లక్షలు సమకూరుస్తున్నారు. కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం మొత్తాలను సమకూర్చే ఈ పథకాన్ని గుంటూరు, ప్రకాశం, కర్నూలు, ఆదిలాబాదు, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాలలో అమలు చేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో గోగు అభివృద్ధి పథకానికి ఈ ఏడాది కేంద్రం రూ. 30.72 లక్షలకు పరిపాలనాపరమైన అనుమతినిచ్చింది. రాష్ట్రంలో పసుపు, మిర్చి, ధనియాలు, నల్ల మిరియాలు, తదితర దినుసుల సమగ్ర అభివృద్ధి కార్యక్రమానికి రూ. 1.36 కోట్ల మేరకు కేంద్రం ఆమోదం తెలిపింది. వర్షాధారిత ప్రాంతాలలో జాతీయ వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రాజెక్టు కింద ఎనిమిదవ ప్రణాళికలో కేంద్రం రాష్ట్రానికి రూ. 78.86 కోట్లు కేటాయించింది. ఇందులో 75 శాతం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గాను, 25 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి రుణంగాను లభిస్తున్నది. 1990-91 నుండి రాష్ట్రంలో 19 జిల్లాలలో 94 వాటర్ షెడ్‌లలో ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నది. ఈ ఏడాది దీనికోసం రూ. 12.27 కోట్లమేరకు కార్యాచరణ ప్రణాళికను ఆమోదించారు.

ప్రపంచబాంకు రుణ సహాయంతో అమలు చేయతలపెట్టిన సమగ్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం కింద వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టు పురుగుల పెంపకం, తోటలు, రొయ్యలు, చేపల పెంపకం, పశు సంవర్ధనకు సంబంధించి కూడా శిక్షణనీయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలలో పని చేస్తున్న కార్మికులలో 60 శాతం మంది వ్యవసాయ కార్మిక మహిళలకు శిక్షణ నిచ్చేందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వ సహాయంతో ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. వ్యవసాయం, పాడి పరిశ్రమ, తోటల పెంపకం తదితరాలలో ఈ మహిళలకు శిక్షణనిచ్చి, ఉత్పత్తిని పెంచి, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఆరు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ఏడాది నుండి అయిదేళ్ళపాటు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

ప్రతికూల పరిస్థితులవల్ల వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడిలో తగ్గుదలను సాధ్యమైనంత వరకు నివారించేందుకు ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని రూపొందిస్తున్నారు. రుతు పవనాలు ఆలస్యంగా ప్రారంభం కావడం, ఎక్కువకాలం వర్షాభావ పరిస్థితులేర్పడటం, వర్షాకాలం త్వరగా ముగియడం, భారీగా వర్షాలు కురిసి పంటల వివిధ దశలలో వరదలు రావటం వంటి ప్రతికూల పరిస్థితులలోను ముఖ్యంగా వర్షాధారిత ప్రాంతాలలోను, తరచుగా వరదలకు గురయ్యే ప్రాంతాలలోనూ ఈ విధానం ఎంతో ఉపయోగకరం. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రజ్ఞులతో సంప్రదించి, ఇలాంటి పరిస్థితలలో జిల్లా వారీగా, నెలవారీగా వేయాల్సిన ప్రత్యామ్నాయ పంటలను, అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులను సూచిస్తూ ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని రూపొందించి ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అమలు చేసింది.

దుర్భిక్షం, వరదలు, తదితర కారణాల వల్ల పంటలు పండని రైతులకు కొంతమేరకు ఆర్థిక సహాయం అందించేచర్యగా పంటల భీమా పథకాన్ని 1985 ఖరీఫ్ నుండి రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. పంట కోల్పోయిన రైతులకు తదుపరి సీజన్‌లో రుణం పొందే అర్హతను కల్పించడానికి, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, చమురు గింజల ఉత్పత్తికి సహాయం చేసేందుకు ఈ పథకం దోహదం చేస్తున్నది. ఖరీఫ్‌లో 13 పంటలు, అంటే, వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగి, కొర్ర, కంద, పెసర, మినుము, ఉలవ, వేరుశనగ, నువ్వులు, ఆముదం పంటలకు, రబీలో తొమ్మిది పంటలకు అంటే పైవాటిలో కంది, ఆముదం, సజ్జ, కొర్ర మినహా మిగిలిన పంటలకు ఈ పథకం వర్తిస్తుంది. రబీలో గత ఏడాది నుండి కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో ప్రొద్దు తిరుగుడు పువ్వు, నువ్వుల పంటలకు కూడా ఈ భీమా పథకాన్ని వర్తింప చేశారు. ఈ పథకం కింద సహకార కేంద్ర బాంకులు, వాణిజ్య బాంకులు, గ్రామీణ బాంకుల నుండి పైన

(మిగతా 35వ పేజీలో)

తెలివైనవాడిగా అందరికీ కనిపించాలన్న ఆశే, మనల్ని తెలివిహీనుల్ని చేస్తుంది - లారోష్ ఫొకాల్డ్

ఇబ్బడిగా నీరుంటే ముబ్బడిగా పంట

సంక్షేమ పథకాల అమలు ఎంత ముఖ్యమైనా అభివృద్ధి పథకాలు అంతకన్నా ముఖ్యమని చెప్పక తప్పదు. అభివృద్ధి పథకాలలో ముఖ్యమైనవి నీటిపారుదల పథకాలు. వ్యవసాయాధారితమైన ఆంధ్ర ప్రదేశ్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్ళాలంటే నీటి పారుదల పథకాల అమలు ఒక్కటే శరణ్యం. కృష్ణానది మిగులు జలాలపై బచావత్ ట్రిబ్యునల్ అవార్డు వల్ల సంక్రమించిన అదనపు హక్కు 2000 సంవత్సరంతో ముగుస్తున్నందున ఈ ఆరు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌కు నీటిపారుదల రంగంలో ఎంతో ముఖ్యమైనవి.

రాష్ట్రంలోని అనావృష్టి పీడిత ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి, తద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి సాగునీటి ప్రాజెక్టులపైనే ఆధారపడి వున్నందున బడ్జెట్ కేటాయింపులలో ఈ రంగానికి విశేష ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంటుంది. 1994-95 సంవత్సరంలో ప్రణాళిక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.620.29 కోట్లు కేటాయించింది. ఇందులో రూ. 438 కోట్లు కేవలం భారీ, మధ్యతరహా సాగునీటి పథకాలకు ప్రత్యేకించడమైనది.

తెలుగుగంగ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఒకటో దశ, శ్రీశైలం కుడిగట్టు కాల్వ, వంశధార ఒకటో దశ, శ్రీశైలం ఎడమగట్టు కాల్వ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరదనీటి కాల్వ, నిజాంసాగర్, సుంకేసుల, గాలేరు-నగరి, హంద్రి-నీవా, డెల్టా డ్రైనేజి పథకాలు రాష్ట్రంలో చేపడుతున్న భారీ నీటిపారుదల ప్రాజెక్టులు. అమలు చేస్తున్న వివిధ భారీ నీటి పారుదల పథకాల వల్ల 1994-95 సంవత్సరంలో అదనంగా 91.95 వేల హెక్టార్ల విస్తీర్ణానికి సాగునీటి సదుపాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు.



మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 35.10 కోట్ల మొత్తాన్ని సమకూర్చారు. ఇందులో ఇప్పటికే అమలులో వున్న 19 ప్రాజెక్టులకు రూ. 31.10 కోట్లు, నాలుగు కొత్త మధ్యతరహా ప్రాజెక్టుల కోసం రూ. 1.55 కోట్లు కేటాయించారు. ఖమ్మం జిల్లా పాలెంవాగు, విశాఖపట్నం జిల్లా పెద్దేరు మధ్యతరహా నీటి ప్రాజెక్టులను ఇటీవలే కేంద్ర జలసంఘం ఆమోదించింది. వీటిని రూ. 95 లక్షల పెట్టుబడితో పూర్తి చేయాల్సివుంది. 1994-95 సంవత్సరంలో మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టుల కింద రాష్ట్రంలో 14986 హెక్టార్లు అదనంగా సాగు అవుతుందని అంచనా వేశారు.

పి. సత్యమూర్తి

సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు నీటి వినియోగం, ఆయకట్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం 1974లో ఆయకట్టు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. సమగ్ర నీటి యాజమాన్యం 'వారబంది' పద్ధతులలో భూమి అభివృద్ధి పనుల పర్యవేక్షణలను ఈ సంస్థ నిర్వహిస్తుంది. 1994-95 సంవత్సరంలో ఈ సంస్థ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1275.02 లక్షల మొత్తాన్ని కేటాయించింది. అంతేకాకుండా వరద నియంత్రణ పథకాల అమలు కోసం కోటి రూపాయలు కేటాయించింది.

కృష్ణా, గోదావరి నదుల వల్ల వచ్చే వరదల మూలంగా ముంపునకు గురి అయ్యే 10 లక్షల హెక్టార్ల డెల్టా భూములను రక్షించేందుకు తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టు కింద భారీ మధ్యతరహా డ్రైనులు, పెన్నార్ డెల్టాలోని మధ్యతరహా డ్రైనులు అభివృద్ధి పరచేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 21 కోట్లు కేటాయించింది.

కృష్ణాజలాల వినియోగం

ఆంధ్రప్రదేశ్‌లోని భారీ నీటి పారుదల ప్రాజెక్టులలో ముఖ్యమైనది తెలుగుగంగ. మద్రాసు మహానగరానికి తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు తీవ్ర అనావృష్టి ప్రాంతమైన రాయలసీమకు సాగునీటి సౌకర్యం కల్పించడం తెలుగుగంగ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. కృష్ణా జిల్లాలో నితమ వాటాలో ఐదు శతకోటి ఘనపుటడుగులు (టి.ఎం.సి.) నీటిని మద్రాసుకు ఇచ్చేందుకు మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు 1976 ఏప్రిల్ నెలలో అంగీకరించాయి. దీని ప్రకారం శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 15 టి.ఎం.సి.ల నీటిని మద్రాసుకు తరలిస్తారు. ఇందులో భాగంగా కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని 233000 హెక్టార్ల భూమి కూడా సాగులోనికి వస్తోంది. ఈ ప్రాజెక్టు రూపకల్పన చేసినపుడు అంటే 1983 నవంబరులో అంచనాల ప్రకారం ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చు రూ. 636.53 కోట్లు కాగా, 1985-86 సంవత్సరం నాటికి రూ. 843.27 కోట్లకు పెరిగింది. 1990 జూన్ నాటికి అంచనా వ్యయం రూ. 1003.60 కోట్లకు చేరింది. తెలుగుగంగ పనులు వేగంగా జరగడంతో 1995 జూన్ నాటికి కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని 40 వేల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటిని, మద్రాసు నగరానికి తగు నీటిని విడుదల చేసేందుకు కార్యక్రమం రూపొందించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలో భాగం పంచుకోవాల్సిన తమిళనాడు ప్రభుత్వం 1991-95 వరకు మొత్తం రూ. 132 కోట్లు మాత్రమే చెల్లించింది. 1994-95 సంవత్సరానికి తెలుగుగంగ నిర్మాణ వ్యయం రూ. 1120 కోట్లకు చేరింది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ. 60 కోట్లు దీనికోసం కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర పరిసరాలు, అటవీ మంత్రిత్వశాఖ ఆమోదం తెలుపగా అంతర్ రాష్ట్ర అంశాలు, సాంకేతిక జల విజ్ఞాన సంబంధమైన అంశాలకు ఇంకా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించాల్సి వుంది. ప్రస్తుతం వున్న అంచనాల ప్రకారం

అహంభావులు రెండు రకాలు, వున్నదని ఒప్పుకొనేవారు, ఒప్పుకోనివారు - లారెన్స్ జె. పీటర్

1999-2000 సంవత్సరానికి తెలుగుగంగ పూర్తి అయ్యే అవకాశాలు వున్నాయి.

గోదావరిజలాల వినియోగం

అంతర్ రాష్ట్ర సంబంధాలతో ముడిపడి కేంద్ర అనుమతి కోసం నిరీక్షిస్తున్న మరో భారీ ప్రాజెక్టు వంశధార ప్రాజెక్టు రెండవ దశ. శ్రీకాకుళం జిల్లా నేరడి వద్ద బ్యారేజి నిర్మించి 14355 టి.ఎం.సి.ల నీటిని ఉపయోగించు కోవడం ద్వారా శ్రీకాకుళం జిల్లాలో 23712 హెక్టార్ల విస్తీర్ణానికి సాగునీటి సదుపాయం సమకూర్చడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టు ప్రాథమిక అంచనా రూ. 154.35 కోట్లు కాగా ప్రస్తుతం ఇది 501.23 కోట్లకు చేరింది.

రిజర్వాయరు నిర్మాణం వల్ల ముంపునకు గురి అయ్యే ప్రాంతాల నష్టపరిహారం విషయంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదం ఇంకా పరిష్కారం కావలసివుంది. ఫలితంగా ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. దీనికోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఇప్పటికే పలుమార్లు జరిగినా ఇంకా పురోగతి సాధించాల్సివుంది. 1994-95 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు కోసం రూ. 78.60 లక్షలు కేటాయించారు.

నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో మొత్తం 641 వేల హెక్టార్ల ఆయకట్టు అభివృద్ధికి నిర్దేశించిన ప్రాజెక్టు శ్రీరాంసాగర్. మొదటి దశలో 411 వేల హెక్టార్లు రెండోదశలో 230 వేల హెక్టార్లు సాగునీటి సౌకర్యం పొందుతాయి. నిజామాబాదు జిల్లా పోచంపాడు వద్ద నిర్మించే రెండోదశకు ప్రపంచబాంకు సాయం లభిస్తోంది. 1994-95 సంవత్సరంలో రూ. 400 కోట్ల వ్యయంతో ఎగువ మానేరు వంపిణీ వ్యవస్థ స్థాయిని పెంచడం లాంటి మిగులు వనులను చేవట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది.

శ్రీశైలం కుడిగట్టు కాల్వతో బాటు ఆంధ్రప్రదేశ్ -II ప్రాజెక్టుగా దీన్ని వ్యవహరిస్తారు. ప్రపంచబాంకు సాయంతో ఆంధ్రప్రదేశ్ -II ప్రాజెక్టు వనులలో వేగం పుంజుకుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలో 291000 హెక్టార్లకు సాగునీటి సౌకర్యం కల్పించే పోలవరం ప్రాజెక్టు ఎన్నో బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు దీనికై స్పష్టమైన హామీ ఇవ్వడంతో మళ్ళీ ఆశలు చిగిరిస్తున్నాయి. అంతర్ రాష్ట్ర వివాదాలు పరిష్కారం అయినా, కేంద్ర జలసంఘం అనుమతి లభించినా 1989-90 నాటికే అంచనా వ్యయం రూ. 3030 కోట్లకు చేరడంతో అంత పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి భారం అవుతుంది. అందుకోసం దీన్ని కేంద్ర ప్రాజెక్టుగా స్వీకరించాలనే డిమాండు వినిపిస్తోంది. 1994-95 సంవత్సరానికి రూ. 10 లక్షలు కేటాయించిన ఈ ప్రాజెక్టును ఎనిమిదో పంచవర్ష ప్రణాళికలో చేర్చారు.

తుంగభద్ర పథకాలు

తుంగభద్ర ప్రాజెక్టు దిగువస్థాయి కాలవ ఆధునీకరణ, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాల్వ రెండోదశ వనుల కోసం ప్రభుత్వం ఈ ఏడాది నిధులు కేటాయించింది. కర్నూలు- కడవ కాల్వ ఆధునీకరణ, సుంకేసుల ఆధునీకరణ అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణం వనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో 1315 హెక్టార్లకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు నిర్దేశించిన గాలేరు నగరి కాల్వ ప్రాజెక్టును సాంకేతిక ఆమోదం కోసం కేంద్ర జలసంఘానికి వంపారు. ఈ ఏడాది ఈ ప్రాజెక్టు వనులు చేవట్టేందుకు రూ. 10 కోట్లు కేటాయించారు. తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టులో భాగంగా 24282 వేల హెక్టార్ల ఆయకట్టు అభివృద్ధికి నిర్దేశించిన పులివెందుల బ్రాంచి కాల్వ వనులు కూడా చురుకుగా సాగుతున్నాయి.

దర్యాప్తు, పరిశోధన స్థాయిలో వున్న హంద్రి నీవా సుజల స్రవంతి పథకం రాయలసీమకు మరో వరప్రసాదం లాంటిది. మొదట చేసిన ప్రతిపాదనలు అంతర్‌రాష్ట్ర ఇబ్బందులతో వున్నందున సాధ్యమైనంత వరకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ఏర్పాటును తప్పించే ఉద్దేశ్యంతో నీటిని వంప్ చేసే ప్రక్రియను తుంగభద్ర నది నుంచి శ్రీశైలం రిజర్వాయర్‌కు మార్చారు. ఈ మార్పులతో ప్రాజెక్టు ఖరారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి



దుర్భిక్షప్రాంతాలలో

తీవ్ర కరవు ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాకు జీవం లాంటిది జూరాల ప్రాజెక్టు. ఖరీఫ్‌లో 40800 హెక్టార్లు, రబీలో 6400 హెక్టార్ల ఆయకట్టుకు 17,84 టి.ఎం.సి.ల కృష్ణా జలాలను వినియోగించుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. కాల్వలకు లైనింగ్ పూర్తి అయిన తర్వాత అదనంగా మరో 12 వేల హెక్టార్ల ఆయకట్టు దీనికి కలపాలని ప్రతిపాదించడమైనది. జూరాల మట్టిడ్యామ్, ప్రధాన రెగ్యులేటర్లు పూర్తి అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోనే ప్రతిపాదించిన భీమా ఎత్తిపోతల ప్రాజెక్టు నివేదికను ఇటీవలే కేంద్ర జలసంఘానికి వంపారు. మొత్తం రూ. 660 కోట్లు దీనికి ఖర్చు అవుతాయి. ఎనిమిదో పంచవర్ష ప్రణాళికలో చేర్చిన ఈ ప్రాజెక్టు కోసం 1994-95 సంవత్సరంలో రూ. 10 లక్షలు కేటాయించారు.

ఇవేకాకుండా జాతీయ నీటి యాజమాన్యం ప్రాజెక్టు కింద సాగునీటి వ్యవస్థను మెరుగు పరచేందుకు భారీ, మధ్య తరహా రంగాలలో 10 ఉప ప్రాజెక్టులు కూడా చేపట్టారు. నెట్టంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు, దుమ్ముగూడెం, తాటిపల్లి, ఎల్లంపల్లి బ్యారేజీలు ప్రాణిహిత, గుండ్లకమ్మ లాంటి ఎనిమిది పథకాల సవివరమైన దర్యాప్తును చేపట్టడుతున్నారు. గిరిజన ఉప ప్రణాళిక కింద తలిపేరు, సాత్నాల, గుండ్లవాగు, మద్దిగెడ, చెలమలవాగు వనులను చేపట్టారు.

(మిగతా 27వ పేజీలో)

అల్పులొనరించు దుష్కలహంబు కూడ/చేరువై యున్న ఘనులకు చేటు తెచ్చు - మంచన

చిన్నతరహా నీటిపారుదల—భారీ ఫలితాలు

కేతవరపు రమణమూర్తి

తక్కువ పెట్టుబడులతో, స్వల్పకాలంలో అత్యధిక ఫలితాలను అందివ్వగల చిన్నతరహా సాగునీటి పథకాలు వ్యవసాయాభివృద్ధి విషయంలో అత్యంత కీలక పాత్ర వహిస్తాయి. రాష్ట్రంలో అభివృద్ధి చెందని ప్రాంతాలకు, ప్రధానంగా తరచు అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాలకు సాగునీటిని అందివ్వడంలో భారీ, మధ్యతరహా సాగునీటి పథకాలకంటే చిన్నతరహా సాగునీటి పథకాలే అత్యంత అనుకూలమైనవి, ఉపయుక్తమైనవి. పైపెచ్చు చిన్నతరహా సాగునీటి పథకాలకు స్థానికంగా లభ్యమయ్యే కూలీలనే వినియోగించుకోవచ్చు. అంటే చిన్నతరహా సాగునీటి పథకాల వల్ల మారుమూల ప్రాంతాలకు సాగునీటిని అందివ్వడమే కాకుండా, స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా ఉపాధి కూడా కల్పించవచ్చు. చిన్నతరహా సాగునీటి పథకాల వల్ల ఇన్ని ప్రయోజనాలు వుండబట్టే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచవర్ష ప్రణాళికలోనూ చిన్నతరహా సాగునీటికి సముచిత ప్రాముఖ్యతను ఇస్తూ వచ్చింది.

మరింత ఎక్కువగా కేటాయింపులు

1990-91 సంవత్సరంలో చిన్నతరహా సాగునీటి పథకాలపై రూ. 32.73 కోట్లు ఖర్చు చేసి 8.2 వేల హెక్టార్ల భూమికి; 1991-92 కాలంలో రూ. 45 కోట్లు వెచ్చించి 15 వేల హెక్టార్ల భూమికి; 1992-93 సంవత్సరంలో రూ. 33 కోట్లు ఖర్చు చేసి దాదాపుగా పదివేల హెక్టార్ల భూమికి సాగునీటి సదుపాయం కల్పించారు. ఇదికాక, 1993 సంవత్సరాంతానికి మన రాష్ట్రంలో దాదాపు 300 ఎత్తిపోతల పథకాలు, 13 వేల భూగర్భజల పథకాలు అమలులోకి వచ్చాయి. వీటి వల్ల దాదాపు మూడు లక్షల హెక్టార్ల భూమికి సాగునీటి సదుపాయం కలిగింది.

మన రాష్ట్రంలో ఈ చిన్నతరహా సాగునీటికి సంబంధించిన కార్యక్రమాలను, పథకాలను సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖ,

చిన్నతరహా నీటిపారుదల



చిన్నసాగునీటి వనరులకు ప్రణాళికా కేటాయింపులు

ప్రణాళిక	పెట్టుబడి (రూ. కోట్లలో)	నీరు అందించిన విస్తీర్ణం (లక్షల. హె)
మొదటి	5.00	0.74
రెండవ	11.00	1.28
మూడవ	28.93	1.88
నాలుగవ	19.24	1.49
ఐదవ	43.35	1.21
ఆరవ	77.62	1.32

పంచాయితీ రాజ్ శాఖ, రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ, భూగర్భజల శాఖలు అమలు చేస్తున్నాయి.

చిన్నతరహా సాగునీటి సంవత్సరం

చిన్నతరహా సాగునీటి పథకాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ 1993-94 ఆర్థిక సంవత్సరాన్ని 'చిన్నతరహా సాగునీటి సంవత్సరం'గా రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. అనావృష్టి ప్రాంతాలలోను, గిరిజన ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను చిన్నతరహా సాగునీటి పథకాలను సత్వరం అమలు చేయాలని, అవసరమైతే అంచనాలు, కేటాయింపులకు మించిన పనులను కూడా చేపట్టమని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అనావృష్టి పీడిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలోని సాగునీరు - తాగునీరు సమస్యను పరిష్కరించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి 1993-94 సంవత్సరానికి కేటాయించిన మొత్తానికి రెండింతల విలువగల పనులను పరిపాలనాత్మకంగా మంజూరు చేయడానికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అనుమతించింది. ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్ర వ్యాపితంగా వివిధ జిల్లాలలో జిల్లా కలెక్టర్లు రూ. 88.68 కోట్ల విలువగల 4287 చిన్నతరహా సాగునీటి పనులను ఆమోదించారు. ఈ పనుల ద్వారా 93 సంవత్సరాంతానికి దాదాపుగా 20000 ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించారు. 'చిన్నతరహా సాగునీటి సంవత్సరం'గా ప్రకటించిన 1993-94 సంవత్సరంలో మంజూరైన చిన్నతరహా సాగునీటి పథకాలు సంపూర్ణంగా పూర్తయేసరికి 2.32 లక్షల ఎకరాలు స్థిరీకరించవచ్చు. మరో 35000 ఎకరాలకు అదనంగా సాగునీటి సదుపాయం కల్పిస్తారు. ఈ పథకాల ద్వారా లబ్ధిపొందేవారు లక్షయాభైవేల మంది వుంటారని ప్రభుత్వ అంచనాలు తెలుపుతున్నాయి. 'చిన్నతరహా సాగు నీటి సంవత్సరం'లో మొదలైన ఈ కార్యక్రమాలు, పథకాల ఫలితాలు 1995-96 సంవత్సరం ప్రారంభకాలానికి ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. స్వాతంత్ర్యానంతర కాలంలో ఏ సంవత్సరంలోనూ ఇవ్వనంత ప్రాధాన్యతను 1993-94 సంవత్సరంలో చిన్నతరహా సాగునీటి పథకాలకు ఇచ్చారు.

సర్వజ్ఞుడైనా ఒంటరిగా నిర్ణయం తీసుకోవడం తప్పు - సంస్కృతసూక్తి

8వ ప్రణాళిక కింద 1994-95 వార్షిక బడ్జెట్ అంచనాలలో చిన్నతరహా సాగునీటి కార్యక్రమాలు వథకాలకు రూ. 100 కోట్లు రూపాయిలను కేటాయించారు. అందులో సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖ వనులకు రూ. 84.25 కోట్లు, వంచాయితీ రాజ్ శాఖ చేవట్టే చిన్నతరహా సాగునీటి వథకాలకు రూ. 8.75 కోట్లు, రాష్ట్ర సాగునీటి అభివృద్ధి నంన్థ కార్యక్రమాలకు అయిదు కోట్ల రూపాయలు, భూగర్భజల శాఖకు రెండు కోట్ల రూపాయలను కేటాయించారు.

రాష్ట్రంలో తుఫాను అత్యవనర పునర్నిర్మాణ ప్రాజెక్టు కార్యక్రమం కింద 202 చేవట్టిన వనులలో 95 శాతం వనులు 1994 ఆర్థిక నంవత్సరం ఆరంభం నాటికే పూర్తయ్యాయి. మిగిలిన వాటిని 1994-95 నంవత్సరంలో పూర్తి చేయాలని నిర్ణయించారు. నెదర్లాండ్ ప్రభుత్వ నహాయంతో రూ. 11.50 కోట్లు ఖర్చు కాగల ఒక ఎత్తిపోతల సాగునీరు - తాగునీరు వథకాన్ని చేవట్టారు. దీని వల్ల వదివేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. ఈ వథకాన్ని 1994-95 నంవత్సరంలో పూర్తి చేయాలని నిర్ణయించారు. వంచాయతీరాజ్ శాఖ అధ్వర్యంలో రాష్ట్రం మొత్తం మీద 70.474 సాగునీటి వనరులు వున్నాయి. వీటి ద్వారా ప్రస్తుతం 6.03 లక్షల హెక్టార్లు భూమి సాగవుతోంది. చెరువులకు గండ్లు పూడ్చి, ప్రత్యేక మరమ్మతులను చేసి 1994-95 నంవత్సరంలో 17325 హెక్టార్ల ఆయకట్టును స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు రూ. 8.75 కోట్లు కేటాయించారు.

రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ

రాష్ట్ర సాగునీటి అభివృద్ధి నంన్థ ద్వారా అనేక ఎత్తిపోతల సాగునీటి వథకాలు, బోరుబావులు, గొట్టపుబావులు, ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల నిర్మాణ వథకాల దర్యాప్తు అమలు, నిర్వహణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1994-95 నంవత్సరంలో ఈ నంన్థ చేవట్టే కార్యక్రమాలకు అయిదు కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ కార్యక్రమాల ద్వారా 3372 హెక్టార్ల భూమికి సాగునీటిని అందివ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అనంతవురం, కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని వాటర్‌షెడ్ ప్రాంతాలలో క్లస్టర్ ఎప్రోచ్ మీద రీచార్జి నిర్మాణాలుగా ఊట చెరువులు, చెక్‌డ్యాముల నిర్మాణాన్ని చేవట్టడానికి ఈ పైలట్ ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టు తొలిదశ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలో 1994-95 నంవత్సరంలో ఊట చెరువులు, చెక్‌డ్యాముల నిర్మాణ వనులను చేవట్టాలని నిర్ణయించారు. ఇందుకోనం వార్షిక బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు కేటాయించారు.

రెండు లక్షల నాలుగు వేల ఎకరాలకు సాగునీటి నదుపాయం కల్పించేందుకు రూ.368 కోట్లు ఖర్చుకాగల 127 చిన్నతరహా సాగునీటి వథకాలను రూపొందించి, వీటికి నహాయం చేయవలసిందిగా ప్రవంచ బాంకును అర్థించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు నివేదికను త్వరలోనే ప్రవంచ బాంకుకు సమర్పించనున్నారు.

విదేశీఆర్థికసహాయం

ఐరోపా ఆర్థిక నమాజ ఆర్థిక నహాయం కింద ఇంతకు పూర్వమే 27 చిన్నతరహా సాగునీటి వథకాలను చేవట్టారు. వీటివల్ల ఇరవై వేల ఎకరాలకు పైగా భూమికి సాగునీరు అందుతుంది. ఈ వథకాన్ని 95 జూన్ నాటికి పూర్తి చేస్తారు. ఇవ్పుడు రెండవ దశ నహాయం కింద రూ. 240 కోట్లు ఖర్చు కాగల 1670 వనులను చేవట్టి 1.83 లక్షల ఎకరాల భూమికి సాగునీటి నదుపాయం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు నంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నమర్పించింది.

రాష్ట్రంలో చిన్నతరహా సాగునీటి విస్తరణ కోనం రాష్ట్ర ప్రభుత్వం రెండు వథకాలను రూపొందించింది. కర్నూలు, కడవ, చిత్తూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలలో రూ. 69.34 కోట్ల వ్యయంతో 5400 బోరు బావులు తవ్వి 40500 ఎకరాలకు సాగునీటి నదుపాయం కల్పించాలనేది మొదటి వథకం. కర్నూలు, ప్రకాశం, గుంటూరు, మహబూబ్‌నగర్, వరంగల్లు, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో రూ. 55.55 కోట్ల వ్యయం కాగల 107 ఎత్తిపోతల వథకాల ద్వారా 61200 ఎకరాలకు సాగునీరును అందివ్వాలనేది రెండో వథకం. ఈ వథకాలకు నహాయం చేసేందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వం నుముఖంగా వుంది.

ప్రభుత్వం తలపోసిన విధంగా ఈ ప్రతిపాదిత ప్రాజెక్టులన్నిటికీ తగిన మొత్తంలో నకాలంలో విదేశాల నుంచి ప్రవంచ బాంకు నుంచి ఆర్థిక నహాయం అంది, ప్రస్తుతం నిర్మాణంలో వున్న చిన్నతరహా సాగునీటి వథకాలన్నీ కాలహారణం లేకుండా పూర్తయితే రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. గ్రామీణ ప్రాంతాలు, ముఖ్యంగా అనావృష్టి పీడిత ప్రాంతాలు, గిరిజన, మారుమూల, వెనుకబడిన ప్రాంతాలు నస్యశ్యామలమై రాష్ట్రం హరితవనంలో అభివృద్ధి వథంలో వయనిస్తుంది. Ⓨ

ఇబ్బడిగా నీరుంటే....

(25వ పేజీ తరువాయి)

కృష్ణాడెల్టాలోని ఆయకట్టును స్థిరీకరిం చేందుకు నిర్దేశించిన వులిచింతల ప్రాజెక్టు నత్తనడక నడుస్తోంది. 1988లో దీన్ని ప్రతిపాదించినవుడు ఖర్చు రూ.179 కోట్లు అంచనా వేశారు. కేంద్ర జలనంఘంతో నహా అన్ని కార్యచరణ నంబంధిత అంశాలలోనూ కేంద్రం నుంచి క్లియరెన్సులు రావాల్సివుంది. విజయనగరం జిల్లాలో ఆంధ్ర రిజర్వాయరు, జంజావతి ప్రాజెక్టు రూవుదిద్దుకుంటున్నాయి.

వివిధ జిల్లాలలో దాదావు 14 మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణదశలో వున్నాయి. భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల కొరత ఎక్కువగావుంది. భారీ నీటిపారుదల ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలంటే ప్రస్తుతస్థాయి కేటాయింవులు ఏ మాత్రం నరిపోవు. నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తున్న నిధుల్లో దాదావు 50 శాతం సిబ్బంది జీతభత్యాలకే నరిపోతోంది.

రాష్ట్రం నర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే నీటిపారుదల ప్రాజెక్టులు నత్వరం పూర్తి కావాల్సి వుంటుంది. అయితే మధ్యతరహా నీటి పారుదల రంగంలో వనులు వేగం వుంజుకోవలసివుంది. ఇవ్పటికే కేంద్ర జలనంఘం అనుమతి పొందినవి, అంతర్ రాష్ట్ర వివాదాలు పరిష్కారం అయినవి త్వరగా పూర్తి చేనుకుంటే నీటిపారుదల రంగంలో అభివృద్ధి సాధ్యవడుతుంది. సాంఘిక నంక్షేమ కార్య క్రమాలకు, నీటిపారుదల రంగానికి నమంగా నిధులు ఖర్చుపెట్టడం ద్వారా రాష్ట్రనర్వతో ముఖాభివృద్ధి సాధించవచ్చుననడంలో నందేహం లేదు. Ⓨ

ఎంతటివారి నిజాయితీనయినా వారి మాటలను బట్టికాక చేతలను బట్టి నిర్ణయించాలి - జూనియస్

సరళీకృత విధానంతో పారిశ్రామిక రంగానికి కొత్తరూపు

ఐ. హరిబాబు

దేశ నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాల ఫలితంగా రాష్ట్రంలో పరిశ్రమల రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. అనేక రంగాలలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు దేశంలోని బడా సంస్థలు, విదేశీ సంస్థలు ఆంధ్రరాష్ట్రం వైపు చూస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్రంలోగల సహజ వనరుల గురించి విస్తృత ప్రచారం కల్పించి మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పలు పథకాల అమలుకు రూపకల్పన చేస్తోంది. పరిశ్రమలశాఖ ఇప్పటికే ఈ ప్రయత్నంలో సత్ఫలితాలను సాధిస్తోంది. మన దేశ పారిశ్రామిక విధానాన్ని సరళీకృతం చేయక ముందు రాష్ట్రంలో రూ. 19710.07 కోట్ల పెట్టుబడితో 1154 భారీ మధ్యతరహా పరిశ్రమలను స్థాపించారు. వీటిలో 5.33 లక్షల మందికి ఉపాధి కల్పించారు. సంస్కరణలు ప్రారంభించిన 1991 జూలై నుంచి ఈ ఏడాది జనవరి వరకు 871 కొత్త పరిశ్రమలకు ప్రాతిపాదనలు అందాయి.. వీటి మొత్తం పెట్టుబడి రూ. 17361.17 కోట్లు కాగా, 1.82 లక్షలమందికి ఉపాధి లభించగలదని ఆశిస్తున్నారు. ఈ 871 కొత్త ప్రతిపాదనలలో రూ. 2178.30 కోట్ల పెట్టుబడి గల 231 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైంది. వీటివల్ల 33521 మందికి ఉపాధి కల్పించారు. రూ. 7123.20 కోట్ల ప్రతిపాదిక పెట్టుబడితో 308 యూనిట్లు అమలులో వున్నాయి. వీటిలో 81967 మందికి ఉపాధి కల్పించవచ్చు. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 4374.29 కోట్ల పెట్టుబడితో 243 ప్రాజెక్టులను ఆమోదించారు. భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి వస్తోన్న పారిశ్రామిక సంస్థలకు నీరు, టెలికమ్యూనికేషన్స్, రహదారులు, ఓడరేవులు లాంటి మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందుకోసం ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 46.19 కోట్లు కేటాయించారు. ఇంకా పలు రాయితీలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహకాలు

1992 నవంబరు మూడో తేదీన ప్రోత్సాహకులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రకటించింది. 1997 నవంబరు రెండో తేదీవరకు ఈ పథకం అమలులో వుంటుంది. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాలు తప్ప మిగిలిన అన్ని జిల్లాల్లో పరిశ్రమలు స్థాపిస్తే రూ. 15 లక్షల గరిష్ట పరిమితికి లోబడి 15 శాతం పెట్టుబడి ఇస్తారు. శ్రీకాకుళం, అనంతపురం, ఆదిలాబాద్ జిల్లాలలో మరో ఐదు లక్షలు అంటే రూ. 20 లక్షల వరకు పెట్టుబడి సబ్సిడి పొందవచ్చు.

ఇంకా ఈ మూడు జిల్లాల్లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించిన మొదటి పది సంవత్సరాల కాలంలో నిర్ణీత మూలధన పెట్టుబడి మీద 100 శాతం అమ్మకం పన్ను వాయిదా వేస్తారు. మిగిలిన జిల్లాల్లో పెట్టుబడి వ్యయం మీద 50 నుండి 75 శాతం వరకు అమ్మకం పన్ను చెల్లింపును ఆపివుంచటానికి అర్హులై వుంటారు. చిన్నతరహా పరిశ్రమలకు మొదటి ఐదేళ్ళలో గరిష్ట పరిమితి రూ. 35 లక్షలు లేదా మూలధన వ్యయం మీద 100 శాతం ఏది తక్కువైతే దానికి అమ్మకపు పన్ను మినహాయింపు ఇస్తారు. ఇంకా రాష్ట్రవిద్యుత్ సంస్థ ఉత్పత్తి ప్రారంభమైన తొలి మూడేళ్ళలో విద్యుచ్ఛక్తి ఛార్జీలలో 25 శాతం రాయితీ ఇస్తుంది.

షెడ్యూల్డు కులాలు, తెగల పారిశ్రామికులకు రూ. 35 లక్షలవరకు అమ్మకం పన్ను మినహాయింపు, ఆరుశాతం వడ్డీ సబ్సిడీ లభిస్తుంది. షెడ్యూల్డు కులాల పారిశ్రామికుల ప్రయోజనార్థం ప్రతి జిల్లాలో అదనంగా ఒక మినీ పారిశ్రామిక ఎస్టేట్‌ను, షె.తెగల పారిశ్రామికుల ప్రయోజనార్థం రెండు మినీ పారిశ్రామిక ఎస్టేట్స్‌ను ప్రారంభించాలని గత ఏడాది ప్రతిపాదించారు. 1994-95లో ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో నాలుగు పారిశ్రామిక సెంటర్లు అభివృద్ధి పరుస్తున్నారు. ఖమ్మం జిల్లా వెంనూరులో ప్రతిపాదించిన గ్రోత్ సెంటర్‌ను నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లికి మార్చే ప్రతిపాదన వుంది. విజయనగరం జిల్లా బొబ్బిలిలో, అనంతపురం జిల్లా హిందూపూర్‌లో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ గ్రోత్ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు రాష్ట్రవాటా కింద 1994-95లో రూ. 3 కోట్లు సమకూర్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల మంజూరులో ఎదురయ్యే జాప్యాన్ని నివారించేందుకు పరిశ్రమల కమిషనరేట్ కార్యాలయంలో డాక్యుమెంటేషనల్ క్లియరెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో పారిశ్రామిక అభివృద్ధి సంఘాలను నెలకొల్పారు.

మౌలిక సదుపాయాలను సమకూర్చడంతో ప్రయివేటు కంపెనీలు పాల్గొనడాన్ని ప్రోత్సహించే కృషిలో, రాష్ట్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను నేరుగా ఆకర్షించేందుకు విశాఖపట్నంలో ఇంటర్‌నేషనల్ ఎకనమిక్స్ ఎన్‌క్లేవ్‌ను, హైదరాబాదులో అంతర్జాతీయ వ్యాపార జిల్లాను ఏర్పాటు చేసేందుకు లండన్‌లోని మెసర్స్ డంకన్ మ్యాక్‌నియల్ (హోల్డింగ్) లిమిటెడ్ కంపెనీతో ఒక ఒప్పందం కుదిరింది. ఇంకా ప్రాథమిక దశలో వున్న ఈ ప్రాజెక్టు వల్ల 50 వేలమందికి ఉపాధి లభించగలదని ఆశిస్తున్నారు. ఎగుమతి పరిశ్రమల ప్రయోజనార్థం విశాఖపట్నంలో ఎగుమతుల అభివృద్ధి మండలి ఇప్పటికే ప్రారంభమైంది.

గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలు

చిన్న పరిశ్రమల రంగాన్ని ప్రోత్సహించేందుకు 75 రకాల ఉత్పత్తి పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వుచేసింది. వీటి స్థాపనకు ఎటువంటి అనుమతులు అవసరం లేదు. 17 రకాల ఉత్పత్తి పరిశ్రమలకు మార్కెటింగ్

తృప్తి అన్నది ప్రయత్నంలోనే వుంటుంది తప్ప ఫలితాల్లో కాదు. సంపూర్ణ ప్రయత్నమే సంపూర్ణ విజయం - గాంధి

సహాయాన్ని అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఈ ఉత్పత్తులను ఎస్.ఎస్.ఐ. యూనిట్ల నుంచి కొనుగోలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'సమగ్ర మౌలికాభివృద్ధి ప్రాంతాల పథకం' ద్వారా ఎంపిక చేసిన జిల్లాల్లో చిన్నతరహా, లఘు పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించనున్నారు.

ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన

విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు స్వయంఉపాధి అనే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని రాష్ట్రంలో గ్రామోదయ పేరుతో 1993-94 నుంచి జిల్లా పరిశ్రమల కేంద్రాల ద్వారా అమలు పరుస్తున్నారు. ఈ పథకం ద్వారా రూ. 35 వేల వరకు రుణం లభిస్తుంది. 25 శాతం సబ్సిడి ఇస్తారు. 1992 డిసెంబరు ఆఖరుకు 3593 యూనిట్లకు రూ. 730.32 లక్షల పెట్టుబడితో రుణాలు పంపిణీ చేశారు. గత ఏడాది అక్టోబరు రెండో తేదీ నుంచి గ్రామోదయ స్థానంలో 'ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రూ. ఒక లక్ష వరకు రుణం అందజేస్తారు.

రాష్ట్రంలో గత ఆర్థిక సంవత్సరం 3335 మందికి ప్రయోజనం చేకూర్చా లని లక్ష్యంగా నిర్ణయించారు. అన్ని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో దాదాపు 22278 దరఖాస్తులు అందాయి. ఎంపిక ప్రక్రియ జరుగుతోంది.

ఖాయిలా పరిశ్రమలు

రిజర్వుబాంకు నివేదిక ప్రకారం రాష్ట్రంలో 27 శాతం అంటే 29586 ఖాయిలా పడిన యూనిట్లు ఉన్నాయి. పారిశ్రామిక, ఆర్థిక, సహాయ పునర్ నిర్మాణ మండలిలో రిజిస్టర్ అయిన ఖాయిలా పడిన పరిశ్రమ పునరుద్ధరణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. అమ్మకం పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు, విద్యుత్ కోత మొదలగు విషయాలపై మండలి సిఫార్సుల ఆధారంగా సత్వర చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో 73 ఖాయిలా యూనిట్లకు పునరావాస పథకాలను మంజూరు చేసింది. 49 కేసులు మండలి వద్ద వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయి.

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి

	1992-93		1993-94		1994-95
అంశం	లక్ష్యం	సాధించినది	లక్ష్యం	సాధించినది	లక్ష్యం
1. ప్రారంభించిన చిన్న తరహా లఘు పరిశ్రమలు	14930	14645	16625	11375	17455
2. ఉపాధి కల్పించిన వ్యక్తుల సంఖ్య	156360	147702	165178	117392	172385
3. ఆర్థిక, సంస్థలు మంజూరు చేసిన పరపతి (రూ.లక్షల్లో)	1273387	13176.95	13370.56	7599.82	14039.16
4. సహాయం పొందిన చేతి పనివారిసంఖ్య	57881	46527	60761	45400	63800
5. శిక్షణ పొందిన చేతి పనివారిసంఖ్య	17368	21858	18236	13714	19148

* 1993 డిసెంబరు వరకు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడ్

భారీ మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు 1960లో ఎపిఐడిసిని స్థాపించారు. సంస్థ అధీకృత వాటా మూలధనం రూ. 110.00 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి రూ. 94.77 కోట్లు. సంస్థ గత ఆర్థిక సంవత్సరం జనవరి వరకు రూ. 274.76 కోట్లు మూలధన పెట్టుబడితో 21 పరిశ్రమలను ప్రోత్సహించింది. వీటివల్ల 2473 మందికి ఉపాధి అవకాశాలు కలిగాయి. ఎపిఐడిసి ఈక్విటీ రూపేణా రూ. 632.10 లక్షలు, ఐడిబిఐ రీఫైనాన్సింగ్ పథకం కింద రూ. 1172.25 లక్షల రుణాలను మంజూరు చేసింది. పాత పథకాలకు రూ. 764.89 లక్షలు, ఖాయిలా యూనిట్ల పునరావాసానికి రూ. 1472.70 లక్షలను పంపిణీ చేసింది. ఇంకా 2350.61 లక్షల బకాయిలు వసూలు కాగా రూ. 415.74 లక్షలను వివిధ ప్రాజెక్టులలోని తమ వాటాలను ఉపసంహరించుకుంది. 11 ఖాయిలా యూనిట్లకు పునరావాసం కల్పించారు. 1994-95 ఆర్థిక సంవత్సరంలో మర్చంట్ బాంకింగ్, ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, రుణాల విస్తరణ, ఆధునీకరణ, బ్రిడ్జి రుణాల ద్వారా నిర్వహణ మూలధన అవసరాలపై దృష్టికేంద్రీకరిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ

సంస్థ 1993-94లో రూ. 61 కోట్ల రుణాలను మంజూరు చేసి రూ. 60.46 కోట్లు పంపిణీ చేసింది. రూ. 102.34 కోట్లను వసూలు చేయగలిగింది. సంస్థ అందించిన రుణ సహాయం వల్ల 25000 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్రస్తుత సంవత్సరం రూ. 161 కోట్లు మంజూరు చేయాలని, రూ. 150 కోట్లు పంపిణీ చేయాలని రూ. 286.00 కోట్లు వసూలు చేయాలని సంకల్పించింది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ

ఈ సంస్థ 1973లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు 19998.60 ఎకరాల భూమిని సేకరించింది. 16450 పారిశ్రామిక ప్లాట్లను 3095 షెడ్లను, 4623 గృహాలను నిర్మించారు. ప్రస్తుత సంవత్సరంలో పాషామైలారు వద్ద 200 ఎకరాల్లో 25 శాతం ఎగుమతి చేసే పద్ధతిన 'ఎగుమతి అభివృద్ధి పారిశ్రామిక పార్కును' నెలకొల్పాలని, నగరానికి సమీపంలో 100 ఎకరాలలో ఎగుమతి ప్రాధాన్యంగల యూనిట్ల కోసం దుస్తుల తయారీ కాంప్లెక్స్ స్థాపన, బొబ్బిలి, అనంతపూరు, ఒంగోలులో 1500 ఎకరాలలో ఉత్తమమైన మౌలిక సదుపాయాలతో గ్రోత్‌సెంటర్లను అభివృద్ధి పరచాలని, నాలుగవ గ్రోత్ సెంటర్ స్థలం ఖరారు చేయాలని, పెట్రో రసాయనాలు, రబ్బర్ డౌన్‌స్ట్రీమ్ అన్సిలరీ పరిశ్రమల స్థాపన కోసం విశాఖపట్నం పోర్టువద్ద 2000 ఎకరాల భూమిని సేకరించాలని, పెట్రో/గ్యాస్ ఆధార పరిశ్రమల కోసం కాకినాడ పోర్టు సమీపంలో 1500 ఎకరాల భూమిని సేకరించాలని కార్యక్రమాలు చేపట్టింది.

ఇంకా ఎపిఐడిసి ద్వారా ఎలక్ట్రానిక్ పరిశ్రమలను ప్రోత్సాహించడానికి, ఎన్‌ఆర్‌ఐ ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించి, ఎన్‌ఆర్‌ఐ ప్రాజెక్టుల స్థాపనను ప్రోత్సహించడానికి నెడ్‌క్యాప్ సహాయంతో చర్మ పరిశ్రమ అభివృద్ధికి కృషి జరుగుతోంది.

మన తప్పిదాలు ఇతరులలో చూసినప్పుడు అవి మనకెంతో బాధ కలిగిస్తాయి - డచ్ సూక్తి

చేతినిండా పని కల్పించే గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు

బాలకృష్ణ

వ్యవసాయకరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధిని సాధించడంలో గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు అత్యంత కీలకపాత్ర వహిస్తున్నాయి. భారీ పెట్టుబడులు, సంక్లిష్టసాంకేతికపరిజ్ఞానం అవసరం లేకపోవడం ఈ చిన్నతరహా పారిశ్రామిక రంగానికున్న సుగుణం. స్థానికంగా లభ్యమయ్యే ముడి పదార్థాలను, కార్మిక శక్తిని వినియోగించుకుని గ్రామీణ ప్రాంతాలలో కూడా స్థాపించే వీలుండటం మరో సానుకూల అంశం. పైపెచ్చు ఈ చిన్నతరహా పరిశ్రమల ద్వారా పెద్దయెత్తున లక్షలాది మందికి ఉపాధి కూడా కల్పించే వీలుంది. గ్రామీణ, చిన్నతరహా పారిశ్రామిక రంగానికున్న ప్రాధాన్యతను గుర్తించి మన రాష్ట్ర ప్రభుత్వం 1992లో రూపొందించిన రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంలో ఈ రంగానికి సముచిత స్థానం ఇచ్చింది. సమగ్ర పారిశ్రామికాభివృద్ధి కోసం ఈ గ్రామీణ చిన్నతరహా పరిశ్రమల రంగాన్ని సమన్వయీకరించి, పర్యవేక్షించడానికి జిల్లా పారిశ్రామిక కేంద్రాలు కేంద్ర బిందువులుగా వుండటం ఈ నూతన విధానంలోని కీలకాంశం.

రాష్ట్రప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, సహాయం వల్ల ఈ రంగం గత రెండు సంవత్సరాల కాలంలో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ వస్తోంది. 1992 మార్చి నాటికి మన రాష్ట్రంలో రూ. 1245 కోట్ల పెట్టుబడులతో 868061 మందికి ఉపాధి కల్పిస్తూ 98868 చిన్నతరహా, లఘు పరిశ్రమలు పనిచేస్తున్నాయి. 1993 డిసెంబరు నాటికి వీటి సంఖ్య 108575కు చేరుకుంది. వీటి మీద మొత్తం పెట్టుబడులు రూ. 1487.96 కోట్లు. 932912 మందికి వీటి ద్వారా ఉపాధి లభిస్తోంది. ఇవికాక, విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రామోదయ పథకం ద్వారా అందించిన సహాయంతో 1993 డిసెంబరు నాటికి రూ. 745.59 లక్షల పెట్టుబడితో 3300 చిన్నతరహా, లఘు పరిశ్రమలను నెలకొల్పారు. పట్టణ ప్రాంతాలలోని విద్యావంతులైన నిరుద్యోగులు చిన్న పారిశ్రామిక, వ్యాపార యూనిట్లను లక్ష రూపాయిల పెట్టుబడితో స్థాపించుకునేందుకు 1993 అక్టోబరు 2వ తేదీన ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద రాష్ట్రంలో 3668 మందికి సహాయం అందించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు

చిన్నతరహా, లఘు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పలు ప్రోత్సాహకాలతో కూడిన నూతన సమగ్ర పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం 1992 అక్టోబరు 2వ తేదీన ప్రవేశపెట్టింది. ఈ ప్రోత్సాహకాల కింద కొత్తగా స్థాపించిన పరిశ్రమలకు పెట్టుబడిలో సబ్సిడీ, అమ్మకం పన్ను మినహాయింపు, వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైన మొదటి మూడు సంవత్సరాలకు విద్యుచ్ఛక్తి సబ్సిడీ వంటి ప్రయోజనాలు కల్పిస్తారు. ఈ ప్రోత్సాహకాలన్నీ ఐదేళ్ళ పాటు అమలులో వుంటాయి. అంటే 1997 అక్టోబరు 2వ తేదీ లోపల పరిశ్రమలను స్థాపించే వారందరికీ ఈ ప్రోత్సాహకాల ద్వారా అందే ప్రయోజనాలు సమకూరుతాయి. షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన పారిశ్రామికులు చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లను స్థాపించుకునేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలతో కూడిన ప్యాకేజ్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఈ ప్యాకేజ్ కింద ఈ వర్గాలకు చెందిన పారిశ్రామికులకు అధిక మూలధన సబ్సిడీని ఆరు శాతం వడ్డీ సబ్సిడీని సమకూరుస్తారు. 1993-94 సంవత్సరంలో షె.కులాలు, తెగలకు చెందిన పారిశ్రామికులకు ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక అంశ ప్రణాళిక కింద కోటి రూపాయలను కేటాయించింది. గిరిజన ఉపప్రణాళిక కింద రూ. 50 లక్షల పెట్టుబడితో చిన్న పారిశ్రామిక ఎస్టేట్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. 1994-95 బడ్జెట్ లో కూడా ఈ పథకం కొనసాగుతోంది. ఈ బడ్జెట్‌లో ప్రత్యేకాంశ ప్రణాళిక కింద రూ. 105 లక్షలు, గిరిజన ఉపప్రణాళిక కింద రూ. 50 లక్షలు కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ

చిన్నతరహా పరిశ్రమలకు అవసరమైన ఆర్థిక సహాయం, న్యాయ సలహాలు అందివ్వడం, అభివృద్ధికి అవసరమైన ముడిపదార్థాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి తోడ్పడం ఈ సంస్థ లక్ష్యాలు. చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లకు ముడి పదార్థాలను సమకూర్చేందుకు 13 ముడి పదార్థాల సర్వీసింగు కేంద్రాలను ఈ సంస్థ నడుపుతోంది. ఇవికాక మరో 14 ఉత్పాదన యూనిట్లను, ఇంజనీరింగు వర్క్‌షాపులను నిర్వహిస్తోంది. 1993 డిసెంబరు వరకూ ఈ సంస్థ3360 మె. టన్నుల ముడి పదార్థాలను చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లకు సరఫరా చేసింది. ప్రత్యేక మార్కెటింగు సహాయ పథకం కింద 1993 డిసెంబరు వరకు రెండు యూనిట్లకు రూ. 9.50 లక్షలను అందించింది.

1993 డిసెంబరు వరకూ ఈ సంస్థ రూ. 17.65 కోట్ల టర్నోవర్‌ను సాధించింది. చిన్నతరహా పరిశ్రమలకు మరింతగా సహాయపడేందుకు ఇంతకు మునుపు సరఫరా చేసే ముడి పదార్థాలనుకాక అల్యూమినియం చువ్వలు, రసాయినాలు వంటి కొత్త ముడి పదార్థాలను కూడా సరఫరా చేయడం; మార్కెటింగు సహాయ పథకం ద్వారా చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లు ప్రభుత్వ శాఖలకు సరఫరా చేసే వస్తువులలో మరిన్ని వస్తువులను చేర్చడం; చిన్నతరహా పరిశ్రమలకు అందచేయవలసిన ఉమ్మడి సౌకర్యాల కేంద్రాలుగా వివిధ ఉత్పత్తి యూనిట్లు, జనరల్ ఇంజనీరింగ్ షాపులను పునర్వ్యవస్థీకరించడం, జాతీయ

కార్యశూరులుగా ఆలోచించండి. ఆలోచనాపరులుగా పని చేయండి - హెన్రీబర్గ్‌సన్

పారిశ్రామికాభివృద్ధి బాంకు నుంచి నిధులు సేకరించి చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ నిర్ణయించింది.

హస్తకళల అభివృద్ధి సంస్థ

రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ హస్తకళల కళాకారులకు శిక్షణ ఇవ్వడం, ఆర్థిక సహాయం చేయడం, వారి ఉత్పత్తులను లేపాక్షి కేంద్రాల ద్వారా విక్రయించడం వంటి పనులను నిర్వహిస్తోంది. 1993-94లో లేపాక్షి ఎంపోరియం అమ్మక లక్ష్యాలు రూ. 85 కోట్లు కాగా94 జనవరికి రూ. 74 కోట్ల అమ్మకాలను సాగించింది. రాష్ట్రంలోని రిజిస్టర్డ్ సహకార సంఘాలు హస్తకళల సంస్థలు, చిన్నతరహా పరిశ్రమ యూనిట్లు, లేపాక్షి ఎంపోరియాల ద్వారా మూడు వేల మంది కళాకారులు ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్రంలోని హస్తకళల కళాకారులకు కొత్త నైపుణ్యాలు, ఆధునిక నైపుణ్యాలను కల్పించేందుకు హస్తకళల అభివృద్ధి సంస్థ 11 శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పటికి 377 మంది కళాకారులు శిక్షణ పొందారు. సమీప భవిష్యత్తులో మరో 400 మంది కళాకారులు శిక్షణ పొందుతారు. రాష్ట్ర కళాకారుల నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఈ సంస్థ 94 జనవరి వరకూ రాష్ట్రం వెలుపల 16 ప్రదర్శనలను, రాష్ట్రంలో 11 ప్రదర్శనలు నిర్వహించి రూ. 69 లక్షల అమ్మకాలను సాధించింది.

ఖాదీ గ్రామ పరిశ్రమల మండలి

ఖాదీ గ్రామ పరిశ్రమలకు సంబంధించిన పథకాలను రూపొందించి, నిర్వహించి అమలు పరచడం ఈ మండలి విధులు. ఖాదీతో కలుపుకుని 96 పథకాలు వున్న 28 రకాల గ్రామ పరిశ్రమలకు ఈ మండలి నిధులను సమకూరుస్తోంది. 93-94సంవత్సరంలో 100 సహకార సంఘాలకు, పదివేల మందికి ఆర్థిక సహాయం అందివ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల అమలు కోసం బొంబాయిలోని ఖాదీ గ్రామ పరిశ్రమ నుంచి రూ. 84.97 కోట్లు మండలికి అందాయి. ఖాదీ గ్రామ పరిశ్రమల కోసం ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 35 లక్షలు మంజూరు చేసింది. 1994-95లో మండలి ద్వారా 150 సహకార సంఘాలకు, 15 వేల మంది హస్తకళాకారులకు ఆర్థిక సహాయం అందివ్వాలని నిర్ణయించారు.

రాష్ట్రంలో 3364 మంది పీచు పనివారల సభ్యత్వంతో 40 సహకార సంఘాలున్నాయి. ఇందులో ప్రస్తుతం 36 పనిచేస్తున్నాయి. వీటికి తోడు 57 పీచు తీసే యూనిట్లు, 19 పీచు ఉత్పత్తుల తయారీ యూనిట్లు, రెండు పీచు చుట్టే యూనిట్లు, రెండు రబ్బరైజ్డ్ పీచు ఉత్పత్తియూనిట్లు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా 846 మందికి ఉపాధి లభిస్తోంది. పీచు పనిలో శిక్షణ ఇచ్చేందుకు నెలకొల్పిన పీచు శిక్షణ అభివృద్ధి సంస్థ 306 మందికి శిక్షణ ఇచ్చింది. ఆరు గ్రామాలలో రూ. 18.50 లక్షలు పీచు పనివారికి ఆర్థిక సహాయంగా అందించింది. ఉప్పును తయారు చేయడంలో ఆధునిక పద్ధతులలో శిక్షణ ఇచ్చేందుకు ప్రకాశం జిల్లా దేవరపాడు వద్ద ఒక ఉప్పు క్షేత్రాన్ని సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చి సంస్థ, సెంట్రల్ సాల్ట్ కమీషన్ సహకారంతో నెలకొల్పారు.

జైభీంకథలు

అంబేద్కర్‌పై ప్రశంసల వర్షం

రాజ్యాంగ ముసాయిదాపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం ఎంత చక్కగా వ్రాయబడ్డా దానిని అమలు జరిపేవారు సరియైనవారు కాకపోతే ప్రయోజనం లేదు. అధికారంలో వుండికూడ, మన దేశ ప్రయోజనాలను పణంగా పెట్టిన దేశద్రోహులు వలననే మనదేశం ఎక్కువగా నష్టపోయిన సంగతి మనం మరువరాదని ఆయన హెచ్చరించారు. అలా జరక్కుండా మనం స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనేందుకు మనమంతా తుది రక్తపు చుక్క వరకూ పోరాడాలని హర్షధ్వానాల మధ్య ఆయన పిలుపునిచ్చారు.

"మనమంతా మన రాజకీయ, సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలనూ, హక్కులనూ, రాజ్యాంగం పరిధిలోనే పోరాడి సాధించుకోవాలి. రెండవది: వ్యక్తి పూజ మానాలి. మూడవది రాజకీయ స్వాతంత్ర్యంతోనే తృప్తిపడక, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధనంగా చేసుకొని సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని, సమతను సాధించుకోవాలి. ప్రస్తుతం భారతదేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వాలు లేనేలేవు. వాటిని సాధించుకోలేనప్పుడు రాజకీయ ప్రజాస్వామ్యానికి సమానత్వానికి అర్థం లేదు-" అని ఆయన వివరించారు.

'1950 జనవరి 26న పరస్పర విరుద్ధమైన అంశాలతో కూడిన సమాజానికి అంకురార్పణ జరుగుతుంది. రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానత్వం చేకూరుతుంది. కాని సమాజంలో అసమానత రాజ్యమేలుతుంది. మనం ఈ వైరుధ్యాన్ని అంతం చేయాలి. లేకపోతే అసమానతలకు గురయి బాధలు పొందే బడుగుజనం మనం కష్టపడి రూపొందించుకొన్న ఈ ప్రజాస్వామిక భవనాన్ని పేల్చివేస్తారు'- అని ఆయన హెచ్చరించారు.

1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్తు భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. దేశం నలుమూలల నుండి అంబేద్కర్ చేసిన కృషికి అభినందనలూ, ప్రశంసలూ వర్షంలా కురిసాయి. 1950 జనవరి 11న భారత రాజ్యాంగ ప్రతిని ఒక బంగారు బుట్టలో పెట్టి బొంబాయిలో జరిగిన సన్మానసభలో బహూకరించారు. అదేరోజు అంబేద్కర్ హిందూ న్యాయసూత్రాలను క్రోడీకరిస్తూ హిందూకోడ్ బిల్లును తీసికొచ్చే మరో ప్రయత్నానికి నాంది పలికారు.

\- సుశ్రీ.

వ్యత్యాసాల ద్వారా వైషమ్యాలు తలెత్తుతాయి. చివరకు అది హింసకు దోహదపడుతుంది - జిడ్డు కృష్ణమూర్తి

ప్రగతికి ప్రధాన ఉత్పాదకం విద్యుచ్ఛక్తి

ఎం. లక్ష్మీప్రసన్న

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి రంగానికి ప్రభుత్వమిస్తున్న ప్రాధాన్యత, ముఖ్యంగా గత మూడేళ్ళుగా చేస్తున్న వ్యయం, అమలు చేస్తున్న ప్రాజెక్టులు సత్వర పురోగతికి మార్గాన్ని సుగమం చేస్తున్నాయి: ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల తీరు కొనసాగితే, ప్రతిపాదిత పథకాల అమలుతో 9వ ప్రణాళికాంతం (2002 సంవత్సరం) వరకు ఏటా 500 నుండి 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అదనంగా చేర్చడానికి వీలవుతుంది. 1956లో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి స్థాపక సామర్థ్యం 99 మె.వా. నుండి గత మార్చి అంతానికి 4729 మె.వా.కు పెరిగింది. ఇదిగాక, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ కేంద్రాల నుండి రాష్ట్రం తన వాటాగా 897 మె.వా. విద్యుచ్ఛక్తిని పొందుతున్నది. 1989 నుండి ఇప్పటి వరకు4805 మె.వా. సామర్థ్యంగల విద్యుత్ కేంద్రాల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి అనుమతులు సాధించింది. 1996-97 నాటికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి డిమాండు 6000 మె.వా.కు, స్థాపక సామర్థ్యం 7543 మె.వా.కు పెరుగుతాయని అంచనా. 2002 సంవత్సరంనాటికి ఇవి వరుసగా 8400 మె.వా., 13030 మె.వా.కు పెరుగుతాయని అంచనా.

1993-94లో 501 మె.వా. మేరకు అదనంగా విద్యుచ్ఛక్తి స్థాపక సామర్థ్యాన్ని చేర్చగా, 1994-95లో రికార్డు స్థాయిలో 1000 మె.వా. స్థాపక సామర్థ్యాన్ని చేర్చే అవకాశముంది. రాయలసీమ థర్మల్ విద్యుత్ స్టేషన్ మొదటి యూనిట్ (210 మె.వా.), విజయవాడ థర్మల్ విద్యుత్ స్టేషన్ ఐదవ యూనిట్‌ను (210 మె.వా.), ఎగువసీలేరు జలవిద్యుత్ పథకం మూడవ యూనిట్ (60 మె.వా.) ప్రారంభమైనాయి. రాయలసీమ రెండవ యూనిట్ (210 మె.వా.), విజయవాడ ఆరవ యూనిట్ (210 మె.వా.), ఎగువ సీలేరు నాలుగవ యూనిట్ (60 మె.వా.) 1994-95లో ప్రారంభమవుతాయి. తగినంతగా నిధులను సమకూర్చితే థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను మూడు నుండి నాలుగేళ్ళ కాలంలో పూర్తి చేయవచ్చు. ఇందుకు భిన్నంగా వున్న పరిస్థితి గత మూడేళ్ళుగా విద్యుచ్ఛక్తి రంగానికి నిధుల కేటాయింపును గణనీయంగా పెంచడంతో మారింది. ఉదాహరణకు, 1983లో అనుమతించిన విజయవాడ థర్మల్ విద్యుత్ స్టేషన్ రెండవ దశకు సకాలంలో తగినంతగా నిధులు సమకూర్చనందున అది పూర్తి కావడానికి దాదాపు ఏడేళ్ళు పట్టింది. రెండవ దశ మొదటి యూనిట్ 1989-90లోను, రెండవ యూనిట్1990-91లోను ప్రారంభమైనాయి. కాగా, 1991 ఫిబ్రవరిలో అనుమతిలభించిన విజయవాడ థర్మల్ విద్యుత్ స్టేషన్ మూడవ దశ (2 x 210 మె.వా.)కు సకాలంలో తగినంతగా నిధులు సమకూర్చడంతో దానిని రికార్డు కాలంలో అమలు చేయగలిగారు. మూడవ దశ మొదటి యూనిట్ గత ఏడాది ప్రారంభంకాగా, రెండవ యూనిట్‌ను వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభించాలని ప్రతిపాదించారు.

గత మూడేళ్ళుగా విద్యుచ్ఛక్తి రంగానికి ప్రభుత్వం చేస్తున్న నిధుల కేటాయింపు ధోరణి భవిష్యత్ ఆశాజనకంగా వుండగలదని సూచిస్తున్నది. గత దశాబ్దంలో విద్యుచ్ఛక్తికి వ్యయం చేసిన మొత్తం 1988-89లో (రూ. 405.22 కోట్లు) మినహా ఏ ఏడాదిలో కూడా రూ. 400 కోట్లకు చేరలేదు. కాగా, 1991-92లో రూ. 692.14 కోట్లు,1992-93లో రూ. 904.54 కోట్లు, 1993-94లో రూ. 1047.59 కోట్లు ఖర్చు చేయగా,1994-95లో రూ. 2084.75 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. కొత్తగా చేపడుతున్న విద్యుత్ కేంద్రాలలో చాలావరకు థర్మల్ విద్యుత్ కేంద్రాలే. వర్షాలపై ఆధారపడే జలవిద్యుత్ కేంద్రాలవలెకాక, థర్మల్ విద్యుత్ కేంద్రాలలో నిలకడగా విద్యుత్ ఉత్పత్తికి ఎంతగానో అవకాశముంటుంది.

ప్రయివేటురంగంలో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిన 7 ప్రాజెక్టులలో మూడు ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి. వాటిలో జేగురుపాడులో, కాకినాడలో 200 మె.వా. గ్యాస్ ఆధారిత విద్యుత్ స్టేషన్లు రెండింటిని, విశాఖపట్నంలో 1000 మె.వా. థర్మల్ విద్యుత్ స్టేషన్ వున్నాయి. కృష్ణపట్నంలో 2 x 500 మె.వా. యూనిట్లను నెలకొల్పడానికి ప్రయివేటురంగ సంస్థలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. రామగుండంలో 500 మె.వా. థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటు రంగంలో అనుమతించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దాదాపు 180 మె.వా. గాలిమరల, 27 మె.వా. మినీ జలవిద్యుత్ కేంద్రాలను ప్రయివేటు రంగంలో నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

రాష్ట్రంలో 40 శాతానికిపైగా విద్యుచ్ఛక్తిని వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్ కనెక్షన్లనిచ్చిన వ్యవసాయ బావులు1956లో 4300 నుండి గత మార్చి అంతానికి 15 లక్షలకు పైగా పెరిగాయి. పంపుసెట్ల విద్యుదీకరణలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండవ స్థానంలో వుంది. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 50 లక్షల ఎకరాలకు భూగర్భ జలాలను వినియోగిస్తున్నట్లు అంచనా. రాష్ట్రంలో అంతిమంగా దాదాపు 28 లక్షల వ్యవసాయ బావులుండగలవని అంచనా. ప్రస్తుత దశకంలో ఏటా లక్ష వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లనిస్తున్నారు. ప్రతి లక్ష పంపుసెట్లకు రోజుకు లోడ్ 300 మె.వా. చొప్పున, విద్యుత్ డిమాండు 30 లక్షల యూనిట్ల చొప్పున వ్యవసాయ సీజన్‌లో పెరుగుతుంది. గత మార్చి అంతానికి వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ల కోసం3.55 లక్షల దరఖాస్తులు పెండింగులో వున్నాయి. ఎనిమిదవ ప్రణాళికా కాలంలో 2.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లకే విద్యుత్ కనెక్షన్లనీయాలన్నది తొలుత నిర్ణయించిన లక్ష్యం. అయితే, డిమాండు అధికంగా వుండటంతో ఈ లక్ష్యాన్ని రెట్టింపు చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లనిచ్చే కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర విద్యున్మండలి గ్రామీణ విద్యుదీకరణ సంస్థ నుండి, వాణిజ్య బాంకుల నుండి అధిక వడ్డీ రేట్లకు పెద్ద ఎత్తున రుణాలను పొందుతున్నది. ఒక పంపుసెట్టుకు విద్యుత్ సరఫరా ఏర్పాటుకయ్యే పెట్టుబడి వ్యయంపై ఏటా దాదాపు రూ. 2500 చొప్పున విద్యున్మండలి వడ్డీని భరించాల్సి వస్తున్నది. కాగా, ప్రతి పంపుసెట్టుపై విద్యున్మండలికి ఏటా దాదాపు రూ. 375 మాత్రమే రైతుల నుండి లభిస్తున్నది. ఒక పంపుసెట్టు వినియోగిస్తున్న విద్యుచ్ఛక్తికి అవుతున్న వ్యయంలో ఇది దాదాపు 10 శాతం మాత్రమే. వ్యవసాయ రంగానికి వినియోగిస్తున్న విద్యుచ్ఛక్తికి అతి తక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

ఇంతకు ముందు చెప్పినదానికి విరుద్ధంగా వున్నా సరే, →

విద్యుచ్ఛక్తి రంగంలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, వర్షాభావ పరిస్థితులల్లో జలవిద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి తగ్గిపోయి లేదా నిలిచిపోయినపుడు, రాష్ట్ర విద్యున్మండలి సాధ్యమైనంతవరకు పొరుగు రాష్ట్రాల నుండి, కేంద్ర విద్యుత్ కేంద్రాల నుండి విద్యుచ్ఛక్తిని కొనుగోలు చేసి రాష్ట్ర అవసరాలు తీర్చడానికి ప్రయత్నిస్తున్నది. అయినప్పటికీ, కొంత కాలంపాటు విద్యుత్ కోత విధించక తప్పని పరిస్థితిని రాష్ట్రం గత దశాబ్ద కాలంగా ఎదుర్కొంటున్నది. వ్యవసాయానికున్న ప్రాధాన్యత దృష్ట్యా రోజుకు కనీసం 13 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యున్మండలి సాధ్యమైన చర్యలన్నీ తీసుకొంటున్నది. ఒక ప్రాంతంలో రైతులందరూ ఒకేసారి తమ వ్యవసాయ పంపుసెట్లను పని చేయించే పరిస్థితిలో ఓవర్ లోడ్ వల్ల పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు, పంపుసెట్లు దెబ్బతింటున్నాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నది. అందువల్ల ఒక పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ కిందనున్న వ్యవసాయ పంపుసెట్ల రైతులను బృందాలుగా విభజించి, పంతులవారీగా నిర్ణీత కాలంలో తమ పంపుసెట్లను పని చేయించుకొనే రోస్టర్ విధానం అమలుకు విద్యున్మండలి రైతాంగానికి నచ్చచెప్పే ప్రయత్నాలు చేస్తున్నది. ఈ విధానాన్ని ఖచ్చితంగా పాటిస్తే రోజుకు దాదాపు20 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడానికి వీలవుతుంది. రైతాంగం కూడా నాణ్యతగల పంపుసెట్లను, కెపాసిటర్లను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ నష్టం తగ్గి, ఓల్టేజి చక్కగా వుండి, సరఫరా మెరుగు కాగలదు. ఇందు కోసం విద్యున్మండలి తనవంతుగా వివిధ సబ్‌స్టేషన్ల లైన్లవద్ద, పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లవద్ద కెపాసిటర్లను ఏర్పాటు చేస్తున్నది.

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు అన్ని ప్రయత్నాలు చేయడంతోపాటు, విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు, ఓల్టేజిని మెరుగుపరచి, సరఫరా, పంపిణీ నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం తగు నిధులు కేటాయించి ప్రాధాన్యతనిస్తున్నది. 1994-95లో 220 కె.వి. సబ్‌స్టేషన్లు ఏడింటిని, 132 కె.వి. సబ్‌స్టేషన్లు పందొమ్మిదింటిని ఏర్పాటు చేయాలని విద్యున్మండలి సంకల్పించింది. 33 కె.వి. సబ్‌స్టేషన్లు 200 ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ స్టేషన్‌ను పూర్తి చేయడానికి, శ్రీశైలం విద్యుత్ సరఫరా వ్యవస్థల పనిని కొత్తగూడెం థర్మల్ విద్యుత్'ఎ' స్టేషన్ ఆధునికీకరణను చేపట్టేందుకు రూ. 1123.41 కోట్ల రుణసహాయాన్ని అందించేందుకు జపాన్‌కు చెందిన విదేశీ ఆర్థిక సహకార నిధి (ఒ.ఇ.సి.ఎఫ్.) గత జూలైలో అంగీకరించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో శ్రీశైలం డాం ఎడమ గట్టుపై6 x 150 మె.వా. యూనిట్లను శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ స్టేషన్ కింద నెలకొల్పుతున్నారు. రూ. 1800 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేసిన ఈ ప్రాజెక్టుకు 1988లో జపాన్ ఒ.ఇ.సి.ఎఫ్. రూ. 774.5 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. 1989లో పని ప్రారంభమయింది. దీనికి అదనంగా రూ. 834 కోట్ల రుణాన్ని ఇచ్చేందుకు ఒ.ఇ.సి.ఎఫ్. అంగీకరించింది. ఈ ప్రాజెక్టు మొదటి యూనిట్ మార్చి1997లో ప్రారంభం కావచ్చు.

పై ప్రాజెక్టు కింద రూ. 464 కోట్లు వ్యయం కాగల విద్యుత్ సరఫరా పథకాన్ని విద్యున్మండలి సిద్ధం చేసింది. ఈ పథకం కింద 400 కె.వి. శ్రీశైలం- హైదరాబాదు డి.సి. లైన్ (138 కిలో మీటర్లు), 400 కె.వి. శ్రీశైలం-విజయవాడ డి.సి. లైన్ (217 కి.మీ.), 400 కె.వి. శ్రీశైలం - కర్నూలు ఎస్.సి. లైన్ (104 కి.మీ.), 400కె.వి. హైదరాబాదు-ఘనాపూర్ ఎస్.సి. లైన్ (46 కి.మీ.) వేయాలని ప్రతిపాదించారు. అంతేగాక, హైదరాబాదు, కర్నూలులలో 400 x 200 కె.వి. సబ్‌స్టేషన్లను, ఘనాపూర్, నున్న (విజయవాడ) సబ్‌స్టేషన్ల వద్ద 400 బే విస్తరణలను నిర్మించాలని తలపెట్టారు. ఈ పథకానికి అవసరమైన కేంద్ర అనుమతులు లభించాయి. జపాన్ ఒ.ఇ.సి.ఎఫ్. ఈ పథకానికి ముందుగా రూ. 113 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. దీనిని పూర్తి చేసేందుకు అదనంగా రూ. 256.5 కోట్ల రుణాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వం ఒ.ఇ.సి.ఎఫ్‌ను కోరింది. ఈ పథకం కూడా మార్చి 1997 నాటికి పూర్తి కాగలదని అంచనా. కొత్త గూడెం థర్మల్ విద్యుత్ స్టేషన్‌లో జపాన్ రుణసహాయంతో నెలకొల్పిన 4 x 60 మె.వా. యూనిట్లను176.41 కోట్ల వ్యయంతో ఆధునికీకరించాలని విద్యున్మండలి ప్రతిపాదించింది. దీనిని అమలు చేస్తే 'ఎ' స్టేషన్ పనిచేసే కాలం 20 ఏళ్ళపాటు పెరిగి, అదనంగా 1314.01 కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుంది. ఈ పథకాన్ని మూడేళ్ళ కాలంలో అమలు చేస్తారు.

1994-95లో భారీ పరిశ్రమలకు 155, చిన్నతరహా పరిశ్రమలకు 5000, లోటెన్షన్ విద్యుత్‌ను వాడే గృహాలు, వాణిజ్య సముదాయాలను, తదితరాలకు2.95 లక్షల విద్యుత్ కనెక్షన్లను కొత్తగా ఇవ్వాలని విద్యున్మండలి సంకల్పించింది. గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం కింద 1994-95లో కనీసం 150 షెడ్యూల్డ్ తెగల గ్రామాలను, వేయి శివారు గ్రామాలను, 1200 షెడ్యూల్డ్ కులాలవారి కాలనీలను, 1200 బలహీనవర్గాల కాలనీలను విద్యుదీకరించాలని నిర్ణయించారు. లక్ష వ్యవసాయ పంపుసెట్లకు, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ సాధారణ కార్యక్రమం కింద మరో మూడు వేల పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ల నివ్వాలని నిర్ణయించారు. సాంప్రదాయేతర ఇంధన కార్యక్రమాల కింద 1994-95లో రూ. 3 కోట్ల సబ్సిడీతో కుటుంబానికి సరిపడే 20 వేల బయోగ్యాస్ ప్లాంట్లను నిర్మించాలని ప్రతిపాదించారు. జాతీయ మేలురకం పొయ్యిల కార్యక్రమం కింద రెండు లక్షల పొయ్యిలు నిర్మించాలని, పంపిణీ చేయాలని, మూడు వేల సౌరశక్తి కుక్కర్లు, 500 సౌరశక్తి లాంతర్లు, 100 సౌరశక్తి వీధి లైట్లు, నివాసగృహాల లైట్లు, రెండు లక్షల ఎల్.పి.జి. సౌరశక్తి వేడినీటి విధానాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

పాలకులపై...
(21వ పేజీ తరువాయి)

ఓటర్ల జాబితాను తయారు చేసే విషయంలో కూడా ఎన్నికల సంఘం తగిన జాగ్రత్తలు తీసుకుంది. జనాభాకంటే ఓటర్లు అధికంగా వున్నారని ఆరోపణలు వచ్చిన కార్వాన్, చార్మినార్, చాంద్రాయణగుట్ట (హైదరాబాద్ జిల్లా) నియోజకవర్గాల ఓటర్ల జాబితాల 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'ను ప్రారంభించింది. ఈ మూడు నియోజకవర్గాలు మినహా మిగిలిన 291 నియోజక వర్గాలలో మొత్తం 44033274 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 22067052 మందికాగా, మహిళలు 21966222 మంది వున్నారు.

రాష్ట్రంలో 148 నియోజక వర్గాలలో పురుష ఓటర్లకంటే మహిళా ఓటర్లే అధికంగా వున్నారు. జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, అదిలాబాద్, మహబూబ్‌నగర్, ప్రకాశం, నిజామాబాద్ జిల్లాలలో మహిళా ఓటర్ల సంఖ్య పురుష ఓటర్లకంటే హెచ్చుగా వుంది

ఇవాళ మాత్రం నీవు బుద్ధి పూర్వకంగా, మనసులో వున్నది మాట్లాడు - ఆల్బర్ట్ హాబ్బర్డ్

ఖనిజాల గని ఆంధ్రావని

అపారమైన ఖనిజ సంపదకు ఆలవాల మైన ఆంధ్రరాష్ట్రం ఆ సంపత్తి వినియోగంలో ఏటేటా విశేష ప్రగతిని సాధిస్తోంది. ఒకవైపు నుండి నిర్దేశిత లక్ష్యాలు ఛేదిస్తూనే మరోవైపు నుండి సమర్ధవంతంగా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు కూడా ఈ మేరకు పెరుగుతూనే వున్నాయి.

గనులపై ఆదాయం, పెట్టుబడులు

1992-93 సంవత్సరంలో 1099 గనుల కౌలు, 3664 క్వారీలు అమలులో వున్నాయి. వీటిలో నాలుగు లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీటివల్ల రాష్ట్ర ఖజానాకు రూ. 221 కోట్ల ఆదాయం వస్తోంది.

గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో గనుల ఆధార పరిశ్రమలు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం రూ. 2000 కోట్లకు పైబడిన పెట్టుబడితో మధ్యతరహా, భారీ రంగాల కింద 90 యూనిట్లు పని చేస్తున్నాయి. మన రాష్ట్రం 70 లక్షల క్యూబిక్ లీటర్ల నిర్మాణ సామగ్రిని, భవన నిర్మాణానికి కావలసిన రాళ్ళను, సున్నపు రాయి స్లాబులను చలువరాయి, వివిధ రకాల ఎగుమతి నాణ్యతగల గ్రానైట్స్‌ను ఉత్పత్తి చేస్తోంది. దీనివల్ల దేశానికి వందకోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యం లభిస్తోంది. ప్రయివేటు రంగంలో శానిటరీ పరికరాలు, స్టోన్‌వేర్, టైల్స్, హెచ్.పి.ఐ. మొదలైనవాటి తయారీకి సుమారు రూ. 4637 లక్షల పెట్టు బడితో 13.32 లక్షల టన్నుల స్థాపిత శక్తితో పది పెద్దతరహా సిరామిక్ యూనిట్లు అభివృద్ధి చేశారు.

రాష్ట్రంలో ఖనిజాదాయం గణనీయంగా పెరుగుతోంది. మన రాష్ట్రంలో వివిధ ఖనిజ ఉత్పత్తులను తయారు చేసే చిన్నతరహా యూనిట్లు నాలుగువేలకు పైగా వున్నాయి. 1991-92 సంవత్సరంలో ఈ ఆదాయం రూ. 58.40 కోట్లు వుండగా,1992-93 నాటికి ఈ మొత్తం రూ. 159.39 కోట్లకు పెరిగింది. 1992 ఫిబ్రవరి నుండి బొగ్గు తదితర ఖనిజాల మీద రాయల్టీ రేట్లను సవరించడంతో ఆదాయంలో ఎక్కువ పెరుగుదల వుంది. చిన్నతరహా ఖనిజాలతో సహా మొత్తం ఖనిజాలపై వచ్చే ఆదాయం 1993-94లో సుమారు రూ. 221.74 కోట్లు వుండగలదని అంచనా.

బడ్జెట్ కేటాయింపులు

ఈ రంగంలో అభివృద్ధి తగినట్లుగా బడ్జెట్ కేటాయింపులు కూడా వుంటున్నాయి. ఈ ఏడాది ఈ శాఖకు రూ. 358.57 లక్షలు కేటాయించారు. దీనితో ప్రణాళికేతర ఖర్చు రూ. 278.57 లక్షలు కాగా, ప్రణాళికా వ్యయం రూ. 80 లక్షలు, గత ఏడాది ఈ శాఖకు మొత్తం రూ. 284.64 లక్షలు కేటాయించారు. దీనిలో ప్రణాళికా వ్యయం రూ. 9.25 లక్షలు మాత్రమే.

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ

ప్రస్తుతం రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కడప జిల్లా బ్రహ్మణపల్లిలో అస్‌బెస్టాస్, మంగం

కె. నరసింహాచారి

పేటలో ముగ్గురాయి, పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో బాల్‌క్లే, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో నల్ల గ్రానైట్, గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో సున్నపు రాయి తవ్వకపు పనులను చేపట్టింది. ఇవేకాక విజయనగరం జిల్లా బాగువలస గ్రామం వద్ద మాంగనీసు గని, ప్రకాశం జిల్లా కోగిజేడు, మార్లపాడు గ్రామం లో మాగ్నసైట్, ముడి ఇనుము, భీమునిపట్నం వద్ద బీచ్‌సౌండ్ ప్రాజెక్టు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో బాక్సైట్ ప్రాజెక్టుల పనులలో కూడా ఈ సంస్థ నిమగ్నమై వుంది. 1992-93 సంవత్సరంలో రూ. 49.94 లక్షల లాభం ఆర్జించిన ఈ సంస్థ 1993-94లో రూ. మూడుకోట్లకు పైగా లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఈ సంస్థ టర్నోవర్ రూ.11.13 కోట్లుకాగా కాగా ఏడాది రూ. 15.03 కోట్లు వుండగలదని అంచనా.

రాష్ట్రంలోని ఖనిజ సంపద అక్రమ తరలింపును అడ్డుకునేందుకు రాష్ట్ర ఖనిజాభి వృద్ధి సంస్థ ఒక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా గనులు, ఖనిజాలను తవ్వే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో నిఘా విభాగాధికారులను నియ మిస్తారు. దేశవ్యాప్తంగా సుమారు 75 ప్రదేశా లలో ఈ విధంగా సిబ్బందిని నియమించారు. దీని ఫలితంగా ఈ సంస్థ రూ. 9.5 కోట్లు అదనపు ఆదాయాన్ని సేకరించగలిగింది. 1993-94లో వసూలు కాగల మొత్తం ఖనిజ ఆదాయం సుమారు రూ. 222 కోట్లకు వుండగలదని అంచనా.

సున్నపురాయి ఆధారంగా సిమెంటు ఉత్పత్తి చేసే పరిశ్రమ మన రాష్ట్రంలో విశేష అభివృద్ధిని సాధించింది. రాష్ట్రంలో బొగ్గు తర్వాత అత్యధికంగా లభ్యమయ్యేది సున్నపు రాయే. రాష్ట్రంలో పదకొండు జిల్లాల్లో మొత్తం 1900 కోట్ల టన్నుల సున్నపురాయి నిక్షేపాలు వున్నట్లు అంచనా. అంటే సుమారుగా అఖిల భారత స్థాయిలో 30 శాతం. రాష్ట్రంలో సిమెంటు ఫ్యాక్టరీల సంఖ్య ఈ ఏడాదికి 32 నుండి 38కి పెరగడమే కాక మరో నాలుగు పరిశ్రమలు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం వుంది. ప్రస్తుతం 130 లక్షల టన్నుల వార్షిక స్థాపిత సామర్థ్యంతో రూ. 94000 లక్షల పెట్టుబడితో 38 చిన్నతరహా భారీ యూనిట్లు పని చేస్తు న్నాయి. రాష్ట్రంలోని సున్నపురాయి నిలవలు 3400 కోట్ల టన్నుల సిమెంట్ (అన్ని గ్రేడుల సిమెంట్) ఉత్పత్తికి సరిపడా వున్నట్లు అంచనా.

రాష్ట్రంలో రూ. 300 కోట్ల పెట్టుబడితో నూరుశాతం ఎగుమతి ప్రాధాన్యతగల 26 గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ యూనిట్లు 12కోట్ల చ.మీ. వార్షిక సామర్థ్యంతో పని చేస్తున్నాయి. వందశాతం ఎగుమతి ప్రాధాన్యం గల మరో 22 యూనిట్లను ఏర్పాటు చేసే ప్రయత్నం సాగు తోంది. 230 చ.మీ. సామ ర్థ్యంగల ఈ యూనిట్లు రూ. 4600 లక్షల వ్యయంతో ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలో కటింగ్, పాలి షింగ్ యూనిట్లకు ఉపయోగపడే 962 గ్రానైట్ క్వారీలకు కౌలు మంజూరు చేసారు. కాగా గత ఏడాది కౌలు మంజూరు చేసిన క్వారీలు 950.

రాష్ట్రంలో విశాఖపట్టణంలోని చిత్తగొండి నుండి తూర్పు గోదావరి జిల్లాలో కాటంరాజు కొండవరకూ 120 కిలోమీటర్ల పొడవునా 70 కోట్ల టన్నుల 'మెటల్ గ్రేడ్' బాక్సైట్ నిక్షేపాలు వున్నట్లు అంచనా. ఈ నిక్షేపాలు ఎక్కువగా అటవీ ప్రాంతంలో వున్నందున ఆ శాఖ

నిత్యం చేయవలసిన పన్నులన్నింటిని ఒక క్రమపద్ధతిలో రూపకల్పన చేసుకోవాలి →

అనుమతి కోసం ప్రయత్నాలు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నిక్షేపాలను వెలికితీసి అల్యూమినా, అల్యూమినియం పరిశ్రమ స్థాపించే ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలోని మాంగనీస్ ఖనిజం వున్న ప్రాంతాలకు రిజర్వు ప్రాంతం నుండి తొలగించి మంజూరుకు మార్గం కల్పించారు.

కొత్త ఇసుక విధానం

నిర్మాణ రంగంలో ప్రధానపాత్ర వహించే ఇసుక తవ్వకాలను కౌలుకు (లీజు) ఇవ్వడం ద్వారా గతంలో ప్రభుత్వానికి ఆదాయం లభించేది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఏ విధమైన ఛార్జీలను వసూరు చేయకుండా ఉచితంగా ఇసుకను వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఈ విధానాన్ని సవరించింది. ఈ విధానం రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యంగా బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం ఊతమివ్వగలదు.

చమురు, సహజవాయువు

కృష్ణా గోదావరి బేసిన్‌లో 50 వేల చదరపు కిలోమీటర్ల దూరం విస్తరించి వున్న ప్రాంతంలో వెలికితీస్తున్న ఖనిజవాయువును ఉపయోగించి ఇంకా అధికంగా విద్యుత్తును ఉత్పత్తి చేయాలని యోచిస్తున్నారు. 1992-93లో 29 వేల టన్నుల ముడిచమురు, 4935 లక్షల క్యూబిక్ మీటర్ల సహజ వాయువు ఉత్పత్తి అయింది. ప్రస్తుతం చమురు, సహజ వాయువుల ఉత్పత్తి వల్ల వసూలయ్యే ఆదాయం రూ. 6.5 లక్షలు.

సింగరేణి కాలరీస్

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల (పెట్టుబడి నిష్పత్తి 51:49) ఉమ్మడి అధీన సంస్థ, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో బొగ్గు తవ్వకాలు నిర్వహిస్తూ నష్టాల్లో నడుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎనిమిదవ ప్రణాళికా కాలంలో నష్టాల్ని పూడ్చుకోడానికిగాను పెట్టుబడి విధానాన్ని తిరిగి రూపొందించింది. ఈ సంస్థ రాయిల్టీ రూపంలో వచ్చే ఆదాయాన్ని తిరిగి పెట్టుబడి పెట్టుకోడానికి ప్రభుత్వం అనుమతించింది, ఎనిమిదవ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీ రూపేణా రూ. 487 కోట్లు పెట్టుబడిగా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మొత్తంలో 1992-93 సంవత్సరంలో రూ. 75 కోట్లు ఈక్విటీ పెట్టుబడిగా పెట్టింది. 1993 మార్చి అంతం నాటికి బకాయిపడ్డ రాయల్టీ మొత్తాలను మార్పిడి చేయడం ద్వారా కంపెనీలో ఈక్విటీ రూపేణా రూ. 116 కోట్ల మొత్తాన్ని అందచేసే నికర బడ్జెటరీ మద్ధతు నుండి ఈక్విటీ కింద రూ. 96 కోట్ల మొత్తాన్ని కంపెనీలో పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. ఈ మొత్తాలతో పాటు 1995 నుండి 1997 మధ్యకాలంలో కంపెనీ చెల్లించాల్సిన రాయల్టీ నుండి ఏటా వందకోట్ల రూపాయల చొప్పున పెట్టుబడిగా పెడుతుంది. ఈక్విటీ రూపేణా మరో రూ. 200 కోట్లు పెట్టుబడిగా పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో అంచనా ప్రకారం 1000 కోట్ల నిర్ధారిత బొగ్గు నిక్షేపాలను వెలికి తీసే కార్యక్రమాన్ని చేపట్టిన ఈ సంస్థ 1994-95లో 2.56 కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. కాగా 1993-94లో లక్ష్యాల మేరకు 2.40 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సంస్థ సాధించగలిగింది.

భారతావనికి....

(23వ పేజీ తరువాయి)

పేర్కొన్న పంటలకు స్వల్పకాలిక ఋణాలు తీసుకొనే రైతులందరూ తప్పనిసరిగా ఈ భీమా పథకం పరిధిలోకి వస్తారు. ఒక్కో రైతు ఒక పంటకాలానికి వివిధ పంటలకు తీసుకొన్న ఋణం రూ. 10 వేలకు మించకుండా 100 శాతం భీమా చేయబడిన మొత్తంగా పరిగణించబడుతుంది. నిర్ణీత దిగుబడికన్నా దిగుబడులు తగ్గిన పక్షంలో రైతులకు ఈ పథకం కింద నష్ట పరిహారం చెల్లిస్తారు. మండలానికి బదులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని ఇతర పంటలకు కూడా దీనిని వర్తింపచేయాలని చాలాకాలంగా రైతులు కోరుతున్నారు. మార్పు చేసిన సమగ్ర పంట భీమా పథకాన్ని ప్రవేశపెడతామని ప్రధానమంత్రి ఇదివరకే ప్రకటించారు. ఇది ఇంకా అమలులోకి రావాల్సి వుంది.

చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ ధరకు రైతుకు అయిదు ఎకరాలకు సరిపడే పండ్ల మొక్కలు సరఫరా చేయడానికి 1994-95లో రూ. 76.50 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమం కింద అన్ని జిల్లాలలో మామిడి, నిమ్మ, జామ, కొబ్బరి వంటి పండ్ల తోటలను 8664 హెక్టార్ల విస్తీర్ణంలో వేస్తున్నారు. తెగుళ్ళులేని అరటి, అనాస మొక్కలను అధిక సంఖ్యలో ఉత్పత్తి చేసే పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి, రైతులకు వాటిని సరఫరా చేసేందుకు టిష్యూకల్చర్, పాలీహౌస్‌ల నిర్మాణం కోసం ఈ ఏడాది రూ. 15 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో అనావృష్టి పీడిత, నీటిఎద్దడి గల ప్రాంతాలలో తోటలకు డ్రిప్ సాగునీటి పారుదల ఏర్పాటుకు ఈ ఏడాది రూ. 8.25 కోట్ల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చింది. ఈ పద్ధతి కింద నీటిని చాలా తక్కువగా వాడటమేగాక, తోటల ఉత్పాదకతను పెంచి, తెగుళ్ళు సోకడాన్ని తగ్గించి, కలుపు మొక్కల పెరుగుదలను అరికడుతున్నారు.

పట్టణ ప్రాంతాలలో పెరటి తోటల పెంపకందారులకు 15 తోటల సేవాకేంద్రాలను నిర్వహించి కూరగాయల విత్తనాలను, పండ్ల మొక్కలను సరఫరా చేసేందుకు ఈ ఏడాది రూ. 6.40 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. 50 శాతం సబ్సిడీ ధరకు రైతులకు నాణ్యమైన సంకర జాతి కూరగాయల విత్తనాలను సరఫరా చేసేందుకు రూ. 30 లక్షలు కేటాయించింది. రాష్ట్రంలో 10120 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ చెట్లను పెంచేందుకు గత ఏడాది రూ. 222.50 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయగా, ఈ ఏడాది రూ. 294.23 లక్షలను ప్రభుత్వం కేటాయించింది. గుంటూరు, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలలో ఆయిల్ పామ్ నర్సరీలను పెంచేందుకు గత ఏడాది రూ. 93.68 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయగా, ఈ ఏడాది రూ. 28.75 లక్షల మొత్తాన్ని కేటాయించారు.

తోటల పెంపకందారులకు పంట చేతికందాక శీతల గిడ్డంగుల వంటి మౌలిక సదుపాయాలను కల్పించి, గిట్టుబాటు ధరలు లభించేందుకు సహాయం చేసేందుకు రూ. 50 లక్షలు కేటాయించి ప్రభుత్వం ఈ ఏడాది నుండి ఒక నూతన పథకాన్ని చేపట్టింది. కొబ్బరి, జీడిమామిడి తోటల అభివృద్ధికి, పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కూడా ప్రభుత్వం కార్యక్రమాలను అమలుచేస్తున్నది.

● ప్రక్రియలోనే మన వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుంది - ఉడ్రో విల్సన్

విద్యాభివృద్ధిలో వినూత్న ప్రయోగాలు

పదునాలుగు సంవత్సరాలలోపు వయసుగల పిల్లలందరికీ ఉచితంగానూ తప్పనిసరిగాను విద్యావకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలోని 45వ పరిచ్ఛేదం నిర్దేశిస్తున్నది. తదనుగుణంగా రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక విద్యకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 99 శాతం జనావాసాలలో ప్రాథమిక పాఠశాలలు వున్నాయి.

ప్రాథమిక విద్యకు రాష్ట్ర ప్రణాళికా వ్యయంలో రూ. 41.36 కోట్ల రూపాయల మొత్తాన్ని సమకూర్చారు. ప్రాథమిక దశలో పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోవడంలో శ్లాఘనీయమైన ప్రగతిని సాధించారు. మొదటి తరగతిలో చేరిన బాలికల సంఖ్య 1993-94లో 22.11 లక్షల పైచిలుకు వుంది. అయితే ఒకటవ తరగతిలో 22.11 లక్షల వేలమంది వున్న బాలబాలికలలో 10.28 లక్షలు మాత్రమే, ఐదవ తరగతివరకు చదువుకొనసాగించారు. అంటే సగానికంటే ఎక్కువగా బడి మానేశారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులు, బాలికలు విద్య కొనసాగించేటట్లు శ్రద్ధ వహిస్తే తప్ప ఈ పరిస్థితి మారదు.

ప్రాథమిక పాఠశాలలన్నిటిలోను కనీస బోధనా సౌకర్యాలు వుండేలా చేయాలని 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్' పథకం ఆదేశిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 42315 పాఠశాలలకు ఈ పథకాన్ని వర్తింపజేశారు. మొత్తం 49247 ప్రాథమిక పాఠశాలలు,6341 మాధ్యమిక పాఠశాలలు రాష్ట్రంలో వున్నాయి. 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు' నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా 20,286 ఉపాధ్యాయ పదవులను కొత్తగా మంజూరు చేశారు.

ప్రాథమిక విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం, ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పించడం, విద్యా బోధనలో పిల్లల అభ్యసనశక్తిని గమనిస్తూ కార్యకలాపాల ప్రాతిపదికగా చదువు చెప్పే విధానాన్ని అనుసరించాలనే ఉద్దేశ్యంతో బ్రిటన్‌కు చెందిన ఓ.డి.ఓ. (ఓవర్సీస్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్) వారి ఆర్థిక సహాయంతో ప్రాథమిక విద్యా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నది. 1993 సెప్టెంబరు వరకు ఇందుకోసం వారిచ్చిన ఆర్థిక సహాయం రూ. 72.88 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 11 కోట్లు మంజూరు చేసింది. ఉపాధ్యాయలకు శిక్షణ యిచ్చే కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోంది.

ప్రాథమిక విద్య

నూతన జాతీయ విద్యావిధానం ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయాలని నిర్దేశిస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రధాన చర్యగా జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాన్ని చేపట్టింది. చదువు నేర్చుకోడంలోను, చదువు కొనసాగించడంలోను బాలబాలికలలోను, వివిధ వర్గాలకు చెందిన పిల్లలలోను కానవస్తున్న వ్యత్యాసాలు తొలగించి అందరికీ సమానంగా విద్య

ఎం.ఎస్.ఆర్. కృష్ణారావు

గరపడం కోసం ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేసి ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు పరచడమే ఈ కార్యక్రమం వుద్దేశ్యం. రాష్ట్రంలో ఐదు జిల్లాలను ఇందుకోసం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం 1994-95లో ప్రారంభం కానుంది. బ్రిటిష్ ఓ.డి.ఏ. వారు ఈ కార్యక్రమానికి కూడా సహాయం చేయడానికి సంసిద్ధతను వ్యక్తపరిచారు.

సార్వత్రిక పాఠశాలా విద్యను ప్రవేశ పెట్టడంలో మన రాష్ట్రం చాలా ముందంజ వేసింది. శ్రామికవర్గం పిల్లలకు, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో మధ్యలో బడి మానేసిన పిల్లలకు ఈ సార్వత్రిక పాఠశాలల్లో విజయవంతంగా విద్యను బోధిస్తున్నారు. ఐదు జిల్లాల్లోని 60 మండలాల్లో ఈ విధానం అమలులో వున్నది. ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం పరీక్ష నిర్వహించడం ఇందులో మరో విశేషం. ఈ పథకాన్ని 1994-95లో మరో నాలుగు జిల్లాలకు విస్తరింపచేయాలని సంకల్పించారు.

ఐదవ తరగతి నుంచి 10వ తరగతి మధ్యలో పాఠశాల మానివేసిన వారికి, ముఖ్యంగా బాలికలకు దూరవిద్య ద్వారా ఉచిత విద్యా బోధన సౌకర్యాలు కల్పించి వారిని చదువుకొన్న పౌరులుగా తయారు చేయడం ఈ పథకం యొక్క లక్ష్యం. 1994-95లో ఈ పథకానికి రూ. 55 లక్షలు కేటాయించారు. 25వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో దృశ్య శ్రవణ బోధనా పద్ధతులను ప్రవేశపెట్టే పథకాన్ని 1986-87లో ప్రారంభించారు. ఇందుకోసం 9912 రంగుల టెలివిజన్ సెట్లు,2,78,350 వీడియో క్యాసెట్లు, 6,197 వీడియో క్యాసెట్ ప్లేయర్లు పాఠశాలలకు సరఫరా చేశారు. బోధనను సాధ్యమైనంత ఆకర్షణీయంగా చేసి విద్యార్థులు చదువును కొనసాగించేటట్లు ప్రోత్సహించడం, అనియత విద్యకు, ప్రయోజన విద్యకు దోహదం చేయడం ఈ పథకం ఉద్దేశ్యం.

వికలాంగులకు విద్య

వికలాంగులైన పిల్లలను సాధారణ విద్యార్థులతో కలిపి వారిని విద్యావంతులను చేయాలన్నదే జాతీయ విద్యా విధానం. నూటికి నూరు పాళ్ళు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగులైన పిల్లలకోసం విద్యాసౌకర్యాలు కల్పించేందుకు మంజూరైన 58 కేంద్రాలలో 46 కేంద్రాలు ఇప్పుడు పని చేస్తున్నాయి. ఇందులో అంధులకోసం 21, చెవిటివారికోసం 25 కేటాయించారు. ఇవిగాక అనంతపురం, మహబూబ్‌నగరం, ప్రకాశం జిల్లాల్లో అంగవైకల్యం గలవారికి 30 కేంద్రాలు, మానసిక వైకల్యంగలవారికి 30 కేంద్రాలను ప్రారంభించాలని నిశ్చయించారు. 1994-95లో 1180 మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలిగించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అనియత విద్య

9 నుంచి 14 ఏళ్ల మధ్య వయసువారిలో బడికి వెళ్ళి చదువుకోనివారికి, మధ్యలో బడి

బోధనే జీవిత పరమార్థంగా భావించి, వృత్తికి అంకితమయ్యే ఉపాధ్యాయులు లేనంతకాలం, →

మానివేసిన వారికి వారి వీలునుబట్టి చదువుకొనేలా విద్యా సౌకర్యం కల్పించడం, వరిసరాల అవగాహనను కలిగించడం, మంచి పౌరులుగా తయారు కావడానికి కావలసిన జ్ఞానాన్ని నైపుణ్యాన్ని దృక్పథాన్ని నమకూర్చ డం, కావాలంటే నియతవిద్యను నేర్చుకొనే వీలు కలిగించడం అనియత విద్య ఉద్దేశ్యాలు.

మొత్తం 25,400 అనియత విద్యా కేంద్రాలు రాష్ట్రంలో వనిచేస్తున్నాయి. 1993-94లో వీటిద్వారా ఆరున్నర లక్షలకు పైగా విద్యార్థులు ప్రయోజనం పొందారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు నివసించే చోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేయి కేంద్రాలు కూడా ఇందులో చే/ వున్నాయి.

ఉన్నత పాఠశాలా విద్య

ఎనిమిది నుంచి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాలా విద్యగా వరిగణిస్తారు. ఈ రంగాన్ని వటిష్టం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటోంది. ఇందులో తొలిగా చెప్పవలసింది నైవాసిక పాఠశాలల ఏర్పాటు. ఈ నైవాసిక పాఠశాలల నిర్వహణకు న్వయం ప్రతిపత్తిగల విద్యానంన్థను 1972లో ఏర్పాటు చేశారు. ఈ నంన్థ యాజమాన్యంలో 99 పాఠశాలలు, 7 జూనియర్ కళాశాలలు, 2 డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయి. ప్రతిభావంతులైన గ్రామీణ పేదలకు ఈ పాఠశాలలు వరంగా వుపయోగ వడుతున్నాయి. 1990-91లో షెడ్యూల్డు జాతుల పిల్లలకోనం విశాఖపట్నం, ఖమ్మం, వరంగల్లు, అదిలాబాదు, వశ్చిమ గోదావరి జిల్లాల్లో ఐదు నైవాసిక పాఠశాలలను ప్రారంభించారు. ఆ మరునటియేడు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఒక నహ విద్యా నైవాసిక పాఠశాలను ప్రారంభించారు. ఈ ఆరు పాఠశాలల కోనం 1994-95లో రూ. 165 లక్షలను కేటాయించారు.

ఆయా వనులకు అనుగుణమైన విద్యను నేర్పి విద్యార్థులకు శ్రమగౌరవం తెలియజేసి ఉపాధి అవకాశం కలిగించే విధంగా వదేళ్ళ క్రితం వృత్తి విద్యాకోర్సులను ప్రవేశపెట్టారు. 345 ఉన్నత పాఠశాలల్లో 15 వేర్వేరు కోర్సులు చదువుకోడానికి ప్రస్తుతం వీలు కలిగించారు. 1994-95లో ఈ వథకానికి ఒక కోటి రూపాయలు కేటాయించారు. దీనివలన

విద్యా రంగంపై ప్రణాళికా వ్యయం (రూ. కోట్లలో)



155500 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.

ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల స్థాయిని పెంచి శిక్షణా వ్యవన్థను వునర్ఘటితం చేయడానికి ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ వథకం అమలు చేన్తున్నారు. దీని ప్రకారం మహబూబ్ నగరం, వరంగల్లు, నాగార్జునసాగరంలోని మూడు ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల స్థాయిని పెంచనున్నారు. మిగిలిన నమగ్ర ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలను ఉపాధ్యాయ శిక్షణలో ఉన్నత అధ్యయన నంన్థలుగా స్థాయిని పెంచేందుకు కృషి చేన్తున్నారు.

దీనికోనం 1994-95 వార్షిక ప్రణాళికలో రూ. 248 లక్షలు కేటాయించారు. 200 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫర్నిచరుకోనం కోటి రూపాయలు, 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల భవన నిర్మాణం కోనం మరో కోటి రూపాయలు కేటాయించారు.

ఉన్నత పాఠశాలల్లో విజ్ఞాన గణితశాస్త్రాల బోధనను వటిష్టం చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ, గ్రంథాలయాలకు వుస్తకాలు, ప్రయోగశాలలకు అవనరమైన సామాగ్రి నమకూర్చడానికి రాష్ట్రం రూ. 10 లక్షలు, కేంద్రం రూ. 122 లక్షలు ఈ ఏడాది కేటాయించారు. రాష్ట్రంలో 7145 ఉన్నత పాఠశాలలు యాజమాన్యాల కింద వున్నాయి.

కళాశాల విద్య

రాష్ట్రంలో 1466 కళాశాలలు (1993-94) ఇంటర్మీడియట్ విద్యను బోధిస్తున్నాయి. ఇంటర్ మీడియట్ స్థాయిలో వృత్తి విద్యకు ప్రాధాన్యమివ్వాలన్న జాతీయ విద్యా విధానాన్ననునరించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు దాదావు రూ. 50 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం 637 కళాశాలల్లో 26 వృత్తికోర్సులను బోధిన్తున్నారు. దాదావు 30 వేల మంది విద్యార్థులకు వృత్తి విద్య నేర్చుకొనే వీలు కలిగించారు.

రాష్ట్రంలో వున్న 162 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 81 కళాశాలలకు సొంత భవనాలు లేవు. కళాశాల భవనాల నిర్మాణం కోనం మరిన్ని నిధులు కేటాయించి కనీన మౌలిక నదుపాయలు నమకూర్చవలసిన అవనరం ఎంతైనా వుంది. మొత్తం మీద ఇందుకోనం రూ. 886 లక్షలు అవనరమవుతుంది. 1993-94లో మూడు కళాశాల భవనాల కోనం రూ. 67.5 లక్షలు కేటాయించారు. 1994-95లో ఇందుకోనం8 లక్షలు రూపాయలు కేటాయించారు.

1994-95లో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలివ్వడానికి రూ. 35 లక్షలు, షెడ్యూల్డు కులాల విద్యార్థులకు వుస్తకబాంకు వథకానికి రూ. 8 లక్షలు, వారికే వనతి గృహాలు నిర్మించడానికి రూ. 34 లక్షలు కేటాయించారు. విశ్వవిద్యాలయాల గ్రాంట్ల నంఘం (యు.జి.సి.) రాష్ట్రంలో 59 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయగా రాష్ట్రం తన వంతు వాటాగా రూ. 60.88 లక్షల మొత్తాన్ని ఇవ్వడానికి అంగీకరించింది.

1992-93 నాటికి రాష్ట్రంలో మొత్తం 515 డిగ్రీ కళాశాలలున్నాయి. ఇందులో 162 ప్రభుత్వ కళాశాలలు. ప్రాచ్య కళాశాలలు 51 వున్నాయి. ఇందులో 148 ప్రయివేటు యాజ మాన్యంలోను, రెండు రాష్ట్ర ప్రభుత్వం, ఒకటి

(మిగతా 57వ పేజీలో)

రానంతకాలం మనకి మంచి చదువు లభించదు - డాక్టర్ రాధాకృష్ణన్

విదేశీమారకాన్ని ఆర్జిస్తున్న మత్స్యపరిశ్రమ

కె.ఎస్. ప్రకాశరావు

ప్రజల ఆహార అవసరాలను తీర్చడమే కాకుండా మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి, దేశ ఆర్థిక సౌష్ఠవానికి మత్స్యపరిశ్రమ రంగం ఎంతగానో దోహదపడుతుంది. మత్స్యపరిశ్రమ రంగంలో దేశాంతర్గత జలాలలో మత్స్యపరిశ్రమ, సముద్రజలాల మత్స్యపరిశ్రమ, ఉప్పునీటి కయ్యల మత్స్యపరిశ్రమ కూడా చేరి వున్నాయి. ఈ రంగాలలో మత్స్యపరిశ్రమకు గల విస్తృత అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

రాష్ట్రంలో పెద్ద, మధ్యతరహా చెరువులు దాదాపు నాలుగు వేల వరకు వున్నాయి. వీటితో పాటు 102 రిజర్వాయర్లు, కొల్లేరు, పులికాట్ సరస్సులు వున్నాయి. ఉప్పునీటి ద్వారా చేపలు, రొయ్యల అభివృద్ధికి సుమారు 20 వేల హెక్టార్ల ఉప్పునీటి ప్రాంతం అనువుగా వుంది. ఇటీవల కాలంలో రొయ్యల ఎగుమతికి గిరాకీ పెరగడంతో శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకు ఆరు జిల్లాలలో లక్షలాది ఎకరాల సేద్యపునీటి భూములను రొయ్యల పెంపకానికి ఉప్పునీటి కయ్యలుగా మార్చారు.

కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం ఆర్జించే రొయ్యల పెంపకానికి ప్రపంచ బాంకు కూడా ఆర్థిక సహాయం కల్పించడంతో గత ఏడాది కోట్లాది రూపాయల విలువగల రొయ్యలు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఈ ఏడాదికూడా రాష్ట్రం నుంచి సుమారు 1000 కోట్ల రూపాయ మేరకు చేపలు, రొయ్యలు విదేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం వుందని అంచనా.

సముద్ర జలాల్లో చేపలు పట్టే వారికి హార్బర్ల నిర్మాణం చేపట్టారు. నిజాంపట్నం, భావనాపాడు హార్బర్స్ నిర్మాణానికి రూ. 29.84 లక్షలు కేటాయించారు. కేంద్రం ప్రతిపాదించిన ఈ పథకంలో భాగంగా చేపల పిల్లల ఉత్పత్తి ప్రాంతం అభివృద్ధి, కొత్తగా ఉప్పునీటి కయ్యలలో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తారు. ఈ పథకానికి ప్రస్తుత బడ్జెటులో రూ. 105 లక్షలు వ్యయం చేయదలిచారు. చేపపిల్లల ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేకకేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది 6600 లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా 6100 లక్షల చేపపిల్లలను ఉత్పత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదు మినహా అన్ని జిల్లాల్లో చేపల పెంపకందార్ల అభివృద్ధి ఏజెన్సీలు ఏర్పాటు చేశారు. చేపల దిగుబడిని పెంచేందుకు శిక్షణ, చేపల పెంపకంలో సాంకేతిక పద్ధతులపై అవగాహన, శిక్షణ పొందిన చేపల పెంపకందార్లకు నీటివనరుల కేటాయింపులాంటి వ్యవహారాలన్ని ఈ ఏజెన్సీలు నిర్వహిస్తున్నాయి.

రాష్ట్రంలో 22 చేపల పెంపకందార్ల అభివృద్ధి ఏజన్సీలు వున్నాయి. వీటికి ఈ ఏడాది రాష్ట్రవాటాగా రూ. 95 లక్షలు కేంద్రవాటాగా రూ. 30 లక్షలు కేటాయించారు. చేపల ఉత్పత్తికోసం శిక్షణ, సాంకేతిక పద్ధతుల అవగాహన పరికరాలను చేపల పెంపకందార్లకు సబ్సిడీపై సరఫరా చేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టారు.

నిజమాబాద్ జిల్లాలో పోచంపాడులోని మత్స్యపరిశోధనా కేంద్రం, కాకినాడలోని మత్స్య సాంకేతిక సంస్థలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికేతర నిధులకింద ఈ ఏడాది రూ. 36.56 లక్షలు కేటాయించారు. మత్స్యకారుల సహకార సంఘాలకు రుణసహాయం అందించడానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారాను ప్రపంచబాంకు చేపలు, రొయ్యల పెంపకానికి ఇచ్చే ఆర్థిక ప్రాజెక్టు కింద మొత్తం రూ. 4.07 కోట్లు రుణాలను ప్రణాళికా నిధుల కింద కేటాయించారు.

ప్రణాళికేతర కార్యక్రమాల కింద ఈ ఏడాది మత్స్యపరిశ్రమలకు రూ. 14.65 కోట్లు కేటాయించారు. దీనిలో రూ. 9.44 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, రూ. 15.21 కోట్లు కేంద్రం సమకూరుస్తాయి. ప్రణాళికేతర నిధుల కింద రూ. 8.21 కోట్లు ఖర్చు చేస్తారు. మామూలు ప్రణాళిక కింద 1994-95 మూడు కోట్ల రూపాయలు రాష్ట్రం, రూ. 5.21 కోట్లు కేంద్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తాయి.

చేపల పెంపకానికి ప్రపంచ బాంకు సహాయం

రాష్ట్రంలో చేపలు, రొయ్యల అభివృద్ధి ప్రాజెక్టుకు ప్రపంచబాంకు రూ. 88.13 కోట్లు ఆర్థిక సహాయాన్ని అందించింది. 1990 హెక్టార్లలో రొయ్యల పెంపకానికి ఉప్పునీటికయ్యల అభివృద్ధికి, ఇతర సౌకర్యాల కల్పనకుగాను రూ. 80.63 కోట్లు కేటాయించారు. ఇంకా 12 రొయ్యల హ్యాచరీలు, రెండు రొయ్యల ఫీడ్ మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రూ. 64.37 కోట్లు కేటాయించారు.

1994-95లో మత్స్యపరిశ్రమరంగాన్ని అభివృద్ధి చేయడానికి వివిధ పథకాలకుగాను రూ. 22.27 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సముద్రజలాలలో లక్ష టన్నులు, దేశాంతర్గత జలాల్లో 1.80 లక్షల టన్నులు చేపలు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

రాష్ట్రంలోగల 3402 మత్స్యకారుల సహకారులకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సహకార ఆర్థిక సంస్థ సహాయం, రుణాలను అందిస్తున్నది. ఈ ఏడాది ఈ సంఘాలకు రూ. 29 కోట్ల 50 లక్షల సబ్సిడీ, వాటా పెట్టుబడుల కింద సమకూర్చారు.

మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం

మత్స్యకారులకు ఈ ఏడాది 5000 గృహాలను నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 130000 మంది మత్స్యకారులకు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపాలని నిర్ణయించారు. ఈ మత్స్యకారులందరికి ఒక్కొక్కరికి రూ. 2100 చొప్పున భీమా సౌకర్యం కలుగచేశారు. ఇందుకోసం బడ్జెటులో రాష్ట్రవాటా కింద రూ. 7.80 లక్షలు, కేంద్ర వాటాకింద రూ.7.80 లక్షలు కేటాయించారు. రాష్ట్రవాటా కింద ఏడాదిలో చేపలు పట్టడానికి వీలుకాని కాలంలో సముద్ర జలాల్లో చేపలు పట్టేవారికి సహాయం చేయడానికి ఈ

(మిగతా 59వ పేజీలో)

గతమెప్పుడూ మనను వెంటాడుతుంటుంది. ముందరికాళ్ళకు బంధం వేస్తూ →

అమలులో నూతన అబ్కారీ విధానం

ప్రజాభీష్టాన్ని దృష్టిలో వుంచుకొని సారా అమ్మకాన్ని నిషేధించిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్. అయితే రాష్ట్రంలో మద్యనిషేధం ఇది తొలిసారి మాత్రం కాదు.

మహాత్మాగాంధీ స్వాతంత్ర్యపోరాటంలో మద్యనిషేధాన్ని ఒక ప్రధాన అంశంగా తీసుకున్న విషయం మనందరకూ తెలును. ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో భాగంగా వున్న రోజుల్లో మన రాష్ట్రంలో రెండుమార్లు మద్యనిషేధం అమలు చేశారు. కాని ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి.

ఇటీవలనే ప్రజాభీష్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన అబ్కారీ విధానాన్ని రూపొందించడానికిగాను ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య అధ్యక్షతన ఒక మంత్రివర్గ ఉపనంఘాన్ని నియమించింది. ఈ నంఘం మద్యనిషేధం అమలులో వున్న అనేక రాష్ట్రాలను నందర్శించి ప్రభుత్వానికి ఒక నివేదికను నమర్పించింది.

దీనిని పరిశీలించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధమే రాష్ట్ర ప్రభుత్వ అంతిమ నిర్ణయమని ప్రకటించింది. 15-4-1993 నుండి నెల్లూరు జిల్లాలోను 1-10-93 నుండి ఇతర జిల్లాలలోను సారా అమ్మకాలను నిషేధించి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొంది. దీనివల్ల ప్రభుత్వానికి ఏటా రూ. 700 కోట్లు నష్టం వాటిల్లుతున్నది. అయినా ప్రజాభీష్టాన్ని పాటించి సారా నిషేధానికి ప్రభుత్వం కట్టుబడి వుండటం హర్షించదగిన విషయం.

గతంలో వైఫల్యాలను దృష్టిలో వుంచుకోని ఈసారి రాష్ట్రంలో సారా నిషేధాన్ని పటిష్టంగా అమలు చెయడానికి అబ్కారీ చట్టాన్ని కఠినతరం చేశారు. కల్తీసారా తాగినందువల్ల నంభవించే మరణాలకు బాధ్యులైనవారు మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించవలసి వుంటుంది. జీవితఖైదును కూడా అనుభవించవలసి వుంటుంది.

తాగుడు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియచెప్పి ఆ అలవాటును మాన్పించేందుకు రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు మద్యనిషేధ ప్రచార నంఘాలను ఏర్పాటు చేశారు. ఈ నంఘాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు.

సారా నిషేధం అమలు వల్ల ప్రభుత్వానికి నేరుగా వచ్చే ఆదాయంలో గండిపడిన మాట వాస్తవమే అయినప్పటికి దీనివల్ల ప్రభుత్వానికి పరోక్షంగా ఆదాయం లభిస్తున్నట్లు ఇటీవల జరిపిన ఒక నర్వేలో తేలింది. సారా నిషేధం వలన గ్రామసీమల్లోని సామాన్య ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఆర్థికంగా వారు మునుపటికన్నా పటిష్టంగా వున్నట్లు తేలింది. అంతేకాదు మిగులు ధనాన్ని వారు పోస్టల్ సేవింగ్స్ ఖాతాలలో జమ చేస్తున్నట్లు తేలింది. ఇటీవల కాలంలో ఇంకా జమ చేయబడ్డ డబ్బు గణనీయంగా వుందని కూడా ఈ నర్వేలో తేలింది. సారా నిషేధం మంచి ఫలితాలను ఇస్తుందనడానికి ఇది చక్కని ఉదాహరణ.

కడియాల అమరసుందర్

ఆంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టం, దాని కింద చేసిన నియమావళిలోని నిబంధనలను ఉల్లంఘించడం, ముఖ్యంగా సారా అమ్మకంపై నిషేధం, అబ్కారీ సుంకం ఎగవేత, సారాను అక్రమంగా బట్టీ పెట్టడం, కల్తీ మద్యాన్ని తయారు చేయడం ప్రజారోగ్యానికి భంగం కలిగించే క్లోరల్ హైడ్రేట్, డైజీఫామ్ వంటి మందులతో కల్లును కల్తీ చేయడం వంటి విషయాలలో నేరాలను ఆచూకీ తీసి నియంత్రించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని అబ్కారీ శాఖలో ఏర్పాటు చేశాయి. ఈ అమలు విభాగం ఇతర రాష్ట్రాలనుండి భారతీయ తయారీ మద్యం దొంగ రవాణాను నిరోధించడానికి గట్టి నిఘా ఏర్పాటుచేసింది. ప్రభుత్వ ఆదాయం తగ్గిపోకుండా కాపాడడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. ఈ రకమైన నేరాలకు పాల్పడ్డందుకు 17412 కేసులు నమోదు చేసి 6188 మందిని అరెస్టు చేశారు. రూ.3.68 కోట్ల నిలువ చేసే దొంగసారాను స్వాధీనం చేసుకున్నారు.

1993-94 నంవత్సరానికి కల్లు దుకాణాలను వేలం వేసే విధానాన్ని రద్దు చేశారు. గీతపనివారల నంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దళారీలను నివారించడానికి వేలం కల్లు దుకాణాలన్నింటిని, కల్లుగీత పనివారల నహకార నంఘాలకు, 'కల్లుగీసే వారికే చెట్టు' పథకాలకు కేటాయించారు.

రాష్ట్రంలో ప్రత్యేకంగా గీత కార్మికుల కుటుంబాల అభ్యుదయానికి ప్రభుత్వం హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక నహకార ఆర్థిక నంక్షేమ నంస్థను మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం 60 లక్షల గీత కార్మికుల కుటుంబాలు వున్నాయి. వీరు కడు బీద స్థితిలో వున్నారు. పైగా వీరి వృత్తి ఎంతో ప్రమాదభరితమై శాశ్వతంగా అశక్తులయ్యే అవకాశాలున్నాయి. అందువల్ల ఈ నంస్థకు రాష్ట్రవాటా పెట్టుబడి మొదటి వాయిదాగా రూ. రెండుకోట్లు మంజూరు చేశారు.

ఈ నంస్థ కార్యచరణ ప్రణాళికలో భాగంగా జంటనగరాలలోని కల్లు దుకాణాలను రాష్ట్ర గీత పారిశ్రామిక నహకార ఆర్థిక నంక్షేమ నంస్థకు అప్పగించారు. ఈ నంస్థ కల్లును అమ్మడానికి జంట నగరాల్లో కల్లుగీత నహకార నంఘాలను ఏర్పాటు చేసింది. అందువల్ల ఈ నంవత్సరం కల్లు దుకాణాల వేలం జరగలేదు. వినియోగదారులకు పరిశుభ్రమైన సారా నరఫరా చేసే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ పూర్తి యాజమాన్య నంస్థగా ఆంధ్రప్రదేశ్ బీవరేజెస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం చేకూర్చే వనరులలో అబ్కారీ ఆదాయం రెండవది. అంత అధికంగా వున్న ఆదాయాన్ని వదులుకొని, ప్రజాభీష్టాన్ని మన్నించి ప్రభుత్వం రాష్ట్రంలో సారాను నిషేధించడం అభినందించదగ్గ పరిణామం. అయితే దీనిని విజయవంతం చేయడానికి ప్రజా నహకారంతో పాటు ప్రభుత్వం కూడ నిబంధనలను కటువుగా అమలు జరపవలసిన అవనరం వుంది. అప్పుడే రాష్ట్రంలో నంపూర్ణ మద్యనిషేధానికి మార్గం నుగమవుతుంది.

కేవలం కల్లు సారాయేగాక గంజాయి వంటి మత్తు పదార్థాల సాగును నిరోధించే కార్యక్రమం కూడా అబ్కారీ శాఖ చేపట్టింది. వరంగల్, ఖమ్మం, విశాఖపట్నం, మెదక్ జిల్లాల్లో ప్రత్యేక ఉద్యమం ప్రారంభించింది. రూ. 209 కోట్ల విలువ చేసే గంజాయిని నాశనం చేశారు.

వెనుకకి గుంజుతూ వర్తమానాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తుంటుంది - ఆర్థర్ ఎం. షెలెసింజర్

పర్యావరణానికి పచ్చతోరణం - అటవీసంపద

బి. మాధవీలత

గత 20 సంవత్సరాలలో దాదాపు నాలుగు లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని అడవులు నరికివేతకు గురయ్యాయి. వళ్ల గగుర్పొడిచే ఈ నిజం మానవాళి మనుగడనే ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం63775 చదరపు మీటర్ల విస్తీర్ణంలోనే అడవులు వున్నాయి. ఇది రాష్ట్ర భూభాగంలో 23 శాతం. పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించడంలో ఎంతో అవసరమైన అడవులు కలప, వెదురు, వంట చెరకుతోపాటు జిగురు, బీడీ ఆకు లాంటి ఇతర ఉత్పత్తులను మనకు అందించడమేకాక ఆక్సిజన్ రీ సైక్లింగ్, కాలుష్య నియంత్రణ, తుఫానులు, వరదల నుంచి భూమి కోత పడకుండా రక్షణ కల్పించడంలో మనకు 'అమూల్య'మైన సేవలు అందిస్తున్నాయి. అయితే భూమిపై పెరుగుతున్న వత్తిడి, స్వార్థపరశక్తుల అక్రమ కార్యకలాపాలు అడవుల నరికివేతకు కారణాలవుతున్నాయి. అడవుల నరికివేత ఇదే విధంగా కొనసాగితే రాష్ట్రంలో అడవులు పూర్తిగా అంతరించిపోవడానికి ఇక ఎంతో కాలం పట్టదు.

ప్రభుత్వ పరంగా అడవుల సంరక్షణకు ఎన్నో పథకాలు చేపడుతున్నా ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. దీని కోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఎంతో సహకరించాల్సి వుంటుంది. రాష్ట్రంలో అటవీ సంపదను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వసాయంతో నిర్వహించే పథకాలతోబాటు ప్రపంచ బాంకు సాయంతో సమగ్ర అటవీ విస్తరణ ప్రాజెక్టును కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. దశలవారీగా అమలు జరిపే ఈ సమగ్ర పథకం కింద రూ. 353 కోట్లు ఖర్చు చేస్తారు. అటవీ ప్రాంతాలను సంరక్షించడానికి స్థానిక గిరిజన యువకులతో కూడిన "వన సంరక్షణ సమితు"లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.1994-95 సంవత్సరానికి కేంద్రం ప్రతిపాదించిన పథకాల వ్యయంతో కలిపి రాష్ట్ర ప్రణాళికలో అటవీరంగానికి రూ. 1900 లక్షలను కేటాయించారు. ఈ ప్రణాళిక వ్యయంలో అడవుల అభివృద్ధి, వన్యప్రాణి సంరక్షణ లాంటి అంశాలు వుంటాయి..

అడవులను అభివృద్ధి పరచడం మాట ఎలా వున్నా, కనీసం అడవులు నరికివేతకు గురికాకుండా చూడటం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం ఫారెస్టు అధికారుల బలగాలను విస్తృతంగా పెంచేందుకు ఉపక్రమించింది. కలప, వంట చెరకు అక్రమ రవాణాను అరికట్టడం, వన్యప్రాణుల వేట నిరోధించడం వీరి ముఖ్య కర్తవ్యం. దీనికోసం పునశ్చరణ తరగతులు నిర్వహిస్తూ అటవీ సంరక్షణ యంత్రాంగాన్ని ప్రభుత్వం పటిష్టపరుస్తోంది. ఈ యంత్రాంగం పనితీరును మెరుగుపరచడానికి లోతట్టు అడవి ప్రాంతాలలో కూడా వైర్‌లెస్ సెట్‌లను విస్తరించేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

అడవులతోబాటు వన్యప్రాణుల్ని కాపాడటం కోసం రాష్ట్రంలోని 20 ప్రాంతాలను అభయారణ్యాలుగా ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏనుగుల కోసం చిత్తూరు జిల్లాలో కౌండిన్య వన్యప్రాణి అభయారణ్యం ఏర్పాటు చేశారు. హైదరాబాదు, విశాఖపట్నంలతో బాటు తిరుపతిలో జంతు ప్రదర్శన శాలను ఏర్పాటు చెశారు. చిత్తూరు, కడప జిల్లాల్లోని శేషాచలం కొండల్లో జాతీయ పార్కును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అభయారణ్యంగా వున్న శ్రీశైలం - నాగార్జునసాగర్ అభయారణ్యంలో కొంత భాగాన్ని జాతీయ పార్కు స్థాయికి పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హార్స్‌లీ హిల్స్ వద్ద ప్రత్యేక అధ్యయన కేంద్రాన్ని ప్రభుత్వం విస్తృత పరుస్తోంది. చిత్తూరు జిల్లా తలకోన, విశాఖపట్నం జిల్లా అరకులోయలను పర్యాటకకేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనుల కోసం 1994-95 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళిక కింద రూ. 25 లక్షలు ప్రణాళికేతర వ్యంయ కింద రూ. 2.48 కోట్లు కేటాయించారు.

అడవుల పెంపకం

ఉన్న అడవుల రక్షణతో పాటు గిరిజనుల పోడు వ్యవసాయం వల్ల తరగిపోయిన అడవులను మళ్లీ హరిత వనాలుగా మార్చడానికి, టేకు తోటల పెంపకానికి, జీడిమామిడి ఇతర సామాజిక అడవుల పెంపకానికి ప్రభుత్వం విశేష పథకాలను రూపొందించింది. ఏడో పంచవర్ష ప్రణాళికలో సామాజిక అడవుల పెంపకానికి ప్రత్యేక శ్రద్ధ చూపగా 1994-95 సంవత్సరంలో దీని కోసం రూ. 169.27 లక్షలు కేటాయించారు. అంతేకాకుండా వంటచెరకు, పశుగ్రాసం అభివృద్ధికి నిర్వహించే పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన నిష్పత్తిలో వ్యయం భరిస్తాయి. రూ.50 లక్షల అంచనా వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక కింద షెల్టర్ బెల్ట్ మొక్కల పెంపకాన్ని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే పథకాన్ని, సముద్రం ఒడ్డున బ్లాక్ ప్లాంటేషన్ పనులను చేపట్టాలని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించారు. మొత్తం కేంద్రప్రభుత్వ ఆర్థిక సాయంతో నడిచే పథకం ఔషధ మొక్కల పెంపకం, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఔషధ మొక్కలు, ఉపయోగపడే పండ్ల మొక్కలను పెంచేందుకు ఈ పథకాన్ని నిర్దేసించారు. ప్రతిఫలం లేనిదే మొక్కల పెంపకంలో స్థానికులకు ఉత్సాహం వుండదనే ఉద్దేశ్యంతో ఫలాలను ఇచ్చే మొక్కల పెంపకాన్ని ప్రత్యేకంగా ఈ పథకం కింద చేపడుతున్నారు.

రాష్ట్రంలో అడవుల సంరక్షణకు కఠిన తరమైన చట్టాలను రూపొందించారు. 1980, అటవీ సంరక్షణ చట్టం ప్రకారం రిజర్వు అటవీ భూములను అటవీయేతర అవసరాలకోసం వాడకూడదు. ఇది తప్పనిసరి అయినపుడు పరిహారంగా అంతే భూమిని రిజర్వు అడవిగా మార్చాల్సి వుంటుంది. తెలుగుగంగ ప్రాజెక్టుకు నష్టపరిహారంగా ఇచ్చిన 10400 హెక్టార్లలో అడవుల పెంపకాన్ని చేపట్టారు. గత నాలుగు సంవత్సరాలలో దాదాపు 8275 హెక్టార్లలో మొక్కలు నాటారు. 1994-95లో 2050 హెక్టార్లలో అడవులుపెంచే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రతిపాదించారు.

పెద్ద ఎత్తున తరగిపోతున్న అడవులను కాపాడుకోవడంపైనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉందనడంలో సందేహం లేదు. అందుకోసం కేవలం ప్రభుత్వంపైనే భారం వేయకుండా అడవుల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి. "వన రక్షణే మన రక్షణ" అనే నినాదం పల్లెపల్లెలో ప్రతిధ్వనించాలి.

నిజమైన స్నేహమనేది నెమ్మదిగా పెరిగే చిన్న మొక్కలాంటిది - జార్జి వాషింగ్టన్

ప్రతిఘటన...

(19వ పేజీ తరువాయి)

నైపుణ్యాన్ని ప్రశంసించినంత ప్రగాఢంగా అతని కావ్య వస్తువును, అందులో చిత్రింవ బడిన జీవిత వాస్తవికతను పట్టించుకోకపోవడం గమనార్హం. నిజానికి జాషువ కావ్యశిల్ప సౌందర్యంతో పాటు, దానికి ప్రాణ భూతమైన కవితా వస్తువును కూడా సమంగా విశ్లేషించవలసిన అవసరం వుంది.

'గబ్బిలము, ఫిరదౌసి, స్వప్నకథ, నేతాజీ, స్వయంవరం, కొత్తలోకము, క్రీస్తుచరిత్ర, నాకథ, ముంటాజమహల్, ముసాఫర్లు, కాంది శీకుడు, బాపూజీ, రాష్ట్రపూజ, నాగార్జునసాగర్, ఖండకావ్యాలు' మొదలైన ముప్పైకి పైగా రచనలు చేసిన జాషువా కవిత్వం ఆధునిక తెలుగు కవిత్వాన్ని ఒక ఊపు ఊపింది. ప్రశ్నలు కురిపించింది. ఆత్మాభిమానంతో కూడిన ఆగ్రహాన్ని ప్రకటించింది. 'దళిత వాస్తవికతా' ప్రస్థానంలో పరిణత దశను సూచించింది.

జాషువ కవితా చైతన్యానికి నిలువుటద్దం అతని 'గబ్బిలం' ఈ కృతికి రాసుకున్న ముందుమాటలో "కాళిదాసుని మేఘ సందేశము మనస్సులో నుంచుకొని నేనీ కావ్యమును రచించితిని. గ్రంథనామము గబ్బిలము. శ్రోతలకిది కటువుగా దోచవచ్చును. కానీ అందలి కథానాయకుడు ప్రణయ సందేశము నంపును. ఇతడంపునది తుకతుకనుడుకు నశ్రు సందేశము. అతని శిక్షాకాల పరిమితి యొక సంవత్సరము. ఇతని శిక్ష అజన్మాంతము. తర తరములు. దీనికవధి లేదు. అతడు మన్మథాగ్ని తప్తుడు. ఇతడు క్షుద్రాగ్ని పీడితుడు.

నాదు కన్నీటి కథ సమన్వయము సేయ
నార్ద్ర హృదయంబు గూడ కొంత
వసరంబు

అని ఇతడు వాపోవును. కులీనులగు రాజులకు వలె హంసలు, చిలుకలు మున్నగు యుత్తమ పక్షి దూతలితనికి జిక్కుట అసంభవము. కావున నిప్పెడుల జీర్ణ కుటీరములలో నిరంతరము దర్శనమిచ్చు గబ్బిలమునితనికి సందేశహారిగా పరిగ్రహించితిని. రసజ్ఞులకిం దలి యౌచితి సులభగ్రాహ్యము."

అంటూ జాషువ తన ప్రణాళికలను స్పష్టం చేశాడు. కవి తన మనోభావాలను కావ్య నాయకుడైన అరుంధతీసుతుని ద్వారా 'గబ్బిలము'నకు, తద్వారా సమాజానికి తెలియజేశాడు.

భరతోర్వికి కడగొట్టుబిడ్డగా పుట్టిన గర్భదరిద్రుడ్ని వర్ణిస్తూ...

"ముప్పఘటించి వీని కులమున్
గబళించి దేహమున్
బిప్పియొనర్చి నీ భరతవీరుని పాదము
కందకుండగా
జెప్పులు గుట్టి జీవనము సేయును గాని
నిరాకరింపలే
దెప్పుడు నప్పువడ్డది సుమీ భరతావని
వీని సేవకున్" అంటూనే...

"వాని తెక్కల కష్టంబులేనినాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టువానికి భుక్తిలేదు"

అనే పద్యంలో దళితుల జీవన చిత్రాన్ని గీశాడు జాషువా.

"ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి
యినుపగజ్జెల తల్లి జీవనము సేయు
కసరి బుసకొట్టునాతని గాలిసోక
నాల్గుపడగల హైందవ నాగరాజు"

అనడంలో చాతుర్వర్ణ వ్యవస్థను నాల్గు పడగల నాగరాజుతో పోల్చాడు జాషువ.

"ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు
వేలు వ్యయించుగాని దుః
ఖితముతులైన పేదల పకీరుల
శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్పదీభరత మేదిని ముప్పది
మూడుకోట్లదే
వత లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల
క్షుత్తులాఋనే,

అని ప్రశ్నించిన జాషువ... 'హృదయము లేని లోకము సుమీ ఇది" అని హెచ్చరించాడు.

"చాతుర్వర్ణ వ్యవస్థలాంటి భ్రష్ట వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా కానరాదు. ప్రజలను జీవచ్ఛవాలుగా, నిర్వీర్యులుగా, పక్షపాత రోగులుగా, ఎందుకూ పనికిరాని చవటలుగా తయారు చేసిన నీచనికృష్ట వ్యవస్థ. ప్రపంచంలోని అన్ని దేశాలలో శ్రమ విభజన జరిగితే, మన దేశంలో శ్రామికుల విభజన జరిగింది" అంటూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్లేషించాడు. నీచ, నికృష్ట భ్రష్ట వ్యవస్థగా అంబేద్కర్ వర్ణించినవర్ణ వ్యవస్థకు కొనసాగింపునకు ఆయువుపట్టు 'కర్మ సిద్ధాంతం'. జాషువ దీనిని వివరిస్తూ...

"కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థలోలురు నా భుక్తిననుభవింత్రు
కర్మ మననేమొ దానికీకక్షయేమొ
ఈశ్వరుని చేత ఋజువు చేయింపవమ్మ"

అనడంతో పాటు...

"ధర్మమునకు బిరికితన మెన్నడును లేదు
సత్యవాక్యమునకు జావులేదు"

అనే త్రికాల సత్యాన్ని కూడా చాటి చెప్పాడు. దశాబ్దాలు దాటినా, 'గబ్బిలము' కావ్యం ఈనాటికీ నిత్య నూతన సత్యంగా ప్రజల మెదళ్ళను పదును పెట్టడమే దీనికి తార్కాణం.

అసలే అంటరానితనం. ఆపైన ఉపజాతి విభేదం ఒక సాంఘిక రుగ్మతగా కొనసాగుతున్న పరిస్థితిని వివరిస్తూ...

'కలదమ్మా ప్రణమంటరాని తన
మాకర్షింపుమీయిండియా
పొలమందుగల మాల మాదిగలకున్
భూతేమడేకాదు కృ
ష్ణులు, కృష్ణున్నిరసించు దైవములు
క్రీస్తుల్, మస్తుగా బుట్టినన్
కలుపన్నేరరు రెండుజాతులను
పక్కాణింపసిగ్గయ్యెడిన్

అంటూ జాషువ తన ఆవేదన ప్రకటించాడు.

బాల్యం నుండి ఏ కులభేదం అతని ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ వచ్చిందో, ఏ కులభేదం అతని వ్యక్తిత్వాన్ని బాకున కుమ్మిందో ఆ కులభేదాన్ని, దానికి కేంద్ర బిందువుగా వున్న 'అస్పృశ్యత'ను తన ఉన్నత వ్యక్తిత్వంతో, తన పదునైన కవితా కుఠారంతో జీవితాంతం ఎదిరించిన చైతన్యధార జాషువ.

శ్రీనాథునివలె సీసపద్యం అతని కరస్పర్శతో సుపంపన్నమయింది. జాషువా కవిత్వంలో 'కరుణవీరం' రసావిష్కరణ జరిగింది. 'సలాతన్, మక్కా, పక్కా, హుక్కా, గోరీ, షానామా, ఫరమానా, సెబాస్' మొదలైన ఫారసీ పదాలు జాషువా పద్యవేగంలో ఒడుపుగా ఒదిగిపోయాయి.

తనకాలం నాటి విలువలను ప్రశ్నించి ప్రతిఘటించి, భావితరాలకు మార్గనిర్దేశం చేసిన జాషువ 1971 జూలై 24న తుదిశ్వాస విడిచాడు.

"రాజు జీవించె రాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకలయందు"

అన్న కవివాక్కు అక్షరసత్యం. జాషువ కవిత్వం, అతని భావావేశం, ఆ మహారచయిత ప్రదర్శించిన ప్రతిఘటన చైతన్యం కాలం సరిహద్దుల్ని చీల్చుకుంటూ కలకాలం సజీవంగా వుంటుంది. వర్తమానతరానికి కరదీపికవుతుంది.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్వం పునాదిగా కలిగిన సమాజమే నా ఆశయం - అంబేద్కర్

అంకెలలో ఆంధ్రప్రదేశ్ రేఖా చిత్రం, 1992-93

(మూలం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అర్థ, గణాంకశాఖ)

1. మౌలికాంశాలు	కొలమానం	1961	1971	1981	1991
విస్తీర్ణం	భూమి చ.కి.మీ	275	275	275	275
జిల్లాలు	సంఖ్య	20	21	23	23
మండలాలు	"	-	-	-	1110
గ్రామ పంచాయతీలు	"	-	-	-	19497
గ్రామాలు	"	-	-	-	26613
పట్టణాలు	"	-	-	-	264
లోక్‌సభనియోజకవర్గాలు	"	-	42	42	42
శాసనసభనియోజకవర్గాలు	"	-	294	294	294
రాజ్యసభసభ్యులు	"	-	18	18	18
2. జనాభా వివరాలు	"	"	"	"	"
స్త్రీలు	లక్షలలో	178	215	265	327.8
పురుషులు	"	182	220	271	337.2
మొత్తం	"	360	435	536	665
గ్రామీణ	"	297	351	410	486.2
పట్టణ	"	63	84	126	178.8
షెడ్యూల్డు కులాలు	"	50	58	80	105.9
షెడ్యూల్డు తెగలు	"	13	17	32	42
శ్రామికులు	"	187	180	226	285
కర్షకులు	"	75	58	74	79
వ్యవసాయకూలీలు	"	53	68	83	116
వ్యవసాయేతరకార్మికులు	"	59	54	69	90
అక్షరాస్యత (మొత్తం)	శాతం	21.2	24.6	29.9	44
స్త్రీలు	"	12.0	15.8	20.4	32.7
పురుషులు	"	30.2	33.2	39.3	55.1
జనసాంద్రత	కి.మీ.కు సంఖ్య	-	-	195	242
జననాల రేటు	వెయ్యిమందికి	-	-	35.1	26.3
మరణాల రేటు	"	-	-	13.8	9.1
దశాబ్ది పెరుగుదలరేటు	శాతం	15.6	20.9	23.1	24.2

3. ఆర్థిక వివరాలు	కొలమానం	1990-91	1991-92	1992-93
రాష్ట్ర ఆదాయం	కోట్ల రూ.	11723(R)	11857(+)	11777(Q)
తలసరి ఆదాయం (1980-81 ధరల్లో)	రూ.లు	1179(R)	1764(L)	1721(Q)
స్థూల సేద్యపు నీటి భూమి	లక్షల హె.	53.7	53.8	50.9
వ్యవసాయోత్పత్తి సూచిక (1969-70=100)	అంకె	209.2	205.2	-
ఆహార ధాన్యాల ఉత్పత్తి	లక్షల టన్నులు	123.3	117.1	116.6
నూనెగింజల ఉత్పత్తి	"	23.87(r)	22.84(r)	20.70(r)
పత్తి ఉత్పత్తి	వేల బేళ్లు	11.10	12.99	11.47

1	2	3	4	5
చెరకు ఉత్పత్తి (బెల్లం)	లక్షల టన్నులు	13.3	15.2	12.4
విద్యుదుత్పత్తి (స్థాపిత సామర్థ్యం)	మెగావాట్లు	4131(k)	4166(k)	4228(K)
విద్యుదుత్పత్తి	వది లక్షల కిలోవాట్ అవర్స్	18119(k)	18242(k)	17872
బొగ్గు ఉత్పత్తి	లక్షల టన్నులు	177.1	195.3	211.6
ప్రభుత్వ రోడ్లు	వేల కి.మీ	43.4	-	-
మోటారు వాహనాలు (రిజిష్టర్డు)	వేలలో	1269(P)	1269(P)	1782
మోటారు వాహనాలు (రోడ్లపై తిరిగేవి)	"	1257(P)	1257(P)	1766
1-5 ఏళ్ల వయస్సు పిల్లల ప్రాథమిక పాఠశాలల్లో నమోదు	లక్షలలో	75.4	77.55	78.47
ప్రభుత్వ ఆసుపత్రులలో పడకలు	సంఖ్య	31007	31426	32116

(R)సవరించిన, (+)తాత్కాలిక అంచనా,(Q) తక్షణ అంచనా, (L) 1991 జనాభా లెక్కల ప్రకారం, (r) వేరుశనగ, నువ్వులు, ఆముదాలు (K) కేంద్ర రంగం మినహా(P) తాత్కాలికం. 1991 జనభా లెక్కల ప్రకారం.

4. భూవినియోగం	కొలమానం	1991-92	1992-93
అడవులు	లక్షల హె.	62.8	62.8
బంజర్లు	"	20.7	20.6
వ్యవసాయేతర భూవినియోగం	"	23.5	24.3
వంటవేసిన భూమి	"	131.9	127.5
ఒకసారికంటె ఎక్కువ వంట వేసిన భూమి	"	21.5	22.9
నికర సేద్యపు నీటి భూమి	"	43.5	40.3
స్థూల సేద్యపు నీటి భూమి	"	53.8	50.9
స్థూల వంట భూమి (మొత్తం భూవిస్తీర్ణంలో)	శాతం	48.1	46.5
స్థూల సేద్యపు నీటి భూమి (మొత్తం వంట వేసిన భూవిస్తీర్ణంలో)	"	40.8	39.9

5. వ్యవసాయం	కొలమానం	1990-91	1991-92	1992-93
ఆహారధాన్యాల భూమి	లక్షల హె.	61.30	57.86	54.13
పప్పుధాన్యాల భూమి	"	16.32	16.44	15.89
నూనెగింజల భూమి	"	29.06	29.99	27.74
వాణిజ్యవంటలు	"	13.03	14.30	15.81
వివిధ వంటల ఉత్పత్తి:				
ఆహారధాన్యాలు	లక్షల టన్నులు	116.35	109.13	109.19
వరి	"	96.54	92.49	87.92
జొన్న	"	8.52	6.66	9.09
సజ్జ	"	1.68	1.35	1.29

హింసను విడనాడండి - కలిసిమెలిసి ఐకమత్యంతో మెలగండి - మహమ్మద్ ప్రవక్త

1	2	3	4	5
మొక్కజొన్న	"	6.45	6.35	8.56
రాగులు	"	1.92	1.53	1.59
కొర్రలు	"	1.15	0.68	0.67
గోధుమ	"	0.09	0.07	0.07
పప్పుధాన్యాలు	"	6.95	7.92	7.39
శనగపప్పు	"	0.57	0.47	0.28
పెసలు	"	1.36	2.19	2.26
కందిపప్పు	"	0.74	1.19	0.75
మినుములు	"	3.66	3.41	3.48
ఉలవలు	"	0.51	0.54	0.51
ఇతరములు	"	0.11	0.12	0.11
నూనెగింజలు	"	23.87	22.84	20.70
వేరుశనగ	"	22.67	21.52	19.65
నువ్వుల	"	0.33	0.40	0.38
ఆముదాలు	"	0.87	0.92	0.67
వాణిజ్య పంటలు	"	15.16	26.98	23.43
జనపనార	"	6.56	6.65	4.91
చెరకు (బెల్లం)	"	13.26	15.16	12.43
పొగాకు(శుద్ధి చేసిన ఆకు)	"	1.87	2.56	2.36
మిరప	"	3.47	2.61	3.73
పత్తి	లక్షలబేళ్లు	11.10	12.99	11.47

6. వ్యవసాయ ఉత్పాదకాలు	వేలలో	1970-71	1989-81	1991-92
నాగళ్ళు	"	3595	3564	3114
పంపుసెట్లు	"	262	688	876
ట్రాక్టర్లు	సంఖ్య	7040	21450	32537
ఎరువులు	వేల టన్నులు		-	3386.1
(అన్నిరకాలు)				

7. పశుగణాలు, మత్స్యసంపద	లక్షలలో	1987	1993
ఆవులు, గేదెలు,ఎద్దులు,దున్నలు		211.31	200.79
గొర్రెలు, మేకలు	"	117.48	120.87
గుర్రాలు	"	0.10	0.07
పందులు	"	7.24	6.74
కోళ్లు	"	390.51	511.25
ఇతరములు	"	7.76	0.40
ఉపరితలజలాలలో			
మత్స్య సంపద	వేల టన్నులు		151(J)
సముద్ర జలాలలో			
మత్స్య సంపద			142(J)

(J)1992 –.93 వివరాలు

8. విద్యుత్తు (రాష్ట్రరంగం)	కొలమానం	1991-92	1992-93
స్థాపిత సామర్థ్యం	మెగావాట్లు	4166	4228
ఉత్పాదన	మిలియన్	18242	17872
	మిలియన్‌కిలోవాట్ అవర్స్		
వినియోగం		17750(Y)	19227(Y)
విద్యుదీకరించిన			
గ్రామాలు	సంఖ్య	27610	27610

1	2	3	4
విద్యుదీకరించిన			
పంపుసెట్లు	వేలలో	1273	1398
విద్యుక్తరించిన			
గ్రామాలు, పట్టణాలు	శాతం	100	100
ఎల్.టి. సేవలు	వేలలో	7394	7964
హెచ్.టి. సేవలు	"	3.9	3.4

(Y)ఆం.ప్ర. గ్యాస్ పవర్ కార్పొరేషన్ వాటాదార్ల వాటా మినహాయించి

9. పారిశ్రామిక ఉత్పత్తి	కొలమానం	1990	1991	1992
బొగ్గు	వేలటన్నులు	17711	19530	21159
చక్కెర	"	620	709	717
వనస్పతి	టన్నులు	5840	7095	2378
టీ (ప్యాక్ చేసిన)	"	14641	14528	15411
కాఫీపొడి	"	3713	4051	3636
సిగరెట్లు(విలువ)	కోట్లరూ.	1629.9	1733.9	1623.2
నూలు వస్త్రాలు	వేలమీటర్లు	5741	5298	3668
జనపనార	వేల టన్నులు	125.6	111.2	102.4
రసాయన ఎరువులు	'	364.9	374.4	370.1
ఔషధాలు(విలువ)	లక్షల రూ.	13478.5	14987.5	13198.7
పెట్రోలియం				
ఉత్పత్తులు	వేల టన్నులు	3429	3305	4233
సిమెంటు	"	6610	8197	8080
ఆస్‌బెస్టస్	"	181.4	159.0	126.5
యంత్రపరికరాలు				
(విలువ)	లక్షల రూ.	10312.5	9970.1	10756.9
రిఫ్రిజిరేటర్లు	వేలలో	88.1	92.6	17.9
వాటర్‌కూలర్లు	సంఖ్య	7359	8115	7505
ఎలక్ట్రిక్ కేబుల్స్	లక్షల రూ.	6506	5631	15886.9
(విలువ)				
ట్రాన్స్‌ఫార్మర్లు	వేలకెవిఎ	180	194	182
పారిశ్రామికోత్పత్తి	పాయింట్లు	392.3	401.3	389.9
సూచి (1970=100)				
రిజిష్టర్డు కర్మాగారాలు	సంఖ్య	16007	21543	-
కార్మికులు	వేలలో	611	699	-
మొత్తం ఉద్యోగులు	"	817	-	-
ఉత్పత్తి విలువ	కోట్ల రూ.	13653	-	-
విలువతో కూడి	"	2180	-	-
జాయింట్ స్టాక్‌సంస్థలు	సంఖ్య	-	13309(T)	14771(V)
పెయిడ్ అప్ కాపిటల్	కోట్ల రూ.	-	5815(T)	6688(V)

(T) 1991-92వివరాలు ఆర్థిక సంవత్సర వివరాలు, (V) 1992--93 ఆర్థిక సంవత్సర వివరాలు

10. బ్యాంకింగ్	కొలమానం	1991	1992
వాణిజ్య బ్యాంకులు	సంఖ్య	4604(M)	4661(M)
ఒక శాఖకు సగటు జనాభా	వేలలో	-	14
సహకారకేంద్ర బ్యాంకులు	"	22	

(M) డిసెంబర్ 31 నాటికి

మనశక్తి, సామర్థ్యాలకన్నా మన సహనం ఎక్కువ సాధించి పెడుతుంది - ఎడ్మండ్ బార్క్

11.విద్య	కొలమానం	1991-92	1992-93
సంస్థలు:			
ప్రాథమిక పూర్వ	సంఖ్య	29	29
ప్రాథమిక	"	49057	50201
ఉన్నత ప్రాథమిక	"	6223	6330
ఉన్నత/హయ్యర్ సెకండరీ	"	6462(D)	6749(D)
జూనియర్ కాలేజీలు	"	956(C)	-
డిగ్రీకాలేజీలు	"	517(a)	-
సాంకేతిక విద్య, వృత్తి	"	87	
కళాశాలలు విశ్వవిద్యాలయాలు	"	13	-
నమోదయిన విద్యార్థులు:			
ప్రాథమిక పూర్వ	సంఖ్య	2032	2079
ప్రాథమిక	వేలలో	6021	6084
ఉన్నత ప్రాథమిక	"	2092	2119
ఉన్నత/హయ్యర్ సెకండరీ	"	3025(D)	2993(D)
జూనియర్ కాలేజీలు	"	345(C)	-
డిగ్రీకాలేజీలు	"	340	-
సాంకేతిక విద్య, వృత్తివిద్య	"	55	-

(D)కేంద్రీయ విద్యాలయలు, జూనియర్ కళాశాలలకు అనుబంధంగా వున్న ఉన్నత పాఠశాలలతో సహా, (C)తాత్కాలిక అంచనా, (a)ఓరియంటల్ కళాశాలలతో సహా

12. ఉపాధి	కొలమానం	1991	1992
ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలు	సంఖ్య	41	41
ఇంతవరకు నమోదయిన మొత్తం అభ్యర్థులు	వేలలో	3013	3222
సంవత్సరంలో నమోదయినవారు	"	393	399
ఎక్స్‌ఛేంజీల ద్వారా ఉద్యోగాలు పొందినవారు	"	18	22
నమోదు నుంచి మూసుకున్నవారు (ఉద్యోగం లభించకపోయినా)	"	167	296
సంవత్సరాంతానికి లైవ్ రిజిస్టర్లలో వున్నవారు	"	3221	3303
ఇంతవరకు ఉద్యోగాలు పొందినవారు: (e)			
కేంద్రప్రభుత్వం	వేలలో	258	257.1
రాష్ట్ర ప్రభుత్వం	"	367.1	381.7
క్వాసీ గవర్నమెంటు	"	529.3	526.3
స్థానిక సంస్థలు	"	249	247.8
ప్రైవేటు	"	380.5	417.8
సమ్మెలు, లాకౌట్లు వివాదాలు	సంఖ్య	77	72
నష్టపోయిన పనిదినాలు	వేలలో	1699	2443

(e) డిసెంబరు వరకు

13. వైద్య సదుపాయాలు	కొలమానం	1991-92	1992-93
అలోపతి:			
ఆసుపత్రులు	సంఖ్య	301	-
ప్రత్యేక చికిత్స ఆసుపత్రులు	"	39	-
డిస్పెన్సరీలు	"	1544	-
పడకలు	"	31426	-
ప్రభుత్వ డాక్టర్లు	"	6803	-
ఆయుర్వేద :	"	1990-91 వివరాలు	
ఆసుపత్రులు	"	7	-
డిస్పెన్సరీలు	"	1491	-
డాక్టర్లు	"	1531	-
యునాని, హోమియో:			
ఆసుపత్రులు	"	10	-
డిస్పెన్సరీలు	"	523	
డాక్టర్లు	"	603	-

14. పశువైద్యం	కొలమానం	1991-92	1992-93
మొత్తం ఆసుపత్రులు, డిస్పెన్సరీలు	సంఖ్య	4281	-
డాక్టర్లు	"	1761	-
ఇన్‌స్పెక్టర్లు	"	3569	-
చికిత్స చేసిన మొత్తం కేసులు	వేలలో	88356(f)	84153(f)

(f)ఇన్‌డోర్, ఔట్‌డోర్, వాక్సినేషన్, కాస్ట్రేషన్, ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ అన్నీ కలుపుకుని

15. రవాణా కమ్యూనికేషన్లు	కొలమానం	1991-92	1992-93
రాష్ట్ర రోడ్లు	వేల కి.మీ.	41.45	41.39
జిల్లాపరిషత్/మండల పరిషత్/ఇతర	"	91.48	93.49
జాతీయ రహదారులు	"	2.58	2.58
మొత్తం	"	135.5	137.4
ఎపిఎస్ ఆర్‌టిసి :			
వాహనాలు	సంఖ్య	14603(g)	15101(g)
రూట్ కిలోమీటర్లు	"	759000	76000
రూట్లు	"	6643	6670
ప్రమాదాలు	"	2760	2948
రైల్వేలు(h) :			
బ్రాడ్‌గేజ్	కిలో మీ.	3598	3598
మీటర్‌గేజ్	"	1411	1411
నారోగేజ్	"	37	37
స్టేషన్లు	సంఖ్య	650	650
తంతితపాలా :			
తపాలా కార్యాలయాలు	"	16217	-
తంతి కార్యాలయాలు	"	2797	-
టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలు	"	2010	-
టెలిఫోన్లు	"	379865	

(%) అద్దెకు తీసుకున్న వాహనాలతో సహా, (h) అన్ని డివిజన్లు, జోన్లకింద రాష్ట్రానికి సంబంధించి

ఎదుటివారి సలహా కోరడమనేది కొంతమందికి సరదా →

16. ప్రభుత్వ ఆర్థికం	కోట్ల రూ.	1991-92	1992-93(స)	1993-94(అ)
I. రెవిన్యూ:				
(అ) పన్నుల రూపేణా	"	4351.18	4952.91	5547.05
(ఆ) పన్నుకాని	"	980.61	965.01	1067.44
(ఇ) గ్రాంటులు	"	950.20	1034.95	1075.30
మొత్తం	"	6281.99	6952.87	7689.79
II. వ్యయం:				
అభివృద్ధి	"	4572.49	4976.91	5414.03
అభివృద్ధి కాని	"	1829.16	2106.80	2446.78
గ్రాంటులకు చెల్లించినది	"	49.71	63.84	63.85
మొత్తం	"	6451.56	7147.55	7924.66
లోటు (II - I)	"	169.57	194.68	234.87

(స) సవరించిన (అ) అంచనా

17. వినియోగదారు (శ్రామికేతర) సూచి 1984-85 = 100

		1992-93	1993-94
హైదరాబాదు	సంఖ్య	202	217
కర్నూలు	"	207	221
విజయవాడ	"	208	222
విశాఖపట్టణం	"	203	219
వరంగల్	"	206	223

తెలుగు వారి నాట్యకళా...

(10వ పేజీ తరువాయి)

రెండిటికీ ప్రాధాన్యత వుంది. నేడు భరతనాట్యంగా సుప్రసిద్ధమైన నృత్యరీతి పేరిణి నృత్యం నుంచి ప్రేరణపొంది అభివృద్ధి చెందినదే.

కూచిపూడి

దేశీ సంప్రదాయానికి చెందిన రచనలు ఆలంబనగా అభినయించే 'కలాప ప్రబంధాలు' పలురకాలు. భాగవతులు వీటిని పదర్శిస్తూ ఊరూరూ తిరిగేవారు. కృష్ణాజిల్లా, కూచిపూడికి చెందిన సిద్ధేంద్రయోగి తాను రచించిన భామా కలాపాన్ని అక్కడి బ్రహ్మణులకు నేర్పి కృష్ణభక్తి ప్రచారానికి దానిని వినియోగించారు. భామా కలాపాన్ని ప్రదర్శించే ఈ కూచిపూడి భాగవతుల వల్లనే ఈ నృత్యానికి కూచిపూడి నృత్యమనే పేరు స్థిరపడింది. మొదట్లో పురుషులు మాత్రమే కూచిపూడి నృత్యం చేసే సాంప్రదాయం వుండేది. కాని ఇప్పుడు ఎందరో స్త్రీలు ఈ నాట్యంలో నిష్ణాతులయిన వారున్నారు. అలాగే నృత్యనాటికలు, యక్షగానాలు, కలాపాలు కూడా విరివిగా వుండేవి. ఇప్పుడు ఏకపాత్రాభినయానికి ప్రాధాన్యత హెచ్చింది. ఏమైనా కూచిపూడి నృత్యం భరతఖండంలోనే కాక ఖండాంతర ప్రశస్తి పొందడం తెలుగువారికి గర్వకారణం.

ఇతర నృత్యాలు

కాకతీయుల కాలంనాటికి గొండ్లి అనే నృత్యశైలిక, భాండనర్తనమనే మరో రీతి, దేవదాశీ నృత్యాలు ప్రాచుర్యంలో వున్నాయి. మహిళలు చేసే కుమ్మి, బతుకమ్మ, గొబ్బి నృత్యాలు, పురుషులు ప్రదర్శించే తప్పెట గుండ్లు, కోలాటాలు జానపదులు వినోదించే నృత్యాలు.

తెలుగు సాహిత్యంలో...

(7వ పేజీ తరువాయి)

బావుటానై పైకి లేస్తాను!" అని మానవుడి మహనీయతను, కవిక్రాంతదర్శిత్వాన్ని అందంగా రూపుకట్టిస్తాడు. మూడేసి పాదాలు గల ప్రతి గీతంలోనూ మూడో పాదం మొదటి రెండు పాదాలకంటే మూడు రెట్లుగా సాగటం వల్ల ప్రపంచమనే సహస్రదళ శోభిత పద్మపులిక ననోన్ముఖదశ, విశ్వవీణను సవరించి శ్రుతులు పలికించడం, భువనభవనపు బావుటా రెపరెపలాడడం శబ్దాల కూర్పు ద్వారా అద్భుతంగా సాధించారు కవి. శబ్దాలప్రయోగంపై పరిపూర్ణమైన అధికారం వున్న మహాకవి మాత్రమే ఇటువంటి శబ్దచిత్రాలను నిర్వహించగలడు.

ఇక బసవరాజు అప్పారావుగారి 'తాజమహాల్' ఖండిక గొప్ప భావచిత్రం

'మామిడి చెట్టును అల్లుకొన్నదీ
మాధవీలతొకటి
యేమారెండిటి ప్రేమనంపదా
ఇంతింతనలేమూ!
చూడలేని పాపిష్టి తుపానూ
ఊడబీకెలతనూ
మోడైపోయీ మామిడి చెట్టూ
మొగముపేలవేసె
ముచ్చటైన ఆకులు కాయలనే
వెచ్చని కన్నీళ్ళోడ్చీ
వచ్చునాకులా బొమ్మరింటిలో
వండొక్కటి రాల్చీ
మామిడిచెట్టూ మాధవిలతతో
మాయలోకలిసింది
కామితమిచ్చే మామిడిపండూ
కవులకు మిగిలింది.

ఈ గీతం షాజహాన్, ముంతాజమహాల్‌ల ప్రేమగాథ సూచకంగా స్థిరంగా నిలిచే తాజమహాల్ నిర్మాణాన్ని వర్ణిస్తున్నది. మామిడిచెట్టు మాధవీలతా అన్యోన్యంగా అల్లిబిల్లిగా పెనవేసుకొని వుండగా ఒక పెద్దతుఫాను చెలరేగి మాధవీలతను అన్యాయంగా ఊడబీకి వేరుచేసింది. ఆకులూ కాయలనే కన్నీళ్ళోడ్చి ఆ చెట్టు మోడువారింది. అయితే మోడువారే ముందు ఒక పండుని రాల్చింది. ఆ మామిడిపండే చివరకు కవులకు మిగిలింది అని భావోత్తేజకరమైన శబ్ద చిత్రాల సంయోజనం ద్వారా ఆ విషాదమధుర గాథను స్మరింపచేస్తున్నారు కవి.

ఇదే విధంగా 'చలిపిడుగు' అనే ఖండికలో తమ జీవిత విషాదానుభవాన్ని స్మరిస్తున్నారు కవి.

'ప్రళయాంతాభీలనభో
దళనఫెళఫెళా రవముల
చలిపిడుగా! గర్జింపకు
నిలిచినాడు మనవి వినుము
బంగారపు బొమ్మనాడు
మంగళప్రదమ్మ యొంటి
రుద్రభూమి కటికనేల
నిద్రించెడు నొడలు మరచి

వారు అలా సలహా అడగడం నూటికి తొంభై సందర్భాలలో కేవలం ముఖస్తుతి కోసమే - చర్టన్ కాలిన్స్

చూవబోకు మచటనీవ్ర
తావమెల్లపిడుగా! నా కన్నతల్లి యడిలి లేచి
కక్కటిల్లి యేడ్వగలదు
కడుపు మంట గనలిపొక్కు
కన్నతండ్రినైననాదు
వలువరింతమాటలకును
నలుకబూనకయ్య మదిని
ప్రళయాంతాభీలనభో
దళనఫెళఫెళారవముల
చలిపిడుగా గర్జింవకు
నిలచినాదుమనవి వినుము.

తమ చిట్టితల్లి వసిపావ మంగళ ప్రదమరణించిన రాత్రి ఉరముల మెరువులతో గొవ్పజడివాన కురిసినవ్పుడు కవిగారి మానసిక విషాద స్థితి ఈ గీతంలో వర్ణితం. ఈ గీతంలో వర్ణితమైన వస్తువుకు అనుగుణమైన శబ్ద చిత్రాలతో కవిగారు కారుణ్యాన్ని రూపు కట్టించారు. బసవరాజు అప్పారావుగారే కోకిలను గూర్చి సంతోషస్వాంతంతోను, విషాదమానసిక స్థితిలోనూ రెండు ఖండికలు వ్రాశారు. ఈ రెండు ఖండికలు పోల్చిచూస్తే కవి శబ్దచిత్రాల ద్వారా సాధించే కవితా సౌందర్యం ఎటువంటిదో తెలునుకోవచ్చు. మొదటి ఖండికను ఆయన ఇలా ప్రారంభించారు.

'ఈ మావి పై నుండి
ఈవు కూకూయంచు
ఆమావిపై నుండి
ఆపె కూకూయంచు
ఏమి బానలజేతురే
కోకిలా!ఏమిబానలజేతురే'

రెండో గీతం కవిగారి విషాదమానసిక స్థితిని సూచించేది ఇలా మొదలెట్టారు.

'కోయిలా కోయిలా
కూయబోకే
గుండెలూబద్దలూ
చేయబోకే
కోయిలా కోయిలా
కూయ్‌బోకే
తీయనీ రాగాలు
తీయబోకే
తీపితో నా మనను
కోయబోకే-

అదే కోకిల కూత అప్పుడు హర్షాన్నీ, ఇప్పుడు విషాదాశ్రుదుఃఖోద్వేగాన్నీ కలిగించడం ఎందుకంటే 'చిట్టినీ జ్ఞావకం, చేయబోకే; చింతతో ప్రాణాలు తీయబోకే! కోయిలా కోయిలా కూయబోకే' అని రెండో గీతాన్ని పూర్తి చేయడంలో చనిపోయిన తమ చిట్టి తల్లిని జ్ఞావకం చేసే కవిగారి మానసిక ఆందోళన లర్థమవుతుంది. ఈ రెండూ గొవ్ప శబ్ద చిత్రాలు. ఈ శబ్ద చిత్రాల ద్వారానే కవిగారు ఇక్కడ గొవ్ప కవితా శిల్పాన్ని చూపించారు. కవి తన అనుభూతులను సాంద్రంగా, హృదయాన్ని కుదిపివేసేట్లుగా వర్ణించటమే ఇరవయ్యే శతాబ్ది ఆంగ్ల కవితలో ప్రారంభమైన నూతన కవితారీతి అని నిఘంటువు నిర్వచించింది కాబట్టి బసవరాజు అప్పారావుగారి ఈ విభిన్న మానసికస్థితులను వర్ణించే ఈ రెండు ఖండికలు తెలుగు సాహిత్యంలో 'ఇమేజరీ'కి మంచి దృష్టాంతాలుగా పేర్కొనవచ్చు.

ఇట్లా ఆధునిక కవిత్వంలో చక్కని ఇమేజరిలను (శబ్దచిత్రాలను) ఎన్నిటినో చూవవచ్చు. 'నీలాకాశగుహాముఖము నుండి, బయల్వెడలిన కాంతి సింహం' అంటారు శ్రీమాదిరాజు రంగారావు. 'కాశ్మీర నరస్సులో పడవల్లాగ, కాలప్రవాహంలో కలరా శవాలు కొన్ని" అంటారు శ్రీరంగం నారాయణబాబు.'చలిగాలి గుండెలమీద కత్తిలా తెగించి' అంటాడు తిలక్. "ఎవ్పటికయినా మానవవథికుడు చేరుకునే, గొవ్ప విశ్రాంతి మందిరం కవిత"అని ఆరుద్ర ఎవ్పుడో నిర్వచించాడు కాబట్టి కవిత్వంలో నిత్యనూతనమైన అభివ్యక్తికి ఎవ్పుడూ చోటు వుంటూనే వుంటుంది.

"మనిషికి భయంకర శావం
తనవారి మధ్య ప్రవానం
జీవితానికి మహేంద్రచావం
తోటి హృదయాల్లో నివానం"అంటారు సి.నారాయణ రెడ్డి

'ఉదయం - నా హృదయం' అనే కవితా ఖండిక సంపుటిలో. ఇది ఒక చక్కటి శబ్ద చిత్రం.

'కడలి తల్లీ! ఎందుకమ్మా
కడుపుమంట? ప్రచండవిలయా
కృతివహించి అమాంతముగకబ
ళించితివితీరాంధ్రధాత్రిని' అని 1978లో వచ్చిన గొవ్ప తుఫాను పర్యవసానాన్ని ప్రశ్నించారు నారాయణరెడ్డి.

'దారులేనాతునిగి వున్నవి?
పైరులేనామునిగి వున్నవి?
కాదు తండ్రీ! రెక్కలను ము
క్కలుగ చేసిన మూగబ్రతుకులు
కూలిపడినవి గుడిసెలేనా?
గుళ్ళుబళ్ళు మసీదులేనా?
కాదు తల్లీ! రేవటిని నెర
జోదులై నడిపించు ఆశలు' తుఫాను వల్ల సంభవించిన విషాదమంతా తెగిన దారులు, మునిగిన పైరులు, కూలి పోయినగుళ్ళు, బళ్ళు, మసీదులు, సమర్థంగా వ్యక్తం చేస్తున్నాయి.

అలాగే...

'గానుగెద్దు తిరగడంలో
గతి వుంది- ప్రగతి లేదు
గంగిరెద్దులా ఎగరడంలో
తమాషా వుంది తాండవం లేదు' అనే శబ్ద చిత్రాలనిండా తెలుగు కవితాత్మ సుడికారంతో తళుక్కుమంటున్నది. ఆధునిక తెలుగు కవిత్వంలో 'ఇమేజరీ' లేదా శబ్ద చిత్ర సంయోజనం గురించి పరిశీలించి నవ్పుడు విశ్లేషించినవ్పుడు దాశరథి చేసిన ప్రకృతి వర్ణనలు చాలా వరకు ఉదాహరణలుగా కవితాలోచనాలకు కనిపిస్తాయి. అట్లానే నిత్యజీవితానుభవాలకు దూరం కాకుండా కుందుర్తి నిర్వహించే శబ్ద చిత్రాలలో 'నగరంలో వాన' వంటి ఖండికలో కొల్లలుగా జల్లులుగా కళ్ళకు కడతాయి.

తెలుగు కవితలో ఇమేజరీకి సంబంధించి లబ్ధప్రతిష్ఠులైనవారి కవితలను కొన్నిటిని మాత్రమే ఇక్కడ స్థాలీపులాకంగా ప్రస్తావించడం జరిగింది. అయితే తెలుగు కవిత్వంలో శబ్దచిత్రాలు, భావచిత్రాలు విస్తృతంగా కనవస్తాయి. రసజ్ఞులను అలరిస్తాయి.

దిగులు అనేది మనిషి అసమర్థ ఆలోచనలవల్ల, భయం అనే సుడిగుండం చుట్టూ తిరుగుతుండడం వల్ల పుట్టుకొస్తుంది - ఆస్టిన్‌రిగ్స్

మీకు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఉందా? అయితే...

మీకు తగిన నేస్తం ఉద్యోగ సోపానం

స్వల్పకాలంలోనే విశేష ఆదరణ చూరగొన్న ఉద్యోగ సోపానం

పక్షపత్రిక పోటీ పరీక్షార్థులకు అందిస్తున్నదేమిటి?

ఉదయం **దిక్సూచి** నిర్వాహకునిగా

గత ఐదేళ్ళుగా నిరుద్యోగులకు మార్గదర్శకత్వం చూపిన ఎస్.వి. సురేష్ సంపాదకత్వంలో

పోటీ పరీక్షలు

☆ వివిధ కాంపిటీటివ్ పరీక్షల తాజాసమాచారం

ఇంటర్వ్యూలు

☆ రిక్రూట్‌మెంట్ సంస్థల అధినేతలతో ఇంటర్వ్యూలు

న్యూస్‌వాచ్ (నేషనల్)

☆ జాతీయ పరిణామాల వీక్షణం

న్యూస్‌వాచ్ (ఇంటర్నేషనల్)

☆ అంతర్జాతీయ వ్యవహారాల సమీక్ష

ఎక్స్‌పెక్టెడ్ క్వశ్చన్స్

☆ కరెంట్ అఫైర్స్ నుంచి ఏర్చికూర్చిన 50 ప్రశ్నలు

వార్తల్లో వ్యక్తి

☆ గతపక్షం న్యూస్ మేకర్ పై ఫోకస్

జి.కె. అప్‌డేట్

☆ లేటెస్ట్ అబ్రివేషన్లు, డేట్స్, బుక్స్

ఎక్స్‌పర్ట్ గైడెన్స్

☆ వివిధ సబ్జెక్టులపై నిష్ణాతులతో సంభాషణం

ప్రీవియస్ పేపర్స్

☆ గత ప్రశ్నాపత్రాలు జవాబులతో

విశ్లేషణ - వివరణ

☆ కరెంట్ కాంపిటీషన్స్ పేపర్ల అవలోకనం

హెల్పింగ్ హ్యాండ్

☆ ఉద్యోగాభిలాషుల పరస్పర సమాచార వేదిక.

సైన్స్ & ఎకానమీ

☆ తాజా పరిణామాల కూర్పు

వీటన్నింటినీ మించి రాబోయే పోటీ పరీక్షలకు విజయోన్ముఖుల్ని చేసే పటిష్టమైన మెటీరియల్‌తో ప్రతినెల 10, 25 తేదీల్లో వెలువడుతోంది. వెల. రూ. 5 మాత్రమే

తక్షణం మార్కెట్‌లో ఉన్న సంచిక చూడండి !

లక్షలాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగం

రాష్ట్రంలో అధికసంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించే రంగాలలో చేనేత పరిశ్రమ ఒకటి. దేశంలో ఆర్థిక సంస్కరణలు అమల వుతున్న తరుణంలో అంతర్జాతీయంగా పరిశ్రమ పోటీని తట్టుకుని నిలదొక్కుకోవా లంటే ఆధునికీకరణ అత్యవసరమని భావించి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. చేనేత మగ్గాల ఉత్పాదక సామర్థ్యం పెంచి పనివారికి అధిక ప్రయోజనం కల్పించాలని, చేనేత పని వారికి నిలకడ అయిన ఉపాధిని సమకూర్చా లనీ రెండు ప్రధాన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశవ్యాప్తంగా చేనేత వస్త్రాల ఉత్పత్తిని 575 కోట్ల మీటర్ల స్థాయికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నియమిం చిన జౌళిపరిశ్రమ వర్కింగ్ గ్రూప్ ఆధ్వర్యం లోని చేనేతపరిశ్రమ సబ్‌గ్రూప్ సిఫార్సు చేసింది.

ఉత్పత్తులు - ఉపాధి

మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేనేత సబ్‌గ్రూప్ ఎనిమిదవ ప్రణాళిక ఆఖరు నాటికి5 4.70 కోట్ల మీటర్ల వార్షిక ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇందులో చేనేత సహకార సంఘాలకు 23 కోట్ల మీటర్ల వస్త్రాల ఉత్పత్తిని కేటాయించారు.

1988లో సేకరించిన గణాంక వివరాల ప్రకారం రాష్ట్రంలో 2.20 లక్షల చేనేత మగ్గాలు వున్నాయి. ఈ మగ్గాల ద్వారా 42.30 కోట్ల మీటర్ల చేనేత వస్త్రాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఎనిమిదవ ప్రణాళిక చివరకు ప్రస్తుతం రూపొందించిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుతో 75 వేల మగ్గాలకు తిరిగి పని కల్పించాలని దాదాపు మూడు లక్షల మంది చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్దేశిత లక్ష్యాల సాధనకు ఈ రంగంలో గత రెండు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లలో నిధుల కేటాయింపును గణనీయంగా పెంచారు.

1992-93లో రూ. 34.73 కోట్లు వ్యయం చేయగా గత ఆర్థిక సంవత్సరం రెట్టింపుగా రూ. 66.87 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 63.97 కోట్లు కేటా యించారు. చేనేతరంగ అభివృద్ధికి ప్రస్తుతం

ఎం. లక్ష్మణ్

అమలులో వున్న పథకాలు ఇవి:

మార్కెట్ అభివృద్ధి సహాయ పథకం

ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు, ఆప్కో, చేనేత అభివృద్ధి సంస్థల ఉత్పత్తులు విక్రయించే సౌలభ్యాన్ని కల్పించడం కోసం ఈ పథకాన్ని గత ఆర్థిక సంవత్సరంలో ప్రారంభిం చారు. ఈ పథకం కింద రూ. 1191.44 లక్షల సహా యం అదించదలిచారు. 1994-95లో ఈ పథకం అమలుకు రూ. 10 కోట్లు వ్యయం చేస్తారు.

జనతా చేనేత వస్త్రాలు

రాష్ట్రంలో 1992-93 లో 489.60 లక్షల చ.మీ. జనతా వస్త్రాన్ని ఉత్పత్తి చేశారు. సబ్సిడీ ధరలపై తెల్లని రేషన్‌కార్డులు వున్నవారికి రూ. 47.47 లక్షల విలువైన చీరలను రూ. 47.69 లక్షల విలువైన ధోవతులను పంపిణీ చేశారు. ఈ పథకాన్ని ప్రస్తుత సంవత్సరం కూడా కొనసాగిస్తున్నారు. ఇందుకు రూ. 24.08 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించారు.

వడ్డీ సబ్సిడీ

ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు, ఆప్కో సంస్థలకు వడ్డీరేటులో రాయితి సౌకర్యం కల్పించారు. ఇందుకుగాను ఒక కోటి రూపాయలు కేటాయించారు. ఈ రాయితీ సౌకర్యంవల్ల సంఘాలు నాబార్డ్ నుంచి తీసుకునే రుణాల మొత్తం గత ఐదేళ్ళలో గణనీయంగా పెరిగింది. 1989-90లో సేకరించిన రుణం రూ. 55.86 కోట్లు రుణాల స్వీకరణ గత ఏడాది రూ. 90.85 కోట్లకు పెరిగింది. ప్రస్తుత సంవత్సరం రూ. 109 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు.

త్రిప్ట్ నిధి పొదుపు మొత్తాలు, సెక్యూరిటీ పథకాలు

ఈ పథకం కింద సహకార సంఘాలకు చెందిన 28865 మంది చేనేత పనివారు సభ్యులుగా వున్నారు. భీమా మొత్తం రూ. 15000. 1994-95లో 30 వేల మందికి భీమా సౌకర్యం వర్తింపచేయనున్నారు. ఒక్కొక్క చేనేత కార్మికుడు చెల్లించాల్సిన వార్షిక ప్రీమియం రూ. 180. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 120, కేంద్ర ప్రభుత్వం రూ. 40, సభ్యుడు రూ. 20 చెల్లించాలి. ఇంకా గత ఏడాది జనవరిలో గ్రూప్ లింక్డ్ సేవింగ్స్ సెక్యూరిటీ పథకాన్ని ప్రవేశపెట్టారు.

సహకార సంఘాలలోని 20 వేల మంది మరమగ్గాల కార్మికులకు, 12 వేల మంది చేనేత పనివారికి ఈ పథకాన్ని వర్తింపచేయాలని ప్రతిపాదించారు. 1994 జనవరి 1 నుంచి కుటుంబ ఫించను పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించింది. ఈ పథకం కింద

(మిగతా 53వ పేజీలో)

అధికారంలో వుండగా ఒక వ్యక్తి ఏమి చేస్తాడన్నదే అతని వ్యక్తిత్వానికి కొలమానం- పిట్టాకస్

రాష్ట్రంలో మార్కెట్ సదుపాయాల విస్తరణ

రైతులకు మంచి గిట్టుబాటు ధరలను అందజేసేందుకు 1966 ఆంధ్రప్రదేశ్ మార్కెట్ల చట్టం కింద వ్యవసాయ మార్కెట్ సంఘాలు నిర్వహించే మార్కెట్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని, పశుగణాలు, వాటి ఉత్పత్తుల మార్కెటింగును క్రమబద్ధం చేయటం మార్కెటింగ్ శాఖ ముఖ్యమైన బాధ్యత. మార్కెట్లను గుర్తించి వాటికి అనువైన స్థలాలను సేకరించి వాటిలో మార్కెట్ యార్డులను నిర్మించడం ఈ శాఖ బాధ్యత. ఈ శాఖ వ్యాపార పద్ధతులను నిర్ణయించి తగిన మార్కెట్ ఛార్జీలను నిర్ణయించి గ్రేడింగు, మార్కెట్ సమాచార సేవలను సమకూరుస్తుంది. వ్యవసాయ మార్కెట్ సంఘాలు వ్యవసాయ ఉత్పత్తులను కుదువ పెట్టుకోవడం ద్వారా రైతులకు ఋణాలిచ్చే ప్రత్యేక పథకాన్ని అమలు పరుస్తాయి. విజయవాడ, గుంటూరు, సామర్లకోట, ప్రొద్దుటూరు, గిద్దలూరు, హైదరాబాదులలో వినియోగదారులు నాణ్యమైన ఉత్పత్తులను పొందేందుకు వీలుగా గ్రేడింగు ప్రయోగశాలలను నెలకొల్పారు. మార్కెట్ యార్డులను నిర్మించి వ్యవసాయ వస్తువుల గ్రేడింగు రైతులకు తెలియజేయడం, మార్కెట్ ఇంటెలిజెన్సు సర్వీసులను విస్తృతపరచడం ద్వారా ఈ శాఖ రైతుకు గిట్టుబాటుధర అందేలా చేస్తుంది.

మార్కెట్ ఇంటెలిజెన్సు

వ్యవసాయ సరుకుల కొనుగోలు, విక్రయంతో ప్రమేయంవున్న ఏజెన్సీలకు, వినియోగదారులకు, రైతులకు మార్కెట్ ఇంటెలిజెన్సు అందించే వివరాలు ఎంతో ఉపయోగపడతాయి. రాష్ట్రంలోని అన్ని ప్రధాన సరుకుల మార్కెట్లలో ధరల వివరాలు సేకరించేందుకు నియమితులైన రిపోర్టర్లు వ్యాపారులతో ప్రత్యక్షంగా సంప్రదించి ధరలు, మార్కెట్లలోనికి వచ్చిన సరుకుల వివరాలు, ఎగుమతి చేసే సరుకుల వివరాలకు సంబంధించిన దినసరి సమాచారాన్ని సేకరిస్తారు. వీరు సమకూర్చిన సమాచారం ఆధారంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ధరల విషయంలో తమ విధాన నిర్ణయాన్ని రూపొందిస్తాయి. దేశంలోని 13 ఏజెన్సీలకు ఈ ధరలకు సంబంధించిన వివరాలు తెలియ చేస్తారు. రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్లలోని ముఖ్యమైన సరుకుల రోజువారీ ధరలను హైదరాబాదు, విజయవాడ, కడప, విశాఖపట్నం లోని ఆకాశవాణి కేంద్రాలు ప్రకటిస్తున్నాయి. ఆకాశవాణి కేంద్రాలున్న నగరాలలో కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు మొదలైన వాటి ధరలు ప్రతీరోజూ ప్రసారం అవుతున్నాయి.

మార్కెట్ సమాచార వ్యవస్థ

వ్యవసాయ మార్కెట్ సంఘం నిర్వహిస్తున్న అన్ని జిల్లాలలో వున్న వివిధ మార్కెటు యార్డులలోని ముఖ్యమైన ధరలను

కృష్ణచైతన్య

సేకరించి ప్రసారం చేసేందుకు మార్కెటింగ్ శాఖ ఒక సమాచార వ్యవస్థ (Net work communication system)ను ఏర్పాటు చేసింది. నేషనల్ ఇన్ఫార్మేటిక్స్ సెంటర్ (N.I.C.) సహాయంతో ఒక్కొక్క మార్కెట్ యార్డు నుండి అందిన వివరాలను క్రోడీకరించి నిర్ణయాత్మక (Leading) మార్కెట్లలోని కనీస, గరిష్ఠ ధరలను 43 ప్రధాన మార్కెట్టు యార్డులకు తెలియజేస్తారు.

వ్యవసాయ మార్కెట్ సంఘాలు తమ స్వంత నిధులు, కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన గ్రాంట్ల ద్వారా మార్కెట్ ఆవరణలను అభివృద్ధి పరుస్తాయి. 142 కేంద్ర ప్రభుత్వపు మార్కెట్ ఆవరణల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం రూ. 36.17 కోట్లు మంజూరు చేసింది. మార్కెట్ యార్డుల అభివృద్ధి పథకాన్ని భారత ప్రభుత్వం నూటికి నూరు శాతం కేంద్ర సహాయ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసింది. రాష్ట్రంలో మరొక 463 ప్రకటిత మార్కెట్లు అభివృద్ధి చేయవలసి వున్నది. ప్రస్తుతం 78 మార్కెట్ ఆవరణలు అభివృద్ధి దశలలో వున్నాయి.

జాతీయ గోదాముల గ్రిడ్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో వున్న మార్కెటు ఆవరణలలో వ్యవసాయ గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వం ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందజేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోదాముల మొత్తం ఖర్చులో 50 శాతాన్ని సమకూరుస్తున్నాయి. మిగిలిన 50 శాతం గోదాముల ఖర్చును సంబంధిత మార్కెట్ సంఘాలు తమ నిధుల నుండి భరిస్తాయి. ఇంతవరకు రాష్ట్రంలో 416 గ్రామీణ మార్కెట్టు కేంద్రాలలో రూ. 11.03 కోట్ల అంచనా ఖర్చుతో గోదాములు నిర్మించడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. వీటిలో 1.77 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వశక్తి వున్న 313 గోదాముల పని పూర్తయింది. ఇంతవరకు మార్కెటింగ్ శాఖ 293 మార్కెట్ కేంద్రాలకు గోదాము సౌకర్యాలు ఏర్పాటు చేసింది. 4.34 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 922 గోదాములు ఇప్పటికి పూర్తయ్యాయి.

వ్యవసాయ ఉత్పత్తుల గ్రేడింగ్

రైతులు తమ ఉత్పత్తి నాణ్యతను తెలుసుకునేందుకు వాటి విలువను అంచనా వేయడానికి వీలుగా గ్రామస్థాయిలో గ్రేడింగ్ సూపర్‌వైజర్లు చేపడతారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తిని సమకూర్చేందుకు వీలుగా, కల్తీ కనుగొనడానికి సాధ్యపడని సందర్భంలో ముఖ్యంగా నెయ్యి, వనస్పతి, నూనెలు, తేనె, సుగంధ ద్రవ్యాలు మొదలైనటు వంటి వాటి విషయంలో నాణ్యతగల సరుకును లభింపజేయడానికి మార్కెటింగ్‌శాఖ అగ్ మార్క్ గ్రేడింగును చేపడుతోంది.

రైతుబంధు కార్డులు

వ్యవసాయ మార్కెట్ కమిటీలలో నిల్వచేసిన వ్యవసాయోత్పత్తుల హామీపై

(మిగతా 53వ పేజీలో)

ఎదుటివాళ్ళచేత మనం అనుకున్నది అనుకున్నట్లు చేయించటమే దౌత్యకళ - డేనియల్‌వేర్

ప్రజలకు చేరువగా అధికారం

ఎ.ఎస్. ప్రకాశరావు

ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ అన్ని సౌకర్యాలూ సమకూర్చాలంటే అధికార వికేంద్రీకరణ అవసరం అని గుర్తించిన మన ప్రభుత్వం పంచాయితీరాజ్ సంస్థలను ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ఈ సంస్థలు అమలుచేస్తాయి. మన రాష్ట్రంలో 19517 గ్రామపంచాయితీలు వున్నాయి. ఇవికాక జిల్లాస్థాయిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీలు వున్నాయి. ఇవి స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ గ్రామీణ నీటిసరఫరా, జవహర్ రోజ్‌గార్ యోజన, సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, తుఫాను పునర్నిర్మాణం, ఉపాధి హామీ పథకాలు మొదలైన పథకాలను అమలు చేస్తోంది. ఇవికాక గ్రామాలలో పాఠశాలల నిర్వహణ, సాగునీటి చెరువుల నిర్వహణ వంటి కార్యక్రమాలు ఆయా శాఖలకు విడుదలైన గ్రాంట్లతో పంచాయతీశాఖ అమలుచేస్తుంది. పంచాయితీరాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీలకు 1994-95లో రూ. 1455.76 కోట్లు కేటాయించారు.

గ్రామీణ నీటిసరఫరా ప్రణాళిక

గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలో ప్రాధాన్యతగల కార్యక్రమం. ఈ కార్యక్రమం కింద చిన్నతరహా రక్షిత నీటిసరఫరా పథకాలు, పూర్తిస్థాయి రక్షిత నీటిసరఫరా పథకాలు, సమగ్ర రక్షిత నీటిసరఫరా పథకాల నిర్మాణం, బావుల త్రవ్వకం చేపడతారు. ఈ కార్యక్రమానికి నిధులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమకూరుస్తాయి. 1993-94లో 86 సమస్యాత్మక గ్రామాలకు, నీటివనరులు లేని 300 నివాస ప్రాంతాలకు రాష్ట్ర ప్రణాళిక కింద రూ. 36.99 కోట్లు కేటాయించగా కేంద్రం రూ. 28 కోట్లు విడుదల చేసింది. ఈ సంవత్సరం సత్వరగ్రామీణ నీటిసరఫరా పథకం కింద 214 సమస్యాత్మక గ్రామాలకు, నీటి వనరులు లేని 554 నివాస ప్రాంతాలకు మంచినీటి సౌకర్యాలను కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు

నెదర్లాండ్సు ప్రభుత్వం ఇచ్చే ద్వైపాక్షిక సహాయం కింద ప్రస్తుత బడ్జెటులో రూ. 97.03 కోట్లు కేటాయించారు. నెదర్లాండ్సు ప్రభుత్వ సహాయంతో అమలు చేసిన ఎ.పి. ప్రాజెక్టు కింద ఆరు జిల్లాలలో ఫ్లోరోసిస్‌కు గురవుతున్న 201 గ్రామాలలోని 7.62 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. దీనికి రూ. 18.20 కోట్లు ఖర్చయింది. ఎ.పి. ప్రాజెక్టు277 గ్రామాలలో 7.10 లక్షల జనాభాకు రూ. 38.98 కోట్ల అంచనాతో రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఉద్దేశించినది. నెదర్లాండ్సు ప్రభుత్వం రూ.273.87 కోట్లు అంచనా ఖర్చుతో 8-10 సంవత్సరాలపాటు అమలు జరిగే ప్రాజెక్టు మంజూరు చేయడానికి అంగీకరించింది.

రంగం	రూ. కోట్లలో
రోడ్లు	158.57
చిన్నతరహా సాగునీరు	13.38
గ్రామీణనీటి సరఫరా	33.05
మొత్తం	205.00

పారిశుద్ధ్య విముక్తి కార్యక్రమం

ఈ కార్యక్రమం కింద ఆర్థికంగా ఎలాంటి నష్టం లేకుండా పారిశుద్ధ్య పనివారికి విముక్తి కలిగించేందుకు చేపట్టిన పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షలు కేటాయించింది. నెదర్లాండ్సు ప్రభుత్వం రూ. 3.55 కోట్ల అంచనా ఖర్చుతో ఒక ప్రాజెక్టు చేపట్టడానికి అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు ఖర్చులో 25 శాతం సమకూరుస్తుంది.

మహిళా వ్యవసాయకూలీలకు ప్రణాళిక

గ్రామీణ ప్రాంతాలలోని మహిళా వ్యవసాయ కూలీలకు ప్రసూతి సహాయాన్ని అందజేయడానికి 1994-95 బడ్జెటులో రూ. 10 కోట్లు కేటాయించారు. దీనివలన1.10 లక్షల మంది గ్రామీణ మహిళలకు ప్రయోజనం చేకూరుతుంది.

సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (ఐ.ఆర్.డి.పి.)

దీనికి కేంద్రం, రాష్ట్రం 50:50 నిష్పత్తిలో ఖర్చును భరిస్తాయి. కేంద్రం 1990-91 నుండి ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే షెడ్యూల్డు కులాలవారి శాతాన్ని 30 నుంచి 50కి పెంచింది. కేంద్ర ప్రభుత్వం 1993-94లో తమ వాటా కింద రూ. 21.04 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 20.73 కోట్లు విడుదల చేసింది.1994-95లో రెండు లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం అందజేయాలని తలపెట్టారు.

డ్వాక్రా పథకం (DWCRA)

గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను బృందాలుగా ఏర్పరిచి, వారి జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఈ కార్యక్రమం రూపొందించారు. 1994-95లో ఈ పథకం 18 జిల్లాలలోని 2800 గ్రూపులకు లభిస్తుంది. 1994-95 బడ్జెటులో రాష్ట్రవాటా కింద రూ. 1.43 కోట్లు మొత్తాన్ని కేటాయించారు. ఈ మొత్తం నుండి ప్రత్యేక అంశ ప్రణాళిక కింద రూ. 71.50 లక్షలను, గిరిజన ఉప ప్రణాళిక కింద రూ. 14.30 లక్షలు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం, యూనిసెఫ్ వాటాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీలకు కేంద్రం నేరుగా విడుదల చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్యరేఖకు దిగువగా వున్న కుటుంబాలకు సహాయ

నీరు వివిధ ప్రాంతాలలో వివిధ ఆకారాలు దాల్చుతుంది →

వడటం ఈ కార్యక్రమం లక్ష్యం. లబ్ధిదారులకు ఆదాయం కల్పించే ఆస్తులను చేకూర్చే స్వయం ఉపాధి ప్రక్రియలు చేపట్టి దారిద్ర్యరేఖను అధిగమించడానికి వీలు కల్పిస్తారు.

ట్రైసమ్

1991-92 గ్రామీణ యువతకు వేతనాలు స్వయంఉపాధి కల్పించడానికిగాను ఉద్దేశించిన ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వానికి, స్వచ్ఛంద సంస్థలకు చెందిన శిక్షణా సంస్థలకు ఇచ్చే సహాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో భరిస్తాయి.

1993-94లో 1993 ఆఖరు వరకు ఈ పథకం కింద రూ. 2.16 కోట్లు ఖర్చు చేశారు. 8468 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. వారిలో 3412 మంది షెడ్యూల్డు కులాల వారు కాగా, 751 మంది షెడ్యూల్డు తెగలవారు. 4890 మందికి వేతనాలతో కూడిన స్వయంఉపాధి కల్పించారు. వారిలో షెడ్యూల్డు కులాలకు చెందినవారు 1422 మందికాగా, షెడ్యూల్డు తెగలకు చెందినవారు 312 మంది. 1994-95 బడ్జెటులో ట్రైసమ్ అవృత ఖర్చులకోసం కేటాయించారు. ఇందులో రాష్ట్రం తన వాటాగా రూ. 221 లక్షలు కేటాయించింది. మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ. 66 లక్షలు కేటాయించింది.

జవహర్ రోజ్‌గార్ యోజన

ఏడవ ప్రణాళిక తుది సంవత్సరంలో (1988-89) కేంద్రం ఈ గ్రామీణ ఉపాధి కల్పనా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80:20 నిష్పత్తిలో భరిస్తాయి. 1993-94లో కేంద్రం రూ. 313.69 కోట్లు రాష్ట్రం రూ. 76.97 కోట్లు ఈ పథకానికి కేటాయించాయి. ఇందులో ఇందిరా ఆవాస్‌యోజన కింద 10069 ఇళ్ళు నిర్మించారు. మరో 37263 ఇళ్ల నిర్మాణంలో వున్నాయి. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు కింద 4819 క్లాసు రూములు నిర్మించారు.

1993 డిసెంబరు వరకు 365.65 లక్షల పనిరోజులు ఉపాధి కల్పించారు. 1994-95 బడ్జెటులో ఈ పథకానికి కేంద్రం రూ. 165.96 కోట్లు, రాష్ట్రం రూ. 192.61 కోట్లు కేటాయించాయి. ఈ పథకం రెండవ దశలో అమలుకు కేంద్రం మన రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలను ఎంపిక చేసింది. కేంద్రం తన వాటాగా రూ. 49.95 కోట్లు విడుదల చేస్తుంది. 93-94లో రాష్ట్రం తన వాటా (20 శాతం) కలిసి ఈ జిల్లాలకు రూ. 22.31కోట్లు విడుదల చేసింది.

ఉపాధి హామీ పథకం

రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా 120 బ్లాకులలో కేంద్ర ప్రతిపాదిత పథకంగా 1993 అక్టోబరు 2వ తేదీ నుంచి ఉపాధి హామీ పథకాన్ని ఆరంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికయ్యే ఖర్చును80:20 నిష్పత్తిలో భరిస్తాయి. 1993-94లో బ్లాకుకు రూ. 50 లక్షల చొప్పున రూ. 60 కోట్లను కేటాయించారు. రాష్ట్రం వాటా (15 శాతం)తో కలిపి 16 జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలకు (DRDA) రూ. 750 లక్షలు విడుదల చేశారు.



తుఫాను పునర్నిర్మాణ ప్రాజెక్టు

రాష్ట్రంలో 1990 మే నెలలో సంభవించిన తుఫాను మూలంగా తొమ్మిది జిల్లాలలో ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల రాష్ట్రంలో తుఫాను పునర్నిర్మాణ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రపంచబాంకు అంగీకరించింది. మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనుల కోసం రూపాయి మారకం విలువ తగ్గించిన తర్వాత ప్రపంచబాంకు సహాయం కింద పంచాయతీరాజ్ శాఖకు చేసిన కేటాయింపులు పట్టికలో చూడవచ్చు.

ఈ ప్రాజెక్టు కింద 577 రోడ్డు పనులు మంజూరు అయ్యాయి. 1993 ఆఖరుకు రూ.163.90 కోట్లు వ్యయం కాగల 558 పనులను ప్రారంభించారు. 279 రోడ్లు, 14 వంతెనల నిర్మాణం పూర్తయింది. 1994-95కి రూ. 4.95 కోట్లు కేటాయించారు.

మరమ్మత్తులు, పునర్నిర్మాణానికి 1639 పనులు మంజూరు చేశారు. 1993-94 బడ్జెటులో రూ. 4.84 కోట్లు కేటాయించారు. 1993 డిసెంబరు నెలాఖరు వరకు రూ.14.70 కోట్లు వ్యయమయ్యే 1046 పనులకు టెండర్లను ఆమోదించారు. రూ.12.02 కోట్లు వ్యయంతో 922 పనులు పూర్తి చేశారు.

గ్రామీణ నీటి సరఫరా

ఉప్పెనకు గురి అయ్యే ప్రాంతంలో 467449 మంది జనాభా వున్న 512 గ్రామాలకు వర్తించే విధంగా రక్షిత మంచినీటి పథకాలను పునర్నిర్మించేందుకు, కొత్తగా నిర్మించేందుకు 338 పనులు మంజూరు అయాయి. దీనికి బడ్జెటులో రూ.6 కోట్లు కేటాయించారు. 1993 ఆఖరు వరకు రూ. 28.51 కోట్లు వ్యయంతో 232 పనులు పూర్తి చేశారు.

ఈ పథకాలు కాక 1994-95లో రూ. 5 కోట్లు గ్రామీణ రోడ్ల నిర్మాణానికి కేటాయించారు. రూ. 1.06 కోట్లు చెరకు ప్రాంతాలలో 44 కి.మీ. మేర రోడ్లను నిర్మించడానికి కేటాయించారు. అదే విధంగా 17500 హెక్టార్ల ఆయకట్టును స్థిరీకరించడానికి 1994-95లో రూ. 8.75 కోట్లు కేటాయించారు.

పంచాయితీలకు ఓటర్ల జాబితాలను తయారు చేయడం, ప్రచురించడంతోపాటు పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికయ్యే ఖర్చు నిమిత్తం రూ. 29.60 కోట్లు కేటాయించారు.

అన్ని టిలోనూ వుండేది ఒక్క జలమే అనే విధంగా అన్ని మతాలూ సత్యాలే - స్వామి వివేకానంద

గ్రామీణాభివృద్ధికి జీవగర్రపాడిపరిశ్రమ

ఆంధ్రప్రదేశ్ మేలుజాతి పశు సంపదకు, పాడి వెల్లువకు పెట్టింది పేరు. అయితే పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని మన దేశవాళీ పశువులను పాల చారగల విదేశీ ఆబోతులను మేలుజాతి దున్నపోతులను ఉపయోగించి అధిక పాల దిగుబడినిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను అభివృద్ధి చేయడమే పశు సంవర్ధకశాఖ ప్రధాన లక్ష్యం.

ఇందుకు అనుగుణంగా మేలుజాతి ఆబోతులనుంచి సేకరించి ఘనీభవింపచేసిన వీర్యంతో కృత్రిమ గర్భధారణ పద్ధతి ద్వారా పెద్ద ఎత్తున సంకరజాతి పశువులను ఉత్పత్తి చేసే కార్యక్రమం రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. కృత్రిమ గర్భధారణకు కావలసిన మేలుజాతి వీర్యం సరఫరా కొరకు రాష్ట్రంలో నాలుగు "ఘనీభవించిన వీర్యోత్పత్తి" కేంద్రాలు పని చేస్తున్నాయి.

గత సంవత్సరం డిసెంబరు మాసాంతానికి రాష్ట్రంలో కృత్రిమ గర్భధారణ కేంద్రాల ద్వారా 11.80 లక్షల కృత్రిమ గర్భధారణలు నిర్వహించి 173000 మేలుజాతి దూడల ఉత్పత్తిని సాధించడం జరిగింది. 1994-95 సంవత్సరంలో 25 లక్షల గర్భధారణలు నిర్వహించడానికి కార్యక్రమం చేపట్టారు.

మేలుజాతి ఆబోతులను ఉత్పత్తిచేసి వాటి సెమన్‌ను బాంకులకు సరఫరా చేయడానికి వీలుగా రాష్ట్రంలో 11 ప్రభుత్వ పశువుల క్షేత్రాలు పని చేస్తున్నాయి. ఈ క్షేత్రాలు మేలుజాతి ఆబోతులను ఉత్పత్తి చేయడమే కాకుండా శాస్త్రీయ పద్ధతిలో పశు పోషణ పద్ధతులు ప్రత్యక్షంగా చూపే ప్రదర్శన క్షేత్రాలుగా ఉపయోగపడుతున్నాయి. అంతేకాదు రైతులకు శిక్షణ కూడా ఇస్తున్నాయి.

పశుగ్రాసం ఉత్పత్తి

పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి మేలురకపు పశుగ్రాసపు విత్తనాల ఆవశ్యకత ఎంతగానో వుంది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని పశుగ్రాసాభివృద్ధి కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది. మేలుజాతి పశుగ్రాసపు విత్తనాల ఉత్పత్తికి ప్రత్యేకంగా ఒక విత్తనాల ఉత్పత్తి క్షేత్రం పనిచేస్తోంది. రైతులకు పెద్ద ఎత్తున పశుగ్రాసపు విత్తనాలు విత్తనపు మొక్కలు సరఫరా చేస్తున్నారు.

కె. సుధీర్‌కుమార్

గొర్రెలు, కోళ్ళ పెంపకం

మాంసోత్పత్తికి నానాటికి పెరుగుతున్న గిరాకీని దృష్టిలో పెట్టుకొని మేలురకం గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలో మూడు గొర్రెల అభివృద్ధి ఫారములు, రెండు పొట్టేళ్ళ పిల్లల పెంపక కేంద్రాలు నెలకొల్పారు.

ఇక కోళ్ళ పరిశ్రమలో మనరాష్ట్రం దేశంలోనే ప్రప్రథమ స్థానంలో వుంది. పశు సంవర్ధకశాఖ కోళ్ళ రోగ నిరోధక టీకాల మందు ఉత్పత్తి చేస్తూ కోళ్ళ ఆరోగ్య సంరక్షణ కోసం ఎన్నోకార్యక్రమాలు నిర్వహిస్తున్నది. గిరిజన ప్రాంత ఉపప్రణాళికకింద అక్కడి ప్రజల లబ్ధికోసం పశువులు, గొర్రెలు, కోళ్ళు అభివృద్ధికోసం 1994-95 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 48 లక్షలు కేటాయించింది.

పశు ఆరోగ్య సంరక్షణ పశు సంవర్ధకశాఖ ముఖ్యమైన కార్య క్రమం. రాష్ట్రంలో మొత్తం 4500 పశు వైద్యసంస్థల ద్వారా గత సంవత్సరం 450 లక్షల రోగ నిరోధక టీకాలు ఇచ్చారు.

రాష్ట్రంలో పాడిపరి శ్రమ గ్రామీణాభివృద్ధికి జీవగర్ర. ఎంతో మంది సన్నకారు, చిన్నకారు రైతులకే కాకుండా వ్యవసాయ కూలీలకు కూడా పాడిపరిశ్రమ మంచి జీవనోపాధిగా ఉపకరిస్తోంది. పందులు, ఇతర పశుగణాల అభివృద్ధి ద్వారా బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి సాధించేందుకు 94-95 సంవత్సరానికి రూ.1.78 లక్షలు కేటాయించారు.

పాల ఉత్పాదన, సరఫరా

గ్రామాలలో వున్న పశు సంపద, భూమి, నీటి వసతి సౌకర్యాలను సద్వినియోగపర్చుకొని పాడి పరిశ్రమ ప్రవర్ధమానమవడానికి ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చేయూత నిస్తోంది. గ్రామ ప్రాంతాలలో నివసిస్తున్న పాల ఉత్పత్తిదారులకు సరైన మార్కెట్టు సమకూర్చడానికి 390 పాలదారుల (Milk Routes) గుండా ఆరు లక్షల మంది ఉత్పత్తిదారుల నుండి 9436 పాల సేకరణ కేంద్రాల ద్వారా పాలు సేకరిస్తున్నారు.

వివిధ గ్రామాల నుండి సేకరించిన పాలు పాలశీతలీకరణ కేంద్రాల ద్వారా వివిధ పట్టణాలకు నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఇవికాక పాల పొడి తయారు చేసే కర్మాగారాలు కూడా వున్నాయి. పాలు అంతగా లభించని కాలంలో ఈ పాలపొడి మిశ్రమాన్ని ఉపయోగించి తక్కువ ధరకు వినియోగదారులకు పాలు సరఫరా చేస్తున్నారు.

రాష్ట్రంలో 1994-95 సంవత్సరానికి సుమారు 4062 లక్షల లీటర్ల పాలను సేకరించాలని 2730 లక్షల లీటర్ల పాలను విక్రయించాలని పాడి పరిశ్రమాభివృద్ధి

తొలిదశలో నాయకులు వ్యవస్థను నిర్మిస్తారు. మలిదశలో వ్యవస్థే నాయకులను తీర్చిదిద్దుతుంది - బారన్ డిమాంటెస్క్యూ

సమాఖ్య సంకల్పించింది. మిగులు పాలను, పాలపొడి, వెన్న, నెయ్యి, జున్నుల వంటి పాల ఉత్పత్తులుగా మారుస్తారు. ప్రస్తుతం వున్న జున్ను ఉత్పత్తి సామర్థ్యాన్ని నెలకు 25 టన్నుల నుండి నూరు టన్నులకు పెంచుతున్నారు.

పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం విశాఖడైరీ సామర్థ్యాన్ని రోజుకు లక్షలీటర్ల నుండి రెండు లక్షల లీటర్లకు రూ. 2.54 కోట్ల వ్యయంతో పెంచుతారు. రాజమండ్రి డెయిరీ సామర్థ్యాన్ని రోజుకు 25 వేల లీటర్ల నుండి లక్షాయాభై వేల లీటర్లకు- సుమారు రూ. 4.52 కోట్ల వ్యయంతో పెంచుతారు. ఒంగోలులో రూ. 16.96 కోట్ల వ్యయంతో రోజుకు 30 టన్నుల పాలపొడి తయారు చేయగల సామర్థ్యంతో ఒక పాలపొడి కర్మాగారం ఏర్పాటు చేస్తారు.

చిత్తూరులోని పాలపొడి కర్మాగారం సామర్థ్యాన్ని రోజుకు రెండు లక్షల లీటర్లకు రూ. 2.90 కోట్ల వ్యయంతో పెంచడం చిత్తూరు జిల్లాలోని రేణిగుంటలో రూ. 6.04 కోట్ల ఖర్చుతో రోజుకు లక్షా ఏభై వేల లీటర్ల సామర్థ్యం గల ఒక లిక్విడ్ మిల్క్ కర్మాగారాన్ని స్థాపిస్తారు. రూ. 3.32 కోట్ల వ్యయంతో జంట నగారలలో 125 స్వయంచాలక పాల విక్రయ కేంద్రాలను నెలకొల్పుతారు.

సమాఖ్య సరఫరా చేస్తున్న పాలు పలు పట్టణాలలోని నగరాలలోని పాల వినియోగదారుల అవసరాలను పూర్తిగా తీర్చలేక పోతున్నాయి. ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం సరళీకృత నూతన ఆర్థిక విధానంలో భాగంగా పాల కర్మాగారాల స్థాపనలో ప్రయివేటురంగాన్ని కూడా ఆహ్వానించింది. దీని ఫలితంగా రాష్ట్రంలో ఎన్నో ప్రయివేటు పాల కర్మాగారాలు నెలకొనడమే కాకుండా సమాఖ్యతో పాటు ఇవి ఆరోగ్యకరమైన పోటీలో పాల్గొంటున్నాయి.

పాల వినియోగదారుల పూర్తి అవసరాలను తీర్చడంలో ప్రయివేటు పాల కర్మాగారాల పాత్ర తక్కువైనదేమీ కాదు. అయితే పాల వినియోగదారుల ప్రధానమైన అవసరాలను ఇప్పుడే కాకుండా రాబోయే సంవత్సరాలలో కూడా పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య మాత్రమే తీర్చ గలుగుతుంది. పాల కొరతను తీర్చి వినియోగదారులను ఆదుకోవడంలో పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థకు మద్దతునిస్తూ ప్రయివేటు రంగం కూడా పాటుపడుతుంద నడంలో సందేహం లేదు.

లక్షలాది మందికి...
(48వ పేజీ తరువాయి)

ఆకస్మికంగా మరణించిన చేనేత కార్మికుని కుటుంబానికి నెలకు రూ. 50 చొప్పున 10 ఏళ్లపాటు పింఛను లభిస్తుంది. 30 వేల మందికి ఈ భీమా సౌకర్యం కల్పించదలిచారు.

ఆధునికీకరణ,శిక్షణ,ప్రాసెసింగ్ యూనిట్లు

కొత్త డిజైన్లను రూపొందించేందుకు, మెరుగుపరిచిన మగ్గాల మీద శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభించారు. 94-95 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 28 లక్షలు కేటాయించారు. హిందూపూర్, సిరిసిల్లాలో రెండు శిక్షణా కేంద్రాలు వున్నాయి. నెల్లూరు జిల్లా వెంకటగిరిలో భారతీయ చేనేత, సాంకేతిక విజ్ఞాన సంస్థను ఏర్పాటుచేశారు. నత్తెనపల్లి, వరంగల్‌లో రెండు ఆధునిక అద్దకపు యూనిట్లు ప్రారంభించారు. ఇవి రోజుకు 12 బేళ్ళ హ్యాంక్ యార్న్‌ను ప్రాసెస్ చేస్తాయి.

ఎగుమతి వస్త్రాల తయారీకోసం హైదరాబాదు సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక ఎస్టేటు నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల 25000 మందికి ఉపాధి లభిస్తుంది. గత సంవత్సరం రూ. 708 కోట్ల టర్నోవర్ సాధించిన రాష్ట్ర జౌళి పరిశ్రమ అభివృద్ధి సంస్థ టర్నోవర్‌ను ఈ ఏడాది 1330 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇంకా చేనేత సహకార సంఘాల సభ్యులకు గృహనిర్మాణం, సహకార సంఘాలలో కొత్తగా సభ్యులను చేర్చుకోవటం, సహకార నూలు మిల్లులకు సహాయం, ప్రాజెక్టు, ప్యాకేజి పథకం అమలులో వున్నాయి. కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో జాతీయ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థను నెలకొల్పాలని నిర్ణయించింది.

పట్టు పరిశ్రమ

రూ. 23 కోట్ల వ్యయంతో ఈ పరిశ్రమను అభివృద్ధికి పలు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. గత ఏడాది 10700 ఎకరాల్లో మల్బరీ సాగు కిందకు తెచ్చారు. 18232 టన్నుల పట్టుకాయలను ఉత్పత్తి చేశారు. పట్టుకాయల ఉత్పత్తి ఆధారంగా 1657 టన్నులు ముడిపట్టు ఉత్పత్తి చేశారు. ఈ పరిశ్రమ వల్ల 22352 మంది చెకులాలు, 10466 మంది షెడ్యూల్డ్ తెగల వారికి ప్రయోజనం కలిగింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనంగా మరో 10 వేల ఎకరాల ప్రాంతాన్ని మల్బరీ సాగు కిందకు తీసుకు రావాలని, 30 వేల టన్నుల పట్టుకాయలని ఉత్పత్తి చేయాలని, పట్టుకాయల ఉత్పత్తి ఆధారంగా 2730 టన్నుల ముడిపట్టును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాష్ట్రంలో మార్కెట్...
(49వ పేజీ తరువాయి)

రైతులకు నగదు పరపతి తరహాలో పంట అనంతరం ఋణాలు ప్రభుత్వం మంజూరు చేసింది. రైతుకుగల భూకమతాలు, పంట స్వభావంవంటి అంశాల ఆధారంగా ప్రతి రైతుకు కొంత నగదు పరపతిని నిర్ధారించి రైతులకు పరపతి కార్డులు పంపిణీ చేస్తారు. రైతుబంధు కార్డులుగా పిలవబడుతున్న ఈ కార్డుల ఆధారంగా రైతులు మార్కెట్ కమిటీల నుంచి ఋణాలు పొందవచ్చు. ఈ కార్డులు మూడేళ్ళపాటు అమలులో వుంటాయి. రైతు హామీగా వుంచిన సరుకు విలువలో 75 శాతం మొత్తాన్ని రూ. 50000/- గరిష్ట పరిమితి వరకు ఎక్కువగా పత్రాల రాతకోతలు లేకుండా నామమాత్రపు వడ్డీపై పొందవచ్చు. మూడు నెలల కాలానికి ఋణం పొందవచ్చు. నామమాత్రపు గోదాము అద్దె, భీమా వాస్తవ ఖర్చులు వసూలు చేస్తారు.

ఎక్కువకాలం నిల్వవుండని పండ్లు, కూరగాయల వంటి వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడాన్ని ప్రోత్సహించేందుకు మార్కెట్‌శాఖలో ఎగుమతుల ప్రోత్సాహక విభాగాన్ని ఏర్పాటు చేశారు. మామిడిపండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘాల ద్వారా మార్కెటింగ్ శాఖ ఇంగ్లండ్, సింగపూర్, హాంగ్‌కాంగ్‌లకు తాజా బంగినపల్లె మామిడి పండ్లను ఎగుమతి చేసింది. రూ. 25 కోట్ల పెట్టుబడిలో రాష్ట్రంలోని 17 కేంద్రాలలో ప్రీకూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఒక పథకాన్ని కేంద్రానికి సిఫార్సు చేశారు. ఇంతేకాక, రైతుల శ్రేయస్సుకై మార్కెట్ కమిటీలు అమలు చేయడానికి అనేక సంక్షేమ చర్యలను మార్కెటింగ్ శాఖ చేపట్టింది.

భౌతికంగా, మేధాపరంగా ఆధ్యాత్మికంగా నిన్ను బలహీనపరచే దానిని విషంవలె భావించి త్యజించు - వివేకానంద

అధికోత్పత్తికి దోహదం మన కార్మిక సంబంధాలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వరంగం, ప్రయివేటురంగాలలో ఎన్నో పరిశ్రమలు నెలకొనడానికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి రాష్ట్రంలో సుస్థిరంగా కొనసాగుతున్న పారిశ్రామిక సంబంధాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఏవో కొన్ని సందర్భాలలో తప్ప రాష్ట్రంలో కార్మిక మంత్రిత్వశాఖను కార్మికులు, కార్మికసంఘాలు, వారి బాగోగులపట్ల లోతైన అవగాహన కలిగిన కార్మికనేతలే నిర్వహించడం దానికి ఒక కారణం. మరోవంక కార్మిక సంఘాలు బాధ్యతాయుతంగా సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం యాజమాన్యాలు పట్టువిడుపు ధోరణిలో అందుకు సహకరిస్తూ వుండడం కూడా పారిశ్రామిక శాంతికి దోహదం చేశాయి. ఏతావతా రాష్ట్రంలో స్థానిక, స్థానికేతర పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పడానికి పారిశ్రామిక రంగంలో వున్న ప్రశాంత వాతావరణం ఒక ముఖ్యఆకర్షణ. రాష్ట్రంలో పారిశ్రామిక శాంతిని, సామరస్యాన్ని పరిరక్షించడంలో ప్రముఖ పాత్రవహించే కార్మిక ఉపాధికల్పనశాఖ 24 కార్మిక శాసనాలను అమలు చేస్తోంది.

కనీస వేతనాల చట్టం కింద 1993లో 62 పరిశ్రమలను ప్రకటించారు. డిస్టిలరీలు, బ్రూవరీలు, మెటల్ ఫౌండరీలు, పొగాకు పరిశ్రమ మొదలైన 11 రకాల పరిశ్రమలలో కనీస వేతనాలను సవరించారు. కళాశాలలు, ఇతర విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాల ఉద్యోగులకు కనీస వేతనాల రేట్లను సవరించి ప్రకటించారు. 1993 అక్టోబరు ఒకటవ తేదీనాటికి వున్న వినియోగదారుల ధర సూచి ప్రకారం 38 అనుసూచిత (Scheduled) పరిశ్రమలలో జీవన వ్యయాన్ని ప్రకటించారు.

కనీస వేతనాలచట్టం అమలు జరుగుతున్న తీరును తనిఖీ చేసేందుకు సంబంధిత అధికారులు 48688 గ్రామాలను సందర్శించి 412 కేసులు దాఖలు చేశారు. 83 సందర్భాలలో వ్యవసాయకూలీలకు రూ. 1.20 లక్షలు అవార్డు చేశారు.

పారిశ్రామిక శాంతిని సాధించడంతో పాటు కార్మిక సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికులకు ప్రత్యేక గృహ నిర్మాణ పథకం, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు, ఆటస్థలాలు మొదలయినవి ఏర్పాటు చేయడమే కాక, కార్మికుల ఆరోగ్యభీమా పథకం కింద వారి కోసం అన్ని వసతులుకల ఆస్పత్రులు, డిస్పెన్సరీలు ఏర్పాటు చేసే విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ ప్రథమ శ్రేణి రాష్ట్రాలలో వుండడం విశేషం.

రాష్ట్రంలో ఇంచుమించుగా 3.92 లక్షల బీడీ కార్మికులు వున్నారు. వారంతా 6200 బీడీలు తయారు చేసే చిన్న చిన్న సంస్థలలో పని చేస్తున్నారు. ఈ కార్మికుల కోసం ఆర్థికంగా వెనుకబడిన గృహనిర్మాణ పథకం కింద పదివేల ఇళ్ళు నిర్మించడానికి ప్రభుత్వం ఒక బృహత్తర పథకం అమలు చేస్తోంది. ఈ కింది ప్రతిపాదిత పథకం కింద బీడి కార్మికులు

రాజ్యలక్ష్మి

హెచ్చుగా వున్న శ్రీకాకుళం, నెల్లూరు, కడప, చిత్తూరు, వరంగల్లు, అదిలాబాదు, రంగారెడ్డి, కరీంనగరు, హైదరాబాదు జిల్లాలలో వారి కోసం ఇండ్ల నిర్మాణానికి రూ. 5 కోట్లు ఖర్చవుతుంది. ఈ పథకం కింద 1992-93లో రూ. 1.01 కోట్లు, 93-94లో రూ. 1.09 కోట్లు సబ్సిడీగా విడుదల చేశారు. ఇంత వరకు 5699 ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. మిగిలిన ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో వుంది.

బాలకార్మికులు

వివిధ పనులలో బాలకార్మికులను నియమించడాన్ని నిరోధించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టింది. ఒక అంతర్జాతీయ కార్యక్రమం కింద ఆరు ప్రాజెక్టులను కేంద్రం ఆమోదించింది. బాల కార్మికులలో విద్య ఎడల ఆసక్తి కలిగించడం వారిని పనికి పంపకుండా చదువు చెప్పించేందుకు బాల కార్మికుల తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చెయ్యడం, బాలకార్మికుల తల్లిదండ్రులకు కూడా రాత్రి పాఠశాలలో చదువు నేర్పడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం ఈ ప్రాజెక్టుల ఉద్దేశ్యం.

కార్మిక సంక్షేమమండలి

1987 ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమనిధి చట్టం కింద ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధికి 1993-94లో రూ. 20 లక్షలు సహాయక గ్రాంటు మంజూరు చేశారు. 1993లో వివిధ సంక్షేమ పథకాల కింద కార్మికుల పిల్లలకు 3245 ఉపకార వేతనాలను మంజూరు చేశారు. కార్మికులలో కళ్ళజోళ్లు, వినికిడి సాధనాలు, కృత్రిమ అవయవాలు మొదలైనవి అవసరమైన వారికి సహాయపడేందుకు మరో రూ. 15.50 లక్షలు మంజ్మారు చేశారు. హైదరాబాదులో కార్మికుల విశ్రాంతి మందిరం, కార్మికశాఖకు చెందిన కార్యాలయాలన్ని వున్న కార్మిక సంక్షేమభవన్‌ల నిర్మాణం పూర్తయింది.

ఉపాధికల్పన

మన రాష్ట్రంలో సుమారుగా 366 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. వారు ఉపాధి సంపాదించుకోవడంలో తోడ్పడేందుకు ఉపాధి కల్పనాశాఖ ఉపాధికల్పనా కేంద్రాల ద్వారా కృషి చేస్తోంది. ఇరవై మూడు జిల్లాల్లో జిల్లా ఉపాధి కల్పనా కేంద్రాలు, 11 ఉపాధి కల్పనా కేంద్రాలు, మూడు విశ్వవిద్యాలయ ఉపాధికల్పనా సమాచారం, సహాయక బ్యూరోలు, వికలాంగుల కోసం ప్రత్యేక ఉపాధి కల్పనా కేంద్రం వున్నాయి.

రాష్ట్ర ప్రధాన ఉపాధి కల్పనా కేంద్రంలో షె.కులాలు, తెగల అభ్యర్థులకు వృత్తి నైపుణ్యం ఎగ్జిక్యూటివ్ స్టాండర్డ్స్ కేంద్రం ఒకటి పని చేస్తోంది. ఉపాధి కల్పనా కేంద్రాలలో పేరు నమోదు చేసుకున్న వారిలో 40 శాతం మంది ఏ నైపుణ్యం లేనివారే. వీరందరికి ఉపాధి అవకాశాలు చూపడంతో పాటు వృత్తిపరమైన మార్గదర్శకత్వం కూడా ఉపాధికల్పనా కేంద్రాలు అందచేస్తున్నాయి.

(మిగతా 56వ పేజీలో)

సత్యం బలాన్నిస్తుంది. సత్యం స్వచ్ఛమైనది, జ్ఞానమంతా సత్యమే - వివేకానంద

ద్రవ్యోల్బణానికి భీమా మన పౌరసరఫరాలు

ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా పలు నిత్యావసర సరుకులను రాష్ట్రంలోని మారు మూల ప్రాంతాలలోని నిరుపేదలకు సరఫరా చేసే పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ38415 చౌకధరల దుకాణాల ద్వారా ఒక కోటి 43 లక్షల 25 వేల రేషనుకార్డులపై సరుకులను పంపిణీ చేస్తున్నది. రాష్ట్రంలో సగటున నెలకు 1.90 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతున్నాయి. 1993-94 పంట సంవత్సరంలో(నవంబరు నుండి అక్టోబరు వరకు) భారత ఆహార సంస్థ ద్వారా 40 లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రంలో సేకరించా లన్నది లక్ష్యంకాగా, 39.70 లక్షల టన్నుల బియ్యం సేకరించారు. బియ్యం సేకరణ విధానం ప్రకారం భారత ఆహారసంస్థకు కేంద్రం నిర్ణయించిన ధరలకు లెవీ బియ్యాన్ని ఇచ్చి మిల్లర్లు అంతే పరిమాణంలో బియ్యాన్ని సగం రాష్ట్రంలోను, మిగిలిన సగాన్ని ఇతరరాష్ట్రాలకు ఎగుమతిచేసి అమ్ముకోవచ్చు. భారత ఆహార సంస్థ సేకరించిన బియ్యంలో 22 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రజా పంపిణీ వ్యవస్థ నిమిత్తం కేటాయిస్తున్నది.

రేషన్‌కార్డులపై పంపిణీ

ఆరు వేల రూపాయలకు మించిన వార్షిక ఆదాయమున్న కుటుంబాలకు జారీచేసిన 98.84 లక్షల తెల్ల రేషన్‌కార్డులపై తలకు నెలకు అయిదు కిలోల చొప్పున కార్డుకు 20 కిలోలకు మించకుండా కిలో రూ. 3.50 చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. దీనివల్ల4.56 కోట్లమంది ప్రజలకు ప్రయోజనం చేకూరు తున్నది. 1993-94లో 22.50 లక్షల టన్నుల బియ్యాన్ని పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వం రూ. 408.12 కోట్లమేరకు సబ్సిడీని భరించింది. రాష్ట్రానికి కేటాయిస్తున్న మేలురకం బియ్యం ధరను క్వింటాలుకు రూ. 120 చొప్పున, బాగా మేలురకం బియ్యం ధరను రూ. 130 చొప్పున గత ఫిబ్రవరి నుండి కేంద్రం పెంచింది. ఈ రెండు రకాల బియ్యం ధరలు క్వింటాలుకు వరుసగా రూ. 617, రూ. 648కి పెరగడంతో 1994-95లో రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన సబ్సిడీ రూ. 683.25 కోట్లకు పెరిగింది. అక్టోబరు మొదటి తేదీ నుండి ఈ రెండు రకాల బియ్యం ధరలను క్వింటాలుకు రూ. 60 చొప్పున కేంద్రం తిరిగి పెంచింది. దీనితో 1994-95లో రాష్ట్ర ప్రభుత్వం భరించే సబ్సిడీ రూ. 750.75 కోట్లకు పెరుగుతున్నది. పూర్తి సంవత్సరంలో భరించే సబ్సిడీ వచ్చే ఏడాది నుండి రూ. 818.25 కోట్లకు పెరుగు తుంది. సమగ్ర గిరిజనాభివృద్ధి కార్యక్రమం (ఐ.టి.డి.పి.), దుర్భిక్షానికి గురయ్యే ప్రాంతాల కార్యక్రమం (డి.పి.ఎ.పి.) అమలులో వున్న ప్రాంతాలలో పంపిణీకి కేంద్రంపై ధరలకన్నా క్వింటాలుకు రూ. 50 చొప్పున తక్కువ ధరలకు ఈ రెండు రకాల బియ్యాన్ని రాష్ట్రానికి కేటాయిస్తున్నది. ఈ ప్రాంతాలలో 1.36 కోట్ల జనాభాకు2579146 రేషన్ కార్డులపై బియ్యం సరఫరా చేస్తున్నారు. ఆరువేల రూపాయలకు

యు. నాగమణి

మించిన వార్షిక ఆదాయమున్న కుటుంబాలకు గులాబి రంగు రేషన్‌కార్డులపై(44.41 లక్షలు) కిలో బియ్యం రూ. 6.75 చొప్పున పంపిణీ చేస్తున్నారు. కొత్తగా మంజూరుచేసే చౌకధరల దుకాణాలను, లైసెన్సులు రద్దయిన పాత చౌక ధరల దుకాణాలను మహిళలకే ఇవ్వాలని గత ఏడాది ఏప్రిల్ 13వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాన్ననుసరించి గత ఆగస్టు చివరి వరకు 3759 దుకాణాలను మహిళలకు కేటాయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5143 చౌక ధరల దుకాణాలను మహిళలు నిర్వహిస్తున్నారు.

తిండిగింజలు, చక్కెర, నూనెలు

నెలకు 15 వేల టన్నుల చొప్పున గోధుమలను కేంద్రం రాష్ట్రానికి కేటాయి స్తున్నది. రేషనుకార్డుపై నెలకు 30 కిలోలకు మించకుండా గోధుమలను పంపిణీ చేస్తు న్నారు. ఐ.టి.డి.పి., డి.పి.ఎ.పి. ప్రాంతాలలో కిలో రూ. 3.90 చొప్పున, ఇతర ప్రాంతాలలో రూ. 4.45 చొప్పున గోధుమలను పంపిణీ చేస్తున్నారు. గత ఏప్రిల్ నుంచి కేంద్రం రాష్ట్రానికి కేటాయించే లెవీ చెక్కరను నెలకు 26545 టన్నుల నుండి 25281 టన్నులకు తగ్గించింది. జంటనగరాలలో తెల్లకార్డులపై నెలకు తలకు అరకిలో చొప్పున మూడు కిలోలకు మించకుండా, గులాబిరంగు కార్డులపై నెలకు తలకు ఒక కిలో చొప్పున అయిదు కిలోలకు మించకుండా చక్కెర పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం కిలో రూ. 9.05 చొప్పున చక్కెర సరఫరా అవుతోంది. సెప్టెం బరు, అక్టోబరు మాసాలకు అదనంగా 3807 టన్నుల చొప్పున కేంద్రం రాష్ట్రానికి చక్కెర కేటాయించింది.

గత నవంబరు నుండి జూన్ వరకు కేంద్రం తొమ్మిదివేల టన్నుల పామోలిన్ నూనెను రాష్ట్రానికి కేటాయించింది. డిసెంబరులో 2500 టన్నులు, ఫిబ్రవరి, మార్చిలలో 1500 టన్నుల చొప్పున, మేలో 3500 టన్నుల చొప్పున పామోలిన్ నూనెను కేంద్రం రాష్ట్రానికి కేటాయిం చింది. నెలకు కనీసం 10 వేల టన్నుల పామోలిన్ నూనెను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో కేంద్రం ఆ విధంగా కేటాయింపులు చేసింది. నగరాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో గులాబి రంగు కార్డులపై నెలకు రెండు కిలోలు, తెల్లకార్డులపై ఒక కిలో చొప్పున, ఇతర ప్రాంతాలలో కార్డుకు అరకిలో చొప్పున కేంద్రం చేసే కేటాయింపుల పరిమితికి లోబడి రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 27.50 ధరకు పామోలిన్ నూనెను పంపిణీ చేస్తున్నది.

గత జూన్ నుండి కేంద్రం రాష్ట్రానికి నెలకు 64586 కిలోలీటర్ల చొప్పున కిరోసిన్ కేటాయిస్తున్నది. రేషన్ కార్డుపై గ్రామీణ ప్రాంతాలలో మూడు లీటర్ల వరకు, పట్టణ ప్రాంతాలలో 18 లీటర్ల వరకు, హైదరా బాదులో 25 లీటర్లవరకు కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. ఎల్.పి.జి. సిలిండర్ వున్నవారు అయిదు లీటర్లవరకు, రెండు సిలిండర్లు వున్నవారు మూడు లీటర్లవరకు తమ రేషన్‌కార్డులపై కిరోసిన్ పొందవచ్చు. ఈ అవసరాలు తీర్చగా, ఇంకా కిరోసిన్ మిగులుగా వుంటే కేంద్రం నిర్ణయించిన ధరలకు

ఇతరులకు సలహాలివ్వడంకన్నా తేలికైనదీ సురక్షితమైనదీ వేరొకటి లేదు - జేమ్స్‌కుక్

పారిశ్రామిక వినియోగదారులకు కేటాయిస్తున్నారు. పౌరసరఫరాల శాఖా నిఘా విభాగం ఈ ఏడాది గత ఆగస్టు మాసాంతం వరకు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న 1013 మందిని అరెస్టు చేసి, 1277 కేసులను నమోదు చేసింది. రూ. 15.35 కోట్ల విలువ గల సరుకులను స్వాధీనం చేసుకుంది. 1993లో 1606 కేసులను నమోదు చేసి, 1447 మందిని అరెస్టు చేసింది. రూ. 24.50 కోట్ల విలువగల సరుకులను స్వాధీనం చేసుకుంది. 43 మందికి శిక్షలు పడ్డాయి.

ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరును సమీక్షించేందుకు, సరుకుల సరఫరా, పంపిణీ సక్రమంగా జరిగేటట్లు పర్యవేక్షణ జరపడానికి, ఫిర్యాదులను పరిశీలించి, సిఫారసులు చేసేందుకు వివిధ స్థాయిలలో ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలలోను, మూడు నగర పాలకసంస్థలు, వాటి పరిధిలోని సర్కిల్, డివిజన్ స్థాయిలలోను, మున్సిపాలిటీలు, వాటి పరిధిలోని వార్డుల స్థాయిలలోను, చౌకధరల దుకాణం స్థాయిలలోను అధికారులు కన్వీనర్లుగా ఈ ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఈ సంఘాలలో ప్రాతినిధ్యం కల్పించారు. రాష్ట్ర, జిల్లా, నగర పాలక సంస్థల స్థాయి సలహా సంఘాలు మూడు మాసాలకొకసారి, మిగిలిన సంఘాలు నెలకొకసారి సమావేశమై తమతమ పరిధిలోని ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన కార్యకలాపాలను సమీక్షిస్తాయి. ఈ సలహా సంఘాలను రెండేళ్ళకొకసారి నియమిస్తారు.

వినిమయదారులకు లక్షణ

వివిధ చట్టాల కింద వినిమయదారుల ఫిర్యాదులను విచారించి, వారి ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్రస్థాయి కమిషన్, 23 జిల్లాలలో జిల్లా వేదికలు పూర్తికాలం పని చేస్తున్నాయి. అయిదు లక్షల రూపాయలకు లోపు విలువగల సరుకులు లేదా నష్టపరిహారానికి సంబంధించిన ఫిర్యాదులను జిల్లా వేదికలోను, అయిదు లక్షల రూపాయలకు మించి రూ. 20 లక్షలలోపు విలువగల కేసులకు సంబంధించిన ఫిర్యాదులను రాష్ట్ర కమిషన్ లోను దాఖలు చేయాలి. రూ. 20 లక్షలకు పైగా విలువగల కేసులకు సంబంధించిన ఫిర్యాదులను జాతీయ కమిషన్‌లో దాఖలు చేయాలి. గత మే మాసాంతం వరకు జిల్లా వేదికల ముందు57229 ఫిర్యాదులు దాఖలు కాగా, 44072 కేసులు పరిష్కారమైనాయి. రాష్ట్ర కమిషన్ ముందు 1044 ఫిర్యాదులు దాఖలు కాగా 267 పరిష్కారమైనాయి. ఇవిగాక, జిల్లా వేదికల ఉత్తర్వులపై 2444 అప్పీళ్ళను చేసుకోగా రాష్ట్ర కమిషన్ వాటిలో1653 కేసులను పరిష్కరించింది.

అధికోత్పత్తికి...

(54వ పేజీ తరువాయి)

1993-94లో ఉపాధి కల్పనా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకున్నవారు 365581 మంది. 29858 ప్రకటిత ఖాళీలకోసం 278082 మంది పేర్లను ఉపాధి కల్పనా కేంద్రాలు పంపించాయి. ఈ కేంద్రాలలో పేరు నమోదు చేసుకున్న వారిలో 15696 మందికి ఉద్యోగాలు దొరికాయి. అభ్యర్థుల పేర్లు పంపడంలో పొరపాట్లు జరగకుండా నివారించేందుకు ఈ కేంద్రాలలో కంప్యూటర్లను వినియోగించాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ పథకాన్ని దశలవారిగా అన్ని ఉపాధికల్పనా కేంద్రాలకు విస్తరించారు. కంప్యూటర్ వ్యవస్థ నెలకొల్పేందుకు ఇంత వరకు రూ. 46.92 లక్షల కేంద్ర సహాయంతో కలిపి రూ. 227.67 లక్షలు వ్యయమయింది. ఈ రంగంలో మన రాష్ట్రం అగ్రగామిగా వుంది. తన స్థానాన్ని పదిల పరుచుకోవడానికి ఈ ఏడాది మరో రూ. 10 లక్షలు కంప్యూటర్ల నిర్వహణ కోసం ప్రతిపాదించారు.

జాతీయ, రాష్ట్రస్థాయిలలో లభ్యమయ్యే వివిధ కోర్సులు, జీవనవృత్తుల గురించి సమాచారాన్ని వర్గీకరించి, సంఘటిత పద్ధతిలో సులభంగా లభ్యమయ్యేలా సిద్ధం చేసేందుకు జీవనవృత్తి అధ్యయనకేంద్రం రాష్ట్రంలో ఏర్పాటయింది. ఉపాధి కల్పన కేంద్రాలలో నమోదు, జీవనవృత్తి అవకాశాలు సంబంధిత అంశాలపై అధ్యయన కేంద్రం ఒక విడియో చిత్రాన్ని నిర్మించింది.

12 జిల్లా ఉపాధి కల్పనా కేంద్రాలు, ఒక జీవనవృత్తి కేంద్రంలో ఈ చిత్రాన్ని ప్రతిరోజు అభ్యర్థులకు ప్రదర్శిస్తారు. ఇందుకు కావలసిన రంగుల టీ.వీలు, వి.సి.పి.లు మొదలైన దృశ్య శ్రవణ సాధనాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.

రాష్ట్రంలో నిరుద్యోగులు స్వయం ఉపాధిని చేపట్టేందుకు చేపట్టిన ప్రోత్సాహక చర్యల వల్ల 1993-94లో 88 సంస్థలు పని చేయడం ప్రారంభించాయి. విద్యావంతులైన నిరుద్యోగులను స్వయం ఉపాధికి ప్రేరేపించడం కోసం శ్రీకాకుళం, సంగారెడ్డి జిల్లాల ఉపాధి కల్పనా కేంద్రాలలో ప్రత్యేక విభాగాలు పనిచేస్తున్నాయి. హైదరాబాదులో వికలాంగుల కోసం ఒక ప్రత్యేక ఉపాధి కల్పనాకేంద్రం పనిచేస్తోంది. రాష్ట్రం మొత్తం మీద ఉపాధి కల్పనా కేంద్రాలు 204 మంది వికలాంగులకు ఉద్యోగావకాశాలు కల్పించాయి.

వ్యవస్థీకృత రంగంలో ఏర్పడే ఖాళీలు, భర్తీ అయిన స్థానాలు తదితర సమాచారాన్ని సేకరించడం ఉపాధికల్పన కేంద్రాల బాధ్యత. ఉద్యోగ ధోరణులు తెలుసుకోవడానికి మానవ వనరుల అభివృద్ధికి ఇవి తోడ్పడతాయి. 1959 ఉపాధి కల్పనా కేంద్రాల (ఖాళీల నిర్బంధ ప్రకటన) చట్టం ప్రకారం తమ సంస్థలలో ఏర్పడిన ఖాళీల గురించి తెలియపరచడం యాజమాన్యానికి తప్పనిసరి. ఈ చట్టం కింద 1993-94లో 1522 సంస్థల రికార్డులను తనిఖీ చేసి సమాచారం పంపని 2183 యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. 1994-95లో నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో యంత్రాగాన్ని పటిష్టం చేసేందుకు తలపెట్టారు. వున్న ఉపాధి కల్పనా కేంద్రాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం 1993 జూన్ నెలలో సమర్పించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వుంది.

కొత్త ప్రణాళికలు

1994-95 సంవత్సరంలో రూ. 6.85 లక్షల వ్యయంతో కొన్ని పథకాలను దశలవారీగా అమలు చెయ్యాలని తలపెట్టారు. వాటిలో EMICలను పటిష్ట పరిచి ఉపాధికల్పనా కేంద్రాల (ఖాళీల నిర్బంధ ప్రకటన) చట్టం అమలు, ప్రకాశం జిల్లాలో మార్కాపురం ఉపాధి కల్పనా కేంద్రం ఏర్పాటు, రికార్డుల భద్రతకోసం ఉపాధికల్పనా కేంద్రాలలో ఆధునిక పరికరాల ఏర్పాటు వున్నాయి. అసంఘటిత రంగంలోని కార్మికులపట్ల కూడా ప్రభుత్వం మరికొంత శ్రద్ధ చూపినట్లయితే రాష్ట్రంలో కార్మికుల సంక్షేమంలో తలమానికం కాగలుగుతుంది.

బలహీనులైనా కలిసివుంటే బలవంతులవుతారు. బలవంతులైనా విడిపోతే బలహీనులవుతారు - శాలస్ట్

విద్యాభివృద్ధిలో...

(37వ పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం యాజమాన్యంలోను వున్నాయి.

ఉన్నత విద్యామండలి

జాతీయ విద్యావిధానం ప్రకారం 1988లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏర్పడింది. రాష్ట్రస్థాయిలో ఉన్నత విద్యను ప్రణాళికా బద్ధం చేసి సమన్వయం చేయడం, రాష్ట్రస్థాయి కార్యక్రమాలను విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంతోను, సాంకేతిక విద్యకు సంబంధించిన దక్షిణ ప్రాంతీయ మండలితోను, కేంద్ర ప్రభుత్వ మానవవనరుల అభివృద్ధి శాఖతోను, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతోను సమన్వయపరచడం ఈ మండలి ప్రధాన కర్తవ్యాలు. మండలి ఏర్పాటయిన తర్వాత ఉన్నత విద్యనిమిత్తం వివిధ పథకాలను రూపొందించి అమలు పరచే పనిని త్వరితం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు, అనుబంధ కళాశాలలకు, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం నుండి నిధులు విడుదల గణనీయంగా పెరిగింది.

1994-95 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలోగల అన్ని పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రతిపాదించింది. 8000 మంది కళాశాల అధ్యాపకులకు మూడు నాలుగేళ్ళలో వివిధ పాఠ్యాంశాలలో నూతన శిక్షణ యిచ్చేందుకు మండలి ప్రతిపాదించగా విశ్వవిద్యాలయగ్రాంట్లసంఘం ఆమోదించి ఈ కార్యక్రమానికయ్యే ఖర్చులో 60 శాతం భరించడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇంతపెద్ద ఎత్తున కళాశాల అధ్యాపకులకు ఇట్టి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం మొదటి సారిగా మన రాష్ట్రంలోనే జరుగుతున్నది.

వయోజన విద్య

1991 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో అక్షరాస్యులు సగటున నూటికి 52 లోపున వుండగా మన రాష్ట్రంలో అక్షరాస్యత 44 శాతం దాటలేదు. అధమస్థానంలో వున్న మహబూబ్‌నగరం జిల్లాతో సహా 13 జిల్లాలలో అక్షరాస్యత రాష్ట్రస్థాయికంటే తక్కువగా వున్నది. హైదరాబాదు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు మాత్రమే జాతీయ స్థాయిని మించి వున్నాయి.

జాతీయ వయోజన విద్యా కార్యక్రమాన్ని దేశంలో 1978లోనే ప్రారంభించినా మనం సాధించిన అభివృద్ధి నామమాత్రమే అని స్పష్టం అవుతోంది. అక్షరాస్యతలో మన రాష్ట్రం 26వ స్థానంలో వుంది. ఈ పరిస్థితులను గమనించి, పాత విధానంలోని లోపాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సాక్షరతా ఉద్యమాన్ని 1990లో రూపొందించింది. నిర్దిష్ట ప్రాంతంలో నిర్ణీత గడువులోపల ఖర్చుకు తగిన ఫలితాలు సాధించడమే జాతీయ సాక్షరత ఉద్యమం యొక్క ఆశయం. ఈ ఉద్యమంలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, స్వచ్ఛందసంస్థలు, ప్రజాప్రతి నిధులు, ముఖ్యంగా యువకులు, విద్యార్థులు పాల్గొనేటట్లుచేసి మనదేశంలో 2000 సంవత్సరం నాటికి నిరక్షరాస్యతను నిర్మూలిం చడానికి కృషి జరుగుతోంది. ఈ ఉద్యమానికి 1994-95లో రూ. 12.38 కోట్లు కేటాయించారు.

ఇప్పటివరకు గుంటూరు, అనంతపురం మినహా 21 జిల్లాల్లో 10 సాక్షరతా పథకాల్ని మంజూరు చేయడం జరిగింది. దాదాపు 37 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. చిత్తూరు జిల్లాలో 84 శాతం, కరీంనగరం జిల్లాలో 74 శాతం, పశ్చిమ గోదావరిలో 69 శాతం, నిజమామాబాదు జిల్లాలో 60 శాతం లక్ష్యాన్ని సాధించగలిగారు. 1994-95లో గుంటూరు, అనంతపురం జిల్లాలకు కూడా సాక్షరతా ఉద్యమాన్ని విస్తరింపజేస్తారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వయోజన విద్యకోసం రూ.11 కోట్లు కేటాయింటారు.

సాంకేతిక విద్య

సాంకేతిక విద్యా విషయాలు పర్యవేక్షిం చేందుకు ఏర్పడిన సాంకేతిక విద్యాశాఖ పరి పాలనా నియంత్రణలో మొత్తం 90 సాంకేతిక విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. ఇందులో 22 కేవలం బాలికలకోసం ప్రత్యేకించినవి. ఇంజనీరింగు, టెక్నాలజీ, మైనింగు, ఆర్కి టెక్చర్ బోధించే కళాశాలల పనితీరును ఈ శాఖ సమన్వయం చేస్తోంది.

1993-94లో ప్రభుత్వ పాలిటెక్నిక్కు లలో ఫార్మసీ కోర్సులో అదనంగా 200 సీట్లను కల్పించారు. పాలిటెక్నిక్ ప్రయోగశాలలకు 1.35 కోట్ల విలువగల పరికరాలు అందచేశారు. పాలిటెక్నిక్కులలో ఆరు కంప్యూటర్ కేంద్రా లను ఏర్పాటు చేశారు. రూ. 32 లక్షల విలువైన ఫర్నిచరు, హాస్టల్ సామాగ్రిని సమకూర్చారు. షెడ్యూల్డు కులాల బాలికల కోసం కరీంనగరం లో ఒక ఆదర్శ నైవాసిక పాలిటెక్నిక్‌ను, శ్రీకాకుళంలో ఒక మహిళా పాలిటెక్నిక్, బెల్లంపల్లిలో బాలబాలికలకు కలిపి ఒక పాలిటెక్నిక్ ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్ కోర్సులో సీట్లను 30 నుంచి 60కి పెంచడం కోసం సహాయక గ్రాంట్లను మంజూరు చేశారు.

1994-95లో పాలిటెక్నిక్కులలో శాశ్వత భవనాల నిర్మాణం కోసం బడ్జెటులో రూ.490 లక్షలను కేటాయించారు. 17 ప్రభుత్వ పాలిటెక్నిక్కులలో కంప్యూటర్ కేంద్రాలను నెలకొల్పుతారు. ఇందుకోసం రూ. 60 లక్షలు కేటాయించారు.

పాలిటెక్నిక్ గ్రంథాలయాలకు రూ. 30 లక్షలు, వసతి గృహాలలో ఫర్నిచరు, ఇతర సామాగ్రికి రూ. 30 లక్షలు, ప్రయోగ శాలలకు అధునాతన పరికరాలను సమకూర్చ డానికి రూ. 150 లక్షలు ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించారు. రాయలసీమలో తోళ్ళ పరిశ్రమకు సంబంధించి సాంకేతిక విద్యా సంస్థను, కోస్తా జిల్లాలలో ముద్రణా విజ్ఞాన సంబంధ విద్యాసంస్థను ప్రారంభించాలని సంకల్పించారు.

పరిశ్రమల నిర్వహణలో మానవ వనరులను వినియోగించుకొనేందుకు వీలుగా వివిధ సాంకేతిక రంగాలలోని అభ్యర్థులకు శిక్షణ ఇచ్చే పనిని ఉపాధి కల్పన- శిక్షణ శాఖ చేపట్టింది. పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు ప్రభుత్వం నడుపుతున్నవి72 కాగా ఇందులో బాలికలకు 21 ప్రత్యేకంగా వున్నాయి 12 నైవాసిక కేద్రాలు. ప్రయివేటు రంగంలో 378 శిక్షణా కేంద్రాలు పరిశ్రమల అవసరాలను తీర్చడంలో సాయపడుతున్నాయి.

బాలికలకు మరో రెండు ఐ.టి.ఐ.లను ఒంగోలు, గుడివాడలలో ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరిం చింది. ఈ ఏడాది మరో రెండు ఐ.టి.ఐ.లను బాలికల కోసం కరీంనగరు, ఖమ్మం పట్టణాలలో ప్రారంభించాలని నిర్ణయించారు.

మనం పిల్లలకు బట్టీయం పట్టే సమాధానాలే ఇస్తాం తప్ప ఆలోచనలను ప్రేరేపించే సమస్యలను వారి ముందుంచం - రోజర్ లెవిన్

బలహీన వర్గాలకు కొండంత అండ

ఎ. సత్యారావు

సామాన్య ప్రజానీకం అవసరాలు, అకాంక్షలకు అనుగుణంగా, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పథకాలు రూపొందించి అమలు చేసినపుడే ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల పట్ల తనకుగల ప్రగాఢ విశ్వాసాన్ని రుజువు చేసుకోగలుగుతుంది. ప్రభుత్వ విధానాలలో, కార్యక్రమాలలో ప్రజలకే ప్రాధాన్యం అనే సిద్ధాంతానికి లోబడిన రాష్ట్ర ప్రభుత్వం పేదరికం నిర్మూలనకు, బలహీన వర్గాల సంక్షేమానికి కృతనిశ్చయంతో కృషి చేస్తున్నది.

షెడ్యూల్డు కులాలకు చెందిన ప్రజల సంక్షేమం కోసం, అనాధలు, పేద వితంతువులు, జోగినీ స్త్రీలు, పేదరికంలో మగ్గుతూ ఏ ఆధారం లేని వృద్ధులు, భూములులేని వ్యవసాయ కూలీల సాంఘిక భద్రతా పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట కార్యక్రమాలను రూపొందించి, అమలు చేస్తున్నది. 1991 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం మొత్తం జనాభా 6.65 కోట్లు. ఇందులో షెడ్యూల్డు కులాల జనాభా 1.05 కోట్లు. రాష్ట్రంలోని మొత్తం జనాభాలో షెడ్యూల్డు కులాలవారు 15.93 శాతం వున్నారు.

బడ్జెట్ కేటాయింపులు

ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో షెడ్యూల్డు కులాల సంక్షేమానికి రూ.1687.20 కోట్లు ఖర్చు చేశారు. ఏడవ ప్రణాళికలో ప్రత్యేక సహాయ ప్రణాళిక కింద రూ. 678 కోట్లు కేటాయించగా, ఎనిమిదవ ప్రణాళికలో ఈ నిధులను పెద్ద ఎత్తున పెంచి, రూ. 1252 కోట్లు కేటాయించారు. సాంఘిక సంక్షేమం కోసం చేపట్టే చర్యలను విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రత, సాంఘిక సమైక్యత అనే విభాగాలుగా వర్గీకరించి, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

1989-90 సంవత్సరానికి సాంఘిక సంక్షేమ శాఖకు రూ. 171.71 కోట్లు కేటాయించగా,1994-95 సంవత్సరానికి గణనీయంగా రూ. 329.65 కోట్లు కేటాయించడం విశేషం. 1990-91 సంవత్సరం సాంఘిక సంక్షేమశాఖ బడ్జెటు రూ. 202.05 కోట్లుకాగా,1991-92లో ఈ మొత్తాన్ని రూ. 240.83 కోట్లకు, 1992-93లో రూ. 270.21 కోట్లకు, 1993-94లో రూ. 284.31 కోట్లకు పెంచారు.

విద్యాసౌకర్యాల కల్పన

షెడ్యూల్డు కులాల్లో విద్యా సౌకర్యాల వ్యాప్తిని వేగిర పరచడానికి ప్రభుత్వం వివిధ రంగాల్లో విద్యా సౌకర్యాలను ఉదారంగా విస్తరింపజేస్తున్నది. వసతి గృహాల నిర్వహణ నైవాసిక పాఠశాలలు, నైవాసిక జూనియర్ కళాశాలలు, ఉపకార వేతనాల కల్పన వంటి సదుపాయాలు ఇందులో వున్నాయి. వసతి గృహాలలో వుండే విద్యార్థులకు ఫీజు రాయితీలు, ఉపకార వేతనాలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బట్టలు, ఇతర సౌకర్యాలను ఉచితంగా సరఫరా చేయడం ద్వారా షెడ్యూల్డు కులాలవారికి విద్యాపరమైన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తున్నది. వివిధ రంగాలైన ఉపకార వేతనాల కోసం ప్రభుత్వం 1992-93లో రూ. 38.45 కోట్లు ఖర్చు చేయగా,1994-95లో 41.09 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించింది. 1992-93లో 555388 షెడ్యూల్డు కులాల విద్యార్థులకు కేవలం ప్రీ- మెట్రిక్ స్కాలర్ షిప్పులు ఇచ్చేందుకు రూ. 320 లక్షలు వర్తింపజేయగా, 1993-94లో 6.05 లక్షల మందికి ఈ సదుపాయం కల్పించేందుకు రూ. 3.45 కోట్లు ఖర్చు చేశారు. అదే విధంగా1994-95లో అంతే మొత్తం ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఉపకార వేతనాల మంజూరు కంప్యూటర్ల ద్వారా జరుపుతున్నారు.

షెడ్యూల్డు కులాల విద్యార్థుల కోసం రాష్ట్రంలో మొత్తం 2221 హాస్టళ్ళను నిర్వహిస్తున్నారు. వీటిలో మొత్తం 225038 (177565 బాలురు + 47473 బాలికలు) ఉచిత భోజన వసతి పొందుతున్నారు. 1994-95 సంవత్సరంలో, ఇటీవలనే కొత్తగా మరొక 15 హాస్టళ్ళను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల విద్యార్థులకోసం నిర్వహిస్తున్న హాస్టళ్ళ కోసం 1992-93లో రూ. 69.58 కోట్లు ఖర్చు చేయగా, 1994-95లో రూ. 86.41 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఇతర విద్యా విషయక పథకాల కోసం దాదాపు70 నుంచి 80 కోట్ల రూపాయల మేరకు వెచ్చిస్తున్నారు. షెడ్యూల్డు కులాల వారు ఇరుకు ప్రదేశాల్లో నివసించడం వల్ల అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న వాస్తవాన్ని గ్రహించిన ప్రభుత్వం షెడ్యూల్డు కులాలవారి వాడలను కలిపే రోడ్లు, కాలనీల్లో రోడ్లు, మరుగు దొడ్లు, మురుగునీటి పారుదల ఇతర ప్రజారోగ్య, సామాజిక పథకాలను చేపట్టింది. ప్రజారోగ్య పథకాలకుగాను 1994-95లో రూ. 2.51 కోట్లు, సామాజిక సర్వీసులకు రూ. 1.40 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు.

ఉచితంగా ఇళ్ళ స్థలాలు

షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, ఇతర నిరుపేదలకు ఉచితంగా ఇండ్లస్థలాలను ఇవ్వడానికి భూమిని సేకరించే పథకం ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ చర్యల్లో ప్రధానమైనది.

భూసేకరణ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి 1992-93 ఆఖరు వరకు రూ. 199.71 కోట్ల వ్యయంతో 166053 ఎకరాల విస్తీర్ణంతో 2833619 కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కేటాయించారు. 1992-93లో ఈ పథకానికి ప్రణాళికేతరం కింద రూ 18.80 కోట్లు ఖర్చు చేయగా, 1993-94 సంవత్సరానికి రూ. 25.36 కోట్లు, 1994-95లో రూ.35.39 కోట్లు గణనీయంగా కేటాయించడం విశేషం. 1993-94, 1994-95 సంవత్సరాల్లో రాష్ట్రంలో 2.5 లక్షల కుటుంబాల వంతున ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి, ఆ దిశగా గణనీయమైన కృషి జరుపుతుంది.

రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన చిన్నకారు, సన్నకారు రైతులకు పెద్ద ఎత్తున ప్రభుత్వం సహాయాన్ని అందించి, విస్తృత

గురివిందగింజకు తన కిందవున్న నలుపు తెలియదు →

స్థాయిల్లో వ్యవసాయోత్పత్తులను పెంచాలనే లక్ష్యంతో 1993-94 సంవత్సరాన్ని "చిన్నతరహా నీటిపారుదల సంవత్సరం"గా ప్రకటించింది. దీనిలో భాగంగా షెడ్యూల్డు కులాల వారి భూముల సాగుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. రాష్ట్రంలో నాలుగేళ్ళ కాలవ్యవధికి లోబడి రూ. 67.89 కోట్ల అంచనా వ్యయంతో 359569 కుటుంబాల ప్రయోజనం కోసం 528109 ఎకరాల విస్తీర్ణంలో సాగునీటి వసతి కల్పించేందుకు 1992 నుంచే ఒక బృహత్తర పథకాన్ని అమలు చేస్తున్నారు.

ఆర్థికపరమైన అభివృద్ధి కార్యక్రమాలు

రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాలవారిని ఆర్థికపరంగా ముందుకు తీసుకురావడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టి, అమలు చేస్తోంది. వృత్తి శిక్షణా కేంద్రాలు, తోలు వస్తువుల ఉత్పత్తి కేంద్రాలు, దుస్తుల ఉత్పత్తి కేంద్రాలు, చేతి వృత్తుల్లో ప్రోత్సాహం కల్పించడం వంటి వివిధ కార్యక్రమాలు చేపట్టారు. 1994-95 సంవత్సరానికి కేవలం చర్మకారుల అభివృద్ధి పథకాల కోసమే మూడు కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించబోతోంది.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ- ఆర్థికపరమైన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా షెడ్యూల్డు కులాలవారి సాంఘిక, ఆర్థికహోదాను పెంచుతుంది. వ్యవసాయాభివృద్ధి, పశు సంవర్ధన, మార్కెటింగ్, ప్రాసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా, నిల్వ, లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, వర్తకం, వ్యాపారం లేదా ఏదేని ఇతర కార్యకలాపాలకు సంబంధించిన సహాయ కార్యక్రమాలను రూపొందించి, ప్రోత్సహించి, చేపట్టడం ద్వారా ఈ సంస్థ తన సభ్యులైన షెడ్యూల్డు కులాలవారు మంచి జీవనాన్ని సాగించడానికి, జీవన ప్రమాణాలు మెరుగు పరచుకోవడానికి ఎంతో దోహదపడుతున్నదనడంలో సందేహం లేదు.

ఈ సంస్థ ప్రతి జిల్లాలో పనిచేస్తున్న జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘాల ద్వారా షెడ్యూల్డుకులాల వారి అభ్యున్నతికి కృషి చేస్తోంది.23 జిల్లా సంఘాల ద్వారా సభ్యులకు మార్జిన్ మనీ అందచేస్తోంది. సంస్థ1974లో ఏర్పడిన నాటి నుంచి వివిధ ఆర్థిక మద్దతు కార్యక్రమాల కింద గత మార్చి చివరి నాటికి రాష్ట్రంలోని 23.65 లక్షల కుటుంబాలకు రూ. 139.03 కోట్ల మొత్తాన్ని మార్జిన్ మనీగా విడుదల చేయడం ద్వారా, బాంకులు, వివిధ ఆర్థిక సంస్థల నుంచి సుమారు రూ. 435.15 కోట్లు సమీకరించుకోగలిగింది. 1992-93 సంవత్సరంలో మార్జిన్ మనీకి సంబంధించిన కార్యక్రమాల కింద రూ. 6.53 కోట్లు ఖర్చు చేసింది. 1993-94 సంవత్సరంలో లక్ష షెడ్యూల్డు కులాల కుటుంబాలకు సహాయం అందించడానికి రూ. తొమ్మిది కోట్లు లక్షలు కేటాయించగా, 1994-95 సంవత్సరానికి కేంద్ర వాటాతో కలిపి రూ. 16.18 కోట్లు కేటాయించడం విశేషం! అమలు జరుపుతున్న కార్యక్రమాల నాణ్యతను, పరిమాణాన్ని పెంచవలసిన ఆవశ్యకతను గుర్తించి, యాజమాన్య (Managerial) సబ్సిడీ కింద 1994-95 సంవత్సరానికి మొత్తం రూ. 2.55 కోట్లు కేటాయించారు.

సామాజిక భద్రత

ఇక, సామాజిక భద్రతా కార్యక్రమాల విషయానికి వస్తే, ప్రభుత్వం కడు పేద, నిస్సహాయ, అనాధ ప్రజల ప్రయోజనం కోసం వివిధ సామాజిక భద్రతా కార్యక్రమాలను అమలు చేస్తోంది. బాలల సదనాలను నిర్వహిస్తున్నది. పేదరికంలో మగ్గుతూ ఎటువంటి ఆధారంలేని వృద్ధులకు, వితంతువులకు, వ్యవసాయ కూలీలకు పింఛనులు అందజేస్తోంది. పింఛను మొత్తాన్ని నెలకు రూ. 30 నుంచి రూ. 50కు పెంచాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించడమే కాక, అదనంగా లక్ష మందికి పింఛనులు ఇవ్వాలని కూడా నిర్ణయించడం ముదావహం! సామాజిక భద్రతా కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 1992-93లో రూ. 30.63 కోట్లు ఖర్చు చేయగా, 1993-94లో రూ. 35.34 కోట్లు, 1994-95లో రూ. 35.50 కోట్లు కేటాయించారు.

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలను మూడు వేల నుంచి పదివేల రూపాయలకు పెంచాలని ప్రభుత్వం ఇటీవలనే నిర్ణయించింది. ఎక్కువ ప్రాంతాల్లో అంబేద్కర్ భవనాల నిర్మాణం, పౌరహక్కుల పరిరక్షణ, వెట్టి కార్మికుల పునరావాసం, అత్యాచారాలకు గురయిన షెడ్యూల్డు కులాల బాధితులకు ఆర్థిక, న్యాయ సహాయం అందించడం తదితర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముమ్మరంగా అమలు చేస్తోంది.

గృహనిర్మాణం

ఇక బలహీనగృహ నిర్మాణం విషయంలో ఆంధ్రప్రదేశ్ గత రెండేళ్ళుగా దేశంలోనే ప్రథమ స్థానంలో వుండడం గమనార్హం. 1993-94, 1994-95 సంవత్సరాల్లో ఏటా4.25 లక్షల గృహాలను ప్రభుత్వం బలహీన వర్గాల వారి కోసం నిర్మిస్తోంది. అంతేకాకుండా, ఇందిరా ఆవాస్ యోజన కింద అదనంగా 1.32 లక్షల ఇళ్ళ నిర్మాణానికి కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సూత్రపాయ అనుమతిని సాధించింది.

ఈ కార్యక్రమాలు, పథకాల అమలు వల్ల షెడ్యూల్డు కులాల వారు జీవనంలో గణనీయమైన ప్రగతిని సాధించి, ఉజ్వల భవిష్య నిర్మాణానికి ముందుకు సాగగలరని ఆశిద్దాం.

విదేశీమారకాన్ని...

(38వ పేజీ తరువాయి)

పథకాన్ని అమలు జరుపుతున్నారు. ఈ పథకం కింద చేపలు పట్టే ఎనిమిది నెలలకాలంలో ఒక్కొక్క మత్స్యకారుడు నెలకు రూ. 45 విరాళంగా చెల్లించాలి. అంతేమొత్తాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా విరాళంగా చెల్లిస్తాయి. రూ.1080ల మొత్తాన్ని చేపలు పట్టకుండా ఖాళీగా వుండే నాలుగు నెలల కాలంలో నెలకు రూ. 270లు వంతున ఈ పథకంలో పాల్గొన్న ప్రతి మత్స్యకారునికి పంపిణీచేస్తారు. ఈ పథకానికి కేంద్రవాటా కింద రూ. 7.20 లక్షలు, రాష్ట్ర వాటాకింద రూ. 14.51 లక్షల మొత్తాన్ని కేటాయించారు. షెడ్యూల్డు కులాల ప్రత్యేక ప్రణాళిక కింద ఈ ఏడాది రూ. 46.80 లక్షలు కేటాయించారు. గిరిజన ఉప ప్రణాళిక కింద రూ. 60 లక్షలు కేటాయించారు.

మత్స్యకారుల పిల్లలు పాఠశాలలకు వెళ్ళే విధంగా ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఒక ఆశ్రమ పాఠశాలను నెలకొల్పాలని ప్రతిపాదించారు. ఇందుకోసం ఈ ఏడాది రూ. 10 లక్షలు కేటాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులను సమకూరుస్తాయి.

ఇతరుల దోషాలను ఎత్తిచూపే వారికి తమ సొంతదోషాలు తెలియవు - సుభాషిత రత్నావళి

కొండకోనల్లో వెల్లివిరుస్తున్న చైతన్యం

దేశ పౌరులుగా కొండకోనల్లో నివసించే షెడ్యూల్డు తెగలవారికీ ప్రగతిపథంలో భాగస్వామ్యం వుంది. సుదూరంగా చెల్లా చెదురుగా వున్న ప్రాంతాలలో నివసించే వారి అభ్యుదయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది.

రాష్ట్ర జనాభాలో 6.3 శాతంగా వున్న షెడ్యూల్డు తెగల ప్రజలు తొమ్మిది జిల్లాల్లోని 5936 గ్రామాల్లో నివసిస్తున్నారు. 1991 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు తెగల జనాభా 41.99 లక్షలు. షెడ్యూల్డు ప్రాంతం 31485.34 చదరపు కిలోమీటర్లు విస్తరించి వుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు, అదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో షెడ్యూల్డు తెగల జనాభా నివసిస్తున్నారు.

కొంతవరకు మైదాన ప్రాంతాల్లోని పల్లెల్లో చెల్లా చెదురుగా నివసించే 13.94 లక్షల షెడ్యూల్డు తెగల ప్రజలకు మినహా మిగిలిన ఆదిమ తెగలకు ప్రధాన జనజీవన స్రవంతికి దూరంగా మారుమూల గిరిజన ఉప ప్రణాళిక ప్రాంతంలో కనీస జీవనస్థాయికి అవసరమైన సౌకర్యాలు మృగ్యమనే చెప్పాలి. జీవన సౌలభ్యానికి కావాల్సిన కనీస వసతులు లోపించడం వల్ల, ఈ ప్రాంతాల్లోని ప్రజల్లో నిరక్షరాస్యత ఎక్కువగా వున్నందువల్ల గిరిజనులు గిరిజనేతరుల దోపిడీకి గురవుతున్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సహకారంతో భారీ ఎత్తున వివిధ కార్యకలాపాలను అమలు చేస్తోంది.

విద్యకు ప్రాధాన్యం

గిరిజన ఉప ప్రణాళిక ప్రాంతాలలో ప్రయాణ సౌకర్యాలకు కావలసిన రోడ్డు, మంచినీటి వసతి, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్య, ఆరోగ్య సౌకర్యాల కల్పనకూ, ప్రజల ఆర్థిక అభ్యున్నతికి శీఘ్రగతిన అమలు జరిపే అభివృద్ధిదాయక కార్యక్రమాలకూ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. సమాజ పురోగతికి విద్య అత్యంత అవశ్యకమన్న నిజాన్ని ఎవరూ కాదనజాలరు. రాష్ట్రంలోని గిరిజనులలో అక్షరాస్యత కేవలం 7.82 శాతం మాత్రమే వుంది. గిరిజన మహిళల్లో అక్షరాస్యత మరీ నిరాశాజనకంగా 1981 జనాభా లెక్కల ప్రకారం 3.46 శాతం మాత్రమే వుంది. అందువల్ల ప్రభుత్వం షెడ్యూల్డు తెగలు నివసించే ప్రాంతాల్లో విద్యకు అత్యధిక ప్రాధాన్యాన్నిస్తున్నది. ఈ రంగం కింద విద్యార్థులకు ఉచిత భోజన వసతి, డే స్కాలర్లకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తుల సరఫరా, స్కాలర్ షిప్పులు ఇవ్వటం వంటి ప్రోత్సాహకాలు సమకూరుస్తున్నది. చురుకైన గిరిజన బాలబాలికలను, పబ్లిక్ స్కూళ్ళు, నైవాసిక పాఠశాలలు, ప్రయివేటు ఏజెన్సీలు నడుపుతున్న అత్యుత్తమ సంస్థలలో చేర్పించి, వారి ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తున్నది. షెడ్యూల్డు తెగల విద్యార్థుల విద్య, శిక్షణ సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం

ఎల్.వి.జి. నాయుడు

1992-93 సంవత్సరంలో దాదాపు రూ. 58 కోట్లు,1993-94లో సుమారు రూ. 63 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత ఏడాది రూ. 70 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది.

షెడ్యూల్డు తెగల ప్రజలకు ముఖ్య జీవనాధారం భూమి. అందువల్ల వీరి ప్రయోజనాలను కాపాడడానికి భూమి బదిలీ చట్టం పరిధిలో తగాదాలలో వున్న గిరిజనులకు న్యాయ సహాయాన్ని ప్రభుత్వమే అందిస్తున్నది. మధ్యదళారులు, వడ్డీ వ్యాపారుల బారి నుండి షెడ్యూల్డు తెగల ప్రజలను రక్షించడానికి గిరిజన సహకార సంస్థ చేపట్టిన ఋణ సహాయ పథకంలో గిరిజన పెద్దల సేవలను, చదువుకున్న యువత సేవలను పెద్ద ఎత్తున వినియోగించుకుంటున్నారు.

గిరిజన సహకార సంస్థలు

గిరిజన ప్రాంతాల్లో నిత్యావసర వస్తువుల సరఫరాకు, గిరిజనుల నుండి చిన్నతరహా అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి 817 విక్రయ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గిరిజనుల జీవితాలను అభ్యున్నతి పథంలో నడిపించడానికి గిరిజన సహకార సంస్థ కీలక పాత్ర వహిస్తున్నది. అదే విధంగా గిరిజన సమాజంలోని సభ్యుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవన విధానంలో అభ్యున్నతి సాధనకు లభ్యమయ్యే భూమి, ఇతర వనరులను వినియోగించుకోవడం ద్వారా కాఫీ, మిరియాలు, తదితర మొక్కలు పెంచి, ఉపాధి కల్పన కోసం గిరిజన సహకార కాఫీ తోటల అభివృద్ధి సంస్థ కృషి చేస్తున్నది. 1994-95 సంవత్సరానికి రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల ప్రజల ఆర్థికాభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 61.70 కోట్లు కేటాయించింది. గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ రంగ సంస్థలకు సహాయం కోసం రూ. 10.53 కోట్లు, విద్యాసౌకర్యాల కోసం రూ. 10.20 కోట్లు, ఆరోగ్యసౌకర్యాల కల్పనకు రూ. 2.53 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 2.50 కోట్లు, ఇతర సామాజిక అవసర పథకాలకు రూ. 1.88 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

శాశ్వత సదుపాయాలు

జనశక్తి విస్తరణ, నిధులను సమన్వయంగా ఖర్చు చేయడంలో వివిధ అనుబంధ శాఖలను ఒకే తాటిపై తీసుకు రావడం ద్వారా గిరిజన ప్రాంతాలలో శాశ్వత సదుపాయాలు అభివృద్ధి పరచడం కోసం, "గిరిజన ఉప ప్రణాళిక" కింద రాష్ట్రంలో ఒక మహత్తర కార్యక్రమం కొనసాగుతోంది. దీనికోసం 1994-95 సంవత్సరంలో రూ. 85.92 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి (ఇఫాడ్) సహాయంతో గిరిజన ప్రాంతాల్లో రూ. 77 కోట్లతో ప్రత్యేక పథకాలు అమలు చేశారు. రెండవదశ కింద 'ఇఫాడ్' సహాయంతో రూ. 185 కోట్లతో పథకాలను అమలు జరుపుతున్నారు.

కొండలలో, అడవులలో మారుమూల ప్రాంతాల్లో నాగరిక జీవనానికి దూరంగా బతుకు వెళ్ళదీస్తున్న లక్షలాది గిరిజనుల జీవితాల్లో ప్రభుత్వం కొనసాగిస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు కొత్త వెలుగులు విరజిమ్మగలవని ఆశిద్దాం.

మందలింపుకు గురైన తర్వాత లభించే ప్రోత్సాహం జడివాన తర్వాత ఉదయించే సూర్యుడిలాంటిది - గోథే

వెనుకబడిన వర్గాల సంక్షేమంలో ముందంజ

అదపాక దమయంతి

వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో గతంలో కంటె ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదన్న విషయాన్ని బడ్జెటు కేటాయింపులు, సరికొత్త పథకాలు తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖను సాంఘిక సంక్షేమశాఖ నుంచి ప్రత్యేకంగా విడదీసి సచివాలయంలో కార్యదర్శి స్థాయిలో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసింది. మారుతున్న ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, కొత్తగా మరో కొన్ని కులాలను వెనకబడిన తరగతుల జాబితాలో చేర్చడానికి తగు సర్వే, పరిశీలన జరిపిన అనంతరం సిఫారసు చేయడానికి వీలుగా రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన ఒక కమీషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులవారి ఆర్థిక అభ్యున్నతి కోసం "వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయ సంస్థ"ను, రజకుల కోసం ఒక సమాఖ్యను, నాయీ బ్రాహ్మణుల కోసం మరో సమాఖ్యను కూడా ఏర్పాటు చేశారు. వెనుకబడిన తరగతుల జాబితాలో ప్రస్తుతం 93 కులాలు వున్నాయి. మరో 14 కులాలను చేరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయస్థానం పరిధిలో వుంది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభా ఖచ్చితమైన లెక్కలు అందుబాటులో లేనప్పటికీ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ నిర్వహించిన ఒక సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం 21795190 మంది వున్నట్లు అంచనా.

వెనుకబడిన తరగతుల సత్వర, సమగ్రాభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు, సదుపాయాలను కలుగజేస్తున్నది. వీటిలో గరిష్ట వయోపరిమితిలో ఐదేళ్ళ సడలింపుతో నేరుగా నియామకాల్లో 25 శాతం ఉద్యోగాల రిజర్వేషన్, అన్ని విద్యా సంస్థల్లో 25 శాతం సీట్ల రిజర్వేషన్, స్కాలర్‌షిప్పులు, హాస్టలు సదుపాయాలకు అదనంగా ట్యూషన్ రుసుములు, ప్రత్యేక రుసుముల మినహాయింపు చేరి వున్నాయి.

హెచ్చిన కేటాయింపులు

1994-95 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రణాళిక కింద 1993-94 కంటే 50 శాతం ఎక్కువ మొత్తాన్ని కేటాయించింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 1992-93లో రూ. 89 కోట్లు ఖర్చు చేయగా, 1993-94లో రూ. 98.70 కోట్లు, 1994-95లో రూ. 111.87 కోట్లు కేటాయించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని నాలుగు ప్రధాన అంశాలుగా వర్గీకరించి విద్య, శిక్షణ, ఆర్థికాభ్యున్నతి, సామాజిక సమైక్యత - అందుకు తగిన పథకాలను అమలు చేస్తున్నారు.

మెట్రిక్ పూర్వ, మెట్రిక్ అనంతర విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను ఉదారంగా కేటాయిస్తున్నది. వెనకబడిన తరగతుల ప్రజల్లో విద్యావ్యాప్తి కోసం హాస్టళ్ళను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1314 హాస్టళ్ళు వున్నాయి. వీటిలో 1068 బాలురకు, 246 బాలికలకు నిర్వహిస్తుండగా, వీటిలో మొత్తం 111207 మందికి వసతి లభిస్తున్నది. అంతేకాకుండా వెనుకబడిన తరగతులవారికి నాణ్యమైన విద్యను అందించడానికి నైవాసిక పాఠశాలలను కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

ఉపాధి పథకాలు

ఇతరులతో పోటీపడి వెనుకబడిన తరగతులవారు ఉద్యోగాలు సంపాదించుకోగలిగేందుకు లేదా స్వయం ఉపాధి పథకాలు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక మద్దతు పథకాల కోసం 1991-92 నుంచి 1994-95 వరకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయ సంస్థకు వరుసగా రూ. 5.71 కోట్లు రూ. 9.18 కోట్లు, రూ. 9.33 కోట్లు, రూ. 15.38 కోట్లు కేటాయించారు. సంస్థ ప్రారంభం నుంచి ఈ ఏడాది జనవరి చివరి నాటికి ఈ సంస్థ 818275 వెనుకబడిన తరగతుల కుటుంబాలకు రూ. 305.23 కోట్ల విలువగల ఆర్థిక మద్దతు పథకాలను అమలు చేసింది. దీని కోసం మార్జిన్‌మనీగా రూ. 61.04 కోట్లను వినియోగించింది. వృత్తి పనివారికి, రజకులు, నాయీ బ్రాహ్మణులు, శ్రమపడి పనిచేసే ఇతర వర్గాల వారి వృత్తి నైపుణ్యత పెంపుదల, జీవన ప్రమాణాల పెరుగుదలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని సంస్థ అందిస్తున్నది.

వెనుకబడిన తరగతుల విద్యార్థుల హాస్టలు భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. గత జనవరి వరకు వీటి కోసం రూ.22.04 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. 377 హాస్టలు భవనాల నిర్మాణం పూర్తి కాగా, 110 భవనాల నిర్మాణం వివిధ దశల్లో వుంది.

ఆర్థికాభివృద్ధికి సహాయం

జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ అభివృద్ధి సంస్థ రాష్ట్రంలో 25 రకాలైన ఆర్థికాభివృద్ధి పథకాలు చేపట్టడానికి 1992-93 నుంచి నిధులను అందజేస్తున్నది. 1994-95లో రూ. 20 కోట్ల రుణంతో దాదాపు రూ. 80 కోట్లకు పైగా విలువైన పథకాల అమలుకు కృషి చేస్తున్నారు.

రాష్ట్రంలో ఎక్కువగా వున్న వెనుకబడిన తరగతుల - కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గౌరెల కాపరి, మత్స్యకారులు, గీత కార్మికులు, దర్జీలు, రజకులు, నాయీ బ్రహ్మణులు, వడ్డెరలు- చేతి వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల ఫలితాలతో సమాజంలోని ఏ ఒక్కరికీ తీసిపోమని వెనుకబడిన తరగతుల వారు ముందడుగు వేయగలరని ఆశిద్దాం!

చేతకాని, వారు తమ లోపాలను మరొకరిపై ఆపాదిస్తారు. నాట్యమాడలేనివారు పక్క వాద్యాలు సరిగా లేవనే చెబుతారు - పోలిష్ సామెత

పర్యాటకుల నందనవనం ఆంధ్రప్రదేశ్

జి. రామకృష్ణారావు

పర్యాటకులకు నిజమైన నందనవనం ఆంధ్రప్రదేశ్. 2.75 లక్షల చదరపు కిలోమీటర్లకు పైగా విస్తీర్ణం గల ఈ రాష్ట్రానికి 1000కిలోమీటర్లకు మించిన మనోహర సాగరతీరం వుంది. ప్రాగైతిహాసిక కాలం నాటి బొర్రాగుహలు మొదలు ఈతరంలో ఆధునిక దేవాలయంగా అభివర్ణితమైన నాగార్జునసాగర్ డామ్ వరకు సహస్రాధికంగా ఆశ్చర్యజనకాలైన పర్యాటకకేంద్రాలు ఈ రాష్ట్రాన్ని సుశోభితం చేయడం తెలుగువారి అదృష్టం.

నదీనదాలు, జలపాతాలు, ప్రాజెక్టులు, సరోవరాలు, పర్వతశ్రేణులు, సాగర విహార స్థలాలు, వనసీమలు, అభయారణ్యాలు, పురాతన సౌధాలు, నిర్మాణాలు, ప్రాచీనదుర్గాలు, హిందూ దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు, జైనమందిరాలు, బౌద్ధక్షేత్రాలు, ముస్లిం ప్రార్థనా స్థలాలు, క్రైస్తవ ఆరాధనాలయాలు, వస్తు ప్రదర్శనశాలలు, పురాతత్వ స్థలాలు, కళాకేంద్రాలు - ఇలా ఎన్నెన్నో దేశవిదేశపర్యాటకుల్ని ఆకర్షిస్తున్నాయి. నాలుగు దశాబ్దాల మహోజ్వల చరిత్రగల హైదరాబాదు నగరం సందర్శకుల్ని పరవశింపజేస్తుంది. వినోదానుభూతి, విజ్ఞాన సముపార్జన, సమైక్యతా సాధన, విదేశీ మారకద్రవ్యార్జన వంటి లక్ష్యసాధనకు పర్యటనతత్వం బహుళంగా ఉపకరిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు కాకుండా రాష్ట్రంలో పర్యాటక వ్యవహారాల కోసం ప్రత్యేకయంత్రాంగం వుంది. సచివాలయంలో వున్న పర్యటన, సంస్కృతి, క్రీడలు, యువజనసేవల శాఖ ఆధ్వర్యంలో ఇవి పనిచేస్తాయి. పర్యటనశాఖ డైరెక్టరు కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రయాణ-పర్యటనాభివృద్ధి సంస్థ ప్రత్యక్షంగా ఈ కృషిలో నిమగ్నమై వున్నాయి.

ఎనిమిదో ప్రణాళిక 1994-95 సంవత్సరానికి ప్రణాళికా వినియోగం కింద కేటాయించిన మొత్తం రూ. 2410 కోట్లు. ఈ సంవత్సరం రూ. 296.45 కోట్లు లోటుతో ముగుస్తుందని అంచనా. ఒక కార్యక్రమ విస్తృతి, ఫలితాలు ప్రధానంగా లభ్యమయ్యే ఆర్థిక స్తోమతపై ఆధారపడి వుంటాయనడంలో సందేహం లేదు. ఈ దృష్టితో చూసినప్పుడు



శ్రీశైలం దేవాలయం

సింహాచలం దేవాలయ శిల్పం

పర్యటన శాఖ కోసం 1994-95 సంవత్సరానికి ప్రతిపాదించిన మొత్తం ప్రణాళిక కింద రూ. 12 కోట్లు; ప్రణాళికేతరం కింది రూ. 2.10 కోట్లు, అవసరాలకు తక్కువగా వున్నట్లు వ్యక్తమవుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా ఈ సర్దుబాటు తప్పనిసరి అయింది.

పర్యాటక వ్యవహారాల వంటి రంగాలకు ప్రచారం జీవప్రాయం. ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు ఇక్కడికి రావడానికి ఈ ప్రచారం కొంత దోహదం చేస్తుంది. ప్రచార సాహిత్య ప్రచురణ, పత్రికా ప్రకటనలు, ప్రదర్శనలు, అలంకృత శకటాల వంటివి ఇందుకు సాధనాలవుతాయి. వీటి కోసం బడ్జెటులో సమకూర్చిన మొత్తం రెండు లక్షల రూపాయలు. రాష్ట్ర వైశాల్యాన్ని, పర్యాటక కేంద్రాల బాహుళ్యాన్ని బట్టి చూస్తే ఇంకా ఎక్కువ నిధులు అవసరమనిపిస్తాయి. పర్యటక శాఖ 1993 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరి మన్ననలందుకుంది. అలాగే 1993 నవంబరులో న్యూఢిల్లీలో జరిగిన భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో ఈ శాఖ పాల్గొంది. 1994 జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవాలలో 'బొర్రా గుహల' శకటం ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది.

పర్యాటకుల్ని ఎక్కువగా ఆకర్షించడానికి కొన్ని మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యం. వీటిలో విశ్రాంతి గృహాలు, వసతి గృహాలు, కాటేజీలు, డార్మిటరీలు, టూరిస్ట్ లాడ్జిలు, భవన సముదాయాలు ఎంతగానో తోడ్పడతాయి. ఈ దిశగా మంచి కృషి సాగుతోంది. శ్రీకాకుళం జిల్లా బారువా వద్ద పర్యాటక విశ్రాంతి గృహాల రెండో దశ పనులు పూర్తి కావస్తున్నాయి. శ్రీశైలంలో పర్యాటక వసతి గృహ నవీనీకరణ జరుగుతోంది. కాకినాడలోని పర్యాటక వసతి గృహానికి మరమ్మతులు పూర్తి అయ్యాయి. ఆరు జనతా హోటళ్ళ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఎత్తిపోతల జలపాతం వద్ద డార్మిటరీల కోసం రూ.0.90 లక్షల కేటాయించారు. బుద్ధిస్ట్ హెరిటేజ్ (బౌద్ధుల కాలం నాటి వారసత్వ సంపద)కి సమకూర్చిన మొత్తం రూ. 10

(మిగతా 69వ పేజీలో)

హోదాను, అంతస్తును ప్రదర్శించటానికి కొందరు పైపై డాబులు పోతుంటారు →

సంక్షేమరాజ్య ఆదర్శం సహకారం

సింహం

గత రెండు శతాబ్దాల నుంచి సహకార ఉద్యమంలో సహకార సంఘాలలో, సంస్థలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. గ్రామాలలో అక్షరాస్యతో వ్యాప్తి, రాజకీయ, సాంఘిక, చైతన్యం ఇందుకు కారణం. ఆంధ్రప్రాంతంలో వేమవరపు రామదాను. పంతులు, తెలంగాణా ప్రాంతంలో మెహదీనవాజ్ జంగ్ సహకారోద్యమానికి మూల స్థంభాలుగా నిలిచారు. సహకార సంస్థలను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోనికి తెచ్చేందుకు సహకార ఉద్యమానికి వెన్నెముక అయిన సహకార సంఘాల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు సవరించింది. ఇటీవలి కాలంలో చోటు చేసుకున్న ముఖ్యమైన అంశం ఏకగవాక్ష పద్ధతి.

ఋణసదుపాయాలు

స్వల్పకాలిక ఋణాల కింద 1993 ఖరీఫు సీజన్‌లో ఋణ పంపిణీ లక్ష్యం రూ. 450 కోట్లు. అయితే నూనె గింజల ఉత్పత్తి కార్యక్రమం కింద ఇచ్చిన వాటితో కలిపి రూ. 518.95 కోట్ల వరకు పంపిణీ చేశారు. రబీ సీజన్‌లో పంపిణీ లక్ష్యం రూ. 85కోట్లు. మొత్తం ఋణసహాయం ఖరీఫ్, రబీ కాలంలో రూ. 11603.95 కోట్లు అందచేశారు. 1994-95 సంవత్సరంలో గత ఏడాది కన్నా రూ. 76.05 కోట్లు అధికంగా అంటే రూ.680.00 కోట్లు మేరకు ఋణసౌకర్యం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు. స్వల్పకాలిక ఋణాలకు, ప్రభుత్వం వడ్డీలో సబ్సిడీ కూడా కొంత అందచేస్తుంది.

1992-93 పరపతి సహకార సంఘాలు ఐ.ఆర్.డి.పి. (సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం) కింద రూ. 3.89 కోట్ల, మధ్యకాలిక ఋణాలను వ్యవసాయదారులకు అందచేశాయి. 1993-94లో రూ. 67.80 లక్షల మేరకు వున్నాయి. ఇంక భూమి సేద్య యోగ్యం చేయడానికి, బావులు తవ్వడానికి, వ్యవసాయ పంపుసెట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు కొనడానికి దీర్ఘకాలిక ఋణసౌకర్యం వుంది. 1993-94 ఆర్థిక సంవత్సరం వార్షిక ప్రణాళికలో దీర్ఘకాలిక సహకార ఋణాలు కింద రూ. 183 కోట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మొత్తంలో షెడ్యూల్డు కులాలవారికి రూ. 2.40 కోట్లు, షెడ్యూల్డు తెగలకు రూ. 1.40 కోట్లు విడుదల చేశారు.

1994-95 సంవత్సర వార్షిక ప్రణాళికలో మామూలు డిబెంచర్ల కింద రూ. 110 కోట్లను, ప్రత్యేక అభివృద్ధి డిబెంచర్ల కింద రూ. 6.82 కోట్లను సమీకరించాలని నిర్ణయించారు. ఇందువల్ల 1994-95 సంవత్సరంలో దీర్ఘకాలిక ఋణాల కార్యక్రమం కింద రూ. 210 కోట్లను వ్యవసాయ దార్లకు అందచేయడానికి వీలు కలుగుతుంది. సహకార ఉద్యమంలో, వసూళ్ళ కార్యక్రమం సక్రమంగా జరిగినప్పుడు వ్యవసాయదార్లకు ఋణ సౌకర్యం విరివిగా లభిస్తుంది. 30-6-1993 నాటికి వసూలు చేయవలసిన మొత్తం రూ. 1053.52 కోట్లు అయితే వసూలు అయినది రూ. 591.32 కోట్లు మాత్రమే. అంటే 54.13 శాతం వసూలు అయింది. అంతకు ముందు సంవత్సరం 6 శాతం వసూలు అయింది. ఈ వసూళ్ళు తగ్గడానికి కారణం, చిత్తూరు, కడప, మహబూబునగర్, నల్గొండ, వరంగల్లు, రంగారెడ్డి జిల్లాలలో 176 మండలాలు 1992 ఖరీఫ్ కాలంలో ప్రతికూల ఋతు పరిస్థితులు మూలంగా పంటలు దెబ్బతినడమే.

వ్యవసాయ, గ్రామీణ ఋణ విముక్తి పథకం కింద రూ. 355.15 కోట్లు సహాయంలో రూ. 299.67 కోట్లు ఇప్పటివరకు పరపతి సంఘాలకు చెల్లించారు. మిగిలిన రూ.55.47 కోట్లలోను సగం వాటా కేంద్రం చెల్లించవలసి వుంది. రాష్ట్రం చెల్లించవలసిన రూ. 27.73 కోట్లు నాబార్డు నుంచి రాష్ట్రం పొందవలసి వుంది. రాష్ట్ర వాటా కింద నాబార్డు నుంచి యిప్పటివరకు రూ. 149.83 కోట్లు ఋణం కింద ముట్టింది. మూడు వాయిదాలలో రూ. 111.13 కోట్ల ఋణం చెల్లించివేశారు. మిగిలిన అప్పు తీర్చడం కోసం 1993-94 బడ్జెట్టులో రూ. 29.69 కోట్లు, 1994-95 బడ్జెట్టులో రూ. 14.18 కోట్లు కేటాయించారు.

సహకార పరపతి సంస్థల ఆర్థిక పటిష్టత వనరుల సమీకరణపై ఆధార పడివుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బాంకు, 22 జిల్లాల సహకార కేంద్ర బాంకులు డిపాజిట్ల సమీకరణలో తగినంత ప్రగతి సాధించాయి. 31-12-92 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంస్థ ఈ డిపాజిట్లు రూ.422.23 కాగా, 1993 మార్చి నాటికి ఈ డిపాజిట్లు 422.25 కోట్లకు పెరిగింది. అదే విధంగా జిల్లా సహకార కేంద్ర బాంకుల డిపాజిట్లు 31-12-92 నాటికి రూ. 376.72 కోట్లు అయితే, 31-3-1993 నాటికి ఈ డిపాజిట్లు రూ. 413.04 కోట్లకు పెరిగింది. జిల్లా సహకార బాంకుల ద్వారా, గ్రామీణ స్థాయిలోని, ఏకగవాక్ష సహకార సంఘాల ద్వారా రైతులకు అందచేస్తున్నది. అందుకు కేంద్ర సహకార బాంకు 10 శాతం వడ్డిపై 'నాబార్డు' నుంచి అప్పుపుచ్చుకున్న మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం పూచికత్తు వున్నది. అంతేకాదు ఋణాలను నియమిత కాలంలో తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీలో 5.5 శాతం సబ్సిడీగా ఇస్తున్నది.

పరపతి సౌకర్యంతో పాటు, రైతులకు వినియోగ వస్తువులను, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మున్నగునవి. పంపిణీ చేయడానికి సహకార సేవాసంఘాల ఏర్పాటు చేశారు. కేంద్రంలో మార్క్‌ఫెడ్, జిల్లా స్థాయిలో జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. ప్రాథమిక మార్కెటింగు సంఘాలు వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు మున్నగునవి సమకూర్చే బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. వివిధ స్థాయిలలో పనిచేస్తున్న మార్కెటింగు సహకార సంఘాలు 1993-94 సంవత్సరంలో రూ. 900 కోట్లు దాకా వ్యాపారం చేసాయి. వానిలో మార్క్‌ఫెడ్ కేంద్ర సంస్థ ఒక్కటే రూ. 260.26 కోట్లు వ్యాపారం చేసింది. ఏకగవాక్షం సాధించేందుకు ఒక్కొక్క మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చొప్పున 2232 సంఘాల ద్వారా సంవత్సరానికి రూ. 268 కోట్లు విలువగల వినియోగదారు సరుకులు పంపిణీ చేసేందుకు వినియోగదార్ల సహకార సంఘాల సమాఖ్య (ఫెడ్‌కాన్) నిశ్చయించింది. ఈ సంఘాలను పటిష్టపరచేందుకు రూ. 25 లక్షలు వ్యయం చేస్తుంది.

(మిగతా 69వ పేజీలో)

నిజానికి అవన్నీ వారు వాళ్ళకు వాళ్లే కొనుక్కొని గొప్పగా తగిలించుకున్న పతకాలలాంటివే - బెర్న్ హార్డ్ విక్కి

మహిళల సర్వతోముఖ వికాసానికి సోపానం మహిళా శిశు సంక్షేమం

భావితరాలకు వారసులైన పిల్లలు, దేశ జనాభాలో సగభాగమైన మహిళల సంక్షేమానికి, అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాయి. దేశంలో స్త్రీలు, పిల్లల సంక్షేమాన్ని చూడడానికి ప్రత్యేకంగా ఒక కమిషనరు కార్యాలయం, సచివాలయంలో ఒక ప్రత్యేక శాఖ పనిచేస్తున్న అతికొద్ది రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి.

స్త్రీలు, పిల్లలసంక్షేమం కోసం శాఖాపరంగా కొన్ని సంస్థలను నిర్వహించటంతో పాటు ప్రపంచబాంకు సహాయంతో నడిచే పథకాలు, సమగ్ర బాలల అభివృద్ధి పథకాలు అమలు పరచడం స్థూలంగా ఈ శాఖ విధులుగా విభజించి చెప్పవచ్చు. ఈ శాఖ చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాల అమలుకు ప్రణాళికలోనేకాక ప్రణాళికేతర వ్యయం కింద కూడా నిధుల కేటాయింపు జరుగుతుంది. 1993-94 సంవత్సరంలో మహిళాశిశు సంక్షేమశాఖకు ప్రణాళికా కేటాయింపు రూ. 48.74 కోట్లుకాగా ఆ మొత్తాన్ని ఈ ఏడాది రూ. 73.30 కోట్లకు పెంచారు. అదేవిధంగా గత సంవత్సరం ప్రణాళికేతర కేటాయింపు రూ.18.20 కోట్లు వుండగా 1994-95 సంవత్సరంలో దానిని రూ. 19.70 కోట్లకు పెంచారు. అంటే పోయిన ఏడాది ఈ శాఖకు ప్రణాళిక, ప్రణాళికేతర కేటాయింపుల కింద మొత్తం రూ. 66.77 కోట్లు లభించగా, ఈ సంవత్సరం సుమారు పాతిక కోట్ల రూపాయలు అదనంగా అంటే మొత్తం రూ. 93.78 కోట్లు కేటాయించారు.

మహిళా శిశుసంక్షేమశాఖ పిల్లలకోసం క్రెష్‌లు, శిశువిహార్‌లు, బాల్వాడీలు, బాల విహార్, శిశుసదనాల వంటి కేంద్రాలు, స్త్రీలకోసం సంరక్షణ సదనాలు, సేవాసదనాలు, ఉద్యోగినుల హాస్టళ్ళు, కళాశాల బాలికల సదనాలు, చేతివృత్తి పనుల శిక్షణా కేంద్రాలు, సాంకేతిక శిక్షణా సంస్థలు, వృద్ధ మహిళా సదనాలవంటి అనేకానేక సంస్థలను నిర్వహిస్తోంది.

ఈ సంస్థలను నడపటానికి, కార్యక్రమాలు నిర్వహించటానికి రాష్ట్రస్థాయి కార్యాలయంతో పాటు హైదరాబాదు, వరంగల్లు, ఒంగోలు, ఏలూరు, విశాఖపట్నం, కర్నూలులలో ప్రాంతీయ కార్యాలయాలు, 23 జిల్లాలలో మహిళ శిశు సంక్షేమశాఖ జిల్లా విభాగాలు పని చేస్తున్నాయి. ఆయా అధికారులు అనుసంధాన అధికారులుగా పనిచేస్తూ తమ శాఖ చేపట్టిన పథకాలు అమలు జరిగేలా చూస్తూ వుంటారు.

బాలలకోసం

మహిళా శిశుసంక్షేమ శాఖ ఆరేళ్ళలోపు పిల్లల కోసం మొత్తం 229 క్రెష్‌లు నిర్వహిస్తోంది. వీటిలో 46 సంచార క్రెష్‌లుకాగా మరో 23 గిరిజనల పిల్లలకు ప్రత్యేకించారు.

పింగళి పార్వతీప్రసాద్

వ్యవసాయ తదితర తక్కువ ఆదాయంగల వర్గంలోని స్త్రీల పిల్లలను వీటిలో చేర్చుకుంటారు. వీరికి ఆహారం, దుస్తులు, అనియత విద్యా సదుపాయాలు కల్పిస్తారు. గత సంవత్సరం ఈ క్రెష్‌ల నిర్వహణకు సుమారు రూ.1.94 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది ఈ కేటాయింపును సుమారు రూ. 2.11 కోట్లకు పెంచారు. తల్లులు వదిలివేసిన ఆరు సంవత్సరాలలోపు పిల్లలను శిశువిహార్‌లలో చేరదీస్తారు. రాష్ట్రంలో హైదరాబాదు, చిత్తూరు, విజయవాడలలో మూడు శిశు విహార్‌లు వున్నాయి. వీటికి 1993-94లో రూ. 21.94 లక్షలు, ఈ ఏడాది రూ. 24.97 లక్షలు కేటాయించారు. ఒక్కొక్క శిశు విహార్‌లో 30 మంది పిల్లలకు వసతి వుంటుంది. సంతానం లేని దంపతులకు వీరిని న్యాయసమ్మతమైన దత్తతకు ఇస్తారు.

బాల్‌వాడీలలో 3-6 సంవత్సరాల మధ్య వయస్కులైన పిల్లలను మురికివాడలకు, వెనుకబడిన గ్రామ ప్రాంతాలకు చెందినవారిని, బాలవిహార్‌లలో తక్కువ వర్గాలకు, సాంఘికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలను చేర్చుకుంటారు. వారి వికాసానికి పలసిన అన్ని సదుపాయాలు వారికి ఇక్కడ లభిస్తాయి. రాష్ట్రంలో మొత్తం 116 బాల్వాడీలు, 28 బాలవిహార్‌లు పనిచేస్తున్నాయి. బాల్వాడీలకు ఈ సంవత్సరం రూ. 1.41 కోట్లు, బాలవిహార్‌లకు రూ. 24.27 కోట్లు కేటాయించారు. 46 మహిళా శిశుసంక్షేమ కేంద్రాలు రాష్ట్రంలో వుండగా, వాటిలో 33 కేంద్రాలను షెడ్యూల్డు కులాలవారికి,13 కేంద్రాలను షెడ్యూల్డు తెగలవారికి కేటాయించారు. 1994-95 సంవత్సరంలో వీటి నిర్వహణకు సుమారు రూ. 33 లక్షలు కేటాయించారు. ఇక అనాధ శిశువులు, అశక్తులైన మాజీ సైనికుల పిల్లలకోసం 80 శిశు సదనాలు ఏర్పాటు చేశారు. వీటిలో 5-10 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలను చేర్చుకొని వారికి 18 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు లేదా వారు పదవ తరగతి పూర్తి చేసేంతవరకు వుంచుకొని వారికి భోజనంతో పాటు దుస్తులు, వైద్య సహాయం పుస్తకాలు మొదలైనవి సరఫరా చేస్తారు. ఈ ఏడాది వీటికి సుమారు రూ. 25 కోట్లు ఖర్చు చేస్తారు.

మహిళా సంక్షేమ కార్యక్రమాలు

1956, వ్యభిచార నిర్మూలన చట్టంలోని నిబంధనల కింద న్యాయస్థానం నిర్ణయించిన ప్రకారం మహిళలను వారి శిక్షాకాలం పూర్తయేంత వరకు వుంచి వారికి ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యసదుపాయాలు సమకూర్చటం తోపాటు వారి పునరావాసానికి కుట్టుపని, ఎంబ్రాయిడరీలలో శిక్షణనిచ్చి వారిలో నైతిక మార్పు తేవడానికి ఉద్దేశించినవి ఈ సంరక్షణకేంద్రాలు. ఈకేంద్రాలలోని స్త్రీలకు నెలకు రూ. 200 చొప్పున చెల్లిస్తారు.

18-35 సంవత్సరాల మధ్య వయస్కులైన అనాథ మహిళలు, వితంతువులు, భర్తలు విడిచిపెట్టిన మహిళలకోసం సేవాసదనాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ వుండేవారికి ఉపాధి కల్పనకోర్సులు శిక్షణ ఉత్పత్తి యూనిట్ల ద్వారా పునరావాసం కలుగజేస్తారు. తల్లులతోపాటు

తమకంటూ ఎలాంటి నీతి సూత్రాలూ లేనివారే ఇతరులు ఏమి చెప్పినా తలూపుతారు - సర్ హెర్బర్ట్ శామ్యూల్

వారికి ఐదు సంవత్సరాలలోపు వయసు గల పిల్లలున్నట్లయితే వారికి కూడా ఉచితంగా భోజనం, ఆశ్రయం, దుస్తులు, వైద్య సహాయం సమకూరుస్తారు. మూడు సంవత్సరాలపాటు ఈ సేవాసదనాలలో వుండవచ్చు. పెద్దవారికి నెలకు రూ. 200ల చొప్పున, బిడ్డకు నెలకు రూ. 150ల చొప్పున చెల్లిస్తారు. ఈ పథకం కింద గత సంవత్సరం చేసిన కేటాయింపు రూ. 48.30 లక్షలు కాగా, ఈ ఏడాది రూ. 53.61 లక్షలు. రాష్ట్రంలో ఇటువంటి సేవాసదనాలు ఆరు పనిచేస్తున్నాయి.

సంస్కరణ సంస్థల నుండి విడుదలయి సంఘ వ్యతిరేకశక్తుల నుండి తమనుతాను కాపాడుకోలేని మహిళల కోసం రాష్ట్ర సదనాలు ఉద్దేశించారు. అక్కడ వుండే సమయంలో స్త్రీలకు ముద్రణ, పుస్తకాల బైడింగుపని, వెదురు పని, మొదలైన వాటిలో శిక్షణ గరుపుతారు. వేతనాలు కూడా చెల్లిస్తారు. వారు తిరిగి వివాహం చేసికొంటే పునరావాసంలో భాగంగా ప్రభుత్వం పెళ్ళిఖర్చులను భరిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సదనాలు వున్నాయి. చదువుపట్ల ఆసక్తి గలవారికి సంక్షిప్త కోర్సులు సమకూరుస్తారు. ఈ ఏడాది వీటికి గాను రూ. 47.13 లక్షలు కేటాయించారు.

ఇక కుటుంబాలకు దూరంగా వుండి ఉద్యోగాలు చేసికొనే మహిళలకు ఉద్దేశించిన ఉద్యోగినుల హాస్టళ్ళలో నిర్ణయించిన ఛార్జీలు చెల్లించినవారికి వసతి లభిస్తుంది. నెలకు రూ. 3000లకు తక్కువ ఆదాయంగలవారు వీటిలో చేరటానికి అర్హులు. ఈ హాస్టళ్ళలో వారు భద్రతతోపాటు ఆహారం, ఆశ్రయం, ఇతర సదుపాయాలు పొందుతారు. హాస్టళ్ళ నిర్వహణకు కిందటి సంవత్సరానికంటే ఈ ఏడాది రూ. 6.95 లక్షలు ఎక్కువగా రూ. 71.43 లక్షలు కేటాయించారు.

మహిళా సంక్షేమ శాఖలు

మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించే సంస్థలలో ఇవి ప్రధానమైవి. రాష్ట్రంలో మొత్తం 96 బ్రాంచిలువున్నాయి. వాటిలో 45 శాఖ నియంత్రణ కిందవున్నాయి. మిగిలిన 51 బ్రాంచిలను మండల ప్రజాపరిషత్తులు నిర్వహిస్తాయి. వాటి నిర్వహణకు శాఖ సహాయక గ్రాంటు ఇస్తుంది. ఈ బ్రాంచిలలో 15-45 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళలకు, 3-6 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ప్రవేశం వుంటుంది. పిల్లలకు ప్రీస్కూలు విద్య బోధిస్తారు. మహిళలకు చేతిపనులలో శిక్షణ నివ్వటంతోపాటు వైద్య చికిత్స విషయాలు, కాన్పులు నిర్వహించడంలో అవసరమైన సూచనలు చేస్తారు. ఈ ఏడాది కేటాయింపు రూ. 79.12 లక్షలు.

వృద్ధ మహిళా సదనాలు

హైదరాబాదులో ఒకటి, చిత్తూరులో ఒకటి మొత్తం రెండు వృద్ధ మహిళా సదనాలు వుండగా వీటిలో మొత్తం 80 మందికి వసతి లభిస్తోంది. ఆదరణకరువై ఏ దిక్కులేక బతుకు భారంగా గడిపే వృద్ధ మహిళలకు వారు చనిపోయేటంతవరకు ఈ సదనాలలో ఉచితంగా ఆహారం, ఆశ్రయం, దుస్తులను ప్రభుత్వం సమకూరుస్తుంది. 1994-95లో వీటికి రూ. 6.44 లక్షలు కేటాయించారు. పదవ తరగతి ఉత్తీర్ణులై పైచదువులు చదువు కోవాలనుకునే బాలికలకు ఆరు "కళాశాల బాలికల సదనాలు" కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. వీటిలో 15-25 సంవత్సరాల బాలికలను చేర్చుకొని నెలకు రూ.200 చెల్లిస్తారు. వారు ఇక్కడ ఐదు సంవత్సరాలపాటు వుండవచ్చు. ఈ సంవత్సరం వీటి నిర్వహణకు రూ. 21 లక్షలు కేటాయించారు.

రాష్ట్రంలో ఏడు వృత్తి విద్య శిక్షణా కేంద్రాలు, ఎనిమిది యూనిఫారం దుస్తుల తయారీ కేంద్రాలు, మూడు కుట్టుపని కేంద్రాలు, 14 చేతివృత్తి పనుల శిక్షణా కేంద్రాలు, నాలుగు జిల్లా చేతివృత్తి పనుల కేంద్రాలు, ఒక మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలను నిర్వహిస్తున్నారు.

పదవ తరగతిలో ఉత్తీర్ణులై ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు టైపురైటింగు, షార్ట్‌హాండువంటి సాంకేతిక కోర్సులలో శిక్షణనిచ్చేందుకుద్దేశించిన వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలలో 16-25 సంవత్సరాల వయస్సుగల స్త్రీలను చేర్చుకుంటారు. ఈ ఏడాది ఈ కేంద్రాల నిర్వహణకు బడ్జెటులో రూ. 31.37 లక్షలు కేటాయించారు. యూనిఫారం దుస్తుల తయారీ కేంద్రాలకు కేటాయించిన మొత్తం ఈ ఏడాది రూ. 12.16 లక్షలు. ఈ కేంద్రాలలో 16-35 సంవత్సరాల మహిళలను చేర్చుకొని దుస్తులు, యూనిఫారాల తయారీలో శిక్షణనిచ్చి ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ రంగ సంస్థల నుండి ఆర్డర్లు తీసికొని అవి కుట్టినందుకు వారికి వేతనాలు చెల్లిస్తారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రాంతీయ కుట్టుపని కేంద్రాలలో శిక్షణ పొందినవారు స్వంతగా కుట్టుపని యూనిట్లు ప్రారంభించుకోవడానికి వీలు కలుగుతుంది. నిరుద్యోగ మహిళలకు కుట్టుపని, సాంకేతిక పరీక్షకు హాజరయ్యేందుకు వీటిలో శిక్షణ నిప్పిస్తారు. అలాగే చేతివృత్తి పనుల శిక్షణా కేంద్రాలలో తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన మహిళలకు స్థానిక చేతి వృత్తులలో శిక్షణనిచ్చి నెలకు రూ. 100ల చొప్పున స్టయిఫండు చెల్లిస్తారు. కుట్టుపని, చాపల అల్లకం, వస్త్రాల అద్దకం మొదలైన వృత్తులను బోధిస్తారు. 15-35 సంవత్సరాల మహిళలను ఈ కేంద్రాలలో చేర్చుకుంటారు. పట్టణాలు, గ్రామాలలో ఆర్థికంగా వెనుకబడిన మహిళల ప్రయోజనార్థం జిల్లా చేతి వృత్తి పనుల కేంద్రాలు నడుపుతున్నారు. లేసుల తయారీ, బట్టలనేత, ఎంబ్రాయిడరీ, బొమ్మల తయారీ మొదలైన చేతివృత్తులలో శిక్షణ నిస్తారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన బాలికలను పాలిటెక్నిక్‌లలోకి చేర్చు కునేందుకు ఉమ్మడి ప్రవేశ పరీక్షల ద్వారా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ఎంపిక చేసిన వారికి సివిలు, ఇంజనీరింగు, ఆర్కిటెక్చరు డిప్లొమా కోర్సులు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థ. సివిల్ ఇంజనీరింగులో 50 మందిని, ఆర్కిటెక్చరులో 40 మందిని చేర్చుకుంటారు. 1993-94లో ఇందుకు కేటాయింపు రూ. 22.80 లక్షలుకాగా, 1994-95 లో కేటాయింపు రూ. 24.72 లక్షలు. ఈ కేంద్రాలన్నిటిలో శిక్షణనిచ్చేందుకు అర్హత గల ఇన్‌స్ట్రక్టర్లు, సహాయకులు కూడా వుంటారు.

సమగ్ర బాలల అభివృద్ధి పథకం

బాలల సంక్షేమానికి మహిళా శిశు సంక్షేమశాఖ అమలు జరుపుతున్న కార్య క్రమంలో సమగ్ర బాలల అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.) అతి పెద్ద పథకం. 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదితమైన ఈ పథకం ద్వారా గ్రామీణ గిరిజన మురికివాడలలోని బాలలు సక్రమంగా

(మిగతా 68వ పేజీలో)

వివేకంతో కూడిన మనస్సుతో మనల్ని మనమే ఉద్ధరించుకోవాలి. ఇతరులు మనల్ని ఉద్ధరించాలని చూడకూడదు. - మహోపనిషత్తు

ప్రజారోగ్యం సాధనలో ఎనలేని ప్రగతి

చోడగం జగన్మోహన్

ప్రజారోగ్య పరిరక్షణ వైద్య సదుపాయాల కల్పనకు విశేషమైన కృషి చేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ యెన్నతగినది. సామాజిక సేవలకు సంబంధించిన వైద్య ఆరోగ్య సర్వీసులకు ఏ ఏడాదికాయేడాది బడ్జెట్ కేటాయింపులను పెంచుతూ వస్తోంది. 1994-95 సంవత్సరపు బడ్జెట్టులో వీటికి ప్రణాళిక, ప్రణాళికేతర పద్దులు రెండిటి కింద కలిపి రూ. 530.25 కోట్ల మొత్తాన్ని కేటాయించారు.

వైద్య, ఆరోగ్య. కుటుంబ సంక్షేమశాఖలో ఆరోగ్యశాఖ, వైద్య విద్య, కుటుంబ సంక్షేమం, ఎయిడ్స్ అదుపు, భారతీయ వైద్యం, హోమియోపతి అనే విభాగాలు వున్నాయి. వ్యాధి నిరోధక సంస్థ, ప్రజారోగ్య ప్రయోగశాలలు వున్నాయి. ఔషధాల నియంత్రణ, పరిపాలన, పర్యవేక్షణ విభాగం, ఆరోగ్యకరమైన ఆహార విభాగం కూడా వున్నాయి.

పరిపాలనా సంబంధమైన సౌలభ్యం కోసం ఆహార, ఔషధ విభాగాలను1976నవంబరులో వైద్య, ఆరోగ్య డైరెక్టరేట్ నుంచి వేరు చేశారు. అదే విధంగా1978లో ఇ.ఎస్.ఐ.ని కూడా వేరు చేసారు. అలా వేరు చేసినప్పటి నుంచి ఆ రెండు విభాగాలు స్వతంత్ర ప్రతిపత్తిగల డిపార్టుమెంటులుగా పని చేస్తున్నాయి.1981లో తిరిగి ఔషధ నియంత్రణ విభాగాన్ని విడదీసి డైరెక్టరు పదవి స్థాయిని పెంచారు.

కనీస అవసరాల కార్యక్రమం

కనీస అవసరాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రణాళికా కార్యక్రమంగా అమలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల కోసం దీన్ని రూపొందించారు. కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సామాజిక ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేయడం, వాటి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాయి పెంచడం, దీనికింద 1993-94లో రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో సహా కొత్తగా 59 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పారు. అదే సంవత్సరంలో 30 పడకలతో 57 స్థాయి పెంచిన ప్రభుత్వ ఆస్పత్రులకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు సిబ్బందిని మంజూరు చేశారు. ప్రధానమైన పనులు చేపట్టడం కోసం కనీస అవసరాల కార్యక్రమం కింద 1993-94లో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య గృహ నిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు రూ. 3.25 కోట్లు కేటాయించారు. 1994-95లో కనీస అవసరాల కార్యక్రమం కోసం రూ. 67.14 కోట్లు కేటాయించారు.

వ్యాధి నిర్మూలనకు నిరంతర కృషి

ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలను మల్టీడ్రగ్ థెరపి కార్యక్రమం కిందికి తీసుకురావడం ద్వారా కుష్టువ్యాధి నిర్మూలనకు తీవ్రకృషి జరుగుతున్నది. జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం కింద రాష్ట్రంలో మలేరియా వ్యాధి అధికంగా ప్రబలుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించి, ఈ వ్యాధి ఇతరులకు సోకకుండా అరికట్టడానికి ప్రత్యేక కృషి జరుగుతున్నది. 1994-95లో మలేరియా నిర్మూలనకు మొత్తం రూ. 42.24 కోట్లు కేటాయించారు. మన రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది క్షయ వ్యాధితో బాధపడుతున్నారు. అందువల్ల హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాల్లో ప్రపంచ బ్యాంకు సహాయంతో సమగ్ర క్షయవ్యాధి నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ప్రజల్లో అంధత్వాన్ని తగ్గించడానికి 1977-78లో రాష్ట్రంలో జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సహాయంతో అమలవుతుంది. ఈ కార్యక్రమం కింద హైదరాబాదులోని సరోజని దేవి కంటి ఆస్పత్రిలో ప్రాంతీయ కంటి వైద్య సంస్థను ఏర్పాటు చేయడమేగాకుండా వరంగల్, కర్నూలు, విశాఖపట్నంలలో మూడు ప్రాంతీయ కంటి ఆస్పత్రులను నెలకొల్పారు. నాలుగు బోధనా ఆస్పత్రులకు సంచార కంటి వైద్య యూనిట్లను ఏర్పాటు చేసి, జిల్లా ప్రధాన కేంద్రాల ఆస్పత్రులలోని కంటి వైద్య విభాగాల స్థాయి పెంచారు.

ప్రపంచ బ్యాంకు సహాయంతో 1994-95 నుంచి దశలవారీగా ఆరు సంవత్సరాలపాటు మన రాష్ట్రంలో అంధత్వ నియంత్రణ ప్రాజెక్టును అమలు పరచబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేసారు. రాష్ట్రంలో ప్రస్తుతం వున్న క్యాటరాక్టు కంటి వ్యాధిని 50 శాతం మేర తగ్గించాలనేది ఈ ప్రాజెక్టు పుద్దేశం. ఆరు సంవత్సరాల కాలానికి కలిపి ఈ ప్రాజెక్టుకు రూ. 54 కోట్లు వ్యయం కాగలదని అంచనా.

వైద్యసౌకర్యాల విస్తరణ

లోగడే ఆమోదం పొంది అమలులో వున్న వివిధ కార్యక్రమాలను అమలు పరచడానికి నూతన పథకాలను చేపట్టడానికి 1993-94లో 3.15 కోట్లు కేటాయించారు. కర్నూలులోని ప్రభుత్వ ఆస్పత్రి, కర్నూలులోని ప్రభుత్వ వైద్య కళాశాలను అభివృద్ధి చేయడానికి 1993-94లో మొత్తం 10 కోట్లు అడ్‌హాక్ గ్రాంటుగా మంజూరు చేశారు. ఇందులో 1993-94 సంవత్సరానికి రూ. 5.50 కోట్లు,1994-95 సంవత్సరానికి రూ. 4.50 కోట్లు చొప్పున నిధులు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా 1994-95 సంవత్సరంలో సికింద్రాబాదు గాంధీ ఆస్పత్రి భవనాల నిర్మాణానికి రూ. 50 లక్షలు అదనపు పెట్టుబడి వ్యయం సమకూర్చారు. ఇవేగాకుండా విశాఖపట్నం కె.జి. ఆస్పత్రిలో రూ. 20 లక్షల వ్యయంతో ఓపెను హార్టు సర్జరి ఏర్పాటు చేసే పథకాన్ని, విశాఖపట్నం కె.జి. ఆస్పత్రిలోనూ, హైదరాబాదు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలోనూ రూ.

మానవులు ఆకలితో అలమటించి చచ్చిపోతున్నపుడు సంస్కృతిని గూర్చి, భగవంతుని గూర్చి మాట్లాడడం తెలివి తక్కువపని —

72 లక్షల వ్యయంతో"కార్డియాక్ కాథెరైజేషన్ లాబ్" ను నెలకొల్పే పథకాన్ని కూడా అమలు చేయాలని నిర్ణయించారు.

అందరికీ ఆరోగ్యం

క్రీ.శ. 2000 నాటికి "అందరికీ ఆరోగ్యం" అనే జాతీయ ఆరోగ్య విధానాన్ని దృష్టిలో వుంచుకొని ప్రతి వెయ్యిమంది జనాభాకు ఒక అనువత్రి పడక అనే లక్ష్యాన్ని సాధించడానికి ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు కృషి చేస్తున్నది. ఈ వైద్య విధానపరిషత్తు అధీనంలో 162 అస్పత్రులు, డిస్పెన్సరీలు (అలోపతి) వున్నాయి. ఈ అస్పత్రుల్లో 9586 పడకలున్నాయి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు 47 పథకాలను అమలు చేస్తున్నది. ఇవేగాకుండా రూ 421.19 కోట్ల అంచనా వ్యయంతో సెకండరీ స్థాయి ఆరోగ్య సంరక్షణ విధానాన్ని అభివృద్ధి పరచడానికి ప్రపంచ బాంకు సహాయంతో ఒక ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని వైద్య విధాన పరిషత్తు తలపెట్టింది. ప్రస్తుతం వున్న అస్పత్రుల స్థాయిని పెంచడం, ఎం.సి.హెచ్. అస్పత్రులను ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం. 8వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ ప్రాజెక్టు కోసం రూ. 40 కోట్లు మొత్తాన్ని కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది.

స్కూలు పిల్లల ఆరోగ్య పథకం

6-11 ఏళ్ళ మధ్య వయసులో వున్న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యాన్ని పెంపొందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. 1991 డిసెంబరు నుంచి దశలవారీగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లోనూ ఈ ప్రాజెక్టు పని చేయడం ప్రారంభించింది. మొదటి దశలో తొమ్మిది జిల్లాల్లో అంటే - విశాఖపట్నం, నల్గొండ, రంగారెడ్డి, కృష్ణా, చిత్తూరు, కడప, నెల్లూరు, మహబూబ్‌నగర్, కర్నూలులో ఈ పథకం అమలు చేశారు. 1993-94 సంవత్సరంలో మరో ఏడు జిల్లాలను అనగా - అనంతపురం, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, ప్రకాశం, ఆదిలాబాదు, మెదక్, కరీంనగర్ జిల్లాలను మూడవ దశ కింద చేర్చారు. ప్రతి సంవత్సరం 20 శాతం మండలాలు చొప్పున అయిదు సంవత్సరాల కాలంలో ప్రతి జిల్లాలోని అన్ని మండలాలకు ఈ పథకాన్ని వర్తింపజేయబోతున్నారు. విజయనగరం, పశ్చిమగోదావరి, గుంటూరు, నిజామాబాద్, వరంగల్, ఖమ్మంజిల్లాలలో కూడా ఈ ప్రాజెక్టును మూడవ దశగా విస్తరింపజేయాలనే ప్రతిపాదన వుంది.

ఆధునిక వైద్యంలో అగ్రగామి నిమ్స్

1986లో హైదరాబాదులో నిజామ్ ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్‌ను) ఏర్పాటు చేశారు. ఈ అస్పత్రిలో 660 పడకలు వున్నాయి. 1989 జూన్ 18 నుండి ఇది విశ్వవిద్యాలయ ప్రతిపత్తిని సంతరించుకుంది. ఈ సంస్థ మెడికల్ కౌన్సిల్ అఫ్ ఇండియా, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం గుర్తింపు కూడా పొందింది. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న సూపర్ స్పెషాలిటి అవసరాలు తీర్చడానికి బి.యస్.సి. నర్సింగ్ డిగ్రీ కోర్సులో అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి ఈ సంస్థ నర్సింగ్ కళాశాలను ప్రారంభించింది. దేశంలో మరెక్కడా నిర్వహించనటువంటి ఫ్లోరు ఫ్లోరోసిస్, సెలక్టివ్ పోస్టీరియర్ రైజోటమి వంటి కొన్ని అరుదైన అపరేషన్లను సైతం ఈ సంస్థలో క్రమం తప్పకుండా చేయడం విశేషం. వెన్నెముక గాయాల చికిత్సాకేంద్రాన్ని 1993 ఫిబ్రవరిలో ప్రారంభించారు. సంస్థలో చేరిన వెంటనే రోగులకు చేయవలసిన అత్యవసర చికిత్స కొరకు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం పూర్తిస్థాయిలో పనిచేస్తున్నది. అక్యూటు సర్జికల్ కేర్ సర్వీసులను ప్రారంభించినందువల్ల రోగులకు అవసరమైన సర్జికల్ చికిత్సను ఏమాత్రం సమయం వృథా గాకుండా తక్షణం జరపడానికి వీలవుతున్నది. తెలుపు రేషన్ కార్డులు వున్న రోగులకు అవసరం అయినప్పుడు30 వేల వరకు ఆర్థిక సహాయం అందించి నిమ్స్‌లో వారికి రాష్ట్ర ప్రభుత్వం చికిత్స చేయిస్తున్నది. అంతేకాకుండా తెల్లకార్డులున్న రోగులు తమ తమ ప్రాంతంలోని అస్పత్రుల్లో ఈ వైద్య చికిత్సను పొందే సౌకర్యం కల్పించింది.

వ్యాధి నిరోధక కృషిలో ముందంజ

వ్యాధి నిరోధక ఔషధ సంస్థ, ప్రజారోగ్య ప్రయోగశాలలు, ఆహార (ఆరోగ్య) పరిపాలన విభాగాలలో రేబిస్, కలరా వ్యాధుల నిరోధక వాక్సీన్, టెటానస్ టెక్సాయిడ్, ఓరోసిల్ సాల్ట్ పౌడరు ఉత్పత్తితో పాటు రోగ నిర్ధార యూనిట్లు ప్రజారోగ్య ప్రయోగశాలలు, ఆహార కల్తీ నిరోధక చట్టం అమలు నిఘా విభాగం వంటివి ఎన్నో వున్నాయి. ఈ విభాగాలు వైద్య ఆరోగ్య సేవలలో తమ వంతు కృషిని నిర్వహిస్తున్నాయి. రోగ నిర్ధారక యూనిట్లు జంటనగరాలలోనూ, చుట్టు పక్కల ప్రాంతాలలోనూ తమకు స్వంత ప్రయోగశాల సదుపాయాలు లేనటువంటి 75కు పైగా సంస్థలు, అస్పత్రులు మొదలైన వాటి అవసరాలను తీరుస్తున్నాయి. రాత్రింబవళ్ళు పనిచేసే కేంద్ర బ్లడ్ బ్యాంకు జంట నగరాల ప్రజల అవసరాలను తీర్చడమే గాకుండా రోగులకు కావలసిన రక్తాన్ని సరఫరా చేస్తున్నది బయోలాజికల్ స్టాండర్డ్ యూనిట్ జంట నగరాలలోని అస్పత్రులు, బ్లడ్ బాంకులు, ప్రయివేటు మందుల సంస్థల నుండి అందిన మందుల శాంపిల్స్‌ను పరీక్షించి నాణ్యతానియంత్రణ పరీక్షలను నిర్వహిస్తున్నది. నీటి విశ్లేషణా విభాగంలో నీటి శాంపిల్స్‌ను విశ్లేషించి చూసి ఆ నీరు తాగడానికి అనువుగా వున్నదా లేదా? పారిశ్రామిక ప్రయోజనాలకు అనువుగా వున్నదా లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తున్నారు. రాష్ట్రంలోని గుంటూరు, విశాఖపట్నం, కర్నూలు, వరంగల్‌లో వున్న నాలుగు ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాలల ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు, నీటి నాణ్యతా పరీక్షలు, ఆహార విశ్లేషణలు చేపడుతున్నారు.

ఎయిడ్స్ అదుపునకు కృషి

ఎయిడ్స్ వ్యాధి తీవ్రతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టరు కేడరులో గల ఒక అధికారి నియంత్రణ కింద ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ప్రపంచ బాంకు సహాయక ప్రాజెక్టు. దీనికి 1992 నుండి 1997 వరకు అయిదు సంవత్సరాల కాలానికి నూటికి నూరు శాతం కేంద్ర

ఇతరమైనవాటి గూర్చి మాట్లాడే ముందు మానవులకు సాధారణంగా కావలసిన జీవితావసర వస్తువులను లభింపచేయాలి - నెహ్రూ

సహాయం అందుతుంది. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ప్రభుత్వం ఒక రాష్ట్ర ఎయిడ్స్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈ విభాగంలో ఇందుకు సంబంధించిన అన్ని శాఖలు - అంటే ఆర్థిక, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమం, విద్యాశాఖ ప్రతినిధులు వుంటారు.

1. సురక్షితమైన రక్తం అందుబాటుకు హామీ, హేతుబద్ధ వినియోగం 2. ఈ వ్యాధిని గురించి ప్రజల్ని జాగృతం చేయడం, సమాజ మద్దతును పొందడం, సమాచారం, విద్య, కమ్యూనికేషన్ కార్యకలాపాల ద్వారా సామాజిక అభిప్రాయ సమీకరణ, కండోమ్ వినియోగం పెంచడం 3. వ్యాధిపై నిఘా, క్లినికల్ మేనేజిమెంట్ 4. లైంగిక సంపర్కం ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ 5. కార్యక్రమనిర్వహణ 6. శిక్షణ పరిశోధన వంటివి ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలు.

ఎయిడ్స్ వ్యాధి కారకమైన హెచ్.ఐ.వి. వైరస్ కోసం ఇంతవరకు 95476 రక్తపు శాంపిల్స్‌ను పరీక్షించి వాటిలో 143 శాంపిల్స్‌లో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ వున్నట్లు నిర్ధారించారు. రాష్ట్రంలో ఏడు ఎయిడ్స్ కేసులు వున్నట్లు కనుగొనగా వారిలో ఇద్దరు మరణించారు.

భారతీయ వైద్యం, తదితర వైద్యాలు

ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్య విధానాల కింద ఆస్పత్రులతోపాటు బోధనా సంస్థలు వున్నాయి. ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క డిస్పెన్సరి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1027 డిస్పెన్సరీలు వున్నాయి. ఆరోగ్యాన్ని క్రమబద్ధం చేయడం, వ్యాయామాలు, మర్దన, యోగల ద్వారా వ్యాధులను నయం చేయడానికి ప్రకృతి వైద్య విధానం ప్రయత్నిస్తుంది. హైదరాబాదు అమీర్‌పేటలోని ప్రకృతి వైద్యం ఆస్పత్రిలో 135 పడకలున్నాయి. హోమియోపతిలో కొత్త పి.జి. కోర్సులను ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయాన్ని అందించేందుకు అంగీకరించింది. హైదరాబాదులోని జె.ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియో కళాశాలలో హోమియోపతిలో పి.జి. కోర్సును ప్రారంభించే ప్రతిపాదనను చురుకుగా పరిశీలిస్తున్నారు. హైదరాబాదు సనత్‌నగర్‌లోని ఇ.ఎస్.ఐ. ఆస్పత్రిలో దేశీయ వైద్య విధానాన్ని (హోమియోపతి, ఆయుర్వేదం) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాలనే ఆలోచన వుంది. రాష్ట్రంలో మరో తొమ్మిది చోట్ల ఇ.ఎస్.ఐ. ఆస్పత్రులను నెలకొల్పే పథకాన్ని దశలవారీగా అమలు చేస్తున్నారు.

ఇ.ఎస్.ఐ. పథకం కిందికి వచ్చేవారికి ఇ.ఎస్.ఐ. సంస్థలలోనూ, ప్రభుత్వ ఆస్పత్రులలోనూ ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు లభ్యం కానప్పుడు అట్టి ప్రత్యేక వైద్య శాస్త్ర చికిత్సలను సమకూర్చడానికిగాను 1993-94 ఆర్థిక సంవత్సరంలో నిజామ్ వైద్య విజ్ఞాన శాస్త్రాల సంస్థ (నిమ్స్) వద్ద రూ. 50 లక్షల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్ చేసింది. అదే విధంగా కడప, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో ఇ.యస్.ఐ. పథకం కిందికి వచ్చేవారి సౌకర్యం కోసం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) వద్ద గూడా అయిదు లక్షల రూపాయల మొత్తాన్ని అడ్వాన్సుగా డిపాజిట్ చేశారు.

రాష్ట్రంలోని అన్ని తరగతులవారికి ఆరోగ్య, వైద్య సదుపాయాలను కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తృతమైన స్థాయిలో ఏర్పాట్లు చేయడం అభినందనీయం. Y

మహిళల...

(65వ పేజీ తరువాయి)

పెరగడానికి అభివృద్ధి చెందడానికి వీలుగా 0-6 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సమగ్రమైన రీతిలో సేవలు అందజేయడానికి కృషి జరుపుతున్నారు.

ఆరు సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలకు పోషకాహారం ఇవ్వడం, ఆరోగ్యాన్ని మెరుగు పరచడం, పిల్లల అభివృద్ధికి పునాది వేయడం, బాల్య మరణాలను, మధ్యలో చదువు ఆపివేసేవారి సంఖ్యను తగ్గించడం, పిల్లలను సక్రమంగా చూసుకునేందుకు తల్లిలో సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆరోగ్య పరీక్ష, రిఫరల్ సర్వీసు, ఆరోగ్య విద్య, పాఠశాల పూర్వ విద్యలను బాలలకు కల్పించడం సమగ్ర బాలల అభివృద్ధి పథకం ఆశయాలు.

0-6 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలు / 15-45 సంవత్సరాల మధ్య వయస్కులైన మహిళలు, 11-15 సంవత్సరాల వయస్సుగల యువతులకు ఈ పథకం ద్వారా సహాయం అందజేస్తారు. రాష్ట్రంలో ప్రపంచ బాంకు సహాయం అందించే 110 ప్రాజెక్టులతో సహా మొత్తం 192 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. పిల్లలకు, గర్భిణీస్త్రీలకు, బాలింతలకు పోషకపదార్థాలు, ఆరోగ్యసేవల నాణ్యతను పెంచడం, ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచారాన్ని వివిధ ప్రచార సాధనాల ద్వారా ముమ్మరం చేయటం, పోషకాహార పునరావాస సర్వీసులను ఏర్పాటు చేయటం, పాఠశాల పూర్వవిద్యను మెరుగుపరచటం వంటి వివిధ చర్యల ద్వారా ప్రస్తుతం ఈ పథకంలోనున్న లోపాలను సరిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

ఇంకా పోషకాహారలోపాన్ని తగ్గించడం, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్యను తగ్గించడం మొదలైన ప్రపంచబాంకు విధించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నారు. 1990వ సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి అమలు జరుగుతున్న ఈ ప్రాజెక్టు కాలపరిమితి ఆరు సంవత్సరాలు. ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయంలో రాష్ట్రప్రభుత్వం రూ. 130.79 కోట్లు భరిస్తుంది.

మహిళా సహకార ఆర్థిక సంస్థ

ఈ సంస్థ 1975లో ఏర్పాటయింది. బలహీనవర్గాలకు చెందిన మహిళలకు ముఖ్యంగా షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందజేయడం ఈ సంస్థ ప్రధానోద్దేశ్యం. వ్యవసాయం, పశుసంవర్ధనం, పరిశ్రమ, వ్యాపారం వంటి వివిధ కార్యకలాపాలకింద అయ్యే మొత్తం ఖర్చుకు బాంకు సహాయంతో 20 శాతం మార్జిన్ పైకాన్ని సంస్థ సమకూరుస్తుంది. 1994-95 సంవత్సరంలో ఇందుకు రూ.24.68 లక్షలు ఖర్చు చేస్తారు.

ఒకదేశ అభివృద్ధికి సూచికగా పరిగణించ దగిన మహిళా శిశు సంక్షేమానికి రాష్ట్రంలో సమగ్రమైన కృషి జరుగుతోంది. మహిళల జాగృతి, వారి ప్రతిపత్తి పెంపుదల, అధికారంలో భాగస్వామ్యం తదితర అంశాలకు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు మహిళలు ఆ దిశగా ముందడుగు వేసేందుకు ఆలంబన కాగలవు. Y

సహివించాల్ ప్రవేశ్ క్షౌద్రమ్ (వేపచెట్టు నుంచి తేనె స్రవించదు కదా) - వాల్మీకి

పర్యాటకుల...
(62వ పేజీ తరువాయి)

లక్షలు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో గణనీయమైన కృషి జరుపుతోంది. షామీర్‌పేట వద్ద కాటేజీల నిర్మాణం పూర్తికావస్తోంది. పులికాట్ నరస్సు వద్ద కాటేజీలు; జరానంగం వద్ద భవన నముదాయం; అన్నవరం, తాళ్ళకొండలలో టూరిస్ట్ లాడ్జీలు; వలమనేరు, కల్లూరు, నూర్యాపేట, పెంబర్తిలలో దారి ప్రక్క సౌకర్యాల కల్పన చురుకుగా సాగుతున్నాయి. ఇదే విధంగా బీచుపల్లి, వినుకొండ, పెనుగొండలలో కూడా ఇలాంటి సౌకర్యాల కల్పించేందుకు పథకాలు సిద్ధమవుతున్నాయి.

ఆయా కేంద్రాలలో వర్యాటకుల వినోదం కోనం శాఖ తగిన వరికరాలను నమకూరుస్తున్నది. అరకులోయ, తిరువతి,లలో ట్రెక్కింగ్ వరికరాలు నమకూర్చారు. రుషికొండ, నాగార్జునసాగర్‌లలో జలక్రీడా వరికరాలు నమకూరుస్తున్నారు.

వర్యాటక కేంద్రాలను శోభాయమానంగా అలంకరించడం వల్ల దర్శకులు పెరుగుతారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు చేయుతనిస్తోంది. గోల్కొండ కోట వద్ద'సౌండ్ అండ్ లైట్' ఏర్పాటు పూర్తయింది. 1993 అగస్టు 7న ఈ ప్రదర్శనలు ఆరంభమయ్యాయి. అతి ప్రసిద్ధమైన బొర్రా గుహాలను విద్యుదీకరించే వథకం 1993 జూలై 26 నాటికి పూర్తయింది. జగత్ప్రఖ్యాతి వహించిన చార్మినార్ నిర్మాణాన్ని విద్యుదీపాలతో అలంకరించే కార్యక్రమం 1993 అగస్టు 15 నాటికి పూర్తి చేశారు.

వర్యాటక వ్యవహారాలను నమర్థవంతంగా, నమన్వయ పూర్వకంగా నిర్వహించడానికి నదన్సులు, నమావేశాలు నహాయకారుల వుతాయి. దక్షిణ ప్రాంత వర్యాటక మంత్రుల నమావేశం 1993 అగస్టు 7న హైదరాబాదులో జరిగింది. దీనికి రాష్ట్ర వర్యాటక శాఖ ఆతిధ్యమిచ్చింది. 1993 సెప్టెంబరు 24 నుంచి27 వరకు జైపూర్‌లో జరిగిన భారత ట్రావెల్ ఏజెంట్ల నంఘ 42వ వార్షిక నమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్యాటక శాఖ పాల్గొంది. అలాగే తిరువనంతపురంలో1993 అగస్టు 29 నుంచి సెప్టెంబరు 4 వరకు జరిగిన కేరళ వర్యాటక వారోత్సవాలలో రాష్ట్ర శాఖ పాల్గొంది.

ప్రవంచ వర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శాఖ 1993 సెప్టెంబరు 27న హైదరాబాదు, విజయవాడ, విశాఖవట్నాలలో జలక్రీడోత్సవాలు నిర్వహించింది. ప్రవంచంలో కెల్లా ఎత్తైన ఏకశిలా బుద్ధ విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్ జిబ్రాల్టర్ శిలపై ప్రతిష్ఠించే బృహత్కార్య క్రమం చురుకుగా సాగుతోంది. రూ. 10.31 కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టు పూర్తి కావస్తోంది. హుస్సేన్‌సాగర్ టాంక్‌బండ్ మీద కాంస్య విగ్రహాల నిర్వహణ కోనం ఈ శాఖకు 1993-94లో రూ.50 లక్షలు మంజూరయింది.

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నందర్శకుల నంఖ్య ప్రతి నంవత్సరం పెరగడం ముదావహం. 1993-94లో 40 లక్షల మంది విదేశీ వర్యాటకులు రాష్ట్రాన్ని నందర్శించారు. అంతకు క్రితం నంవత్సరం వచ్చినవారి నంఖ్య 37 లక్షలు. ఈ నంవత్సరం 40 లక్షల మంది నందర్శించగలరని అంచనా. అలాగే 1993-94లో దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి నందర్శించిన వర్యాటకులు 295.34 లక్షల మంది. ఈ నంవత్సరం వీరి నంఖ్య 315.12 లక్షలకు పెరగగలదని అంచనా. వీరి వల్ల వచ్చే రాబడి 1993-94లో రూ. 5.53 కోట్లు కాగా ఈ నంవత్సరం రూ. 5.93 కోట్లు వుండగలదని భావిస్తున్నారు. నంఘటిత కృషి వల్ల రాష్ట్ర సాంస్కృతిక వైభవం దశదిశలా మారుమ్రోగుతుంది.

సంక్షేమ రాజ్య...
(63వ పేజీ తరువాయి)

కార్మిక కాంట్రాక్టు నహకార నంఘాలు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా కాయకష్టం చేసేవారి ప్రయోజనం కోనం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా భవనాలు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను ఇంకా ఇతర వనులలోను అమలులో వున్న కాంట్రక్టు వద్ధతిని రద్దు చేసారు. ఈ వనులను కాంట్రాక్టర్లతో నిమిత్తం లేకుండా లేబరు కాంట్రాక్టు కార్మిక నంఘాలే నేరుగా కాంట్రాక్టు తీనుకొని వనుల నిర్వహించవచ్చు. లేబరు కాంట్రాక్టు నహకార నంఘాలు వనులకు టెండరు పెట్టుకొన్నవ్పుడు ఎర్నెస్టు మనీ డిపాజిట్లు కట్టనవనరం లేకుండా నిబంధనలు నవరించారు. కాంట్రాక్టర్లు, కిందివారికిచ్చే జీతాల్లో, కొంత తాము తీనుకొంటారు. అలా కాకుండా లేబరు కాంట్రాక్టు నహకార నంఘాలు ఆ వని నిర్వహిస్తే జీతం పూర్తిగా తీనుకోడమే కాకుండా లాభాలలో కూడా వాటి తీనుకోవచ్చు.

భూమిలేని పేదలకు వంచిన ప్రభుత్వ బంజర్లు, సీలింగు చట్టం కింద ప్రభుత్వం స్వాధీనవరచుకున్న రుణాలు భూములు బాగుచేనుకొని సేద్య యోగ్యం చేనుకోడానికి నహకార రైతు నంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని 247 నహకార ఉమ్మడి రైతు నంఘాల నమాఖ్యలలో 692 నంఘాలకు ఆర్థిక నహాయం అందచేశారు. 1994-95 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నహకార ఉమ్మడి రైతు నంఘాల నమాఖ్య ద్వారా, రైతు నహకార నంఘాలకు రూ.48 లక్షలు అందచేశారు.

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రమంతటా నహకార గృహనిర్మాణ నంఘులు వాటి నభ్యుల అవనరానికి గృహాలని నిర్మించి యివ్వడానికి, గహనిర్మాణ ఆర్థిక నహాయం చేయడం కోనం ఆంధ్రప్రదేశ్ నహకార గృహనిర్మాణ సొసైటీని నమాఖ్య(హౌస్‌ఫెడ్) అనే కేంద్ర నంస్థ వనిచేస్తున్నది. ఈ నమఖ్య తక్కువ ఆదాయం వచ్చేవారికి గృహాలు కొనుక్కోవడానికి రూ. 30000, మధ్యతరహ ఆదాయం కలిగినవారికి రూ. 60000, హెచ్చు ఆదాయం కలిగిన వారికి లక్షరూపాయలు అప్పుగా ఇస్తుంది. అయితే ఈ వరిమితులను రూ. 40000, రూ.75000, రూ. 100000తో బాటు ఇంకా హెచ్చు ఆదాయం కలవారికి రూ. 150000 రుణం ఇవ్వాలని నిశ్చయించారు.

అంతేకాదు నహకార గృహనిర్మాణ సొసైటీ, నమాఖ్యల మధ్య జరిగే లావాదేవిల మీద స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రునుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలనే మినహాయించింది. హౌస్‌ఫెడ్ రూ. 118.45 కోట్లను జీవిత భీమా నంస్థ నుంచి సేకరించింది. ఇతర ఆర్థిక నంస్థల నుంచి, 2 కోట్లు పైచిలుకు ధన నహాయం సేకరించి మొత్తం రూ. 144.79 కోట్ల రుణంగా నంపాదించి, అందులో122.03 కోట్లు రుణాలుగా గృహనిర్మాణ నహకార నంస్థలకు హౌస్‌ఫెడ్ మంజూరు చేసింది. వివిధ గృహనిర్మాణ నంస్థలకు 1993 డిసెంబరు ఆఖరు నాటికి హౌస్‌ఫెడ్‌వారి ఆర్థిక నహాయంతో 38.220 గృహనిర్మాణ సొసైటీల నభ్యులకు ఆర్థిక నహాయం చేయగా అందులో 24236 గృహాల నిర్మాణ పూర్తి అయ్యింది. ఆగిపోయిన గుంతకల్లు, అనంతనాగ్ నహకార నూలు మిల్లులు తిరిగి నడిపించడానికి యిటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి రూ. 10 కోట్ల ఆర్థిక నహాయం నంపాదించింది. వినిమయదార్ల నహకార నంఘాలు నక్రమంగా వనిచేసి, ప్రజలందరికి అందుబాటులో వుంటే, నహకార రంగం ప్రాబల్యం నమాజిక జీవితం మీద ప్రస్ఫుటంగా వడుతుంది.

వారసత్వాన్ని కాపాడుకున్నట్లు, కొందరు తమ తప్పులను కూడా సమర్థించుకుంటారు - ఎడ్మండ్‌బర్క్

కుటుంబసంక్షేమంలో అగ్రగామి మన రాష్ట్రం

ప్రపంచదేశాలన్నింటినీ ప్రస్తుతం అమితంగా వేధిస్తున్న సమస్యలలో జనాభా సమస్య ఒకటి. అనూహ్యంగా పెరిగిపోతున్న జనాభాను అదుపు చేయకపోతే అభివృద్ధి అసాధ్యమనే నగ్నసత్యాన్ని అన్ని దేశాలు గుర్తించాయి. జనాభా పెరుగుదలను అరికట్ట నంతకాలం మిగతారంగాలలో ఎంతగా అభివృద్ధి సాధించినా ఆ అభివృద్ధి ఫలితాలు నిలువబోవనే విషయాన్ని అనుభవ పూర్వకంగా గ్రహించాయి. అందుకే జనాభా విస్ఫోటనం జరుగకముందే జనాభా పెరుగుద లను అదుపుచేసి వివిధ రంగాలలో అభివృద్ధి ఫలితాలను వదిలం చేసుకోవడానికి మనదేశం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

కుటుంబసంక్షేమ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వ శాఖ నుండి నూటికి నూరుశాతం సహాయం లభిస్తుంది. హైదరాబాదులోని రాష్ట్ర కుటుంబ సంక్షేమబ్యూరో ద్వారా కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయం వారు ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారు. జిల్లా స్థాయిలో జిల్లా వైద్యఆరోగ్య అధికారుల పర్యవేక్షణలో వున్నటువంటి జిల్లా కుటుంబ సంక్షేమబ్యూరో ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

కుటుంబ సంక్షేమ పథకం కింద 1. మాతా శిశు సంరక్షణ కార్యక్రమం, 2. కుటుంబ నియంత్రణ, 3. సామూహిక విద్య, ప్రచార కార్యకలాపాలు, 4. మైక్రోసర్జికల్ రీకానలైజేషన్‌తోసహా పోస్టు పార్టమ్ కార్యక్రమం, 5. జాతీయ శిక్షణ ప్రాజెక్టు (ఐ.పి.పి.-VI నుండి VIII వరకు) మొదలైన కార్య క్రమాలను అమలు చేస్తున్నారు.

మాతాశిశుసంరక్షణకార్యక్రమం

ఈ పథకం కింద సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు, ఓరల్ రీహైడ్రేషన్ థెరపి, తీవ్ర శ్వాసకోసవ్యాధుల నియంత్రణ కార్యక్రమా లను, ప్రసూతి, శిశుఆరోగ్య సేవలను నిర్వహిస్తున్నారు.

1. క్రీ.శ. 2000 సంవత్సరం నాటికి పోలియో వ్యాధిని 1995 సంవత్సరం నాటికి శిశు పక్షవాతాన్ని నిర్మూలించడం, 2. శిక్షణ పొందిన మంత్రసానులకు నిరంతర శిక్షణనిచ్చి వారికి వాడిపారేయదగిన ప్రసూతి కిట్టులను సమకూర్చడం ద్వారానూ, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు మెరుగైన సంరక్షణ కల్పించడం ద్వారానూ మాతృత్వ సంరక్షణ కార్యక్రమాన్ని పటిష్టపరచడం, 3. మెరుగైన ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు వినియోగం ద్వారా బాల్యంలో వచ్చే అతిసారా వ్యాధులను అదుపు చేయడం, 4. అయిదు సంవత్సరాల వయసు పిల్లల్లో న్యూమోనియో కారణంగా సంభవించే మరణా లను తగ్గించడం, 5. తల్లుల సంరక్షణ కోసం దగ్గరలోని సామాజిక ఆరోగ్యకేంద్రాలకు, తాలూకా, జిల్లా ఆస్పత్రులకు పరికరాలను సమ కూర్చి సిబ్బందికి అవసరమైన శిక్షణను ఇచ్చి పటిష్టపరచడం వంటి అంశాలను కూడా ఈ మాతాశిశు సంరక్షణ కార్యక్రమంలో చేర్చారు.

యస్. బాల్‌రెడ్డి

ఇప్పటికే 14 జిల్లాలను ఈ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం కిందికి తెచ్చారు. పది జిల్లాలలో వైద్య అధికారులు, అనుబంధ వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం పూర్తి అయ్యింది. 1994-95లో ఈ మరో ఐదు జిల్లాలలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారు. 1995-96 నాటికి రాష్ట్రం మొత్తాన్ని ఈ కార్యక్రమం కిందికి తీసుకు రావడం జరుగుతుంది. దీనివల్ల రాష్ట్రం లో శిశు మరణాలరేటు, ప్రసూతి మరణాల రేటు తప్పకుండా తగ్గుతుంది. ఈ విషయంలో ఇప్పటికే దేశ మొత్తం మీద వున్న పరిస్థితితో పోల్చి చూస్తే మన రాష్ట్ర పరిస్థితి మెరుగ్గా వుంది. త్వరలోనే 1500 దాయాలకు శిక్షణ ఇవ్వడం పూర్తి అవుతుంది. 1994-95లో మరో 5000 దాయాలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం చేపడతారు. ఈ శిక్షణా కార్యక్రమం వల్ల ప్రస వాలు సులభంగా జరగడానికి, శిశు మరణాలు తగ్గడానికి, తల్లులు క్షేమంగా వుండటానికి అవకాశాలు మెరుగవుతాయి.

కుటుంబనియంత్రణ

రాష్ట్రంలోని 1306 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానూ, 83 జిల్లా, సబ్ జిల్లాస్థాయి ఆస్పత్రులలోనూ బోధన, బోధనేతర ఆస్పత్రు లలోనూ వున్న పోస్ట్-పార్టమ్ యూనిట్ల ద్వారానూ, 10568 ఉపకేంద్రాల ద్వారానూ (కుటుంబ సంక్షేమ కార్యక్రమం కింది 7915 ఉపకేంద్రాలతో సహా) అర్హులైన దంపతులకు పరిమితకుటుంబ సూత్రాన్ని గురించి తెలియ చెప్పి కుటుంబ నియంత్రణ పాటించ వలసిం దిగా ప్రచారం చేస్తున్నారు.

కుటుంబనియంత్రణ చేయించుకున్న వారికి ప్రోత్సాహకాల చెల్లింపు కోసం 1993-94 సంవత్సరానికి రూ. 12.50 కోట్లు కేటాయించారు. 1994-95 సంవత్సరంలో ఆరు లక్షల శస్త్రచికిత్సల లక్ష్యాన్ని సాధించడానికి తిరిగి ఇంతే మొత్తాన్ని కేటాయించారు.

విద్య, ప్రచార కార్యకలాపాలు

కుటుంబసంక్షేమ పథకం కింద ప్రజలకు పరిమిత కుటుంబ సూత్రాన్ని పాటించ చేయడంతోపాటు మాతాశిశు సంక్షేమం, సార్వత్రికవ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, ఓరల్ రీ హైడ్రేషన్ థెరపి మొదలైన వాటిని గురించి తెలియజెప్పేందుకు సామూహిక విద్య, ప్రచార కార్యకలాపాలను నిర్వహిస్తు న్నారు. కుటుంబ నియంత్రణకు సంబంధించి ప్రముఖ వ్యక్తుల చేత టి.వి. రేడియోల ద్వారా కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి ప్రజలకు తెలియచేసే కృషి సాగుతోంది. దీనితోపాటు పోస్టర్లు, హోర్డింగులు, గ్రామా లలో ఫిల్ములు ప్రదర్శనలు, కరపత్రాలను పంచిపెట్టడం, మొదలైన పద్ధతుల ద్వారా కుటుంబ నియంత్రణ గురించి ప్రజలకు తెలియజెప్పే కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. స్థానిక నాయకులు తమ ప్రాంత ప్రజలకు పరిమితకుటుంబ సూత్రాన్ని గురించి తెలియజెప్పేందుకోసం అన్ని జిల్లాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, గ్రామాల స్థాయిలోనూ శిక్షణ ఇచ్చేందుకు పునశ్చరణ శిబిరాలు నిర్వహిస్తున్నారు.

గ్రామాలలో ప్రతి వేయమంది జనాభాకు ఒకటి చొప్పున 1266 మహిళా ఆరోగ్య (స్వాస్థ్య) సంఘాలను కూడా ఏర్పాటు చేశారు.

ప్రతి తీయదనం వెనుక ఒక చేదు నిజం వుంటుంది. ప్రతి చెడు వెనుక ఒక మంచి దాగే వుంటుంది - ఎమర్సన్

వీటిలో శిక్షణ పొందిన సామాజిక మహిళ ఒకరు మహిళలకు ప్రసూతి, శిశుఆరోగ్య విషయాలను తెలియచేస్తారు. దీనివల్ల పిల్లలు గల తల్లులు తమ పిల్లలకు టీకాలు వేయించడంతోపాటు, క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకోవడం, ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగనిరోధకచర్యలు, ధనుర్వాతానికి టీకాలు, ఓ.ఆర్.ఎస్. వినియోగంతో శిశు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ మొదలైనవాటిని గురించి తెలుసుకుంటారు.

ప్రత్యేక కార్యక్రమాలు

రాష్ట్రంలో 83 పోస్ట్ పార్టమ్ (ప్రసవానంతర సేవల) యూనిట్లలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. కేంద్రా లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కుటుంబ నియంత్రణ సదుపాయాలు పొందే వారికోసం ప్రత్యేకంగా 937 పడకలను కేటాయించారు. దీనికి తోడు కుటుంబ నియంత్రణ ఆపరేషను చేయించుకునే వారికి వినియోగం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నడిపే ఆస్పత్రులలో 664 శస్త్రచికిత్సల పడకలు వున్నాయి. ఈ ప్రత్యేక పథకాల కోసం 1993-94 బడ్జెటులో రూ. 44.47 కోట్లు, 1994-95 బడ్జెటులో రూ. 47.48 కోట్లు కేటాయించారు.

భారత జనాభా ప్రాజెక్టు VI

ప్రపంచబాంకు సహాయంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రాజెక్టుకు 90 శాతం గ్రాంటును కేంద్రమే ఇస్తుంది. మిగతా 10 శాతాన్ని ప్రాజెక్టును అమలు పరిచే రాష్ట్రాలు భరిస్తాయి. ఈ ప్రాజెక్టుకు ప్రపంచబాంకు సహాయాన్ని మొదట రూ. 44.90 కోట్లుగా అంచనా వేశారు. కుటుంబసంక్షేమ సేవల విషయంలో మెడికల్, పారామెడికల్ సిబ్బంది నైపుణ్యాన్ని మెరుగు పరచడం, కుటుంబ సంక్షేమ సేవలు, తదుపరి సేవలు ప్రజలకు అందించడం, వేయిమంది జనాభాకు 21 చొప్పున జననాలరేటును, వేయికి తొమ్మిది చొప్పున మరణాలరేటును స్థిరీకరించడం వంటివి ఈ ప్రాజెక్టు లక్ష్యాలు.

ఈ ప్రాజెక్టు కింద తలపెట్టిన లక్ష్యాలను సాధించడానికి 1. రాష్ట్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అభ్యున్నతి విభాగాన్ని నెలకొల్పడం,

1993-94లో ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

క్ర. సం	కుటుంబ నియంత్రణ పద్ధతులు	లక్ష్యం	సాధించినది	శాతం	గత సంవత్సరంపై పెరుగుదల శాతం 1994 జనవరి వరకు
1.	శస్త్రచికిత్సలు	6,00,000	4,48,823	74.80	13.22
2.	ఐ.యు.డి.లు.	5,00,000	2,47,666	49.53	6.73
3.	నోటిమాత్రలు ఉపయోగించేవారు	3,00,000	2,28,363	71.11	29.62
4.	గర్భనిరోధక సాధనాలు ఉపయోగించినవారు	13,82000	10,40,459	75.29	33.69

2. స్వతంత్ర సంస్థగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థను నెలకొల్పడం, 3. మహిళలకు కొత్తగా నాలుగు ప్రాంతీయ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి స్థాయిని పెంచడం. ప్రస్తుతం వున్న నాలుగు ప్రాంతీయ శిక్షణా కేంద్రాలను పటిష్టపరచడం వంటి అదనపు సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా మార్గం సుగమం చేస్తారు.

రూ. 19.33 కోట్ల వ్యయంతో నాలుగు ప్రాంతీయ శిక్షణా కేంద్రాలు (మహిళలకు పుద్దేశించినవి) 23 జిల్లా శిక్షణా బృందం భవనాలు, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంస్థ భవనం, 600 ఉపకేంద్రాల భవనాలు మొదలైనవి నిర్మిస్తారు.

1990-91 నుండి ఈ ప్రాజెక్టు పని చేయడం ప్రారంభించింది. ప్రాజెక్టు కింద నెలకొల్పాలని ప్రతిపాదించిన 23 జిల్లా శిక్షణ బృందాలలో 11 బృందాలు ఇప్పటికే ఏర్పాటయ్యాయి. మహిళా మండలులు, నెహ్రూ యువకేంద్రాలు, గ్రామ ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు మొదలైన వారికి ఆరోగ్యేతర కార్యకర్తలకు గ్రామస్థాయిలోని వివిధ కార్యక్రమాలలో తమంతతాముగా పాల్గొనేందుకు వీలుగా కుటుంబ సంక్షేమ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

416 ఉపకేంద్రాలు, 19 జిల్లా శిక్షణా బృందాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కుటుంబనియంత్రణ ప్రదర్శనా క్షేత్రాల భవనాల నిర్మాణం పూర్తయింది. భారత జనాభా ప్రాజెక్టు - VI కింద వివిధ భవనాల నిర్మాణంలోనూ, తదితర కార్యకలాపాలను ప్రారంభించడంలోనూ సాధించిన ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ప్రపంచబాంకు, కేంద్ర ప్రభుత్వంవారు, ప్రాజెక్టు కింద మొదట మంజూరు చేసిన 400 భవనాలకు తోడుగా మన రాష్ట్రానికి మరో 200 అదనపు ఉపకేంద్ర భవనాలను కేటాయించారు.

భారత జనాభా ప్రాజెక్టు - VII

కుటుంబసంక్షేమంలో ఎన్.జి.ఓ.ల ప్రమేయాన్ని పెంచడానికి, కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో ప్రజల పాత్రను అధికం చేసేందుకు ఈ కార్యక్రమంలో ప్రభుత్వేతర సంస్థల పథకాలను కూడా అమలు చేస్తున్నారు. నూటికి నూరు శాతం కేంద్ర సహాయం కింద నడిచే పథకాల కింద 1993-94లో నాలుగు కొత్త పథకాలను ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రస్థాయి స్వచ్ఛంద కార్యాచరణ స్థాయి సంఘం ఆమోదించి, చేపట్టిన వివిధ పథకాలు కార్యకలాపాల కింద కుటుంబసంక్షేమ రంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు సహాయక గ్రాంట్లను మంజూరు చేస్తున్నారు.

భారత జనాభా ప్రాజెక్టు - VIII

కుటుంబసంక్షేమానికి సంబంధించి బయటి నుంచి సహాయం పొందుతున్న మరో ప్రాజెక్టు ఇది. మెట్రోపాలిటన్ నగరాలలో కుటుంబ సంక్షేమ కార్యక్రమం కింద గుర్తించిన నాలుగు నగరాలలో అంటే ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు, హైదరాబాదులోని మురికివాడలలో ఆరోగ్యరక్షణ సౌకర్యాలను మెరుగు పరిచేందుకు ప్రపంచబాంకు ఈ ప్రాజెక్టు అమలు నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి నిధులను సమకూరుస్తున్నది. నూటికి నూరుశాతం సహాయక గ్రాంటులో పథకంగా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌వారు ఈ పథకాన్ని అమలు పరుస్తున్నారు. రూ. 26.03 కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టు ఖర్చుతో 90 శాతం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. మిగతా 10 శాతం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

జిల్లా	విస్తీర్ణం (వే.చ.)	జనాభా లక్షలలో	స్త్రీల నిష్పత్తి (*)	అక్షరాస్యత శాతం	వట్టణాలు	గ్రామాలు	రె.డి.	మండలాలు	శా. న. ని.	లో. న. ని.	వర్షపాతం(r) (మి.మి.)	అడవులు (ల.హె.)	వేల హెక్టారులలో స్థూల సాగునీటి భూమి	నికర సాగునీటి భూమి	స్థూల వంట భూమి
శ్రీకాకుళం	5.8	23.21	1012	36.22	14	1921	3	37	12	1	1086	0.70	213	196	494
విజయనగరం	6.5	21.10	1000	34.19	12	1461	2	34	12	2	1161	1.11	164	142	438
విశాఖపట్నం	11.2	32.85	975	45.51	14	3695	3	39	13	2	1085	4.77	136	473	235
తూ.గోదావరి	10.8	45.41	998	48.79	19	1317	4	57	21	3	1160	3.23	394	283	711
ప.గోదావరి	7.7	35.17	994	53.39	14	839	3	46	16	2	1076	0.81	555	356	664
కృష్ణ	8.7	36.98	969	53.16	19	942	4	48	17	2	1029	0.66	462	338	749
గుంటూరు	11.4	41.06	970	46.35	15	690	3	47	19	4	890	1.62	344	325	835
ప్రకాశం	17.6	27.59	970	40.30	17	1007	3	56	13	2	752	4.42	218	197	643
నెల్లూరు	13.1	23.92	980	47.76	15	1105	3	46	11	1	981	2.48	281	251	352
కర్నూలు	17.7	29.73	953	39.97	11	894	3	53	13	2	630	3.18	187	152	1005
అనంతపూర్	19.1	31.83	946	42.12	17	933	3	63	14	2	521	1.96	169	149	1007
కడప	15.4	22.67	955	48.12	13	896	3	50	11	2	695	5.05	138	106	417
చిత్తూరు	15.2	32.61	966	49.79	13	1352	3	65	15	2	908	4.53	189	147	509
రంగారెడ్డి	7.5	25.51	941	49.07	8	949	3	33	6	-	812	0.73	71	52	316
హైదరాబాదు	0.2	31.45	933	71.52	-	-	-	-	14	2	845	-	-	-	-
నిజామాబాదు	8.0	20.37	1017	34.18	7	859	3	35	9	1	1082	1.82	181	128	305
మెదక్	9.7	22.69	970	32.41	12	1228	3	45	10	2	959	0.97	142	110	448
మహబూబ్‌నగరు	18.4	30.77	973	29.58	11	1470	4	64	13	2	754	3.71	130	96	738
నల్లగొండ	14.2	28.52	962	38.00	10	1115	3	59	12	2	742	0.85	283	173	606
వరంగల్	12.9	28.18	962	39.30	5	989	3	50	13	2	1049	3.71	225	203	477
ఖమ్మం	16.0	22.15	961	40.50	7	1101	3	46	9	2	1045	7.58	184	173	478
కరీంనగర్	11.8	30.37	986	37.17	12	1054	3	56	13	2	953	2.51	319	248	502
ఆదిలాబాదు	16.1	20.82	980	32.96	13	1559	3	52	9	1	1045	6.99	73	68	587

వే.చ : వేల చదరపు కిలోమీటర్లు * : వెయ్యి మంది వురుషులకు, రె.డి రెవిన్యూ డివిజన్లు, శా.న. శాసనసభ నియోజక వర్గాలు

లో.న : లోక్‌సభ నియోజకవర్గాలు, r : సాధారణ, ల.హె. : లక్షల హెక్టారులలో

రాజ్యాంగం స్థూలంగా 'ఇది ఇలా వుండాలి', 'అది అలా వుండాలి'అని చెబుతుంది. →

బాంకు బ్రాంచీలు (B)	వశు నంవద లక్షలలో	అను వత్రులు	వడకలు	ప్రా. ఆ. కేం.	వడకలు	డిస్పెన్సరీలు (మొత్తం)	వం.సె. (వి) (వేలలో)	రోడ్లు(x) (కి.మీ.)	పోస్టాఫీసులు	మ.త. భా.వ.	పె.ల.రూ.	ఉపాధి	చి.వ.	పెట్టుబడి	ఉపాధి
35	5.02	4	92	56	279	36	1.40	994	557	20	10478	5139	3985	3503	32802
134	6.92	4	100	49	230	39	1.30	904	694	21	16122	13573	2567	2352	22141
227	8.29	6	160	59	278	37	1.47	1213	677	61	769415	39677	7080	7378	60050
301	8.53	11	153	65	316	47	2.24	2107	863	47	99351	17478	6446	7354	55788
248	7.86	5	64	60	292	47	3.71	1877	754	34	14004	12963	5546	7065	47849
302	9.42	7	184	60	300	44	2.77	2528	816	43	27286	17627	6888	8804	59857
298	10.47	4	110	65	312	55	2.08	2664	849	30	24464	10539	5404	7860	49367
198	9.68	5	114	68	326	53	3.23	2364	661	14	4163	4945	4117	3474	36005
188	9.25	10	255	60	332	43	6.33	2364	777	28	13008	6850	5264	4385	54100
190	11.21	10	221	69	304	41	4.23	2464	1021	20	19325	10254	3310	4170	28782
193	8.22	3	58	70	323	53	88.87	2503	944	32	27228	10597	3830	4203	33473
152	7.30	4	108	59	286	38	5.72	1933	828	18	41633	7259	3347	3426	29195
221	10.79	3	78	75	328	53	13.97	2939	895	83	86885	18769	2970	4166	25005
148	6.18	12	621	37	192	33	5.58	2945	431	151	203127	56942	7618	30885	67694
397	0.10	3	26	-	-	31	-	1495	177	66	35480	22717	9574	10098	81550
151	6.92	4	74	39	236	31	9.36	1622	476	12	7591	3793	2991	3501	26652
157	8.69	2	55	55	263	44	9.41	204	589	273	181261	56631	3456	5418	30746
190	12.96	13	297	67	332	72	8.72	1149	845	33	11522	5301	2615	2596	22827
174	14.45	6	222	67	322	47	12.59	1695	729	88	128627	19011	4985	6082	42204
178	12.28	2	58	60	350	46	14.12	1957	759	21	12841	4028	4352	4090	359956
146	12.20	13	177	50	250	38	3.35	2568	602	24	33802	106074	3546	3588	30890
167	13.14	9	189	61	343	53	15.62	1362	744	11	60006	32435	3854	3785	33222
134	8.80	5	114	55	263	45	3.52	1586	515	15	24602	52997	1324	1843	11450

ప్రా.ఆ.కేం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వం.సె. : పంపు సెట్లు , వి: విద్యుదీ కరించినవి. మ. త మధ్య తరహా, భా. భారీ పరిశ్రమలు, పె.ల.రూ. : పెట్టుబడి లక్షల రూపాయలలో, చి.వ. : చిన్నతరహా పరిశ్రమలు, (B) 1992 జూన్ 30 వరకు.

1. శ్రీకాకుళం
2. విజయనగరం
3. విశాఖపట్టణం
4. తూర్పుగోదావరి
5. పశ్చిమగోదావరి
6. కృష్ణా
7. గుంటూరు
8. ప్రకాశం
9. నెల్లూరు
10. కర్నూలు
11. అనంతపూర్
12. కడప
13. చిత్తూరు
14. రంగారెడ్డి
15. హైదరాబాదు
16. నిజామాబాదు
17. మెదక్
18. మహబూబ్‌నగర్
19. నల్గొండ
20. వరంగల్
21. ఖమ్మం
22. కరీంనగర్
23. ఆదిలాబాదు

అది ఎప్పటికీ వుండేది కనుక, ఎప్పటికప్పుడు మారే పరిస్థితులకు అది మార్గాలను నిర్దేశించదు - అలెగ్జాండర్ హామిల్టన్

పట్టిక: జిల్లాలలో

జిల్లా	వరి సాగు	వరి ఉత్పత్తి	వరి దిగుబడి	జొన్న సాగు	జొన్న ఉత్పత్తి	జొన్న దిగుబడి	సజ్జ సాగు	సజ్జ ఉత్పత్తి	సజ్జ దిగుబడి	రాగులు సాగు	రాగులు ఉత్పత్తి	రాగులు దిగుబడి	మొత్తం ఆహార ధాన్యాలు సాగు	మొత్తం ఆహార ధాన్యాలు ఉత్పత్తి	మొత్తం ఆహార ధాన్యాలు దిగుబడి
శ్రీకాకుళం	215	484	2351	21	1	587	3	4	1281	16	23	1385	255	512	2398
విజయనగరం	134	291	2256	1	1	689	5	5	873	17	21	1305	157	318	2020
విశాఖపట్నం	118	222	1903	4	2	670	37	28	778	41	35	854	200	287	1430
తూ.గోదావరి	359	922	2682	2	1	678	10	7	694	1	1	1073	372	931	2500
ప.గోదావరి	444	1292	2994	3	2	725	-	-	-	-	-	1286	447	1294	2894
కృష్ణ	402	1123	2849	1	1	849	-	-	-	-	-	-	403	1124	2789
గుంటూరు	287	841	3005	1	1	831	-	-	938	-	-	1641	288	842	2923
ప్రకాశం	128	297	2382	36	27	732	30	33	1095	10	17	1658	204	374	1833
నెల్లూరు	208	482	2418	3	2	684	4	6	1716	2	5	1687	217	495	2281
రంగారెడ్డి	44	92	2101	101	86	854	2	1	304	8	9	986	155	188	1212
హైదరాబాదు	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-
మెదక్	94	165	1758	113	86	757	2	1	304	1	-	473	210	252	1200
నిజామాబాదు	106	215	2027	34	26	754	5	1	304	-	-	809	145	242	1668
మహబూబ్‌నగర్	77	136	1768	217	156	717	13	1	271	18	15	800	325	308	947
వరంగల్	110	214	1949	32	21	684	1	-	428	-	-	809	143	235	1643
నల్గొండ	238	667	2798	40	17	426	26	8	317	-	-	1620	294	692	2353
ఖమ్మం	149	294	1977	39	27	673	1	-	304	-	-	1111	189	321	1740
కరీంనగర్	177	420	2373	8	5	624	-	-	304	-	-	-	185	425	2297
ఆదిలాబాదు	63	103	1633	186	159	854	-	-	304	-	-	-	249	262	1052
కర్నూలు	75	181	2455	161	210	1299	18	13	749	-	-	1279	254	404	1590
కడప	49	131	2736	18	15	884	4	9	1662	2	3	1489	73	158	2164
అనంతపూర్	47	92	1991	43	58	1346	5	3	637	11	18	1609	106	171	1613
చిత్తూరు	80	140	1788	7	5	789	5	5	1181	17	13	805	109	163	1495

సాగు : వేల హెక్టారులు, ఉత్పత్తి : వేల టన్నులు, దిగుబడి : హెక్టారుకు కిలో గ్రాములు

జిల్లాల అభివృద్ధి సమాచారం

శ్రీకాకుళం

ముఖ్యపట్టణం: శ్రీకాకుళం

నదులు: వంశధార, నాగావళి, బహుధ, మహేంద్ర తనయ. జిల్లాలో 190 కి.మీ. కోస్తాతీరం వుంది.

ముఖ్యపంటలు: వరి, చెరకు, వేరుశనగ

ఖనిజసంపద: క్వార్ట్జ్, సున్నపురాయి, మాంగనీసు, మైకా, గ్రాఫైటు, ఫెర్‌క్లే

దర్శనీయ స్థలాలు: శ్రీముఖలింగం, పొందూరు, శ్రీకూర్మం.

ఒకటిన్నర లక్షల ఎకరాల ఆయకట్టు కలిగిన వంశధార ప్రాజెక్టు తొలిదశ కార్యక్రమంపై 1993-94లో రూ. 5.11 కోట్లు ఖర్చయింది. ఏడు కోట్ల రూపాయల ఖర్చుతో 2816 చిన్నతరహా నీటి పారుదల పథకాలు నిర్మించి, 85 వేల ఎకరాలకు సాగునీరు అందించారు. 11 ఎత్తిపోతల పథకాలు నిర్మించి 2770 ఎకరాలకు నీరు అందించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 10307 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసింది. డ్వాక్రా పథకం కింద 2638 మంది మహిళలకు ఆర్థికంగా చేయూత లభించింది. ట్రైసమ్ పథకం కింద 3764 మంది యువజనులకు శిక్షణనిచ్చారు. 2008 మంది గ్రామీణ చేతి వృత్తుల వారికి 90 శాతం సబ్సిడీపై ఆధునిక పరికరాలు అందించారు. 1993-94లో గ్రామ ప్రాంతాల్లో 5490 బలహీన వర్గాల కుటుంబాలకు

అన్ని దేశాలతోనూ శాంతి, వాణిజ్యం, నిజాయితీతో కూడిన స్నేహం →

వ్యవసాయోత్పత్తులు

చెరకు			వేరుశనగ			మిరప			పొగాకు			ప్రత్తి		
సాగు	ఉత్పత్తి	దిగుబడి	సాగు	ఉత్పత్తి	దిగుబడి	సాగు	ఉత్పత్తి	దిగుబడి	సాగు	ఉత్పత్తి	దిగుబడి	సాగు	ఉత్పత్తి	దిగుబడి
6	392	71459	56	62	1112	4	8	1786	-	-	-	-	-	-
9	519	60515	90	96	1074	3	6	829	2	5	2246	-	-	-
34	1990	57160	33	32	978	6	12	1829	6	10	1506	-	1	349
15	1198	82000	8	11	1230	5	10	2041	15	30	2148	7	13	349
25	1872	76478	9	15	1616	8	11	1438	27	48	1733	2	4	349
15	1373	90378	29	43	1504	15	35	2414	10	15	1706	16	33	349
2	127	71791	14	19	1383	28	83	2923	7	10	1314	183	407	377
-	32	71459	72	80	1109	26	30	1164	57	55	963	64	100	266
4	318	71223	37	68	1831	9	19	2192	12	13	1062	2	4	349
2	136	86900	8	9	1084	4	3	817	-	-	1529	19	26	230
-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-
17	1126	68542	8	9	1105	10	6	603	-	-	1500	11	11	173
12	832	68319	8	12	1452	4	3	843	-	-	1322	15	15	173
-	4	68000	153	75	495	7	5	734	3	2	918	37	30	136
-	-	68000	79	76	956	34	42	1209	3	4	1457	63	76	205
-	40	68981	65	68	1053	10	11	1142	1	1	1669	38	38	173
2	101	68575	32	42	1276	27	25	1669	14	23	1592	44	60	232
3	184	68641	55	63	1147	17	15	857	3	4	1324	34	58	292
-	13	68021	3	4	1101	7	4	1116	-	-	1469	162	116	122
-	24	76114	344	272	790	8	8	933	14	17	1155	88	125	244
-	35	74653	246	124	590	3	3	1266	-	-	-	7	10	244
1	95	74769	743	505	680	4	6	1671	-	-	1156	14	20	244
24	1758	73988	280	261	931	4	8	1920	-	-	-	-	-	244

పక్కాయిళ్లు నిర్మించి ఇచ్చారు. ఇందిరా అవాస్ యోజన కింద షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు 1307 ఇళ్లు నిర్మించారు.

సుమారు రెండు కోట్ల రూపాయలు వ్యయంతో 2327 మంది షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు ఆర్థికాభివృద్ధి పథకాలు అమలు చేశారు. 1994-95లో షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ 3027 కుటుంబాలకు చేయూత నిస్తోంది. 13900 మంది షెడ్యూల్డు తెగలవారికి వివిధ పథకాలకింద ఆర్థిక సహాయం లభించింది. యువజనుల్లో స్వయం ఉపాధి కల్పన నిమిత్తం గ్రామోదయ కింద 178 యూనిట్లు, సెట్‌శ్రీ కింద 751 యూనిట్లు, ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద ఎనిమిది యూనిట్లు నెలకొల్పారు. తుఫాను అత్యవసర పునర్నిర్మాణ పథకాల కింద రూ. 30.42 కోట్ల ఖర్చుతో 325 పనులు పూర్తి చేశారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద శాశ్వత వనరుల నిర్మాణం ద్వారా రూ. 7.60 కోట్ల ఖర్చుతో 36.50 లక్షల శ్రామిక పనిదినాలు కల్పించారు. 10700 మంది వృద్ధులకు, 2700 మంది వితంతువులకు, 30 వేల మంది వ్యవసాయ కూలీలకు నెలసరి పింఛన్లు అందజేస్తున్నారు.

విజయనగరం

ముఖ్యప్రట్టణం : విజయనగరం

నదులు : నాగావళి, చంపావతి, గౌతమి, స్వర్ణముఖి, వేదవతి, పట్టిగడ్డ.

ముఖ్య పంటలు : వరి, చెరకు, వేరుశనగ, మిరప, పొగాకు, జొన్న.

ఖనిజసంపద : మాంగనీసు, క్వార్ట్జ్.

దర్శనీయస్థలాలు : బొర్రాగుహాలు, బొబ్బిలి.

ఏ కూటమిలోనూ చిక్కుబడకపోవడం - కావలసినవి ఇవే - థామస్ జెఫర్సన్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 12 వేల పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. డ్వాక్రా పథకం కింద 2806 మంది స్త్రీలకు ఆర్థిక సహాయం చేశారు. అనావృష్టి సంభవించిన ప్రాంతాల్లో 1000 శ్రమదాన బావుల నిర్మాణం ప్రారంభించి 15 లక్షల శ్రామిక పనిదినాలు కల్పించారు. జిల్లాలో గత ఏడాది షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ 4659 కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసింది. 3187 షెడ్యూల్డు తెగల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.

ఐఫాడ్ పథకం కింద 1998 వరకు అమలయ్యే చిన్న రైతుల శ్రేయోభివృద్ధి కార్యక్రమాలపై రూ. 10 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 1993-94లో బలహీనవర్గాలకు చెందిన 5009 కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి యిచ్చారు.

శాసనసభానియోజక వర్గాల అభివృద్ధి కింద 8000 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో వుంది. వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ 2400 మంది అభ్యర్థులకై ఆర్థికాభివృద్ధి పథకాలు అమలు చేసింది. 1993-94లో 190 గొర్రెల పెంపకందార్ల ప్రాథమిక సహకార సంఘాలు ఏర్పాటు చేశారు.

మంచినీటి యెద్దడి నివారణకు రూ. 2.40 కోట్ల ఖర్చుతో 118 రక్షిత మంచినీటి పథకాలు, రూ. 80 లక్షల ఖర్చుతో 190 గొట్టపు బావులు పూర్తి చేశారు. షెడ్యూల్డు కులాల ప్రాంతాలలో 58 రక్షిత నీటి పథకాలు, 42 గొట్టపు బావుల నిర్మాణాన్ని చేపట్టారు.

తుఫాను అత్యవసర పునర్నిర్మాణ పనుల కింద రూ. 17 కోట్ల ఖర్చుతో పెద్ద ఎత్తున రోడ్లు, వంతెనలు, నీటి వనరులు, తుఫాను షెల్టర్ల పునరుద్ధరణ, నిర్మాణం జరిగింది. కాగితాడ గ్రామంలో సారా బట్టీలపై ఆధారపడి జీవిస్తున్న 20 షెడ్యూల్డు కులాల కుటుంబాలకు ప్రత్యామ్నాయ వృత్తులలో పునరావాసం కల్పించారు.

విశాఖపట్టణం



ముఖ్య పట్టణం : విశాఖపట్టణం
నదులు : శారద, వరాహ, తాండవ, గోస్తని
ముఖ్య పంటలు : వరి, చెరకు, వేరుశనగ, మిరప, మొక్కజొన్నలు, జొన్నలు, పొగాకు.
ఖనిజాలు : మాగ్నసైట్, బాక్సయిటు, బంకమన్ను, వెర్మికుల్లైటు.
దర్శనీయ స్థలాలు : విశాఖపట్టణం, భీమునిపట్నం, సింహాచలం, అరకులోయ.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 8084 బలహీనవర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. 1994-95లో 5140 కుటుంబాల ప్రయోజనార్థం రూ. 7.03 కోట్ల ఖర్చుతో కూడిన ప్రణాళిక రూపొందించారు. డ్వాక్రా పథకం కింద 6578 మంది పేద స్త్రీలకు ఆర్థిక సహాయం అందింది. 1994-95లో సుమారు 1000 డ్వాక్రా గ్రూపులకు, ఒక్కొక్క గ్రూపు ద్వారా 15 మంది వంతున స్త్రీలకు ఆర్థిక సహాయం లభిస్తుంది.

1993-94లో అయిదు వేల మంది వ్యవసాయ కూలి మహిళలకు రూ. 900 వంతున ప్రసూతికై ఆర్థిక సహాయం లభించింది. సమగ్ర బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 5200 హెక్టార్ల భూమిని అభివృద్ధి పరిచి వంద్లతోటలు పెంచుతున్నారు. 1994-95లో ట్రైసెమ్ పథకం కింద 1745 మంది యువజనులకు శిక్షణ లభించింది.

షెడ్యూల్డు కులాల అభివృద్ధి పథకాల కింద 500 మంది 200 ఎకరాలలో జీడిమామిడి తోటల పెంపకం చేపట్టారు. 49 మంది మల్బరీ సాగుచేస్తున్నారు. 58 మందికి రొయ్యల పెంపకంలో ఆర్థిక సహాయం అందింది. 325 మందికి పాడి పశువులు లభించాయి. 1994-95లో 7841 మందికి ఆర్థిక సహాయం లభింపజేస్తారు.

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కింద ఏడు ఎనిమిది చెక్‌డామ్‌లు నిర్మించింది. 15520 ఎకరాల భూములలో షెడ్యూల్డు తెగల రైతులు వంద్లతోటలు పెంచేందుకు ఆర్థిక సహాయం అందుకున్నారు. 1994-95లో 20 వేల ఎకరాలలో సిల్వర్‌వోక్ తోటలు పెంచనున్నారు.

ముఖ్యమంత్రి ఉపాధి హామీ పథకం కింద 332 చిన్న నీటి వనర్లు, 66 రోడ్లు, 13 మంచినీటి వనర్లు కల్పిస్తున్నారు. 1994-95లో పంచాయతీరాజ్‌శాఖ, 29 రక్షిత నీటి పథకాల నిర్మాణాన్ని చేపట్టింది. 1994-95లో గ్రామాలకు రోడ్లు, చిన్న నీటి వనర్లు కల్పించేందుకు రూ. 9.51 కోట్లతో ప్రణాళిక అమల్లో వుంది.

బలహీనవర్గాల పేదలకు 1993-94లో 11156 ఇళ్లు నిర్మితమయ్యాయి. అంతకుముందు మంజూరై పూర్తి కాకుండా వున్న 5848 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. జిల్లాలో 12334 వృద్ధులకు, 2604 మంది వితంతువులకు, 23666 మంది వ్యవసాయ కూలీలకు నెలవారీ పింఛన్లు లభిస్తున్నాయి.

తూర్పుగోదావరి

ముఖ్యపట్టణం : కాకినాడ.
నదులు : గోదావరి.
ముఖ్య పంటలు : వరి, చెరకు, అరటి, కొబ్బరి, మామిడి తోటలు.
ఖనిజాలు : బంకమన్ను, గ్రాఫైటు, బాక్సయిటు, పుల్రఫ్మైటు.
దర్శనీయ స్థలాలు : ద్రాక్షారామం, రాజమండ్రి, అన్నవరం.

ఖరీఫ్, రబీ వంటకాలాల్లో వరి 10 లక్షల ఎకరాల్లో సాగుచేయగా కిందటేడు రికార్డుస్థాయిన 12.76 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయింది. వివిధ గ్రామీణ ఉపాధికల్పన కార్యక్రమాల కింద జిల్లాలో ఈ సంవత్సరం రూ. 35 కోట్ల ఖర్చుతో అనేక పథకాలు అమలు చేస్తున్నారు. తుఫాను అత్యవసర పునర్నిర్మాణ పనుల కింద, మేజర్, మీడియం డ్రయిన్ల మరమ్మతులు పూర్తయ్యాయి.

1993-94లో బలహీన వర్గాల గృహనిర్మాణ పథకం కింద రికార్డు స్థాయిన రూ.12.55 కోట్ల ఖర్చుతో 17465 ఇళ్లు నిర్మిత మయ్యాయి. ఈయేడు 18671 ఇళ్లు నిర్మిస్తున్నారు.

ఈ సంవత్సరం రూ. 65 కోట్ల ఖర్చుతో జిల్లా వ్యాప్తంగా కీలకమైన రోడ్లు, వంతెనలు నిర్మిస్తున్నారు. ఆసియా అభివృద్ధిబాంకు సహాయంతో రూ. 33.85 కోట్ల ఖర్చుతో కాకినాడ - రాజానగరం రోడ్డు వెడల్పు చేసి, పటిష్టపరుస్తున్నారు. 1290 హెక్టార్ల బ్రేకిష్ వాటర్ భూములను గుర్తించి, వీటిలో 60 శాతం భూముల్ని స్థానిక మత్స్యకారులకు, సహకార సంఘాలకు ఇవ్వడం జరుగుతోంది. కాకినాడ డీప్‌వాటర్ పోర్టు అభివృద్ధి

పాము పడగమీద మణివున్నదని చెబుతారు. అయినా అది భయంకరమైనది కాబట్టి దూరంగా తొలగుతారు →

వథకం రూ. 300 కోట్ల ఖర్చుతో 1996 మే నాటికి పూర్తి కాగలదని అంచనా.

1993-94లో 1289 వ్యవసాయ పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇచ్చారు. ఈ ఏడాది 1500 పంపుసెట్లు విద్యుదీకరిస్తున్నారు. 11293 షెడ్యూల్డు కులాల కుటుంబాల ప్రయోజనార్థం రూ. 9.25 కోట్ల ఖర్చుతో 10060 పథకాలు మంజూరు చేశారు. 1085 మంది షెడ్యూల్డు కులాలవారు 700 ఎకరాలలో పండ్లతోటలు పెంచుకొనేందుకుగాను రూ. 23 లక్షలు మంజూరైంది.

పశ్చిమ గోదావరి

ముఖ్యపట్టణం : ఏలూరు.

నదులు : గోదావరి, ఎర్రకాలువ, బైనేరు, గుండేరు, తమ్మిలేరు. కొల్లేరు సరసు ఈ జిల్లాలోనే వుంది.

ముఖ్య పంటలు : వరి చెరకు, వేరుశనగ, పొగాకు.

ఖనిజాలు : సున్నపురాయి, మైకా, క్రోమైటు, బంకమన్ను, క్వార్ట్జ్. నర్సాపూర్‌లో చమురు, ఖనిజవాయు నిక్షేపాలు.

దర్శనీయ స్థలాలు : ద్వారాకా తిరుమల

జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 12186 మంది బలహీనవర్గాల పేదలకు ఆర్థిక సహాయం అందించింది. డ్వాక్రా పథకం కింది ఒక్కొక్క గ్రూపులో 15 మంది వంతున 1000 గ్రూపులకు ఆర్థిక సహాయం అందించి, మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నది.

బలహీన వర్గాల గృహనిర్మాణం కింద తుఫాను బాధిత కుటుంబాలకు 1993-94లో17 వేల పక్కాయిళ్లు నిర్మించి ఇచ్చారు. గర్భిణులైన వ్యవసాయ కూలీలకు కిందటేడు ఒక్కక్కరికి రూ. 900 వంతున 5055 మందికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

శ్రామిక ఉపాధి హామీ పథకం కింద 26600 మంది పేదలను ఆదుకొనడానికి రూ.43.31 లక్షల ఖర్చుతో 1.09 లక్షల పనిదినాలు కల్పించారు.

1994-95లో రూ. 103.51 లక్షల ఖర్చుతో సమీకృత కాయధాన్యాల అభివృద్ధి పథకం, జాతీయ పప్పుధాన్యాల అభివృద్ధి పథకం, చమురు గింజల అభివృద్ధి పథకం, సమీకృత సుగంధ ద్రవ్యాల అభివృద్ధి పథకం అమలు జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరి డెల్టా ప్రాంతాల్లో 23 మండలాల్లో వరి విస్తారంగా పండుతూ, దిగుబడి హెక్టారుకు సగటున 3000 కిలోలకుపైబడి వుంది.

షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక కింద 1993-94లో 3489 పేద కుటుంబాలకు రూ. 13.85 కోట్ల ఆర్థిక సహాయం అందజేశారు. 1994-95లో 10వేల కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందజేస్తారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద1993-94లో రూ. 11.19 కోట్ల ఖర్చుతో 53.75 లక్షల శ్రామిక పనిదినాలు కల్పించారు.

1994-95లో ఈ పథకం కింద రూ. 10.85 కోట్లు మంజూరైంది. జిల్లాలో 15100 మంది వృద్ధులకు, 2700 మంది వితంతువులకు, 30 వేల మంది వ్యవసాయ కూలీలకు నెలసరి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

కృష్ణ

ముఖ్యపట్టణం : మచిలీపట్టణం

నదులు : కృష్ణా, మున్నేరు, బుడమేరు, తమ్మిలేరు

ముఖ్య పంటలు : వరి, చెరకు, వేరుశనగ, మిరప.

ఖనిజాలు : సున్నపురాయి, క్రోమైటు, బైరేట్లు, మైకా, బొగ్గు, చమురు.

దర్శనీయస్థలాలు : శ్రీకాకుళం, మచిలీపట్టణం, విజయవాడ, కొండపల్లి, కూచిపూడి.

1993-94లో ఒక లక్షా 71 వేల మంది రైతులకు వ్యవసాయోపకరణాలపై సబ్సిడీ అందజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 7284 పేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేసింది. 1994-95లో 18684 మంది బలహీన వర్గాలవారికి రూ. 19.34 కోట్ల ఖర్చుతో ఆర్థికాభివృద్ధి పథకాలు అమలు చేయనున్నది. షెడ్యూల్డు కులాల సేవాసహకార సంస్థ కిందటేడు రూ. 7.32 కోట్ల ఖర్చుతో 5024 మందికి ఆర్థిక సహాయం అందించింది. డా. అంబేద్కర్ చిన్ననీటిసాగు పథకాల కింద రూ. 4 కోట్ల ఖర్చుతో 7109 మంది పేద రైతులకు చెందిన 7736 ఎకరాల భూమికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు.

బలహీన వర్గాలకు 5600 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఇవిగాక ఈ సంవత్సరం2255 ఇళ్ల నిర్మాణానికి పథకాలు మంజూరయ్యాయి. జిల్లాలో రూ. 130 కోట్ల ఖర్చుతో తుఫాను అత్యవసర పునర్నిర్మాణం పనులు చేపట్టారు. వీటిలో రూ. 73 కోట్లు నీటిపారుదల రంగానికి కేటాయించారు. రూ. 10.43 కోట్ల ఖర్చుతో రోడ్లు అభివృద్ధి చేశారు. షెడ్యూల్డు కులాల ప్రయోజనం కోసం 1993-94లో 273 సాధారణ బావులు, 227 డగ్ కం బోర్‌బావులు, 23 చెక్‌డామ్‌లు, ఒక ఎత్తిపోతల పథకం జవహర్ రోజ్‌గార్ యోజన కింద నిర్మితమయ్యాయి. షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ 1994-95లో 10575 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నది. నీటిపారుదల అభివృద్ధి సంస్థ రూ. 3.90 కోట్ల ఖర్చుతో 6147 ఎకరాలకు సేద్యపు నీటి సౌకర్యాలు కల్పిస్తున్నది. బందరు మండలం పల్లెతుమ్మల ప్రాంతంలో ప్రపంచ బాంకు నిధులతో రూ. 55 కోట్ల ఖర్చుతో 1100 హెక్టార్లలో రొయ్యల పెంపకం అభివృద్ధి పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంది.

గుంటూరు



ముఖ్యపట్టణం : గుంటూరు.

నదులు : కృష్ణానది ఉపనదులైన చంద్రవంక, వాగులేరు, గుండ్లకమ్మ.

ముఖ్య పంటలు : వరి, చెరకు, వేరుశనగ

ఖనిజాలు : సున్నపురాయి, సీసం, రాగి, క్వార్ట్జ్, బంకమన్ను.

దర్శనీయ స్థలాలు : అమరావతి, ధరణికోట, మంగళగిరి, ఎత్తిపోతల, మాచర్ల.

అలాగే దుష్టుడు విద్యావంతుడైనప్పటికీ వాణ్ణి వదిలిపెట్టాలి - భర్తృహరి

ఈ సంవత్సరం జిల్లాలో 10.20 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేయడమేగాక, రూ. 300 కోట్ల విలువైన వాణిజ్య పంటలను ఉత్పత్తి చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 19836 బలహీనవర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించింది. 750 పరిశ్రమలు స్థాపించి, 5500 మందికి ఉపాధి కల్పించారు. వివిధ వృత్తులలో 1318 మందికి శిక్షణ ఇచ్చారు. గ్రామోదయ పథకం కింద 750 మందికి మేలు కలిగింది. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద 432 మందికి రుణసహాయంతో ఉపాధి చూపారు. గుంటూరు సమీపంలోని 'లాం' ఫారం వ్యవసాయ పరిశోధనా కృషిలో జాతీయ స్థాయిన ప్రాధాన్యత పొందింది.1993-94లో 528 పేద కుటుంబాలకు 142 ఎకరాల మిగులు భూమి పంపిణీ అయింది.6149 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. బలహీనవర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కింద గత సంవత్సరం 8315 ఇళ్లు నిర్మించారు. ఇందిరా ఆవాస్ యోజన కింద 1609 ఇళ్లను పూర్తి సబ్సిడీపై నిర్మించి ఇచ్చారు. పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పథకం కింద 2409 ఇళ్లు నిర్మించారు. షెడ్యూల్డుకులాల సేవా సహకార సంస్థ 7074 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. 1994-95లో 9832 పేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తుంది. 1993-94లో 925 షెడ్యూల్డు తెగల కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ 458 మందికి ఆర్థిక సహాయం చేసింది. 1994-95లో 2424 మందికి ఆర్థిక సహాయం చేస్తున్నది.

జవహర్ రోజ్‌గార్ యోజన కింద గత సంవత్సరం రూ. 12 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి 46.61 లక్షల పనిదినాలు కల్పించారు. గుంటూరు - గుంతకల్ మార్గంలో రూ. 225 కోట్ల ఖర్చుతో 458 కి.మీ. రైలుమార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చే పని 1996 నాటికి పూర్తి కాగలదు. గుంటూరు సంగం డయిరీ దక్షిణ భారతదేశంలో ప్రాధాన్యత వహిస్తోంది.

ప్రకాశం

ముఖ్య పట్టణం : ఒంగోలు
నదులు : గుండ్లకమ్మ, మూసీ, పాలేరు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, సజ్జ, ప్రత్తి, పొగాకు
ఖనిజాలు : పలకరాయి (స్లేట్)
దర్శనీయ స్థలాలు : సింగరాయకొండ, మార్కాపురం.

1993-94లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 14025 బలహీనవర్గాల పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 12.53 కోట్ల ఖర్చుతో గ్రామీణ శ్రామికులకు 44 లక్షల పనిదినాలు కల్పించారు. రూ. 16.18 కోట్ల ఖర్చుతో 1096 చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పుకొనడానికి ఔత్సాహికులకు అండదండలు లభించాయి. 13100 మంది బలహీన వర్గాల పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. 515 మందికి 408 ఎకరాల మిగులు భూములు పంపిణీ అయ్యాయి. బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం కింద రూ. 6.34 కోట్ల ఖర్చుతో 8682 పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇందిరా ఆవాస్ యోజన కింద 1967 ఇళ్లు, పట్టణ గృహనిర్మాణ పథకాల కింద 739 ఇళ్లు నిర్మించారు. 1994-95లో 666 ఇళ్లను నిర్మిస్తున్నారు. జిల్లా షెడ్యూలు కులాల సేవా సహకార సంస్థ 17619 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించింది. జవహర్ రోజ్‌గార్ యోజన కింద షెడ్యూల్డు కులాలకు చెందిన 2206 మంది పేదలకు 1103 సామూహిక బావుల తవ్వేందుకు పథకం మంజూరైంది. 1993-94లో 2942 మంది షెడ్యూల్డు తెగల వారికి రూ. 1.36 కోట్ల ఆర్థిక సహాయం లభించింది. 5500 మంది వెనుకబడిన తరగతుల వారి కోసం రూ.2.14 కోట్ల ఖర్చుతో వివిధ పథకాలు అమలయ్యాయి.

గత సంవత్సరం 1184 మంది చేనేత పనివారికి మగ్గాల కొనుగోలుకై ఆర్థిక సహాయం లభించింది. 66 మందికి ట్రైసమ్ పథకం కింద శిక్షణ లభించింది. 360 చేనేత పనివారి కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారు. 3408 మంది స్త్రీల ప్రయోజనం కోసం ఆర్థికాభివృద్ధి పథకాలు మలు చేశారు. జిల్లాలో కిందటేడు 609 మంది అల్పసంఖ్యాక వర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది.

నెల్లూరు

ముఖ్య పట్టణం : నెల్లూరు
నదులు : పెన్నా, కండ్లేరు, స్వర్ణముఖి, పిలపేరు, ఉప్పుటేరు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, వేరుశనగ.
ఖనిజాలు : మైకా.
దర్శనీయ స్థలాలు : శ్రీహరికోట, నేలపట్టు, వెంకటగిరి.

వ్యవసాయ రంగంలో కీలకమైన నెల్లూరు జిల్లాలో 1993-94లో సోమశిల ప్రాజెక్టు పనులకు రూ. 8 కోట్లు ఖర్చయింది. ఇదికాక, తెలుగుగంగ ప్రాజెక్టు నిధుల కింద ఏడు కోట్ల రూపాయలను సోమశిల ప్రాజెక్టు పనులకు ఖర్చు చేశారు. రూ. 16 కోట్ల ఖర్చుతో 10300 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. తుఫాను అత్యవసర పునర్నిర్మాణ పనుల కింద రూ. 33.06 కోట్లు ఖర్చు చేసి 106 రహదార్లు, 329 చిన్ననీటి వనర్లు, 99 రక్షిత నీటి పథకాలు మొదలగునవి పూర్తి చేశారు. రూ. 3.82 కోట్ల ఖర్చుతో మధ్యతరహా నీటి పారుదల పథకం కింద 72 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. రూ. 25 కోట్ల ఖర్చుతో పెద్ద రహదార్లు, వంతెనలు, తుఫాను షెల్టర్ల పనులు నిర్మాణంలో వున్నాయి.

జవహర్ రోజ్‌గార్ యోజన కింద 1993-94లో 141 లక్షల పనిదినాలు కల్పించారు. నెల్లూరులో మినీ బైపాస్ రోడ్డు రూ. 3.61 కోట్ల ఖర్చుతో నిర్మాణంలో వుంది. పెన్నా వంతెన నుంచి 16 కి.మీ. నెల్లూరు బైపాస్‌రోడ్‌కు కేంద్రం అనుమతి మంజూరు చేసింది. కిందటేడు వివిధ పథకాల కింద 13338 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం కింద 13625 మందికి ఆర్థిక సహాయం అందింది. ట్రైసమ్ పథకం కింద 1483 మందికి శిక్షణ ఇచ్చారు. డ్వాక్రా పథకం కింద 2936 మంది మహిళలు ప్రయోజనం పొందారు. 6824 మంది గర్భిణీ వ్యవసాయ కూలీలకు రూ. 900 వంతున ఆర్థిక సహాయం లభించింది.

1993-94లో10440 మంది షెడ్యూల్డు కులాలవారికి, 878 మంది షెడ్యూల్డు తెగలవారికి ఆర్థిక సహాయం లభించింది. అయిదు భారీ, మధ్యతరహా పరిశ్రమలు, 25 ఆక్వామెరైన్ భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో వున్నాయి. 11550 మంది వయోవృద్ధులకు,2700 మంది పేద

చెడ్డవాళ్ళను అదుపులో పెట్టడానికి మనకు మంచి చట్టాలు లేవు →

వితంతువులకు, 29 వేల మంది వ్యవసాయ కూలీలకు నెలసరి పింఛన్లు లభిస్తున్నాయి.

కర్నూలు



ముఖ్యపట్టణం : కర్నూలు.
నదులు : తుంగభద్ర, హంద్రీ, కృష్ణ, కుందేరు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, నజ్జ, వేరుశనగ.
ఖనిజాలు : తెల్లబంకమన్ను, ముడి ఇనుము, సున్నపురాయి, నాపరాయి.
దర్శనీయ స్థలాలు : మంత్రాలయం, అహోబిలం, మహానంది, శ్రీశైలం.

ఈ జిల్లాకు చెందిన నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారత ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ జిల్లాలో సాగవుతున్న మొత్తం భూమిలో 57 శాతం ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా సాగులో వుంది. ఇంకా అనేక ప్రాజెక్టులు రానున్నాయి. శ్రీశైలం కుడి గట్టు కాల్వ ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టు, వెలుగోడు బ్యాలన్సింగ్ రిజర్వాయరు, కె.సి. కాల్వ ఆధునీకరణ, తుంగభద్ర దిగువకాల్వ ఆధునీకరణ పూర్తయిననాడు జిల్లా రైతాంగానికి బంగారు రోజులు వచ్చినట్లే.

ఈ ప్రాజెక్టులు సత్వరం పూర్తి కావడానికి తీవ్రంగా కృషి జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులకు సంబంధించి 20 ఏళ్లుగా పెండింగ్‌లో వున్న కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి రూ. 150 కోట్లకు పైగా నష్ట పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం పూనుకుంది.

జవహర్ రోజ్‌గార్ యోజన కింద 1993-94లో రూ. 6.38 కోట్ల ఖర్చుతో 12.30 లక్షల శ్రామిక పనిదినాలు కల్పించారు. ఇంటెన్సివ్ జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 3.07 కోట్ల ఖర్చుతో 271 పాఠశాల భవనాలు నిర్మాణంలో వున్నాయి. వాటర్ షెడ్ పథకం కింద 50 చెక్‌డాంలు, 50 రోడ్డు పనులు నిర్మాణంలో వున్నాయి. 94 గ్రామాలలో మంచినీటి సరఫరాకై రూ. 11.87 కోట్ల ఖర్చుతో 12 భారీ రక్షిత నీటి పథకాలు, రూ. 5.50 కోట్ల ఖర్చుతో 137 రక్షిత నీటి పథకాలు చేపట్టారు.1993-94లో రూ. 7.25 కోట్ల ఖర్చుతో 300 రోడ్డు పనులు చేపట్టారు. నంద్యాలలో రూ. 4.81 కోట్ల ఖర్చుతో రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి.

రూ. 10 కోట్ల ఖర్చుతో కర్నూలులో హైపవర్ టి.వి. ట్రాన్స్‌మీటర్ పనులు అమలు జరుగుతున్నాయి. సాధారణ గృహనిర్మాణ పథకం కింద గత సంవత్సరం రూ. 11.06 కోట్ల ఖర్చుతో 13764 గృహాల నిర్మాణం ప్రారంభమైంది. ఇందిరా ఆవాస్ యోజన కింద రూ. 9.70 కోట్ల ఖర్చుతో 7400 ఇళ్లు నిర్మిస్తున్నారు. పట్టణ గృహనిర్మాణ పథకాల కింద 2718 ఇళ్లు నిర్మిస్తున్నారు. కిందటేడు 6353 మంది షెడ్యూల్డు కులాలవారికి, 1415 మంది షెడ్యూల్డు తెగలవారికి, 72065 మంది వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 35158 మంది పేదలకు ఒక లక్ష ఎకరాల ప్రభుత్వ భూములు పంపిణీ అయ్యాయి.

అనంతపూర్

ముఖ్యపట్టణం : అనంతపూర్.
నదులు : పెన్న, చిత్రావతి, వేదవతి, పాపాఘ్ని.
ముఖ్య పంటలు : వరి, జొన్న, నజ్జ, రాగి, వేరుశనగ, ప్రత్తి.
ఖనిజాలు : సున్నపురాయి, బ్రైట్స్, స్టియటైట్, ముడిఇనుము, బంగారం, డోలమైట్.
దర్శనీయ స్థలాలు : లేపాక్షి, పుట్టపర్తి, కసాపురం.

పట్టు పరిశ్రమ రంగంలో రాష్ట్రంలో ఈ జిల్లా ప్రథమ స్థానం వహించింది. 70 వేల మంది పైగా రైతులు 82 వేల ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు.

దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి పథకం కింద అయిదు సంవత్సరాలలో ఆరు వేల చెక్‌డామ్‌ల నిర్మాణానికి పథకం రూపొందింది. కిందటేడు కరువు నివారణ కార్యక్రమాలకింద రూ. 45 కోట్లు ఖర్చయింది. డ్వాక్రా పథకం కింద 1500 మహిళాబృందాలకు చేయూత లభించింది 1994-95లో ఆరువేల గ్రూపులకు చేయూత లభిస్తున్నది.

1993-94లో వంజువంక వాటర్‌షెడ్ పథకం కింద జిల్లాలోని 13457 హెక్టార్లలో 50 శాతం భూమి అభివృద్ధి పరచారు. ఉపాధికల్పనా పథకం కింద 164 లింకు రోడ్లు, 395 పాఠశాల భవనాలు, 3206 సాగునీరు - భూసార రక్షణ పనులు రూ. 21.20 కోట్ల ఖర్చుతో చేపట్టారు.

ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద 103 మంది యువజనులకు ఆర్థికసహాయం మంజూరైంది. నీటిపారుదల అభివృద్ధి సంస్థ 1993-94లో 1128 బోర్ బావులు, గొట్టపు బావుల నిర్మాణాన్ని చేపట్టింది. తద్వారా 13275 ఎకరాలకు సాగునీరు లభించింది. 64 ఇన్‌ఫిల్ట్రేషన్ బావులకుగాను 50 బావుల నిర్మాణం పూర్తయి 18 వందల ఎకరాలకు నీరు అందింది. బలహీనవర్గాల గృహనిర్మాణం కింద 12536 ఇళ్లు నిర్మించారు. ఇందిరా ఆవాస్ యోజన కింద 6275 ఇళ్లు మంజూరయ్యాయి. 1993-94లో రూ. 3.25 కోట్ల ఖర్చుతో ఏడు కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించి, విద్యుచ్ఛక్తి రంగాన్ని పటిష్టపరిచారు. షెడ్యూల్డు కులాల సేవాసహకార సంస్థ 3960 పేద కుటుంబాలకు రూ. 3.91 కోట్ల ఆర్థిక సహాయం అందించింది.

కడప

ముఖ్యపట్టణం : కడప.
నదులు : పెన్నేరు, దాని ఉపనదులు చిత్రావతి, కుందేరు, పాపాఘ్ని, సగిలేరు, చెయ్యేరు, దాని ఉపనదులు. ఇంకా బహుద, పించమండలి, పుల్లంగి, గుంజన నదులు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, చెరకు, వేరుశనగ.
ఖనిజాలు : సీసం, బ్రైటీస్, ఆజ్‌బెస్టాస్, సున్నపురాయి.
దర్శనీయస్థలాలు : నురభి, తాళ్ళపాక, గండికోట, ఒంటిమిట్ట.

అందువల్ల చెడ్డ చట్టాలను అదుపులో పెట్టడానికి మనం మంచి మనుషులను సంపాదించుకోవాలి - జి.కె. చెస్టర్‌టన్

రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఈ జిల్లాలో 249 సేద్యపునీటి పథకాలను చేపట్టగా, రెండు కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 190 పథకాలు పూర్తయ్యాయి. చిన్నతరహా నీటిపారుదల పథకాల కింద 173 పనులు చేపట్టారు.

సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం కింద 1993-94లో రూ. 3.81 కోట్ల వ్యయంతో 13692 బలహీనవర్గాల పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది. జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 8.59 కోట్ల ఖర్చుతో 3366 పనులను చేపట్టారు. తద్వారా 30 లక్షల శ్రామిక పనిదినాల కల్పనకు అవకాశం ఏర్పడింది. కిందటేడు బలహీనవర్గాలకు చెందిన 307 పేద కుటుంబాలకు 334 ఎకరాల మిగులు భూములు పంపిణీ అయ్యాయి. 116 సమస్యాత్మక గ్రామాలలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమం కింద ఈ జిల్లాకు రూ. 5.50 కోట్లు మంజూరైంది. పంచాయతీరాజ్ చేపట్టిన 586 బోర్ బావుల నిర్మాణం దాదాపు పూర్తయింది. 211 సబ్‌మెర్సిబుల్ పంపుసెట్లు అమర్చారు. కడపలో లింగంపల్లి నీటి సరఫరా పథకానికి కోటి రూపాయలు మంజూరైంది. జిల్లాలో రూ. 8.45 కోట్ల ఖర్చుతో 319 రక్షిత నీటి పథకాలు చేపట్టారు. షెడ్యూల్డు కులాలకు చెందిన 10665 కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది. అలాగే 21918 వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక సహాయం అందజేశారు. కిందటేడు జిల్లాలో 13685 పక్కా ఇళ్ల నిర్మానికి పథకాలు మంజూరయ్యాయి.

చిత్తూరు

ముఖ్యపట్టణం : చిత్తూరు.
నదులు : పాపాఘ్ని, పింఛ, కౌండిన్య, పాలార్, అరణి, స్వర్ణముఖి, బహుద, కళ్యాణి.
ముఖ్య పంటలు : వరి, వేరుశనగ, చెరకు.
ఖనిజాలు : ఇనుము, స్టిమటైట్.
దర్శనీయస్థలాలు : తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, నారాయణవనం, కైలాసనాధకొండ, హార్స్లీ కొండలు.

1993-94లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 16056 పేద కుటుంబాలకు రూ. 5.51 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించింది. 1992 నుంచి 1997 వరకు అమలయ్యే బంజరు భూముల అభివృద్ధి పథకం కింద గత సంవత్సరం ఒక కోటి ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. గ్రామీణ శ్రామికుల ఉపాధి హామీ పథకం కింద రూ.4.02 కోట్ల ఖర్చుతో, 1189 పనులు చేపట్టారు.

షెడ్యూల్డు కులాల కార్యాచరణ పథకం కింద 1993-94లో రూ. 8.23 కోట్ల ఖర్చుతో 5095 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. 8601 మంది వ్యవసాయ రంగానికి చెందిన శ్రామిక మహిళలకు ప్రసూతి సహాయంగా రూ. 73.25 లక్షలు పంపిణీ అయింది. డ్వాక్రా పథకం కింద ఒక్కొక్క గ్రూపులో 15 మంది స్త్రీలకు శిక్షణ, ఉపాధి చూపే ప్రాతిపదికన 1000 గ్రూపులకు ప్రయోజనం చేకూర్చడానికి మంజూరీ లభించింది. బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకం కింద 1993-94లో 14106 గ్రామీణ గృహాలు, 2043 పట్టణ శాశ్వత గృహాలు, ఇందిరా ఆవాస్ యోజన కింద షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు 841 ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాచరణ పథకం కింద 761 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించింది. 1993-94లో 991 చిన్నతరహా పరిశ్రమలను స్థాపించి, 3868 మందికి ఉపాధి కల్పించారు. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద 185 మంది యువజనులకు రుణాలు మంజూరై, ఉపాధి యూనిట్ల స్థాపనకు అవకాశం ఏర్పడింది.

రంగారెడ్డి



ముఖ్యపట్టణం : వికారాబాద్
నదులు : మూసి, ఈస
ముఖ్య పంటలు : వరి, జొన్న, వేరుశనగ.
ఖనిజాలు : క్వార్జ్, ఫెలోఫెన్, సున్నపురాయి, బంకమన్ను, పాలరాయి.
దర్శనీయ స్థలాలు : కీసరగుట్ట.

1994-95లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థలు 18711 పేదకుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తాయి. 1993-94లో బలహీన వర్గాల గృహనిర్మాణం కింద 4916 ఇళ్లు గ్రామ ప్రాంతాల్లోను, 2204 ఇళ్లు పట్టణ ప్రాంతాల్లోను నిర్మించారు. 5976 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. 2250 ఎకరాల మిగులు భూములను 1700 మందికి పంచి ఇచ్చారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ.12.87 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు చేపట్టి 53.21 లక్షల పనిదినాలు కల్పించారు.

మల్బరీ తోటల పెంపకం బృహత్తర పథకం కింద 1.62 లక్షల పేద కుటుంబాల ప్రయోజనం కోసం 25 వేల ఎకరాల భూములలో మల్బరీ సాగు చేపట్టేందుకు కృషి జరుగుతోంది. 936 చిన్న పరిశ్రమలు నెలకొల్పుకొనేందుకు పరిశ్రమల శాఖ చేయూత లభించింది. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 89 మందికి ఆర్థిక సహాయాన్ని అందించారు. 35 మందికి స్వయం ఉపాధికై చేయూత లభించింది. 1993-94లో సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం కింద 9625 మందికి ఆర్థిక సహాయం అందింది. 11678 మంది వృద్ధులకు, 3057 మంది వితంతువులకు, 25 వేల మంది వ్యవసాయ కూలీలకు నెలవారీ పింఛన్లు పంపిణీ అవుతున్నాయి.

హైదరాబాదు

ముఖ్యపట్టణం : హైదరాబాదు.
నదులు : మూసి, నకలవాని, కుల్జి, ఈసి.
ఖనిజాలు : క్వార్ట్జ్, గ్రాఫైట్, పింగాణి, బంకమన్ను, సున్నపురాయి, ఫెల్‌స్పార్.
దర్శనీయ స్థలాలు : చార్మినార్, పబ్లిక్‌గార్డెన్స్, సాలార్జంగ్ మ్యూజియం, గోల్కొండ, నెహ్రూ జులాజికల్

తెలివితేటలలో, పాండిత్యంలో నీవు ఒకరికంటే గొప్ప విద్యావంతుడివి కావచ్చు →

పార్క్, గండిపేట, టాంక్‌బండ్, కులీకుతుబ్‌షా టూంబ్స్, ఉస్మానియా యూనివర్సిటీ.

షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ 1993-94లో 1329 మందికి ఆర్థిక సహాయం అందజేసింది. 785 మందికి వివిధ కోర్సులలో శిక్షణనిచ్చింది. 1994-95లో4170 పేద కుటుంబాలకు చేయూతనిస్తున్నది. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ 1993-94లో 783 మందికి ఆర్థిక సహాయం చేసింది. 1994-95లో 800 మందికి సహాయం చేయనున్నది. జిల్లా షెడ్యూల్డు తెగల సంక్షేమశాఖ 1314 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన240 మంది అభ్యర్థులు కిందటేడు ఆర్థిక సహాయాన్ని అందుకొన్నారు. స్వయం ఉపాధి పథకాల కింద 235 మందికి చేయూత లభించింది.

కిందటేడు 420 మంది వికలాంగులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. నెహ్రూ రోజ్‌గార్ యోజన కింద 4200 మంది ఆర్థికాభివృద్ధి పథకాలు చేపట్టేందుకై రుణాలు పొందారు. 1994-95 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 1112 మందికి ఆర్థిక సహాయం, 216 మంది శిక్షణా సౌకర్యాలతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.

నిజామాబాద్



ముఖ్యపట్టణం : నిజామాబాద్.

నదులు : గోదావరి, మంజీర, వల్గుణ, యెడ్లకట్టవాగు.

ముఖ్య పంటలు : వరి, జొన్న, రాగి, వేరుశనగ.

ఖనిజాలు : ఇనుము, మాంగనీసు.

దర్శనీయ స్థలాలు : శ్రీరాంసాగర్, బోధన్, అచ్చంపేట, నిజామాబాద్.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 9504 పేద కుటుంబాలకు ఆర్థికసహాయం చేసింది. డా. అంబేద్కర్ చిన్ననీటి వనరుల పథకం కింద 1366 మంది పేద రైతుల కోసం 230 వ్యవసాయ బోర్‌బావులు మంజూరు చేశారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద షెడ్యూల్డు తెగల ప్రయోజనార్థం 860 సామూహిక వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టారు. పల్లెబాట - పారిశుద్ధ్యం కార్యక్రమం కింద రూ.25.50 లక్షల ఖర్చుతో గ్రామీణ రోడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద 1993-94లో 131 మందికి ఉపాధి పథకాలకై రుణాలు ఇచ్చారు.

1993-94లో 523 చిన్నతరహా పరిశ్రమలు స్థాపించారు. తద్వారా 6712 మందికి శాశ్వత జీవనోపాధి చేకూరింది. గ్రామోదయ పథకం కింద పరిశ్రమల శాఖవారు 121 మందికి 123 యూనిట్లు మంజూరు చేసారు. పండ్లతోటల అభివృద్ధి పథకం కింద పేద రైతుల ప్రయోజనం కోసం 2750 ఎకరాల భూములలో పండ్లతోటలు పెంచారు. 1994-95లో మరొకరెండు వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపడతారు.

మహిళా సమృద్ధి యోజన కింద 4207 మంది పోస్టాఫీసుల్లో పొదుపు ఖాతాలు తెరిచారు. 246 ఎకరాల భూములను కొనుగోలు చేసి, 254 మంది జోగిని స్త్రీలకు పంపిణీ చేసి, వారికి పునరావాసం కల్పించారు. బోధన్ డివిజన్‌లో వ్యవసాయ కూలీలకు రెండు కోట్ల రూపాయల ఖర్చుతో, 1037 ఎకరాల భూమి కొనుగోలు చేసి, ఒక్కొక్క ఎకరం వంతున పంపిణీ చేశారు.

గృహనిర్మాణ సంస్థ 1993-94లో 6097 మంది పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేసింది. గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద 4329 ఇళ్లు మంజూరయ్యాయి. బీడీ కార్మికులకు 2656 ఇళ్లు మంజూరయ్యాయి. భూమిలేని వ్యవసాయ కూలీల భీమాపథకం కింద గత సంవత్సరం 400 మందికి రూ. 7.83 లక్షలు చెల్లించారు.

మెదక్



ముఖ్యపట్టణం : సంగారెడ్డి.

నదులు : మంజీర, వాడ్లే, కుడ్లేరువాగు.

ముఖ్య పంటలు : వరి, జొన్న, సజ్జ, రాగి, వేరుశనగ.

ఖనిజాలు : క్వార్ట్జ్, తెల్లబంకమన్ను.

దర్శనీయ స్థలాలు: మెదక్, జోగిపేట, కొండాపూర్, పటాన్ చెరువు, జహీరాబాద్.

మెదక్‌జిల్లాలో 4051 పరిశ్రమలు రూ. 1071.86 కోట్ల పెట్టుబడితో స్థాపించబడ్డాయి. వాటిలో 180 భారీ, మధ్యతరహా పరిశ్రమలు కాగా, 3871 చిన్నతరహా పరిశ్రమలు. 1994-95లో కొత్తగా వివిధ తరహాలకు చెందిన 500 పరిశ్రమల స్థాపనకు అవకాశం వుంది.

గత సంవత్సరం ఈ జిల్లాలో జవహర్ రోజ్‌గార్ యోజన కింద గ్రామ పంచాయతీ నిధుల వినియోగంతో రూ. 5.96 కోట్లు ఖర్చు చేసి, 179 సాగునీటి చెరువులు, 27 వ్యవసాయ బావులు, 51 మంచినీటి బావులు, 527 కి.మీ. రహదార్లు, 160 పాఠశాల భవనాలు, 122 పంచాయతీ భవనాలు నిర్మించారు. ఇదే పథకం కింద జిల్లా పరిషత్ నిధుల వినియోగంతో రూ.2.23 కోట్ల ఖర్చుతో 323 సాగునీటి చెరువులు, 70 గ్రామీణ రహదార్లు, 74 పాఠశాల భవనాలు, 41 ఇతర భవనాలు నిర్మించారు.

ఇందిరా ఆవాస్ యోజన కింద రూ. 2.16కోట్ల ఖర్చుతో 1070 మంది షెడ్యూల్డు కులాలవారికి, 529 షెడ్యూల్డు తెగలవారికి, 25 మంది వెనుకబడిన తరగతులవారికి ఇళ్లు నిర్మించి ఇచ్చారు. మరొక 1061 ఇళ్లు నిర్మాణంలో వున్నాయి. 10 లక్షల బావుల పథకం కింద రూ. 2.69 కోట్ల ఖర్చుతో షెడ్యూల్డు కులాలవారికి 1010 బావులు, రూ. 43.43 లక్షల ఖర్చుతో షెడ్యూల్డు తెగలవారికి 137 బావులు నిర్మించారు. మరొక 850 బావులు నిర్మాణ దశలో వున్నాయి.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం కింద గత సంవత్సరం 10163 పేద కుటుంబాలకు రూ. 3.10కోట్ల ఆర్థిక సహాయం మంజూరైంది. డ్వాక్రా పథకం కింద 791 మంది స్త్రీలకు జీవనోపాధి కల్పించారు. ట్రైసమ్ పథకం కింద 1000 మందికి స్వయం ఉపాధి లభించింది. గర్భిణులైన వ్యవసాయ కూలీలకు ప్రసూతి సహాయం కింద రూ. 900 వంతున, 7345 మందికి ప్రయోజనం కలిగింది. భూమిలేని వ్యవసాయ కూలీలకు సామూహిక భీమాపథకం కింద జీవిత భీమా సంస్థ 1751 మందికి రూ.33.50 లక్షలు చెల్లించింది.

కాని నీవు నీ సొంత వివేకంవల్లనే గొప్ప జ్ఞానివి, వివేకవంతుడివి అవుతావు కాని ఇతరుల వివేకం వల్ల కానేకాదు - మాంటేగ్

మహబూబ్‌నగర్

ముఖ్య పట్టణం : మహబూబ్‌నగర్

నదులు : తుంగభద్ర, దిండి, పెదవాగు, చినవాగు.

ముఖ్య పంటలు : వరి, జొన్న, సజ్జ, రాగి, వేరుశనగ.

ఖనిజాలు : బంకమన్ను, ఫెల్‌స్పార్, క్వార్ట్జ్, ఆస్‌బెస్టాస్.

దర్శనీయస్థలాలు : గద్వాల, అలంపురం, పిల్లలమర్రి.

జిల్లాలో చిన్ననీటి వనర్ల అభివృద్ధికై వివిధ శాఖల, సంస్థల ఆధ్వర్యంలో 72762 ఎకరాల భూములకు అదనపు సాగునీటి వసతి కల్పించడానికై ప్రణాళికను రూపొందించి రూ. 30.32 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఇంతవరకు 67322 ఎకరాలకు సాగునీరు అందింది. 1994-95లో కొత్తగా 50 వేల ఎకరాల భూములకు ఇదే విధంగా చిన్ననీటి వనర్లు చేకూరుతాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 16627 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసింది. డ్వాక్రా పథకం కింద 1993-94లో 8733 మంది స్త్రీలకు 660 గ్రూపులలో ఆర్థిక సహాయం అందింది. 1994-95లో 1450 గ్రూపులకు చేయూత లభిస్తుంది. ట్రైసమ్ పథకం కింద 1993-94లో 2360 మందికి శిక్షణ లభించింది. 1994-95లో 2300 మందికి శిక్షణనిస్తారు.

1993-94లో షెడ్యూలు కులాల సంస్థ 10971 పేద కుటుంబాలకు సహాయాన్ని, చేయూతను అందించింది. ఉడా పథకం కింద 1087 షెడ్యూల్డు తెగల కుటుంబాలకు, పి.టి.డి., డి.టి.జి. పథకాల కింద సుమారు 850 కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది. వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ 1993-94లో 1253 మందికి ఆర్థిక సహాయం చేసింది. గృహనిర్మాణ కార్యక్రమం కింద 8054 ఇళ్ల నిర్మాణం చేపట్టి,5000 ఇళ్లు పూర్తి చేశారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల కింద 1017 పనులు చేపట్టారు. జిల్లాలో 14500 మంది వృద్ధులకు, 2700 మంది వితంతువులకు,31400 మంది వ్యవసాయ కూలీలకు పింఛన్లు పంపిణీ అవుతున్నాయి.

నల్గొండ



ముఖ్యపట్టణం : నల్గొండ.

నదులు : కృష్ణ, మూసి, దిండి, పెదవాగు, కొనగల్.

ముఖ్య పంటలు : వరి, జొన్న, సజ్జ, వేరుశనగ.

ఖనిజాలు : సున్నపురాయి.

దర్శనీయ స్థలాలు : యాదగిరిగుట్ట, భువనగిరి, కొలనుపాక, నాగార్జునసాగర్, పానగల్లు, వాడపల్లి.

1993-94లో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాల కింద 20908 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది.

ప్రత్యేక ఆహార భద్రతా పథకం కింద రూ. 47 లక్షల ఖర్చుతో 1180 మందికి బోరు బావులు, ఊటబావులు మంజూరయ్యాయి. డ్వాక్రా పథకం కింద 363 గ్రూపులకు ఆర్థిక సహాయం లభించింది. 1993-94లో షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ 7700 మందికి ఆర్థిక సహాయం అందించింది. 2202 వ్యవసాయ బావులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇప్పించి, షెడ్యూల్డు కులాల రైతులకు చేయూతనిచ్చింది. 1994-95లో 13225 కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తోంది. 1916 షెడ్యూల్డు తెగల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందింది. ఇదిగాక, 42 చెంచుకుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించింది. సంచారజాతుల అభివృద్ధి పథకం కింద 121 కుటుంబాలకు సహాయం అందింది. 1994-95లో మాడా పథకాల కింద 3150 కుటుంబాలకు ఆర్థిక సహాయం లభిస్తుంది. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ 1916 మందికి సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాల కింద 272 మందికి తదితర పథకాల కింద ఆర్థిక సహాయాన్ని అందించింది. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా 456 మందికి ఆర్థిక సహాయం లభించింది. బలహీనవర్గాల గృహ నిర్మాణం కింద 1993-94లో 9532 ఇళ్లు నిర్మించారు. 1994-95లో మొత్తం 12420 పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తారు. మహిళా ఆర్థిక సహకార సంస్థ 162 మందికి ఆర్థిక సహాయం చేసింది. 1662 మంది అల్ప సంఖ్యాక వర్గాల వారికి ఆర్థికాభివృద్ధి పథకాలు మంజూరయ్యాయి.1994-95లో సుమారు 1000 హెక్టార్లలో పండ్ల తోటల పెంపకానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది.

వరంగల్



ముఖ్య పట్టణం : వరంగల్

నదులు : గోదావరి, మున్నేరు, ఆలేరు, పాలేరు.

ముఖ్య పంటలు : వరి, జొన్న, మిరప, పత్తి, వేరుశనగ.

ఖనిజాలు : సున్నపురాయి, డోలమైట్.

దర్శనీయ స్థలాలు : పాలంపేట, వరంగల్.

1993-94లో జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 18.75 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టారు. 44 లక్షల శ్రామిక పనిదినాలు కల్పించారు. 503 రోడ్లు, 387 భవనాలు, 309 చిన్ననీటి వనర్లు, 81 మధ్యతరహా నీటిపారుదల పనులు, 111 మంచినీటి వనర్లు ముమ్మర జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 7.91 కోట్ల ఖర్చుతో నిర్మించారు. కరువు సహాయ కార్యక్రమాల కింద రూ. 158 లక్షల ఖర్చుతో 709 పనులు చేపట్టారు.

ఖరీఫ్, రబీ పంటకాలాల్లో రైతులకు 10066 క్వింటాళ్ల వరి విత్తనాలు, 849 క్వింటాళ్ల జొన్న, మొక్కజొన్న, వేరుశనగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ అయ్యాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 7097 మంది పేదలకు ఆర్థిక సహాయం అందించింది. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన కింద 329 మందికి ప్రయోజనం చేకూరింది. ట్రైసమ్ పథకం కింద 1235 మందికి శిక్షణ లభించింది. 1994-95లో 1100 మందికి శిక్షణ ఇస్తారు. డ్వాక్రా పథకం కింద 1993-94లో 1483 మందికి 100 గ్రూపుల ద్వారా ఉపాధి లభించింది. 1994-95లో 1000 గ్రూపులకు శిక్షణ, ఉపాధి లభిస్తాయి. గ్రామోదయ పథకం కింద 272 మందికి జీవనోపాధి చేకూరింది. షెడ్యూల్డు కులాల సంస్థ 8158 పేద కుటుంబాలకు, షెడ్యూలు తెగల సంస్థ 1885 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశాయి.

శాంతికాముకులే ఆశీస్సులకు పాత్రులు- వారే నిజమైన దేవుడి బిడ్డలు - క్రీస్తు

ఖమ్మం

ముఖ్యపట్టణం : ఖమ్మం
నదులు : గోదావరి, శబరి, కిన్నెరసాని, మున్నేరు, ఆకేరు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, సజ్జ, వేరుశనగ.
ఖనిజాలు : బొగ్గు, ఇనుము, గ్రాఫైట్, సున్నపురాయి.
దర్శనీయ స్థలాలు : భద్రాచలం, కొత్తగూడెం, కాళేశ్వరం.

1993-94లో 11669 బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక సహాయం లభించింది.113 సమస్యాత్మక గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. జిల్లాలో 2127 ఇళ్ల నిర్మాణానికి పథకాలు మంజూరయ్యాయి. శాసన సభా నియోజక వర్గాల పథక కింద 5956 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందిరా ఆవాస్ యోజన కింద 829 ఇళ్లు నిర్మిస్తున్నారు. గతంలో నిర్మాణం నిలిచిపోయిన 1153 ఇళ్ళ నిర్మాణాన్ని ఈ సంవత్సరం పూర్తి చేస్తున్నారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద 1993-94లో రూ.21.20 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, శ్రామికులకు79.62 లక్షల పనిదినాలు కల్పించారు.

జిల్లా షెడ్యూల్డు కులాల సహకార సంస్థ రూ. 6.47 కోట్ల ఖర్చుతో 6572 కుటుంబాల సముద్ధరణకు ఆర్థికాభివృద్ధి పథకాలు అమలు చేసింది. జిల్లాలో 6402 వ్యవసాయ పంపుసెట్లు విద్యుదీకరించారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల కార్యక్రమం కింద 2000 బయోగ్యాస్ ప్లాంట్లు, 11750 పొగరాని పొయ్యిలు ఏర్పాటు చేశారు. థర్మల్ విద్యుదుత్పాదనకు అవసరమయ్యే బొగ్గు ఉత్పత్తి పెంచే లక్ష్యంతో, సింగరేణి సంస్థ ఎనిమిదవ ప్రణాళికలో రూ. 1850కోట్లు 9వ ప్రణాళికలో రూ. 2320 కోట్లు పెట్టుబడికి ప్రతిపాదించింది.

రాష్ట్రంలోని కీలకమైన విద్యుత్కేంద్రాలకు కేంద్రం కోల్‌లింకేజిని అనుమతించింది. 11020 మంది వయోవృద్ధులకూ, 26 వేల మంది వ్యవసాయ కూలీలకు, 2700 మంది పేద వితంతువులకు నెలవారీ పింఛన్లు పంపిణీ అవుతున్నాయి. 1501 ఎకరాల మిగులు భూములు పేదలకు పంపిణీ అయ్యాయి.

కరీంనగర్



ముఖ్యపట్టణం : కరీంనగర్
నదులు : గోదావరి, మున్నేరు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, వేరుశనగ.
ఖనిజాలు : సున్నపురాయి, ఇనుము, బొగ్గు, క్వార్ట్జ్.
దర్శనీయ స్థలాలు : వేములవాడ, కాళేశ్వరం, రామగుండం.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 8479 పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసింది. ట్రైసమ్ పథకం కింద 2537 మందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించింది. డ్వాక్రా పథకం కింద 312 మహిళా బృందాలకు స్వయం ఉపాధి కల్పించింది. షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ 6880 కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించింది. వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ1442 మందికి ఆర్థిక సహాయం చేసింది. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 105 మందికి ఆర్థిక సహాయం లభించింది. వివిధ పథకాల ద్వారా 1413 మంది వికలాంగులకు ఆర్థిక సహాయం అందింది. స్టైప్‌కార్ కింద 197 మంది యువజనులకు శిక్షణ లభించింది.

గ్రామీణ నీటి సరఫరా పథకం కింద రూ. 3.83 కోట్ల ఖర్చుతో 816 మంచినీటి వనర్ల నిర్మాణం చేపట్టారు. 4245 మంది పేదలకు4013 ఎకరాల మిగులు భూములు పంపిణీ అయ్యాయి. 39633 మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు, వితంతువులకు, వయోవృద్ధులకు నెలసరి పింఛన్లు లభించాయి. బలహీన వర్గాలకు చెందిన 10464 కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారు. అసెంబ్లీ నియోజక వర్గాల అభివృద్ధి పథకం కింద 4662 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. జవహర్ రోజ్‌గార్ యోజన కింద రూ. 14.17 కోట్ల ఖర్చుతో అభివృద్ధి పనులు చేపట్టి, 60.43 లక్షల పనిదినాలు కల్పించారు.

ఆదిలాబాద్



ముఖ్యపట్టణం : ఆదిలాబాద్.
నదులు : గోదావరి, పేస్‌గంగ, వార్ధా, ప్రాణహిత, కడెం, పెద్దవాగు.
ముఖ్య పంటలు : వరి, జొన్న, మిరప, వేరుశనగ.
ఖనిజాలు : మాగ్నసైట్, హెమటైట్, సున్నపురాయి, బంకమన్ను.
దర్శనీయ స్థలాలు : బాసర, బెల్లంపల్లి, నిర్మల్, సిరిపూర్, కుంతల గ్రామం, పెద్దూర్, మందమర్రి.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1993-94లో 12655 మంది బలహీనవర్గాల పేదలకు ఆర్థిక సహాయం అందించింది. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా10 వేల మంది షెడ్యూల్డు తెగల వారికి ఆర్థిక సహాయం లభించింది. షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ 5661 షెడ్యూల్డు కులాల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించింది.

1102 వ్యవసాయ బావులకు కరెంటు మోటార్లు సరఫరా చేసింది. 800 సామూహిక బావులు, 150 ఫిల్టర్ పాయింట్లు, 22 ఎత్తిపోతల పథకాలు, 248 సాధారణ బావులకు బోర్లు, తొమ్మిది ట్యూబ్ వెల్స్ పూర్తి కానున్నాయి. 1993-94లో రూ. 3.31 కోట్ల ఖర్చుతో 117 చిన్నతరహా నీటిపారుదల పథకాలు చేపట్టారు. ఇవి పూర్తయితే, అదనంగా 20 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది.

బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం కింద రికార్డు స్థాయిన15113 పక్కాయిళ్లు నిర్మిత మయ్యాయి. జవహర్ రోజ్‌గార్ యోజన కింద 418 పాఠశాల భవనాల నిర్మాణం పూర్తయింది. గ్రామీణ నీటి సరఫరాకై 303 పనులు చేపట్టారు. మిలియన్ బావుల నిర్మాణ పథకం కింద షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాల వారికి 2000 బావుల నిర్మాణం చేపట్టారు. పల్లెబాట-పారిశుద్ధ్యం పథకం కింద గ్రామాలకు 316 లింకు రోడ్లు నిర్మిస్తున్నారు. ముమ్మర జవహర్ రోజ్‌గార్ యోజన, ఉపాధి హామీ పథకాల కింద 83 గ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నారు.

- ఎన్.ఆర్.ఎస్.

Ph : 549616

CAREER INSTITUTE OF COMPETITIVE EXAMS

CAREER CAREER CAREER

Opp. T.V. Tower, Malakpet, Hyderabad - 500 036.

Offers Result Oriented Regular and Postal coaching for :

All A.P.P.S.C., U.P.S.C., Staff Selection Commission, B.S.R.Bs, L.I.C & G.I.C. etc. Exams

U.P.S.C. CIVIL SERVICES Exam
All A.P.P.S.C Exams

Group - 1, Group-II A, Group -II B, Group - III, Group - IV, Service Exams : Divisional Accounts Officers, Forest Range Officers, Extension Officers, Statisticians, Women & Child Welfare Officers Stenographers M.D.Os ; M.C.R.D.Os etc. Exams.

(in both Telugu and English Media)

STAFF SELECTION COMMISION : 1) Inspectors of Income - Tax, Central Excise etc., Exam., 2) Assistants' Grade Exam. 3) Auditors Jr. Accountants, U.D.C's Exam. 4) Stenographers Exam. 5) Clerks' grade Exam. 6) Investigators Exam etc.

B.S.R.B. Bank Probationary Officers Exam., Clerical Cadre exams of all B.S.R.B's, including Grameena Banks.

M.B.A. & M.C.A. ENTRANCES

L.I.C. & G.I.C. : A.A.Os and clerical Cadre Exams

SUB-INSPECTORS of Police Examination

For details contact in person or by post with a self-addressed stamped envelope.

Our previous Results 80% to 90% in alll competitive exams

Director
CAREER INSTITUTE OF COMPETITIVE EXAMS
(A Pre-Examination Coaching Centre)
Opp. T.V. Tower, Malakpet,
HYDERABAD - 500 036. Phone No. 549616

NOTE : WE HAVE NO BRANCHES. CONTACT US DIRECTLY

Published by Director, Publications Division, Ministry of Information & Broadcasting, Government of India, Patiala House, New Delhi, Edited By C.G.K. Murthy and Printed at Card Box Company, Nampally Station Road, Hyd-1, Editorial Office : Public Gardens, Hyderabad-500 004. ✆ 236579